Telugulō Nāmavācakāla Sattāka Vargīkaraṇa

(Iṃglīṣu-Telugu Yantrānuvāda Sandarbhaṅgā)

An Ontological Classification of Telugu Nouns

(In the Context of English - Telugu Machine Translation)

Researcher

BHARAT RAVIPATI

Supervisor

Prof. PARIMI RAMANARASIMHAM

A Thesis submitted in partial fulfilment of
the requirements for the award of the degree of

DOCTOR OF PHILOSOPHY IN TELUGU

DEPARTMENT OF TELUGU

UNIVERSITY OF HYDERABAD

2009

తెలుగు నామవాచకాల సత్తాక వర్గీకరణ

(ఇంగ్లీషు - తెలుగు యంత్రానువాద సందర్భంగా)

An Ontological Classification of Telugu Nouns

(In the Context of English - Telugu Machine Translation)

పరిశోధన

భరత్. రావిపాటి

పర్యవేక్షణ

ఆచార్య పరిమి రామనరసింహం

తెలుగులో పి.హెచ్.డి. పట్టం కొరకు

తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం వారికి

సమర్పించిన సిద్ధాంత గ్రంథం

2009

తెలుగు నామవాచకాల సత్తాక వర్గీకరణ

(ఇంగ్లీషు - తెలుగు యంత్రానువాద సందర్భంగా)

An Ontological Classification of Telugu Nouns

(In the Context of English - Telugu Machine Translation)

పరిశోధన

భరత్. రావిపాటి

పర్యవేక్షణ

ఆచార్య పరిమి రామనరసింహం

తెలుగులో పి.హెచ్.డి. పట్టం కొరకు

తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం వారికి

సమర్పించిన సిద్ధాంత గ్రంథం

2009

Telugulō Nāmavācakāla Sattāka Vargīkaraṇa

(Iṃglīṣu-Telugu Yantrānuvāda Sandarbhaṅgā)

An Ontological Classification of Telugu Nouns

(In the Context of English - Telugu Machine Translation)

Researcher

BHARAT RAVIPATI

Supervisor

Prof. PARIMI RAMANARASIMHAM

A Thesis submitted in partial fulfilment of
the requirements for the award of the degree of

DOCTOR OF PHILOSOPHY IN TELUGU

DEPARTMENT OF TELUGU

UNIVERSITY OF HYDERABAD

2009

Department of Telugu
School of Humanities
University of Hyderabad
Hyderabad - 500 046. Date :

CERTIFICATE

This is to certify that I BHARAT RAVIPATI, have carried out this research work embodied in the present thesis for the full period prescribed under Ph.D. ordinance of the University of Hyderabad. My topic of the Ph.D. programme is

Telugulō Nāmavācakāla Sattāka Vargīkaraṇa

(Iṃglīṣu-Telugu Yantrānuvāda Sandarbhaṅgā)

An Ontological Classification of Telugu Nouns

(In the Context of English - Telugu Mechine Translation)

I declare to the best of my knowledge that no part of the dissertation was earlier submitted for the award of any research degree of any University or Institution.

(BHARAT RAVIPATI)
Regd. No. 04 HT PH 02
Researcher

(Prof. PARIMI RAMANARASIMHAM)
Supervisor

(Prof. MOHAN G RAMANAN)
Dean
School of Humanities
University of Hyderabad.

(Prof. BETAVOLU RAMABRAHMAM)
Head
Department of Telugu
School of Humanities.

అక్షరసుమాలు

పరిశోధనకు అవకాశం కల్పించడమేగాక, పరిశోధనకు తానే మార్గదర్శకులై, నిరంతరం వెన్నంటి ప్రోత్సహిస్తూ పరిశోధన పూర్తికావడానికి మూలకారకులు, గురువులు ఆచార్య పరిమి రామనరసింహం గారికి, కన్నబిడ్డలాగా చూసుకునే లీలా టీచరు గారికి...

పరిశోధనాంశాన్ని సూచించడమే గాక, పరిశోధన ఆసాంతం తగు సలహాలు, సూచనలతో ముందుకు నడిపిస్తూ పరిశోధన ఒక రూపు దిద్దుకోనేటట్లు ప్రోత్సహించిన గురువులు అనువర్తిత భాషాశాస్త్ర &అనువాద అధ్యయన కేంద్రం (CALTS) శాఖాధ్యక్షులు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు గారికి ...

నవ్వుల పలకరింపులతోనే నాలుగు అక్షరాలు నేర్పే గురువులు తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారికి...

స్ఫూర్తిదాయకులైన తెలుగుశాఖా అధ్యాపకులు...
ఆచార్య నడుపల్లి శ్రీరామరాజు గారికి, ఆచార్య ఎస్ శరత్‌జ్యోత్స్నా గారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, డా. జి. అరుణ కుమారి గారికి, డా. రేమిల్ల వేంకటరామకృష్ణ శాస్త్రి గారికి, డా. పిల్లలమర్రి రాములు గారికి, డా. దార్ల వేంకటేశ్వరరావు గారికి, డా. పమ్మి పవన్ కుమార్ గారికి, డా. దేవా రెడ్డి విజయలక్ష్మి గారికి, డా. బాణాల భుజంగరెడ్డి గారికి, డా. అద్దంకి శ్రీనివాస్ గారికి...

ఆప్యాయంగా పలకరిస్తూ, మరచిపోలేని అనుబంధంతో ముడివేసిన తెలుగుశాఖ అధ్యాపకేతర సిబ్బంది విష్ణువర్ధన్ గారికి, పరమేశ్వర్ గారికి, శ్రీధరన్ గారికి, కిషన్ గారికీ ....

పరిశోధనకు అవకాశం కల్పించిన హైదరాబాదు విశ్వవిద్యాలయం వారికి..., గ్రంథాలయ సిబ్బందికి..., భోజన, వసతి సౌకర్యాలు కల్పించి పరిశోధన సజావుగా సాగటానికి కారకులైన NRS హాస్టలు ఆఫీసు, మెస్ సిబ్బందికి ...

పరిశోధనకు కావల్సిన సాంకేతిక సహాయ సహకారాలు అందించిన.. డీన్ ఆఫీస్ సిబ్బంది వాసుగారికి, కాల్ట్స్ ఆఫీస్ సిబ్బంది మూర్తి గారికి... మల్లేశన్నలకు... సతీష్‌లకు...

ఇక CALTS మిత్రులు- వీరే లేకుంటే...
వీరి సహాయ సహకారాలు లేని నా ఈ పరిశోధన ...
- భారతి, రజని, శిల్ప, బిందు, స్వాతి, దుర్గ, స్ఫూర్తి, సునామీ (పరమేశ్వరి), లావణ్య....
- బద్రి, కిష్టఫర్, హరి, మురళీ, రవికాంత్, పాండే, సంపత్, వసంత్, నాగేశ్వరరావులకు...
శాంతిమేడమ్ (గూడూరు) ...

తమ్ముడూ అని అభిమానించే ...
సుబ్బారావన్న, శేషుబాబన్న, రవీంద్రన్న, మిరియాలన్న, సుధాసుందర్ ...

అన్నా అని అప్యాయంగా పలకరించే...
మహి, సురేశ్, శ్రీను, విజయ్, శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, భగ్గు, నాగబాబు, బుజ్జి, నాగమణి...
సిద్ధు, సాయి, నితిష్, అక్షయ్, షఫీ... ఇంకా తమ్ముల్లందరికీ ...

ప్రియమిత్రులు
సౌమ్యాఫ్రాన్సిస్ ... శ్రీలక్ష్మీమోహన్ గార్లకు... శ్రీమన్నారాయణ, కిశోర్‌లకు ...
రాజేంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, ప్రతాప్, వేంకటాద్రి, ...రఘు... నీరజ...

నన్ను తనంతటవాడిని చేయాలని పరితపించే పూజ్యగురువులు విష్ణుశర్మసార్ పాదపద్మాలకు ...
ఆప్యాయతను చూపే రాధన్న, చంద్ర, రవి, కుమార్, శ్రీను, గంగాధర్, పూర్ణామాస్టారు, సాంబశివరావన్న, నరసింహా...

చివరకు ...
నన్ను నన్నుగా కాక వాళ్లలాగా చూసుకుంటూ ఇప్పటివరకు వెన్నంటి ఉన్న...
శిరీషాకళ్యాణ్ (డైరెక్టర్), మణిగోపాలకృష్ణ, పారూఅనిల్ (కలెక్టర్), సుసన్నాప్రకాశ్ (ఆఫీసర్),
జరీనాసుబ్బారావు... ప్రదీప్... కిశోర్... దినేష్...

ఇంకా ...
మిత్రులందరికీ ...
మరియు
కుటుంబ సభ్యులందరికీ ...

మీ ...
భరత్ రావిపాటి

...అమ్మకి

1. పరిచయం

2. యంత్రానువాదం
- సత్తాక వర్గీకరణ

3. తెలుగు నామవాచకాలు : సత్తాక వర్గీకరణ

4. నామాల సత్తాక వర్గీకరణ - సమస్యలు

5. ముగింపు

ఉపయుక్త గ్రంథసూచి

అనుబంధం

విషయసూచిక

1. పరిచయం (1-28)

1.1. అధ్యయనాంశం - 01

1.2. లక్ష్యం - పరిధి - 02

1.3. పూర్వ పరిశోధనలు - 05

1.4. అధ్యయన సామగ్రి - 14

1.5. అధ్యయన పద్ధతి - 16

1.6. అధ్యయన ప్రయోజనం - 24

1.7. అధ్యాయ విభజన - 27

2. యంత్రానువాదం - సత్తాక వర్గీకరణ (29-73)

2.1. యంత్రానువాదం - 29

2.1.1. యంత్రానువాద పరిచయం

2.1.2. సంప్రదాయక నిఘంటువు - యంత్రానుగత నిఘంటువు

2.1.3. ఇంగ్లీషు - తెలుగు యంత్రానువాదం

2.1.4. భారతీయ భాషల యంత్రానువాదం

2.1.5.యంత్రానువాద సమస్యలు

2.2. సత్తాక శాస్త్రం (Ontology) - 40

2.2.1. సత్తాక శాస్త్ర (Ontology) పరిచయం

2.2.2. Ontology : నైఘంటిక అర్థాలు

2.2.3. Ontology : అధ్యయన అంశాలు

2.2.4. Ontology నమూనా

2.2.5. సత్తాక వర్గీకరణ నిర్మాణం

2.2.6. సత్తాక వర్గీకరణ ఉపయోగాలు

2.2.7. భాషాభాగాలు -సత్తాక వర్గీకరణ

2.2.7.1. విశేషణాల సత్తాక వర్గీకరణ
2.2.7.2. అవ్యయాల సత్తాక వర్గీకరణ
2.2.7.3. క్రియల సత్తాక వర్గీకరణ
2.2.7.4. నామవాచకాల -సత్తాక వర్గీకరణ

2.3. నామవాచకాల స్వరూప స్వభావాలు - 65
2.3.1. నామవాచకం
2.3.1.1. లింగం
2.3.1.2. వచనం
2.3.1.3. విభక్తి
2.3.2. నామవాచకాల రకాలు
2.3.3.నామవాచకాలు ఏర్పడే విధానం

3. తెలుగు నామవాచకాలు : సత్తాక వర్గీకరణ (75-381)
3.1. నామవాచకాల సత్తాక వర్గీకరణ - 75
3.1.1. మూర్త వాచకాలు (CONCRETE)
3.1.1.1. జీవం ఉన్నవి
3.1.1.1.1. జంగమాలు (జంతుజాలం) (Fauna)
3.1.1.1.1.1. మనుష్యులు
3.1.1.1.1.2. అమనుష్యులు
3.1.1.1.1.2.1. జంతువులు
3.1.1.1.1.2.2. పక్షులు
3.1.1.1.1.2.3. క్రిమికీటకాలు
3.1.1.1.1.2.4. సూక్ష్మజీవులు

3.1.1.1.2. స్థావర వాచకాలు

3.1.1.1.2.1. వృక్షజాలం (Flora)

3.1.1.2.1.1. భూరుహాలు

3.1.1.2.1.2. జలరుహాలు

3.1.1.2.1.3. ఉభయరుహాలు

3.1.1.1.2.2. జైవికమైనవి (జీవ పదార్థాలు)

3.1.1.1.2.2.1. శరీర (దేహ) భాగాలు

3.1.1.1.2.2.2. జీవ పదార్థాలు

3.1.1.2. జీవం లేనివి

3.1.1.2.1. స్థలవాచకాలు

3.1.1.2.1.1. భూభాగం (భూ ప్రాంతం)

3.1.1.2.1.2. జల భాగం(జల ప్రాంతం)

3.1.1.2.1.3. ఆకాశ భాగం

3.1.1.2.2. పదార్థాలు

3.1.1.2.2.1. ఘన పదార్థాలు

3.1.1.2.2.2. ద్రవ పదార్థాలు

3.1.1.2.2.3. వాయు పదార్థాలు

3.1.2.0. అమూర్తవాచకాలు (ABSTRACT)

3.1.2.1. బౌద్ధికమైనవి

3.1.2.2. లక్షణాలు

3.1.2.3. నైపుణ్యాలు

3.1.2.4. ఆదర్శాలు

3.1.2.5. కాంతిగత వాచకాలు

3.1.2.6. వర్ణవిశేషాలు

3.1.2.7. రుచులు

3.1.2.8. దిశలు (దిక్కులు)

3.1.2.9. స్థితి

3.1.2.10. కాలగత నాచకాలు

3.1.2.11. గణన వాచకాలు (గణనీయాలు)

3.1.2.12. సంఘటనలు

3.1.2.13. చర్యలు/ కార్యకలాపాలు

3.1.2.14. విధానం

3.1.2.15. ధ్వన్యనుకరణాలు/ధ్వనులు

3.1.2.16. మానవ సంబంధి

3.1.2.17. పరిభాష

3.1.3. నామసంజ్ఞాసూచి NER

3.2. నామవర్గీకరణ రేఖాచిత్రపటాలు - 191

3.3. నామవాచకాలవర్గీకరణ విభాగాలు : ఉదాహరణలతో - 249

3.4. సత్తాక పరమైన అర్థలక్షణాలు - సంక్షిప్త సూచికలు - 289

3.5. సత్తాక వర్గీకరణ అర్థలక్షణ నిర్మాణాలు - 299

4. నామాల సత్తాక వర్గీకరణ - సమస్యలు (383-404)

4.1. పదగత సమస్యలు

4.2. వాక్యగత సమస్యలు

4.3. లింగ నిర్ధారణ సమస్యలు

4.4. వచన సమస్యలు

4.5. మూల, లక్ష్య భాషలలో సమానార్థక పదాల సమస్యలు

4.6. సాంస్కృతిక వస్తు పరమైన సమస్యలు

4.7. అర్థ లక్షణాల సమస్యలు

4.8. నామ పదబంధ సమస్యలు

4.9. అర్థసందిగ్ధత సమస్యలు

4.10. భావ వ్యక్తీకరణ సమస్యలు

4.11. వ్యవహారంలో అక్షరాల తారుమారు

4.12. భాషాపర సమస్యలు

4.13. యంత్రానుగతిక సూచనలు

5. **ముగింపు** - 405

ఉపయుక్త గ్రంథసూచి - 411

అనుబంధం (Appindex) - (417-963)

i) సత్తాక వర్గీకరణ చేసిన నామవాచకాలు

(Data of the Ontological classifcation of nouns)

* * *

1. పరిచయం

1.1. అధ్యయనాంశం (Topic)

"తెలుగులో నామవాచకాల సత్తాక వర్గీకరణ (An Ontological Classification of Telugu Nouns)" అనేది శీర్షిక, "ఇంగ్లీషు-తెలుగు యంత్రానువాద సందర్భంగా (In the context of English-Telugu Machine Translation)" అనేది ఉపశీర్షిక. ప్రస్తుత అధ్యయనాంశం ఇంగ్లీషు, తెలుగు యంత్రానువాదానికి సంబంధించినది.

యంత్రానువాదానికి అనుగుణంగా తెలుగు నామవాచకాలను సత్తాక వర్గీకరణ చేసి, అవి ఏ విధంగా వస్తాయో వివరించడం, వాటి ద్వారా వస్తున్న సమస్యలను గమనించడం, యంత్రానికి ఇవ్వవలసిన కొన్ని సూచనలను తెలియజేయడం ఈ అధ్యయనంలో జరుగుతుంది.

అనువాదం చేయటానికి అనువాదకుడికి రెండు భాషల (ద్వి భాషా) పరిజ్ఞానం (Billingual Knowledge) అంటే మూల, లక్ష్య భాషల పరిజ్ఞానం (Source and Target Language) ఉండాలి. అనువాదం చేసేటప్పుడు అనువాదకుడికి ఏవైనా సందేహాలు ఉంటే వాటిని తనకున్న (అనుభవం) పరిజ్ఞానంతోను లేదా నిఘంటువుల సహాయంతోను వాటిని నివృత్తిచేసుకొని ముందుకు సాగటం (అనువదించటం) జరుగుతుంది. ఈ నేపథ్యంతో పరిశీలించినప్పుడు యంత్రానికి ఏ భాషా పరిజ్ఞానం ఉండదు. కనుక, అందులో మనం పొందు(పరిస్తేగాని) పరిచి, దానిని యంత్రం ఉపయోగించుకొని సరిగా పని చేయించుకోవలసిన బాధ్యత కూడా మనమీదే ఉంటుంది. కనుక దానికి ప్రతి భాషా జ్ఞానాన్ని, అందులో ఉన్న చిన్నచిన్న విషయాలతో సహా మనం అందచేయవలసి ఉంటుంది. అలా (యంత్రానికి కావలసిన జ్ఞానాన్ని/సమాచారాన్ని (information) ఇవ్వగలిగినప్పుడు) చేయగలిగినప్పుడే యంత్రానువాదం సులభమై, సరైన చక్కని ఫలితాలను ఇవ్వగలదు. ఈ నేపథ్యంతో యంత్రానికి అనుగుణంగా, యంత్రానువాదం సుగమం అయ్యే విధంగా పరిశీలించి, తెలుగు నామవాచకాలను అర్థ పరమైన లక్షణాలతో సత్తాక వర్గీకరణ చేయటమే ఈ అధ్యయన అంశం.

1.2. లక్ష్యం - పరిధి (Aim & Scope)

ఈ అధ్యయనంలో తెలుగు నామాలను, దానికున్న అనేక (వివిధ) అర్థాలను (senses) పరిశీలించి, యంత్రానికి అనుగుణంగా వాటిని వర్గీకరణచేసి, పదాల అర్థసందిగ్ధత (ambiguity)ని నియంత్రించే యంత్రానుగత నిఘంటువును తయారుచేయటం, అందులో భాగంగా సత్తాక వర్గీకరణ నిఘంటువు (Ontological Dictionary) ను నిర్మించే ఉద్దేశంతో ప్రణాళికను తయారుచేసే విధంగాను, దీనిలో భాగంగా ఉన్న నామ సంజ్ఞావాచకాలను తెలియజేసే పదాలను (Named Entity Recogniser, NER) గూర్చి కొంతవరకు చర్చ చేయడం ఈ అధ్యయనంలో సాగుతుంది.

ఏ భాషకైనా సంపద ఆ భాషలోని పదాలు (పదసంపద). మారుతున్న కాలానికి, సమాజానికి అనుగుణంగా (శాస్త్ర సాంకేతిక రంగాల ఆధారంగా) భాషలోని పదస్వరూపం మారుతుంది. ఒక పదం అనేక విధాలుగా ప్రయోగింపబడే అవకాశం ఉంది. తెలుగుభాషా భాగాలైన నామ, సర్వనామ, విశేషణం, అవ్యయం, క్రియలలో ఒక పదం తమ రూపాన్ని అదేవిధంగా మరికొన్ని మార్పులతోను వేరే భాషాభాగంగా ప్రవర్తించటం జరుగుతుంది. ఇలాంటి సందర్భాలలో అవి ఏవిధంగా ప్రవర్తిల్లుతున్నాయో గమనిద్దాం.

ఉదా. 1. a) కొట్టు - నామం (noun)
కొట్టు - క్రియ (verb)

b) పెరుగు - నామం (noun)
పెరుగు - క్రియ (verb)

2. a) కొట్టుట - క్రియ (verb)
b) పెరుగుట - క్రియ (verb)

3. a) కొట్టు + అటం/అడం - కొట్టటం/కొట్టడం - నామం (noun)
b) పెరుగు + అటం/అడం - పెరగటం/పెరగడం- నామం (noun)

తిను + అటం/అడం - తినటం/తినడం - నామం (noun)

వెళ్లు + అటం/అడం - వెళ్లటం/వెళ్లడం - నామం (noun)

పై ఉదాహరణలో, 1లో 'కొట్టు, పెరుగు' అనే పదాలు నామం, క్రియ అనే రెండు వేర్వేరు భాషా భాగాలుగా కనిపిస్తున్నాయి. అవే పదాలు 2లో 'ట' చేరటం వలన 'కొట్టుట, పెరుగుట'లుగా మారి కేవలం క్రియలుగానే ప్రవర్తిల్లుతున్నాయి. అలాగే అవే పదాలు 3లో 'అటం/అడం' చేరటంవలన 'కొట్టటం/కొట్టడం, పెరగటం/పెరగడం' అనే నామాలుగా ప్రవర్తిల్లుతున్నాయి. ఇవి క్రియా రూపాలుగా కనిపిస్తున్నప్పటికి, నామం యొక్క విధిని నిర్వహిస్తూ ఉంటాయి (పనిని చేస్తూ ఉంటాయి.)

ఈ విధంగా పదాలు ఒకే స్థితిలో గాక, ప్రత్యయాలు చేరటంవలన, కోల్పోవటం వలన అవి వాటి రూపాలను (భాషాభాగాలను) మార్చుకుంటున్నాయి. కనుక పదాలను బట్టి అవే ఏ భాషా భాగాలో గుర్తించటం ఇలా ఒక్కొక్కసారి కష్టమవుతుంది.

కనుక ఇటువంటి వాటిని వాక్య ప్రయోగాలను బట్టే అది నామవాచకం, క్రియయో, మరే భాషాభాగమో తెలుసుకోవచ్చు.

ఉదా. 1. a) వాడు **కొట్టుకు** పోతున్నాడు. (దుకాణానికి) - నామం

b) వాడు **కొట్టుకు**పోతున్నాడు. (ప్రవాహంలో) - క్రియ

c) వాడిని **కొట్టు.** - క్రియ

2. a) **పెరుగు** చాలా పుల్లగా ఉంది. - నామం

b) మొక్కలు **పెరుగు**తున్నాయి. - క్రియ

3. అది ***పెరగడం*** నేను చూశాను. - నామం

అనగా పదాలు కేవలం భాషాభాగాలు మార్చుకుని విస్తృ తార్థంలో ప్రయోగించబడుతున్నాయి. అంతేగాక ఒకే భాషాభాగమై ఉండి కూడా విస్తృతార్థాలను కలిగి ఉంటాయి. అంటే ఇవి నామంగానే ప్రవర్తిల్లుతూ, భిన్న అర్థాలను చూపిస్తూ ఉంటాయి. అంటే ఇవి వేరువేరు అర్థభేదాలను **(senses)** కలిగి ఉన్నట్లు. దీనిని బట్టి పదాలు మరింత అర్థ విస్తృతిని కలిగి ఉంటాయని చెప్పవచ్చు.

పై ఉదాహరణల్లో ఒక పదం తన భాషాభాగాన్ని మార్చుకోవటం కనిపించింది.

ఇక ఈ కింది ఉదాహరణల్లో ఒక పదం ఒకే భాషాభాగమై ఉండి, భిన్న అర్థాలను కలిగిఉండటం కనిపిస్తుంది.

ఉదా. 1. a) పన్ను = దంతం (teeth) - నామం

b)పన్ను= ఏదైనా వస్తువుకు ప్రత్యేకంగా చెల్లించే రుసుము, పన్ను(tax)- నామం

2. a) పాలు = పాలు (క్షీరం) (milk) - నామం

b) పాలు = భాగం (part) - నామం

c) పాలు = కలిసిపోవటం (part) - నామం (నేలపాలు, అడవిపాలు)

ఉదా. వాక్యాలు. 1) అతడికి **పన్ను** వేశారు.

2) నా **పాలు** నాకివ్వు.

పై ఉదాహరణ వాక్యం 1లో 'పన్ను' అనే దానికి 'దంతమా!, రుసుమా!' అని ఏదో ఒకటి నిర్ణయించడం కష్టం. ఇక్కడ ఒక అర్థంలో అతడికి పన్ను పాడైతే మళ్లీ కొత్త పన్ను(దంతం-teeth) వేశారని, మరో అర్థంలో అతడికి tax వేశారనే అర్థం వస్తుంది. కనుక ఇక్కడ 'పన్ను' ఏ అర్థంలో ప్రయోగించబడిందో పై వాక్యాన్ని బట్టి చెప్పటం కష్టం.

పై ఉదాహరణ వాక్యం 2 లో 'పాలు' అనే దానికి పూర్తిగా 'క్షీరమా!, భాగమా!' అని రెండింటిలో ఏదో ఒక దానిని నిర్ణయించడం కష్టమవుతుంది. ఒక అర్థంలో పాలు ఇవ్వమని, రెండవ అర్థంలో భాగమివ్వమని అర్థం. ఇలా ఇక్కడ రెండర్థాలు ద్యోతకమవుతున్నాయి. కావున ఇక్కడ 'పాలు' ఏ అర్థంలో ప్రయోగింపబడిందో తెలుసుకోవటానికి తప్పనిసరిగా అది ప్రయోగించిన సందర్భాన్ని అనుసరించే అర్థమవుతుంది. అయితే ఇలాంటి సందర్భాల్లో అనువాదకుడు తనకున్న జ్ఞానంలోంచి సరిగా అనువదిస్తాడు. అయితే మరి యంత్రం కూడా అంతటి సరిగా అనువదిస్తుందా!

అంటే యంత్రం స్వయం ప్రతిపత్తి కలిగినది కాదు కాబట్టి, మనం ఇచ్చే సూచనల (నియమ నిబంధనల) మేరకే అది గుర్తించి అనువాదం చేయగలుగుతుంది. కనుక నామాలలో వచ్చే ఇటువంటి అర్థసందిగ్ధతను (ambiguity) తొలగించటం లేదా తగ్గించే దిశగా తెలుగు నామవాచకాల పూర్తి స్వరూప స్వభావాలను అధ్యయనం చేస్తూ, వాటిని వర్గాలుగాను (Groups), అర్థ లక్షణాలను (Semantic features) ద్వారా వివరిస్తూ యంత్రానువాదం సమర్థవంతంగా జరగటానికి కావలసిన నామవాచకాల సత్తాక వర్గీకరణ నిఘంటువును నిర్మించడానికి అవసరమైన విధంగా నామాలను వర్గీకరించడమే ఈ అధ్యయన లక్ష్యం.

1.3. పూర్వ పరిశోధనలు (Review of the Literature)

'సత్' అంటే ఉనికి అని అర్థం. 'సత్తాక' అంటే ఉనికిని తెలుసుకోవడం. సత్తాక వర్గీకరణ అనగా ఒక వస్తువు యొక్క ధర్మాలను/లక్షణాలను అనుసరించడం ద్వారా ఆ వస్తువును గుర్తించడం. నామవాచకాల సత్తాక వర్గీకరణ అనగా నామాల అర్థలక్షణాలను బట్టి వర్గీకరణ చేయడం.

ఈ విధంగా వర్గీకరణ చేయబడిన నిఘంటువులు ఎక్కువగా లేవని చెప్పవచ్చు. ఏవో కొన్ని భాషలకో, కొన్ని విషయాలకో, కొన్ని శాస్త్రసంబంధమైన అంశాలకో లోబడి పరిమితంగా ఈ విధమైన విభజన జరిగిందనవచ్చు. సాధారణంగా ఏ భాషలోనైనా వస్తువు యొక్క స్వభావానికి తగినట్లుగా వస్తునామాలు ఉండడంలేదు.

ఉదాహరణకు : గోడ (wall) అనే దానిని పరిశీలించినట్లైతే, ఈ నామంలో వస్తువు స్వరూప స్వభావాలను తెలిపే అంశాలు ఏమి గోచరించడంలేదు. గోడ అనగా అడ్డుగా ఉండునది. అయితే అడ్డుగా ఉన్న ప్రతిది గోడకాదు. ఇది కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగిఉంటుంది. గోడ అనగా కేవలం అడ్డుగా ఉండడమే ప్రధాన లక్షణం కాకుండా రాళ్లు, సిమెంటు, ఇసుక, మట్టిలాంటి పదార్థాలతో నిలువుగా కట్టి, అవతలి వస్తువులు కనిపించకుండా గట్టిగా, బలంగా ఏర్పాటు చేయబడినదని తెలుసుకోవచ్చు. అయితే ఈ లక్షణాలన్నీ 'గోడ' అనే నామంలో స్ఫురించడంలేదు. అలాగే బల్ల, కుర్చీ, సోఫా, మంచం. వీటిని పరిశీలిస్తే వీటి ఆకార స్వరూప స్వభావాలలో కొద్దిపాటి తేడాలు తప్ప ఇవన్నీ ఒకే విధంగా తయారుచేసినవే. వీటిలో ఆ పేర్లను బట్టి పదార్థ స్వరూప స్వభావాలను చెప్పవచ్చు. కాని స్వరూప స్వభావాలను బట్టి నామం ఏర్పడలేదు. కనుకు ఈ విధంగా పరిశీలించినట్లైతే పదార్థ ధర్మాలను బట్టి నామాలు ఏర్పరచడం జరగలేదని చెప్పవచ్చు.

కాని సంస్కృతం లాంటి భాషలలో వస్తు స్వరూపస్వభావాలను బట్టి వాటి నామాలు ఏర్పడ్డాయనవచ్చు. కేవలం నామాలను ఈ విధంగా వర్గీకరిస్తూ మొట్టమొదటగా నిఘంటు నిర్మాణం చేసింది కూడా సంస్కృత భాషేనని చెప్పవచ్చు.

I) అమరకోశం :

అమరకోశం సంస్కృత భాషలో రచింపబడ్డ నిఘంటువులలో ప్రసిద్ధమైందీ, ప్రామాణిక మైనది మాత్రమే కాదు ప్రాచీనమైనది కూడా. అమరసింహుడు నామలింగానుశాసనం అను పేరుతో సంస్కృతంలో రచించాడు. దీని అసలు పేరు 'నామాలింగాను శాసనము'. అయినా ఇది గ్రంథకర్త పేరుతో 'అమరకోశము'గానే ప్రచారాన్ని పొందింది.

అమరకోశం మొట్టమొదటి సత్తాక వర్గీకరణ నిఘంటువు (Ontological Dictionary) అని చెప్పవచ్చు. ఇందులో సంస్కృత నామాలను ఆయా వర్గాలుగా విభజించి పొందుపరచడం జరిగింది.

సంస్కృతంలో ప్రతి పదం మూలధాతువు నుండి ఏర్పడుతుంది. కనుక ప్రతి పదం ఏర్పడడమే దాని మూల/ముఖ్య లక్షణాలను ఆధారంగా చేసుకొని ఏర్పడుతుంది. ఈ విధంగా పదాల ఏర్పడడం (నిర్మాణం) తక్కిన భాషలలో జరగలేదనవచ్చు.

సంస్కృతంలో ప్రతి వస్తువు యొక్క నామం సత్తాక వర్గీకరణను తెలియజేస్తుంది అనవచ్చు. తెలుగు ద్రవిడ భాషా కుటుంబం అయినప్పటికి సంస్కృతంలోని పదాలు తెలుగు ప్రత్యయాలు చేరి తెలుగు పదాలుగా మారిపోయాయి.

సంస్కృతంలోని నామాలను పరిశీలించినట్లైతే...

పక్షి : పక్షికి విహంగం, పక్షి అని పేర్లు. 'విహంగమనగా విహాయసా గచ్ఛతీతి విహంగః', అనగా ఆకాశమున పోవునది అని అర్థం. అలాగే పక్షి అనగా 'పక్ష్యా వస్యస్త ఇతి పక్షీ'. రెక్కలు కలిగినది అని అర్థం. కాని ఇక్కడ పక్షి, విహంగం పర్యాయపదాలైనప్పటికి రెండింటిలో తేడాలున్నాయి. రెక్కలు కలిగిన ప్రతిదీ పక్షి అవుతుంది. నెమలి, కోడి లాంటి పక్షులు ఆకాశంలో సంచరించవు. కనుక ఇవి 'విహంగాలు' కావు. కనుక ఈ పదాల ద్వారా వాటి లక్షణాలు ప్రస్ఫుటమవుతున్నాయి.

వృక్షజాతులు : అలాగే వృక్షజాతులలో కూడా ఈ భేదాలు కనిపిస్తున్నాయి. వీటిలో ఫలించుట, పుష్పించుట అనేక లక్షణాలను బట్టి వివిధ రకాలుగా వ్యవహరిస్తున్నారు.

కేవలం ఫలింపగానే చెడిపోయే అరటి, వరి మొదలైన వాటిని ఓషధులు అని వ్యవహరిస్తున్నారు. 'ఓషం దాహం ధయంతీతి ఓషధ్యః ।'

పుష్పాలు లేక ఫలాలతో కూడిన పనస, మేడి మొదలైన వానిని వనస్పతి అని వ్యవహరిస్తున్నారు. 'వనస్యపతిః వనస్పతిః ।'

పుష్పాలవలన పుట్టిన ఫలాలతో కూడిన మామిడి లాంటి వాటిని వానస్పతి అని వ్యవహరిస్తున్నారు. 'వనస్పతౌ భవః వానస్పత్యః ।'

అలాగే ఆహారాలను కూడా అవి తినే తీరును బట్టి భోజ్యం, భక్ష్యం, లేహ్యం, చోష్యం, ద్రవ్యం అనే విధంగా విభజించారు.

ఇలా ప్రతి వస్తువుకు దాని ధర్మాలను బట్టే నామాలు ఏర్పడ్డాయనవచ్చు.

ఉదాహరణకు మరికొన్నింటి పరిశీలిస్తే ...

i) మనుష్యులు : "మనుష్యామానుషామర్త్యామనుజామానవానరాః ।"(అమరకోశము: 352)

మనుష్యులను మానుషులు, మర్త్యులు, మనుజులు, మానవులు, నరులు అని పిలుస్తున్నారు.

1) మనుష్యులు, మానుషులు - మనోరపత్యాని మనుష్యాః, మానుషాశ్చ ।
- మనువు కొడుకులు గనుక మనుష్యులు, మానుషులు

2) మర్త్యాః - మ్రియంతి ఇతి మర్త్యాః । - మృతిని పొందువారు

3) మర్త్యాః - మర్తో భూలోకః తత్రభవాః మర్త్యాః ।
- భూలోకంలో పుట్టినవారు

4) మనుజాః - మనోర్జాతా మనుజాః । - మనువు వలన పుట్టినవారు

5) మానవాః - మనోరిమే మానవాః । - మనువు సంబంధమైనవారు.

6) నరాః - నృణంతి నయంతి సర్వం స్వనశమితి నరాః ।
- అన్నియు తమ వశమున పొందించుకొనువారు.

ii) పురుషులు : "స్యుఃపుమాంసఃపఞ్చజనాఃపురుషాఃపురుషానరః ।"(అమరకోశము:353)

పురుషులను పుమాంసులు, పంచజనులు, పురుషులు నరులు అని వ్యవహరిస్తున్నారు.

1) పుమాంసః - పాంతి స్త్ర్యాదికమితి పుమాంసః ।
- స్త్రీలు మొదలైనవారిని రక్షించువారు

2) పంచజనాః - పంచభిః పృథివ్యాదిభిర్జాయంత ఇతి పంచజనాః ।
- పృథివి మొదలైన పంచభూతములచే పుట్టువారు

3) పురుషాః - పురంతి ప్రాణినామగ్రే గచ్ఛంతీతి పురుషాః ।
- ప్రాణులకెల్ల అగ్రేసరులు, కనుక పురుషులు

4) నరః - నయంతి ఇతి నరః । - అన్నిటిని స్వవశము పొందించుకొనువారు.

iii) స్త్రీలు : "స్త్రీయోషీ దబలా యోషా నారీ సీమన్తినీ వధూః,

ప్రతీపదర్శినీ వామా వనితా మహిళా తథా ।" (అమరకోశము : 353)

స్త్రీలను స్త్రీ, యోషిత, అబల, యోషా, నారీ, సీమంతిని, వధు, ప్రతీపదర్శిని, వామ, వనిత, మహిళ అని వ్యవహరిస్తున్నారు.

1) స్త్రీ - స్త్యాయతిసంఘాతోభవతస్యాంగర్భ ఇతిస్త్రీ ।
- దీనియందు గర్భం కూర్పబడును.

2) యోషిత - యౌతి పుంసా యోషిత్ । - పురుషునితో కూడుకొనునది

3) అబల - అల్పం బలమస్యాఃఅబలా । - అల్పమైన బలము కలిగినది
4) నారీ - నృణాతి నయతి స్వవశం పురుషమితి ।
- పురుషుని వశము చేసికొనునది
5) సీమంతిని - సీమంతం కేశవిథీ అస్యాఇతి సీమన్తినీ । - పాపట కలిగినది
6) వధూఃఊహ్యతే భర్త్రేతి వధూఃI - పురుషునిచేత వహింపబడునది
7) ప్రతిపదర్శనీ - ప్రతీపం వక్రం ద్రష్టుం శీలమస్యా ఇతి ప్రతిపదర్శినీ ।
- వక్రంగా ఆలోచించునది
8) వామా - వామత్వేన వక్రస్వభావత్వేన రమ్యత్వేన వా వామా ।
- వక్రశీలమైనదిగాని రమ్యమైనదిగాని వాము.
9) వనిత - వనతి పురుషమితి వనితా । - పురుషుని పొందునది
10) మహిళ - మహ్యత ఇతి మహిళా । - ఆదరింపబడునది.

iv) కన్య : "కన్యాకుమారీ ।" (అమరకోశము : 357)

కన్యను కన్య, కుమారి అని వ్యవహరిస్తున్నారు.
1) కన్య - కన్యతే కామ్యత ఇతి కన్యా । - కోరబడునది కన్యా.
2) కుమారి - కుమారయతి క్రీడయతీతి కుమారీ। - క్రీడించునది
3) కుమారి - కుత్సితో మారో2స్యా ఇతి కుమారీ। - మన్మథుని తిరస్కరించునది.

v) జంగమాలు : "చరిష్ణు జఙ్గమ చరం త్రస మిఙ్గం చరాచరమ్।" (అమరకోశము: 670)

జంగమాలను చరిష్ణు, జంగమం అని వ్యవహరిస్తున్నారు. అనగా తిరిగే స్వభావం కలిగిన మనుష్యులు, జంతు పశుపక్ష్యాదులన్నీ కూడా జంగమాలే.
1) చరిష్ణు - చరతి తాచ్ఛీల్యేనేతి చరిష్ణు । - చరించు స్వభావం కలది
2) జంగమం - భృశం గచ్ఛతీతి జంగమం । - మిక్కిలి తిరుగునది.

vi) జంతువు : "ప్రాణీ తు చేతనో జన్మీ జన్తు జన్యు శరీరిణఃI" (అమరకోశము: 110)

జంతువులను ప్రాణి, చేతనము, జంతువు, శరీరణము అని వ్యవహరిస్తున్నారు.
1) ప్రాణీ - ప్రాణో2స్యాతీతి ప్రాణీ । - ప్రాణము కలిగినది
2) చేతన - చేతతీతిచేతనఃI - ఎరుగునది
3) జంతుఃI - జాయతే ఇతి జంతుఃI - పుట్టునది
4) శరీరణఃI - శరీరమస్యాస్తీతి శరీరీ । - శరీరము కలది

vii) **పక్షి : "ఖగేవిహంగ విహగ విహంగమ విహాయసఃI,**
శకున్తి పక్షి శకుని శకున ద్విజాఃI.

పతత్రి పత్రి పతగ పతత్పత్త్రరథాణ్డజాఃు,

నగౌకో వాజి వికిర వి విష్కిర పతత్రయఃు ।" (అమరకోశము: 346)

పక్షిని ఖగము, విహంగము, పక్షి, ద్విజఃు అని వ్యవహరిస్తున్నారు.

1) ఖగఃు - ఖే గచ్ఛతీతి ఖగఃు । - ఆకాశమందు పోవునది
2) విహంగఃు - విహాయసా గచ్ఛతీతి విహంగఃు । - ఆకాశమున పోవునది
3) పక్షి - పక్షా ్య వస్యస్త ఇతి పక్షీ । - రెక్కలు కలిగినది
4) ద్విజఃు - అండరూపేణ పక్షిరూపేణ చ ద్విర్జాయత ఇతి ద్విజఃు ।
- గ్రుడ్డుగాను, పక్షిగాను రెండుమార్లుగా పుట్టునది.

viii) **మధుపము:** "**మధువ్రతో మధుకరో మధులి ణ్మధు పాళినఃు,**

ద్విరేఫ పుష్పలి డభృజ్జషట్పద భ్రమ రాళయఃు ।"(అమరకోశము: 344)

తుమ్మెదలను మధువ్రతము, మధుకరము, మధులి, మధుపాళినము, ద్విరేఫము, పుష్పలి, భృంగము, షట్పదము, భ్రమరము అను పేర్లతో వ్యవహరిస్తునారు.

1) మధువ్రతఃు - మధు పుష్పరసం వ్రతయతి భుఙ్క్తే మధువ్రతఃు ।
- పూ తేనెను భుజించునది.
2) మధుకరఃు - మధుకరోతీతి మధుకరఃు । - పూతేనెను చేయునది
3) మధుఃు - మధు లేఢీతీ మధు । - పూతేనెను ఆస్వాదించునది
4) మధుపఃు - మధు పిబతీతీ మధుపఃు । - పూతేనెను పానము చేయునది.
5) అళీ - అలతి భూషయతి పద్మాదిక మితి అళీ ।
- పద్మాదులను అలంకరించునది.
6) షట్పదఃు - షట్పదాన్యస్యేతి షట్పదఃు । - ఆరు కాళ్లు కలది
7) ద్విరేఫఃు - అస్య భ్రమర ఇతి నామ్ని ద్వౌ రేఫౌస్త ఇతి ద్విరేఫఃు ।
- భ్రమరమను తన పేరునందు రెండు రేఫములు కలది.

ix) **నెమలి :** "**మయూరో బర్హిణో బర్హీ నీలకణ్ఠో భుజఙ్గభుక్,**

శిఖావల శ్శిఖీ కేకీ మేఘనాదానులాస్యపి ।" (అమరకోశము: 345)

నెమలికి మయూరం, బర్హిణం, బర్హి, నీలకంఠి, భుజంగభుక్కు, శిఖావళం, శిఖి, కేకి, మేధనాదానులాసి అని పేర్లతో వ్యవహరిస్తున్నారు.

1) మయూరఃు - మీనాతి సర్పాన్ మయూరఃు । - సర్పాలను హింసించునది.
2) బర్హిణఃు, బర్హీ - బర్హమస్యాస్తీతి బర్హిణఃు । - పించము కలది
3) నీలకంఠఃు - నీలఃకంఠో2స్య నీలకంఠఃు । - నల్లని మెడగలది
4) భుజంగభుక్ - భుజంగాన్ భుఙ్క్తే భుజంగభుక్ । - సర్పములను హింసించునది
5) శిఖావళఃు,శిఖి-శిఖాచూడా అస్యాస్తీతి శిఖావళఃు ।-చుంచుగలది,శిఖావళము, శిఖి

6) కేకి - కేకారవో2స్యాస్తీతి కేకీ । - కేకారవము కలది
7) మేధనాదానులాసి - మేఘనాదమనుల సతీతీ మేఘనాదానులాసీ ।
- మేఘధ్వనిని గూర్చి క్రీడించునది.

x) స్థావరాలు : "స్థావరో జఙ్గమేతరః ।" (అమరకోశము: 670)

స్థావరాలు అనగా స్థిరంగా ఉండేవి అని అర్థం.
1) స్థావరః - తిష్ఠతి తాచ్ఛీల్యేనేతి స్థావరః । - స్వభావముననే కదలకుండునది.

xi) వృక్షం : "వృక్షో మహీరుహ శ్శాఖీ విటపీ పాదపస్తరుః

అనోకహః కుటస్సాలః పలాశీ ద్రుద్రుమాగమాః ।" (అమరకోశము: 237)

1) వృక్షః - వృశ్చ్యతే ఛిద్యత ఇతి వృక్షః । - ఛేదింపబడునది
2) మహీరుహః- మహ్యాం రోహతీతి మహీరుహః। - భూమియందు మొలచునది
3) శాఖీ - శాఖాః అస్య సంతీతి శాఖీ । - కొమ్మలు కలిగినది
4) విటపాః - విటపాః అస్య సంతీతి విటపీ । - కొమ్మలు కలది
5) పిదపాః -పాదైర్మా లైఃజలంపిబతీతిపిదపాః। -వేళ్లచే జలమును పానము చేసేది.

xii) "వానస్పత్యః ఫలైః పుష్పా ద్వనస్పతిః" । (238)

1) వానస్పత్యం - వనస్పతౌ భవః వానస్పత్యః ।
- పుష్పమువలన పుట్టిన ఫలములతో కూడినది. ఉదా. మామిడి మొదలైనవి
2) వనస్పతిః - వనస్యపతిః వనస్పతిః। - పుష్పములు లేక ఫలములతో కూడినది. ఉదా. పనస, మేడి మొదలైనవి వనస్పతి అనబడును.

xiii) "ఓషద్యః ఫలపాకాన్తాః ।" (238)

ఓషధ్యం - ఓషం దాహం ధయంతీతి ఓషధ్యః । - ఫలింపగానే చెడిపోవునది.
ఉదా. అరటి, వరి మొదలైన ఓషధుల పేర్లు.

కనుక అమరకోశంలో ప్రతి నామం వస్తుధర్మాలను బట్టి ఏర్పడిందని చెప్పవచ్చు.

అమరకోశ విభాగ పద్ధతి :

"అమరకోశంలో సంకలితం చేయబడ్డ సంస్కృత శబ్దాలు మూడు కాండలుగా విభజింపబడ్డాయి. ఇందులో ప్రథమకాండలో స్వర్గ, వ్యోమ, దిక్, కాల, ధీ, వాక్, శబ్దాది, నాట్య, పాతాళ, భోగి, నరక, వారి వర్గలని మొత్తం పన్నెండు (12) వర్గాలున్నాయి.

ద్వితీయకాండంలో పృథ్వీ, పుర, శైల, వనౌషధి, సింహాది, మనుష్య, బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్గలనే పది (10) సర్గలున్నాయి. తృతీయకాండలో విశేష్యనిఘ్ను, సంకీర్ణ, నానార్థ, అవ్యయ, లింగాది సంగ్రహవర్గలనే ఐదు (5) వర్గ లున్నాయి.

అమరకోశాన్ని కాండాలుగా విభజించటానికి నిఘంటువే మార్గదర్శకమయింది. కాండ విభాగం నిఘంటువుల కంటే పూర్వమే ఉన్నట్లు కనిపిస్తుంది. తైత్తీరీయసంహిత మున్నగు వైదిక గ్రంథాలలో అధ్యాయాలు కాండలుగానే విభజింపబడి ఉన్నాయి.

ప్రతికాండ వర్గలుగా విభజింపబడింది. ఆ వర్గలు కూడా ఒక క్రమాన్ని అనుసరించి పొందుపరచబడ్డాయి. రెండు మూడు వర్గలకు సంబంధించిన శబ్దాల విషయంలో ప్రాధాన్యాన్ని బట్టి స్థానం నిర్ణయించబడింది". (అమరకోశం : 10)

II) శాస్త్ర విషాయాలు :

శాస్త్రాలలో జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, రసాయన శాస్త్రాలలో చేసిన వర్గీకరణ సత్తాక వర్గీకరణ ఆధారంగానే జరిగిందని చెప్పవచ్చు.

i) జీవశాస్త్రంలో పదార్థ ధర్మాన్ని బట్టే సకశేరుకాలు, అకశేరుకాలు, క్షీరదాలు, సరీసృపాలు, ఉభయచరాలు అనే వర్గీకరణ చేశారని చెప్పవచ్చు.

ii) వృక్షశాస్త్రంలో కూడా ఏక దళ బీజాలు, ద్విదళ బీజాలు, సంవృతబీజాలు, ఆవృత బీజాలు, వివృత బీజాలు అనే వర్గీకరణ కూడా వాటి ధర్మాలననుసరించి చేసినదే.

iii) ఇక రసాయల శాస్త్రాలలో రసాయనాలకు పెట్టిన నామాలను బట్టి వాటిలో ఉన్న రసాయనాలను గుర్తించవచ్చు. ఉదా. H2so4, Nh3, O2 ఇవి ఆ రసాయనాల జతను తెలియజేస్తున్నాయి.

III) యంత్రానువాద పరంగా :

ఇక ఆధునిక కాలంలో యంత్రానువాద పరంగా ఉపయోగిస్తున్న పదజాలాన్ని యంత్రాలకు అర్థసందిగ్ధతను (ambiguity) తొలగించడానికి ఈ సత్తాక వర్గీకరణ (Ontological classification) చేస్తున్నారు. అయితే వీటి పరంగా ఇప్పటి వరకు వచ్చిన వర్గీకరణలు ఇంకా పూర్తి రూపాన్ని సంతరించుకోలేదు. ఇప్పుడిప్పుడే వాటికి ఒక రూపం ఏర్పడుతుంది. అలాంటి వాటిలో కూడా నామవాచకాలకు పూర్వులు చేసిన వర్గీకరణలను (పరిశోధనలను) సంబంధించిని వివరాలను ఈ దిగువన ఇవ్వడం జరిగింది. అవి :

i) పదజాలిక (WordNet) :

పదజాలిక (WordNet) లో సుమారుగా 57,000 ల ఇంగ్లీషు నామవాచక రూపాలను పొందుపరచడం జరిగింది. దీనిని మొదటగా ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం వారు తయారుచేశారు. ఇందులోని నామాలను వాటి స్వరూప స్వభావాలను బట్టి మొత్తం 25 వర్గాలుగా విభజించినారు (చూ. రెండో అధ్యాయం) . ఈ వర్గాలను బట్టి వివిధ గ్రూపులుగా చేయడం జరిగింది. (George A. Miller :10)

{living thing, organism} *{plant, flora}*
{animal, fauna}
{person, human being}

{thing, entity} *{natural object}*
{artifact}
{substace}
{food}

Attributes : *small, yellow*
Parts : *beak, wings*
Functions : *sing, fly*

ii) Naive Semantics :

సత్తాక వర్గీకరణను రెండు దశలలో అభివృద్ధి పరిచారు. మొదటిది దానిలో subject, object అనే వాటివరకే పరిమితం చేయడం, రెండవ దానిలో వాటి వర్గస్థాయిలను (hierarchicay) అనుసరించి వాటికి CONCRETE/ABSTRACT, LIVING/ NON-LIVING, HUMAN/ NON-HUMAN, MALE/ FEMALE మొదలైన వాటిని అనుసరించి విభజించడం జరిగింది. వారు ఈ గ్రంథం రాసే సమయానికి 1500 నామాలకు 600 క్రియలకు సత్తాక వర్గీకరణ చేసినట్లు చెప్పడం జరిగింది. వీరు కేవలం నామాలకే కాక క్రియలకు, విశేషణాలకు, క్రియా విశేషణాలకు కూడా ప్రణాళికను తయారుచేయడం జరిగింది. వీళ్లు నామవాచకాలను ఈ రకమైన ప్రణాళికతో వర్గీకరించారు. (Dahlgren Kathleen, 1998 : 45-61).

ENTITY --> (ABSTRACT V REAL) &
(INDIVIDUAL & COLLECTIVE)
ABSTRACT --> IDEAL V PROPOSITIONAL V QUANTITY
V IRREAL
QUANTITY --> NUMARECAL V MEASURE
REAL --> (PHYSICAL V TEMPORAL V SENTIENT)
& (NATURAL & SOCIAL)
PHYSICAL --> (STATIONARY V NONSTATIONARY)
& (LIVING V NONLIVING)
NONSTATIONARY--> (SELF MOVING V NONSELFMOVING)
COLLECTIVE --> MASS V SET V STRUCTURE
TEMPORAL --> RELATIONAL V NONRELATIONAL
RELATIONS --> (EVENT V STATE) &
(MENTAL V EMOTIONAL V NONMENTAL)
EVENT --> (GOAL V NONGOAL)
& (ACTIVITY V ACCOMPLISHMENT
V ACHIEVEMENT)

iii) Viswa Bharath@tdil: (http://tdil.mit.gov.in/tdiljan2002.pdf)

ఆచార్య ఉమామహేశ్వరరావు, సిన్హా మరియు పుష్పక్ భట్టాచార్య సంయుక్తంగా చేసిన వర్గీకరణ కూడా ఇంగ్లీషు నామాలను ఆధారంగా చేసుకుని వర్గీకరణకు ప్రణాళిక తయారు చేయడం జరిగింది. వీరు కేవలం నామాలకే కాక క్రియలకు, విశేషణాలకు, క్రియా విశేషణాలకు కూడా ప్రణాళికను తయారుచేయడం జరిగింది.

వీరి ప్రణాళికలో Proper Noun, Common Noun, Collective Noun, Animate, Inanimate, Object, Place, Event, Abstract, State అనే ప్రధాన విభాగాలుగా చేసి, మరలో ఒక్కొక్క దానిలో సూక్ష్మ విభాగాలుగా చేశారు.

వీటిలో మొదటగా Animate/Inanimate అనే లక్షణాలను గుర్తించి, తరువాత పదార్థ ధర్మాలను బట్టి మరో రెండు లేక మూడు లక్షణాల (features) ద్వారా గుర్తించడం జరిగింది.

ఉదా. Person (ANIMT-FAUNA-MML-PRSN)

Birds (ANIMT-FAUNA-BIRD)
Shrubs (FLORA-SHRB)
Colour (INANI-ABS-COLR)
Physical Action (INANI-ABS-PHSCLACT).

దాదాపు అన్ని LIVING, NONLIVING, ABSTRACT లని కూడా ANIMATE/INANIMATE తో గుర్తించి వృక్షజాతులకు మాత్రం ఈ లక్షణం (feature)ని ఇవ్వలేదు.

iv) తెలుగు నామవాచకాలు (Telugu Nouns) :

తెలుగు నామవాచకాలకు ఇంతవరకు సత్తాకవర్గీకరణ (Ontological classification) జరుగలేదు. ఈ దిశగా పనిచేస్తున్న మొట్టమొదటి సత్తాకవర్గీకరణ అధ్యయనం (Ontological based study), ఈ అంశం పై తెలుగులో మొదటి పరిశోధనగా ప్రస్తుత అధ్యయనాన్ని చెప్పవచ్చు.

ఇందులో నామవాచకాలను వాటి స్వరూప స్వభావాలను బట్టి, పదార్థ ధర్మాలను బట్టి, పదాలకున్న అనేక అర్థాలను (నానార్థాలు) సహితం పరిగణనలోనికి తీసుకొని సుమారు 31,500ల పదాలను వర్గీకరణ చేయడం జరిగింది.

ఈ వర్గీకరణలో ప్రతి వస్తువును ప్రధానంగా మూర్త, అమూర్త అని జీవం ఉన్న జీవం లేని అనే ప్రధాన లక్షణాలతో ఆ పదార్థ ధర్మాలననుసరించి అర్థసందిగ్ధత రాకుండా ఉండే విధంగా ఆయా లక్షణాలను (features) ని ఇచ్చి వర్గీకరణ చేయడమైంది. (చూ. మూడో అధ్యాయం)

1.4. అధ్యయన సామగ్రి (Source & Data) :

తెలుగులోని నామవాచకాలను యంత్రానువాదానికి అనుగుణంగా, యంత్రం గుర్తించే విధంగా, వాటిని సత్తాక వర్గీకరణ చేయటం జరుగుతుంది.

దీని కోసం తెలుగుశాఖ మరియు అనువర్తిత భాషాశాస్త్ర & అనువాద అధ్యయన కేంద్రం (Dept. of Telugu and Center for Applied Linguistics and Traslations Studies (CALTS)) హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు వారి (University of Hyderabad, Hyderabad) సంయుక్త నిర్వహణలో అభివృద్ధి

(develop) చేసిన పదజాలం (corpora) నుండి కేవలం 50,000ల నామవాచకాలను గ్రహించటం జరిగింది. మరియు నేను సొంతంగా అవసరమైన మేరకు కొన్ని పదాలను చేర్చడం జరిగింది.

ఇది పూర్తిగా బాగుచేయని (సంస్కరించబడని) పదజాలం (uncleaned corpora). కనుక దీనిని బాగుచేసే క్రమంలో, ఇందులో కలిసిపోయి ఉన్న సుమారు 15,000ల ఇంగ్లీషు పదాలను, కేవలం ప్రత్యయాలను, అక్షరదోషాలతో పునరావృతమైన పదాలను, ఇంకా అనేక రకాలుగా కలిసి పోయి ఉన్న పదాలను అవసరమైన వరకు తొలగించడమైంది.

ఇందులోని పదజాలం (corpus) చాలా వరకు విభిన్న పుస్తకాలనుండి సేకరించి corpus తయారు చేయటం వలన అవి వ్యవహారంలో ఉన్న పదాలేకాక అనేక రకాలుగా కనిపిస్తున్నాయి. వీటిలో ఒకే అర్థం ఉండి చూడగానే అర్థం తెలియగల పదాలకు అర్థాలు ఇవ్వలేదు. ఇక తక్కిన పదాలలో, చూడగానే అర్థం స్పష్టంకాని పదాలకు అర్థాలు గుర్తించడం కోసం శబ్దరత్నాకరం నుండి అర్థాలను గ్రహించి ఇవ్వడం జరిగింది. ఒకటి కంటే ఎక్కువగా ఉన్న అర్థాలను వరుస సంఖ్యలతో సూచించడమైంది.

ఉదా. గుంటక = దున్ని విత్తులు చల్లిన వెనుక నేల సవరచేయు సాధనము
గజరిపువు = ఏనుగు, ఏనుగుగొంగ
ఏనికితిండి = సింహం

పై పదాలు చూడగానే అర్థం కావడం లేదు. ఇటువంటి పదాలకు అర్థం ఇవ్వడం జరిగింది.

అలాగే గంధమాధనం అనే పదానికి నాలుగు భిన్న అర్థాలున్నాయి. ఈ పదానికి ఒక అర్ధం కొండ పేరు కాగా, మరొకటి కీటకం కాగా, ఇంకోటి రెండు జంతువులను తెలుపుతుంది.

గంధమాధనం = 1. ఒకానొక కొండ, (name of the mountain- +plc),
గంధమాధనం = 2. ఒకానొక కోతి, (+anml, +omni)
గంధమాధనం = 3. మగతుమ్మెద, (+insect)
గంధమాధనం = 4. మదపుటేనుగు. (+anml, +herbi)

ఇంకా విష్ణుపదం = 3.ఆవులమంద

గుల్మం = 3.సేనావిశేషం

చతుర్ధి = 2.పదునాలుగు తంతులుగల పరివాదిని యను వీణ అని భిన్నర్థాలు. (ఇక్కడ ఇచ్చినవి అర్థం తెలుసుకోవడానికి కొంచెం కష్టంగా ఉన్న పదాలు)

ఇలా అర్థాలు ఇవ్వడం వలన ప్రయోగించిన పదం మూలపదంలో ఏ అర్థంలో ప్రయోగింపబడింది, లక్ష్య పదంలో ఏ అర్థం గ్రహించవచ్చును అనే స్పష్టత వస్తుంది. లక్ష్య పదం నుండి మూల పదానికి కూడా అర్థం తెలుస్తుంది.

అట్లే మొదటి పదానికి ఉన్న పదం యొక్క features ఇవ్వటం వలన, అవి రెండవ పదానికి కూడా చెందుతాయి. దీనివలన తక్కువ gapలో ఎక్కువ సమాచారం (informataion) ఇచ్చినట్లవుతుంది.

ఇలా అర్థాలు ఇవ్వడం, భిన్నమైనవిగా చూడడం వీటి అర్థాలకు, లక్షణాలకు తగినట్లుగా features ఇవ్వడం వలన అర్థసందిగ్ధతను తొలగించే అవకాశం ఉంటుంది.

1.5. అధ్యయన పద్ధతి (Methodology)

ఇలా బాగుచేసి అభివృద్ధి పరచిన పదజాలాన్ని సత్తాక వర్గీకరణ (Ontological classification) చేయడం జరిగింది. సత్తాక వర్గీకరణ (Ontological classification) అనగా పదాలను పద అర్థలక్షణాలను బట్టి చేసే వర్గీకరణ. కాబట్టి ఇక్కడ నామాలను వాటి అర్థ లక్షణాను బట్టి వర్గీకరణ చేయడం జరుగుతుంది.

ఈ వర్గీకరణ కోసం నామాలను వివిధ వర్గాలుగా (groups) చేయటం/వర్గీకరించటం జరిగింది. వీటిని abstract, concrete, living, nonliving, human, non human, objects ఇలా వివిధ వర్గాలుగా వర్గీకరించటం (categories) జరిగింది.

ఇలా చేసిన వివిధ వర్గాలను (categories) వాటికున్న వర్గస్థాయిని (hyrarechy) బట్టి ప్రదర్శించటం జరిగింది. తరువాత వాటి యొక్క అర్థాన్ని స్పష్టంగా తెలియజేసే లక్షణాలను (features) ఇవ్వటం జరిగింది. వీటి ద్వారా అర్థాన్ని (sense), దానిని బట్టి లక్షణాలను (features) ఇవ్వటం ద్వారా అర్థసందిగ్ధత (ambiguity)ను తొలగించి, పద అర్థనిస్సందిగ్ధతను (Word Sense Disambiguation, WSD) సాధించవచ్చు.

నామవాచకాల వర్గీకరణ (Classification of Nouns) :

నామవాచకాలను సహజంగా సంప్రదాయ వ్యాకరణాలలో 'సంజ్ఞా, జాతి, సముదాయ, గుణ (అమూర్త) వాచకాలు'గా విభజించడం జరిగింది. ప్రస్తుత అధ్యయనంలో ఈ విధంగా కాక పదార్థ ధర్మాన్ని బట్టి విభజించడం జరిగింది. ప్రతి నామవాచకం కొన్ని ప్రత్యేక ధర్మాలను, లక్షణాలను కలిగి ఉంటుంది. ఆ ధర్మాలు లేక లక్షణాల వల్ల అవి తక్కిన వాటికంటే భిన్నంగా ద్యోతకమవుతుంటాయి. కనుక నామాల చేత తెలియబడే 'ద్రవ్యం' యొక్క ఉనికి, స్వరూపస్వభావాలను బట్టి విశ్లేషించి, విభాగాలుగా చేయడమైంది. (చూ. రేఖాచిత్రాలు- 3.5, పుటలు:)

ఈ విభాగంలో ప్రధానంగా రెండు రకాలుగా చూడడం జరిగింది.

Concrete/ Abstract

Natural/ Unnatural/ Artifact

అవి 1)మూర్తవాచకాలు, 2)అమూర్తవాచకాలు. ప్రతి నామాన్ని ముఖ్యంగా సహజం, అసహజం అనే రెండు లక్షణాలతో మొదటగా చూడడం జరిగింది.

1) మూర్తవాచాకాలు (Concrete) :

Animate/Inanimate

ఈ మూర్తవాచకాలను ప్రధానంగా చూసేటప్పుడు వాటి జీవలక్షణాలను బట్టి జీవం ఉధన్నవి, జీవంలేనివి అని రెండు విభాగాలుగా చూడడం జరిగింది.
జీవం ఉన్న వాటిలో జీవులను, వాటి లక్షణాలను బట్టి జంగమాలు, స్థావరాలు గా విభజించడమైంది.
జంగమాలలో - మనుష్య, మనుష్యేతరవాచకాలు

Human/ Non-Human,

Fauna/ Flora,

Animal/ Bird/ Insects/ Micro-organisms

మనుష్యవాచకాలలో - లింగవిభజన, దశలు, మనుష్యులు నిర్వ ర్తించే పనులనుబట్టి వారి పాత్రలను ప్రత్యేకంగా చూడడం జరిగింది. ఈ పాత్రలు కేవలం మనుష్యవాచకాలలో మాత్రమే ఉంటాయి.

మనుష్యేతరవాచకాలలో - జంతువులు, పక్షులు, క్రిమికీటకాలు, సూక్ష్మజీవులు అని ప్రధానంగా చూడడం జరిగింది. వీటిలో ప్రధానమైన జీవలక్షణాలను బట్టి వీటిని ఇంకా అనేక రకాలుగా చూడడమైంది. వీటిలో లింగవిభజన, నివాసం, ఆహారం, చలనం లాంటి

స్వరూప స్వభావాలను బట్టి వివిధ వర్గాలుగా విభజించడం జరిగింది.

Inanimate/ Flora/ Objects

జీవులలో మరో విభాగం స్థావరాలు. అనగా స్థానచలనం లేక ఒకేచోట స్థిరంగా ఉండేవి. అవే వృక్షజాతులు. వీటికి జీవం ఉన్నప్పటికి కదలటం అనే స్వభావం లేకపోవడంతో ఇంకా అనేక విభిన్న లక్షణాలను కలిగిఉంటాయి. ఇవి పూర్తిగా జంతుజాలం కంటే భిన్న మైనవి. కాబట్టి ఈ వర్గాన్ని జీవరాశులలో ప్రత్యేకంగా చెప్పడం జరుగుతుంది. వీటిలో ప్రత్యుత్పత్తి వ్యవస్థ ఉన్నప్పటికీ మనం గమనించలేము. అందువలన వీటి లింగవిభజనను గుర్తించము.

Grass/ Herbs/ Shrubs/ Climbers/ Plants/ Trees

Edibles/ Non-Edibles

వీటి ఎదిగే లక్షణాలను బట్టి, వీటి స్వరూప స్వభావాలను బట్టి తృణజాతులు, గుల్మాలు, పొదలు, తీగలు, మొక్కలు, వృక్షాలు అని విభజించడం జరిగింది. ఇవి స్వయం పోషకాలు. మిగతా జీవరాశులన్నీ ఆహారం కోసం ప్రధానంగా ఈ వృక్షజాతిపై ఆధారపడతాయి. కనుక ఇవి మనుష్య ఆహారం కోసం ఉపయోగపడే వాటిని బట్టి ఆహారయోగ్యమయ్యేవి, ఆహారయోగ్యం కానివి అని, ఆహారయోగ్యమయ్యే వాటిలో వరి, గోధుమలాంటివి కొన్ని ఆహార ఉత్పత్తులను ఇస్తుండగా, చెరకు, గోంగూర, తోటకూర లాంటి మరికొన్నింటిని నేరుగా వాటినే ఆహారంగా ఉపయోగిస్తాం. వీటితో పాటు వీటి ఉత్పత్తులను బట్టి కూడా గమనించి, ఆహారధాన్యాలనిచ్చేవి, ఆకుకూరలనిచ్చేవి, కూరగాయలనిచ్చేవి, పండ్లనిచ్చేవిగా వర్గీకరించడం జరిగింది.

ఇంకా ఆహారయోగ్యం కాని వృక్షజాతులను వాటి మనుష్యులు ఉపయోగించుకొనే అవసరాలను బట్టి పుష్పజాతి, సౌగంధిక, ఔషధ, మాదకాలనిచ్చేవి, విష వృక్షాలుగా విభజించడం జరిగింది. ఇలాంటి ప్రత్యేక లక్షణాలు, ఉపయోగాలు లేకుండా ఉన్న వృక్షజాతులన్నింటిని సాధారణ వృక్షజాతి విభాగంలో చేర్చడమైంది.

ఇవికాక ఇంకా జీవమైనవి....

జీవుల శరీరభాగాలు (Anatomical parts)

జీవరాశులే కాక వాటి శరీరభాగాలకు కూడా జీవులతో కలిసి ఉండడం వలన వీటిని జీవపదార్థాలుగా చెప్పవచ్చు. అందువలన మనుష్య, జంతు, పక్షి, వృక్షభాగాలన్నీ జీవపదార్థాలే. అందువలన వీటిని ఈ విభాగంలో చెప్పడమైంది. ఈ భాగాలే కాక, వీటి దేహంలో ఉన్న రక్తం, వీర్యం లాంటి ద్రవాలు కొన్ని. ఇవి జీవుల దేహం నుండి బయటకు వచ్చిన వేరేవాటికి పునర్జీవాన్నిస్తాయి. అందువలన వీటిని ఈ విభాగంలో చెప్పడమైంది.

జీవం లేనివి (Non-Living) :

Places/ Objects

Natural/ Artifact

జీవం లేని వాటిని స్థలవాచకాలు, పదార్థాలు అని రెండు రకాలుగా చెప్పడం జరిగింది. ఈ స్థలవాచకాలను భూసంబంధమైనవి కాక, జలసంబంధమైన, అంతరిక్ష సంబంధమైన స్థలవాచకాలుగా విభజించడం జరిగింది. వీటిని సహజమైనవి, మానవ నిర్మితమైనవిగా విభజించడమైంది. వీటి ఉపయోగాన్ని బట్టి నివాసయోగ్యాలు, నివాసయోగ్యాలు కానివి అని రెండు విధాలుగానూ, నివాసయోగ్యాలలో మనుష్య, జంతు, పక్షుల నివాసయోగ్యాలకు ఉపయోగించే వాచకాలను ప్రత్యేకంగా చెప్పడమైంది. మరలా నివాసయోగ్యాలు కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగించే వాటిని వాటి అవసరాలను బట్టి విద్యాస్థలాలు, సేవాస్థలాలు, వినోదస్థలాలు, వ్యావారస్థలాలు, మతపరమైన స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు, దారులు ఇలా అనేక రకాలుగా విభజించడమైంది.

పదార్థాలు (Objects) :

Consumables/ Durables

Solid/ Liquid/ Gas

ఇక పదార్థాలను ద్రవ్యాలు, వస్తువులు అని రెండు రకాలుగా చూడడమైంది. వీటిని ఘన, ద్రవ, వాయు పదార్థాలగాను విభజించడమైంది.

ఘన పదార్థాలను ఆహారయోగ్యాలు, ఆహారయోగ్యాలు కానివి అని రెండు విభాగాలుగా చూడడమైంది. ఆహార యోగ్యాలలో మనుష్య, జంతు, పక్షుల ఆహారాలుగాను, వీటిలో వండినవి, వండనివి అని రెండు రకాలుగా చెప్పడమైంది. ఆహారయోగ్యాలు కాని వాటిని సుగంధ, ఔషధ, మాదక, విష పదార్థాలగాను, ఇంకా రసాయనాలు, జీవసంబంధమైన వాటిగాను విభజించడమైంది.

జీవసంబంధమైన వాటిలో ఆహారయోగ్యాలు, ఆహారయోగ్యాలు కానివి, ఆహార యోగ్యాలు కాని వాటిలో విసర్జనాలను ప్రత్యేకంగా చెప్పడం జరిగింది.

వస్తువులలో సాంస్కృతికమైనవి, మతపరమైనవి గృహసంబంధమైనవి, ధారణ యోగ్యమైనవి, పరికరాలు, వాయిద్యాలు, యంత్రాలు, వాహనాలు, ఆయుధాలు, గ్రంథాలుగానూ విభజించడమైంది.

ద్రవపదార్థాలను కూడా సహజమైనవి, జైవికమైనవిగా, రసాయనికమైనవిగా చూడడమైంది. వీటిలో నూనెలు, నూనెలు కానివి మరియు రసాయనాలు అని విభజించ

డమైంది. వీటిలో ఆహారయోగ్యమైనవి, ఆహారయోగ్యమైనవిగాను చూడడమైంది. ఆహారయోగ్యంకాని వాటిని సుగంధాలు, ఔషధాలు, మాదకద్రవ్యాలు, విషపదార్థాలగాను విభజించడమైంది.

వాయుపదార్థాలను కూడా సహజమైనవి, జైవికమైనవిగా, రసాయనికమైనవిగా చూడడమైంది.

ఈ విధంగా మూర్తవాచకాలను విభజించడం జరిగింది.

ఇక అమూర్తవాచకాలను చూస్తే ...

2) అమూర్తవాచకాలు (Abstract)**:**

అమూర్తవాచకాలను అధ్యయనం చేసిన వాచకాలను బట్టి వివిధ వర్గాలుగా విభజించడమైంది. అవి 1)లక్షణాలు (Qualities), 2)నైపుణ్యాలు (Skills), 3)బౌద్ధికమైన (Cognition), 4)ఆదర్శ విషయాలు (Ideal), 5)కాంతిగతవాచకాలు (Light, 6)దిశలు/దిక్కులు (Directions), 7)వర్ణవిశేషాలు/రంగులు (Colours), 8)రుచులు (Tastes), 9)స్థితి (State), 10)కాలగత (Temporal), 11)గణనీయాలు/గణాంకాలు (Quantifier), 12)సంఘటనలు (Events), 13)కార్యకలాపాలు (పనులు) (Actions), 14)విధానం (Process), 15)ధ్వన్యనుకరణాలు/ ధ్వనులు (Sounds), 16)పరిభాష (Terminology), 17)మానవ సంబంధి (Human related).

ఈ విధంగా నామవాచకాలను వర్గీకరించడం జరిగింది.

I) నామవాచకాల అర్థ లక్షణాలు :

ఇలా విభజించిన నామవాచకాలను సత్తాక వర్గీకరణ (Ontological classification) కోసం వీటిలో ఉన్న పదార్థ లక్షణాలను బట్టి వీటికి అర్థలక్షణాలను (semantic features) ఇవ్వడమైంది. వీటికి ఏదైనా ఒక వస్తువుకు సూక్ష్మాంశాలను ఇచ్చేటప్పుడు ఇలా పరిశీలిస్తాం-

జీవం ఉన్నవాటిని ...

సహజమైనది/ అసహజమైనది,	Natural/ Un-Natural/ Artifact
మూర్తం/ అమూర్తం,	Concrete/ Abstract
జీవం ఉన్నది/ లేనిది,	Living/ Non-living
జంగమం/ స్థావరం,	Animate/ Inanimate
జంగమాలలో నైతే వెన్నెముక ఉన్నవి/ లేనివి,	Vertebrate/ Invertebrate

మనుష్యులు/ మనుష్యేతరాలు,	Human/ Non-Human
భూచరాలు/ జలచరాలు/ ఉభయచరాలు,	Terrestrial/Aquatic/ Amphibian
క్షీరదాలు/ సరీసృపాలు,	Mammal/Non-Mammal/Reptiles
ఆడ/ మగ...	Female/ Male

అవే పదార్థా లైతే .....

ద్రవ్యాలు/ వస్తువులు	Consumables/ Durables
సహజమైనవి/ నిర్మితమైనవి	Natural/ Artifact
ఘన/ ద్రవ/ వాయు	Solid/ Liquid
ఆహారయోగ్యాలు/ కానివి	Edibles/ Non-Edibles

ఇలాంటి వాటితో ప్రతి పదాన్ని చూస్తాం. (చూ. మూడో అధ్యాయం- 3.4.)

II) అర్థ లక్షణాల సంక్షిప్త సంజ్ఞలు (Codes of Semantic Features) :

నామాన్ని గుర్తించడానికి పై చెప్పిన లక్షణాల ద్వారా పదార్థ స్వరూపాన్ని బట్టి అర్థలక్షణాలను (Semantic features)ను చూపించడానికి వాటికి సంక్షిప్త రూపాలను సంజ్ఞలుగా ఇవ్వడం జరిగింది. యంత్రం అనువాదం చేసేటప్పుడు మూల భాషలోని లక్షణ సంజ్ఞలను బట్టి, లక్ష్యభాషలోని సంజ్ఞలను జతచేసుకుని, మూలభాషలోని పదానికి లక్ష్యభాషలో సరైన పదాన్ని జతచేసుకుని అర్థసందిగ్ధతను తొలగించడానికి సహాయపడుతుంది.

ఈ లక్షణాలను ఇలా పూర్తిగా ఇవ్వడం, అందులోను యంత్రానికి తెలుగులో ఇవ్వడం సాధ్యం కాదు కనుక వీటిని సూచించే సూచికలను ఇంగ్లీషులో సంక్షిప్త సంజ్ఞలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఉదా. :

Abstract/ Concrete	=	+abs/ -abs
Living/ Non-Living	=	+liv/ -liv
Animate/ In-Animate	=	+ani/ -ani
Human/ Non-Human	=	+hum/ -hum
Female/ Male	=	+fem/ -fem
Fauna	=	+faun
Flora	=	+flr
Object	=	+obj

Liquid/ Solid = +lqd/ -lqd
Female & Male = +/-fem
Liquid & Solid = +/-lqd

ఇలా పదాల లక్షణాలను బట్టి, వీటిని సూచించడానికి సంక్షిప్త సంజ్ఞలను ఇవ్వడం జరిగింది. వీటిని సుమారుగా మొత్తం 250 సూచికలతో, సుమారు 500 వరకు అర్థలక్షణ నిర్మాణాలను చేయడం జరిగింది వరకు ఇవ్వటం జరిగింది. (చూ. మూడు, నాలుగు అధ్యాయాలు- 3.4., 3.5.)

III) గుర్తులు (Symbols) :

ఈ సంజ్ఞలను '+, -, +/-' లతోను సూచించడం జరిగింది. సాధారణంగా ద్వంద్వపదాలుగా ఉండి సాధ్యమైన వాటిని '+' తోను '-' తో సూచించడం జరిగింది. అలా కాకుండా ప్రత్యేకంగా ఉన్న వాటికి '+' తోనే సూచించడం జరిగింది. '+' = అనడం వలన ఆ నామానికి ఆ లక్షణం ఉన్నట్లుగాను, '-' ఇవ్వడం వలన ఆ లక్షణం లేనట్లుగా, ' +/-' వలన రెండు లక్షణాలలో ఏదో ఒకటి అయినా లేక రెండునూ కావచ్చని అర్థం.

ఉదాహరణకు :

i) జంతువు = '-human' తో సూచిస్తాము. అంటే ఇక్కడ జంతువు మనుష్యేతరమైనదని తెలుస్తుంది.

ii) మహిళ = '+fem' ఇక్కడ మహిళ సహజంగా స్త్రీలింగమే కనుక '+fem' అనడం వలన అదే అర్థం గోచరమవుతుంది.

iii) పురుషుడు = '-fem' ఇక్కడ పురుషుడు అనే నామం 'ఆడ' కాదని తెలుస్తుంది. ఆడ కానప్పుడు మగ అని ద్యోతకమవుతుంది.

iv) జనం = '+/-fem' ఇక్కడ '+/-' వలన జనం ఆడ, మగ రెండూ కావచ్చు. దీనిలో లింగభేదం చెప్పలేము. స్త్రీ పురుషుల ఇద్దరి సమూహాన్ని లేక ఏ ఒక్కరి సమూహాన్నైనా జనం అనవచ్చు. కనుక '+/-' ఉభయులు కలిసి ఉన్నట్లు సూచిస్తుంది.

+nat, +liv, +ani, +faun, +verte, +mml, -hum, +anml, +wld, +/-fem.
ఉదా. పులి

+nat, +liv, +ani, +faun, +verte, +mml, +hum, -fem.
ఉదా. పురుషుడు

IV) వర్గస్థాయి (Hirarechy) ప్రాధాన్యత :

పైన ఇచ్చిన లక్షణాలను బట్టి, వాటి వర్గస్థాయి ప్రాధాన్యతను అనుసరించి అవి వరుసలో చేరతాయి. వాటి వలన ఒక్కోదానికి ఇంకొకటి గొలుసులాగా కలుస్తూ చివరకు పద లక్షణాలను సమకూర్చుకొని నామాన్ని చూపుతాయి.

ఒక నామాన్ని తెలియజేసేటప్పుడు దాని అర్థలక్షణాలను (semantic features) ను మొదటగా ఇవ్వడం జరుగుతుంది. కాని ఆ వస్తువుకు సంబంధించిన ఇతర విషయాలు చెప్పవలసి వచ్చినప్పుడు, ముందుగా విషయ పరమైన అర్థలక్షణాలను (semantic features) ముందుగా చెప్పి, తరువాత వస్తువు లక్షణాలను (features) ఇవ్వడం జరుగుతుంది.

ఉదా. ఆవు, కొమ్ము

ఆవు = +nat, +liv, +ani, +faun, +mml, -hum, +anml, +fem.

కొమ్ము = +nat, +liv, -ani, +antm, +obj, +prt, +faunrel, +anmlrel.

'ఆవు' అనే జంతువును చెప్పేటప్పుడు దానికి సంబంధించిన అర్థ లక్షణాలు (semantic features) మొదటగా వచ్చి జంతువు అని చెప్పి తరువాత దాని లింగనిర్ధారణను తెలియజేయడంతో ముగిసింది.

కాని జంతువు శరీర భాగమైన 'కొమ్ము'ను వివరిస్తున్నప్పుడు - అది జీవసంబంధమైన భాగం, అది జంతువుది అని చెప్పడం వలన ముగిసింది.

అలాగే వాటి నివాస, ఆహార సంబంధ విషయాలను తెలిపేటప్పుడు, ఇంకా ఇతర నామాల విశేషాలను తెలిపేటప్పుడు కూడా ఈ లక్షణాలు ద్వితీయమవుతాయి.

ఇలా చెప్పవలసినప్పుడు ఆ వర్గస్థాయిని బట్టి, నామ ప్రాధాన్యతను బట్టి అర్థలక్షణాల (semantic features) ప్రాధాన్యం మారుతూ ఉంటుంది.

V) నిర్మాణం (Structure) :

పైన పేర్కొనబడిన లక్షణాల ఆధారంగా ఏర్పరచిన లక్షణాల సంపుటి, వాటిని ఆధారంగా చేసుకొని ఏర్పరచిన సంజ్ఞలతో కూడిన సూచికలతో వాటి వర్గస్థాయిని (hirarechy) ఆధారంగా ఒక వరుస లేక నిర్మాణం ఏర్పడుతుంది. ఈ నిర్మాణాన్ని అనుసరిస్తూ వెలితే వరుసగా పదార్థ ధర్మాలు తెలుస్తూ చివరకు ఆ సంజ్ఞలు సూచించే నామాన్ని చేరతాము (లేక గుర్తుపట్టగలము).

ఇందులో ఒక వస్తువుకు మరొక వస్తువుకు గల సంబంధాన్ని సంజ్ఞలో రూపంలో విశ్లేషించి చెప్పటం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే తెలుగులోని నామవాచకాలను

తీసుకొని వాటికున్న అర్థవివరణలతో వివరించి, విశ్లేషించటం, విభాగాలుగా చేయటం జరుగుతుంది. (చూ. మూడో అధ్యాయం- 3.5)

ఆవు = +nat, +liv, +ani, +faun, +mml, -hum, +anml, +fem.

ఆవు సహజమైనది (natural, +nat), జీవం ఉన్నది (living, +liv), జంగమం (animates, +ani) జంతుజాతి (faun, +faun), క్షీరదం (mammal, +mml), అమనుష్య (Non-human, -hum), జంతు (animal, +anml), ఆడ (female, +fem) అని తెలుస్తుంది.

'ఆవు' అనే జంతువును చెప్పేటప్పుడు దానికి సంబంధించిన అర్థ లక్షణాలు (semantic features) మొదటగా వచ్చి జంతువు అని చెప్పి తరువాత దాని లింగనిర్ధారణను తెలియజేయడంతో ముగిసింది.

+nat, +liv, +ani, +faun, +verte, +mml, +hum, +fem.
ఉదా. స్త్రీ

+nat, +liv, +ani, +faun, +verte, +mml, +hum, -fem.
ఉదా. పురుషుడు

V) నామ సంజ్ఞా సూచి (Named Entity Recogniser, NER):

వస్తువు యొక్క పేరును యంత్రం గుర్తించి, అది ఎటువంటి మార్పు లేకుండా ఉన్నది ఉన్నట్లుగానే మూల భాషనుండి లక్ష్యభాషలోనికి లిప్యంత్రీకరణం చేస్తుంది. దీనివలన మూలభాషలో రూఢి అయిన పదాలను లక్ష్యభాషలో కూడా అదేవిధంగా గ్రహించడం జరుగుతుంది. నామసంజ్ఞా సూచిలో మానవుల పేర్లను, స్థలాల పేర్లను, కార్యాలయాల పేర్లను, నదులు, సముద్రాల పేర్లను.. ఇలాంటి సంజ్ఞా వాచకాలన్నీ ఈ విభాగంలో చేర్చడమైంది.

1.6. అధ్యయన ప్రయోజనం

సత్తాక వర్గీకరణ (ontological classification) ద్వారా నామవాచకాల ఉనికిని, స్వరూపాన్ని, స్వభావాన్ని కనుగొనవచ్చును. దీని ద్వారా ఆయా పదాలకు ఉన్న స్వభావాలు, ప్రయోగాలు స్పష్టంగా అవగాహనలోకి వస్తూ ఉంటాయి. ఇలాంటి విశ్లేషణ మూల-లక్ష్య భాషలలోని పదాలలో జరగటం వలన వాటి మధ్య అనువాదం చాలా సులభమవుతుంది. యంత్రానికి ఆయా పదాలను ఏవిధంగా, ఎక్కడ, ఏయే పరిసరాలలో ప్రయోగించాలో ఆలోచించే శక్తి రావటానికి వీలుంటుంది. తద్వారా యంత్రం మెరుగైన

అనువాదాన్ని ఇవ్వగలదు. ఫలితంగా యంత్రానువాదం సులభతరమవుతుంది.

నామవాచకాలను వాటి లక్షణాల ప్రకారం విశ్లేషిస్తూ, వీటిని Abstract, Concrete, Living, Non-Living, Animate, Inanimate, Human, Non-Human, Solid, Liquid, Gas మొదలైన సంకేతాలతో సంకేతించటం జరుగుతుంది.

ఒక నామవాచకానికి, ఇంకొక నామవాచకానికి భేదం చూపించటానికి కావలసిన అతి సూక్ష్మ మైన సంజ్ఞలను ఇవ్వడం ద్వారా పదాల ఉనికిని తెలుసుకోవడం యంత్రానికి సులభమవుతుంది. అంతేగాక పదాల మధ్య ఉన్న భేదాలను గమనిస్తూ అర్థసందిగ్ధత (ambiguity)ను తగ్గించడమేగాక, యంత్రం లక్ష్యభాష (Target Language) లోని పదాలను చక్కగా అర్థం చేసుకొని సులభంగా అనువదించడానికి వీలవుతుంది.

ఉదా. కొమ్మ = 1. చెట్టుయొక్క భాగం, (branch-part of the plant)

2. స్త్రీ అని రెండర్థాలు. (lady)

ఇలా ఒక పదానికి భిన్న అర్థాలు ఉన్నప్పుడు ఏ అర్థాన్ని గ్రహించాలనేది సమస్య. అనువాదకుడు తమకున్న పరిజ్ఞానం నుండి అనువదిస్తాడు. కాని యంత్రం అలా చేయలేదు. రెండింటిని ఏది తీసుకోవాలనే సందర్భంలో యంత్రం సంబంధంలేకుండా నిఘంటువులో మొదటిగా ఇచ్చిన అర్థాన్ని గ్రహిస్తుంది. అలా తీసుకుంటే కొమ్మను స్త్రీ అనే అర్థంలో వాడినప్పుడు అనువాదం సరికాకుండా పోతుంది. ఇలాంటప్పుడు వాటికిచ్చే features ఆధారంగా సరైన పదాన్ని ఎంపిక చేసుకొని సరియైన అనువాదం చేయగలుగుతుంది.

ఉదా. 1. కొమ్మ అనే అర్థంలో --

+nat, +liv, -ani, +antm, +obj, +prt, +flrrel.

2. స్త్రీ అనే అర్థంలో --

+nat, +liv, +ani, +faun, +mml, +hum, +fem.

మొదటిదానిలో అది చెట్టుకొమ్మ అనే అర్థాన్ని సూచించే features ని సూచిస్తుండగా, రెండవ దానిలో మూడవ feature నుండి వేరై స్త్రీ అనే అర్థాన్ని సూచిస్తున్నాయి.

పై రెండింటి నిర్మాణంలో మూడవ feature దగ్గరే రెండింటికి భేదం ఏర్పడింది. కనుక యంత్రం ఈ భేదాన్ని సులువుగా గమనించి సరైన అర్థాన్ని ఎంచుకొని సరియైన అనువాదాన్నిస్తుంది.

అర్థసందిగ్ధత (ambiguity) :

యంత్రానికి మనం ఇచ్చే వాక్యాలను అది మన ఆలోచనను అనుసరించే అర్థం చేసుకుంటుందా? లేక వేరుగా అర్థం చేసుకుంటుందా? అని ఆలోచించినట్లైతే యంత్రానికి మనం ఇచ్చే అర్థలక్షణాలను **(semantic features)** బట్టి మాత్రమే అనువాదం చేయగలుగుతుందని గమనిస్తున్నాం.

ఉదా. The bank is collapsed.

ఈ వాక్యంలో bank అనే పదానికి రెండు అర్థాలు ఉన్నాయి.

1. ధనం నిల్వ ఉంచే ప్రదేశం,
2. తీరము, దరి, ఒడ్డు అనే అర్థాలు కలవు.

ఇక్కడ యంత్రం ఏ అర్థాన్ని గ్రహించాలి? ఇటువంటి చోట్ల యంత్రం వ్యవహర్త యొక్క ఆలోచనను అనుసరించే అనువాదం చేయగలుగుతుందా? అంటే చెప్పలేము. ఇటువంటి చోట్ల అర్థసందిగ్ధత ఏర్పడుతుంది.

తెలుగు ఆలంకారిక ప్రయోగాలు :

ఇవి సామాన్య జన వ్యవహారంలో ఉన్నవి. వీటిని గమనించినట్లైతే ...

ఉదా. 1. అతడు రెక్కలు తెగిన పక్షి.

2. అతని కాళ్లమీద అతను నిలబడ్డాడు.

ఈ పై రెండు వాక్యాలను యంత్రానువాదానికి ఇచ్చినట్లైతే 'రెక్కలు, కాళ్లు' అనే పదాలకు వాస్తవమైన అర్థాన్ని తీసుకుని అనువాదం చేస్తుంది. పై రెండు వాక్యాలకు సమానమైన వాక్యార్థాన్ని ఇవ్వలేదు. దీని వలన ఆ అనువాదం ఇబ్బందిగా ఉంటుంది.

పై రెండు వాక్యాలను అనువాదకుడు అనువదించినట్లైతే సరియైన అనువాదం వస్తుంది. కాని యంత్రంచేస్తే అక్కడ వాక్యార్థం మాత్రమే వస్తుంది.

పై రెండు వాక్యాలు, వాక్యార్థం కన్నా భావార్థాన్ని ప్రాధాన్యతగా కలిగినవి.

మొదటి వాక్యంలో 'రెక్కలు' అనే పదం 'రెక్కలు' అనే అర్థాన్ని ఇవ్వదు. ఈ వాక్యం యొక్క భావార్థాన్ని పరిశీలించినట్లైతే 'అతడు సర్వస్వం కోల్పోయినవాడు, నిస్సహాయుడు' అనే అర్థం స్ఫురిస్తుంది.

అలాగే రెండవ వాక్యంలో కూడా 'అతడు తనంతటకు తానుగానే ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నాడు' అనే భావార్థం స్ఫురిస్తుంది. ఇటువంటి వాక్యాలను యంత్రం అనువదించటంలో అర్థసందిగ్ధత ఏర్పడుతుంది. కనుక వీటిని ఆలంకారిక ప్రయోగాలుగా గుర్తించి వీటిని ప్రత్యేకంగా చూడడం వలన, అర్థసందిగ్ధతను నివారించే ప్రయత్నం జరుగుతుంది.

కొన్ని పదాలను జనసామాన్యంలో చాలా విరివిగా వాడుతూ ఉంటాము. కాని ఆ అర్థాలు. వాటి ప్రయోగాలు సాంప్రదాయక నిఘంటువులలో ఉండవు. కాని యంత్రాగత సత్తాక వర్గీకరణకు వాటిని కూడా ఇవ్వవలసి వస్తుంది. అప్పుడే వాటి మధ్య అర్థసందిగ్ధతను తొలగిస్తూ యంత్రం సరియైన అనువాదం చేయడానికి ఉపయోగపడుతుంది.



ఉదా. రెక్క విరిగింది. (ఎవరిది? దేనిది?)

రెక్క అనే పదాన్ని చాలా విరివిగా మనుష్య వాచకాలకు మనుష్యేతరాలైన జంతు, పక్షులకు వస్తువులకు ఇలా అనేక రకాలుగా చాలా సాధారణంగా వాడుతున్నాం. ఇటువంటి వాటి వలన కూడా యంత్రానికి అర్ధస్పష్టత ఏర్పడక అర్థసందిగ్ధతే ఏర్పడుతుంది. కనుక నామవాచకాలలో అర్థసందిగ్ధత రాకుండా ఉండటానికి ఇటువంటి వాటిని కూడా గమనించి, వాటి స్వరూప స్వభావాలను విశ్లేషిస్తూ లక్షణాలను (features)ని ఇవ్వాలి.

ఈ విధమైన పరిశోధనల వలన పదాల మధ్య ఉన్న అంతరం తొలగి, అర్థ స్పష్టత ఏర్పడి భాషలు యంత్రానువాదానికి ఒదిగిపోతాయి. దీని వలన ఏ భాషా విజ్ఞానమైన మరొక భాషలో పొందడం అత్యంత సులువుగా మారుతుంది.

1.7. అధ్యాయ విభజన (Chapterization)

ఈ అధ్యయనాంశాన్ని ప్రధానంగా అయిదు అధ్యాయాలుగా విభజించడం జరిగింది. మొదటి అధ్యాయం : పరిచయం

ఈ అధ్యాయంలో ఈ అధ్యాయనాంశం, లక్ష్యం, పూర్వపరిశోధనలు, పరిధి & లక్ష్యం, అధ్యయన ప్రయోజనాలు మొదలైన అంశాలను వివరించడం జరిగింది.

రెండో అధ్యాయం : యంత్రానువాదం

ఈ అధ్యాయంలో యంత్రానువాదం, యంత్రానువాదం జరిగే విధానం, నిఘంటువుల స్థానం, సత్తాక వర్గీకరణ నిఘంటు స్థానం, యంత్రానువాదానికి సంబంధించిన వివిధ అంశాలను, వాని ప్రయోజనాలను, సత్తాకవర్గీకరణను, సత్తాక వర్గీకరణ నమూన, నిర్మాణం, ప్రయోజనాలను, తెలుగు నామవాచకాల స్వరూప స్వభావాలు వివరించడం జరిగింది.

మూడో అధ్యాయం : తెలుగు నామవాచకాలు: సత్తాక వర్గీకరణ

ఈ అధ్యాయంలో తెలుగు నామవాచకాల సత్తాక వర్గీకరణ, వర్గీకరణ నిర్మాణం, అర్ధలక్షణాలకు సంబంధించిన అంశాలను వివరించడం జరిగింది.

నాలుగో అధ్యాయం : సత్తాక వర్గీకరణ - సమస్యలు

ఈ అధ్యాయంలో నామవాచకాలను సత్తాక వర్గీకరణ చేసేటప్పుడు వచ్చిన సమస్యలను వివరించడం జరిగింది.

ఐదో అధ్యాయం : ముగింపు

ఈ అధ్యాయంలో వర్గీకరణ ఏం జరిగింది?, ఎంతవరకు జరిగింది?, తరువాత జరుగవలసిన అధ్యయనం ఏమిటి? అనే అంశాలు ప్రస్తావించటం జరిగింది.

* * *

2. యంత్రానువాదం - సత్తాక వర్గీకరణ

2.1. యంత్రానువాదం (Machine Translation, MT)

యంత్రానువాదానికి సంబంధించి పరిచయం, యంత్రానువాద నిఘంటువులు, యంత్రానువాదం జరుగుతున్న భాషలు, ఉపయోగాలు మొదలైన అంశాలను సంక్షిప్తంగా తెలియజేయడం జరిగింది.

2.1.1. యంత్రానువాద పరిచయం

యంత్రానువాదాన్ని ఇంగ్లీషులోని Machine Tranaslation (MT) కి సమానార్థకంగా వాడుతున్నారు. యంత్రానువాదం ఇంగ్లీషులో ప్రారంభమై రెండు దశల తర్వాత అభివృద్ధి చెంది స్థిరరూపాన్ని పొందింది. 1940 వ దశకం నుండి 1960 వ దశకం వరకు మొదటి దశగానూ, 1960 వ దశకం నుండి 1970 వ దశకం వరకు రెండవ దశగానూ అభివృద్ధి జరిగి 80 వ దశకపు పూర్వార్థంలో ఒక స్థిరమైన రూపం పొందింది. (Nirenburg 1987:1 మరియు Whitelock & Kilby 1995: 5-8). అప్పటినుండి యంత్రానువాదంలో పరిశోధన తీవ్రతరమవడమే గాక అనేక భాషలకు వ్యాపించింది.

యంత్రానువాదం మొదటి దశలో ప్రధానంగా మూలభాష (Source Language-SL), లక్ష్యభాష (Target Language-TL) లలోని సమానార్థక పదాల మధ్య అందులోను నిర్దిష్టమైన, స్థిరమైన సమానార్థక పదాల మధ్య సంబంధాలను సూచించే రేఖాపటాల నిర్మాణంగానూ, అక్కడక్కడ లక్ష్య పాఠాల పునర్వ్యవస్థీకరణ రూపంలోనూ ఉండేది. (Early workers in MT attempted, naively, to slove this problem by reducing translation to a mapping between finite sets, i.e. from SL lexical items (sometimes with additonal, limited, contexts) to TL lexical items, followed by some rearrangement of the target text.) (Whitelock &

Kilby 1995: 5-6) ఈ దశలో యంత్రానువాదం అంతగా విజయవంతం కాలేదు. అయినప్పటికీ ఈ దశలో యంత్రానువాదంలో జరిగిన పరిశోధన కంప్యూటరు (Computer) ద్వారా భాషను సమాకరించడానికి (Processing) కావల్సిన 'లో చూపు' లను అందించింది. (Nirenburg 1987: 1).

రెండవదశ యంత్రానువాద పరిశోధనలో అప్పటికీ వెలువడి ప్రాచుర్యం పొందిన 'చామ్‌స్కీ ఉత్పాదక భాషాశాస్త్ర స్ఫూర్తి' పొంది, భాషా సామాగ్రిని విశ్లేషించడంలో సునిశితమైన పద్ధతులను అనుసరిస్తూ సాగింది. (Whitelock & Kilby 1995 :6) ఈ దశలో పరిశోధకులు మూలభాష (Source Language) - లక్ష్యభాష (Target Language) ల మధ్య అవగాహన కొరకు ఒక అంతర్భాష (interlingua) స్థాయిని రూపొందించుకొని తమ అనువాదాన్ని కొనసాగించారు. ఇది బహుభాషానువాద సందర్భంలో మరింతగా వినియోగించబడింది.

మూడవదశ యంత్రానువాదంలో (1980 లలో మొదలైన) మూలభాష పాఠాన్ని అర్థం చేసుకోవడంలో కేవల భాషా పరమైన అవగాహన మాత్రమే గాక భాషేతర అంశాలకు సంబంధించిన విషయాల అవగాహనకు కూడా సముచిత స్థానం కల్పించబడింది. భావనాత్మకమైన అంతర్భాషా స్థాయిని గ్రహించి లక్ష్యభాషా వాక్యాన్ని ఖాళీలను పూర్తిచేసి విధానంగా రూపొందించడంలో వెనుకబడిపోయింది.

భారతదేశంలో దాదాపు రెండు దశాబ్దాల కాలంనుండి ఈ రంగంలో పరిశోధన జరుగుతుంది. తెలుగులో గత దశాబ్ధిన్నర కాలంనుండి జరుగుతున్నది.

యంత్రానువాదంలో మొదట మూలభాషలోని వాక్యాల్లోని పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే లక్ష్యభాషా పదాలను నిఘంటు రూపంలో ఇస్తారు. తరువాత వ్యాకరణం ప్రకారం ఆయా లక్ష్యభాషల వాక్యనిర్మాణం, పదబంధాల, పదాల అమరికకు సంబంధించిన సూత్రాలను ఇస్తారు. వీటి ఆధారంగా యంత్రం లక్ష్యభాషలోనికి అనువాదం చేసి ఆ భాషా వాక్యాలను ఇస్తుంది.

2.1.2. సంప్రదాయక నిఘంటువు - యంత్రానుగత నిఘంటువు

(Conventional and Machine Readable Dictionaries)

యంత్రానువాదానికి ఉపయోగించే నిఘంటువును ఆంగ్లంలో Machine Readable Dictionary అని, Electronic Dictionary అని అంటారు. వీటికి సమానార్థకంగా తెలుగులో 'యంత్రానుగత నిఘంటువు' అని వ్యవహరిస్తున్నారు.

సాధారణంగా సంప్రదాయ నిఘంటువులలో ఒకే విధమైన నిర్మాణక్రమం ఉండదు. వాటి అవసరాలను బట్టి ఆ నిఘంటునిర్మాణం ఆధారపడి ఉంటుంది. వీటిలో ఏకభాషా, ద్విభాషా, త్రిభాషా నిఘంటువులు ఇలా ఒకే భాషలోను, ఒకటికంటే ఎక్కువభాషలలోను వాటి నిర్మాణం జరుగుతుంది. లక్ష్యభాషను బట్టి, అవసరాల దృష్ట్యా వాటి నిర్మాణక్రమం మారుతూ ఉంటుంది. అందువలన సాధారణ సంప్రదాయ నిఘంటువులతో (Conventional Dictionary) పోల్చిచూస్తే యంత్రానువాద నిఘంటువులలో చేర్చే పదాల కూర్పు, పదాల విశ్లేషణ ఒకే విధంగా ఉండదు.

సంప్రదాయక నిఘంటువులలో పదానికి spelling, pronounciation, inflected and derivative forms, etymology, part of speech, definitions and illustrative uses of alternative senses, synonyms, special usage notes మొదలైన వాటితో వివరణాత్మకంగా ఉంటుంది.

దీనిని సాధారణ నిఘంటువులలో a plant that large, woody, pereminal and has a distinct trunk అని వివరణాత్మకంగా కూడా ఉంటుంది. అయితే యంత్రానుగత నిఘంటువులలో (Machine Readable Dictionary) ఇంత వివరణాత్మకంగా ఉండక, దాని ప్రధాన లక్షణాలను (features) మాత్రమే తెలియజేయబడతాయి.

నిఘంటువు అనగా అకారాదిక్రమంతో కూడి, పదాల అర్థాలను తెలిపేది. కేవలం పద అర్థమే గాక, దానికున్న భాషాభాగాలు, ఇతర అర్థాలు, పదప్రయోగాలను తెలిపే ఉదాహరణలతో కూడి ఉంటుంది. కాని అన్ని నిఘంటువులు ఒకేలా లేవు, ఉండవు. దాని (ప్రయోజనాల) అవసరాల దృష్ట్యా, దాని నిర్మాణక్రమం(స్వరూపం) మారుతూ ఉంటుంది.

సాధారణంగా సంప్రదాయక నిఘంటువులు వ్యక్తుల లోకజ్ఞానం, భాషజ్ఞానం, వ్యవహారిక జ్ఞానాన్ని బట్టి పదవిశ్లేషణ ఆధారపడి ఉంటుంది. తనకున్న భాషా జ్ఞానాన్ని బట్టి మాత్రమే వాటి ఉపయోగం ఉంటుంది.

సాధారణంగా ఒకే భాషలో నిర్మించబడిన నిఘంటువులు (ఏక భాషా నిఘంటువులు) అదే భాషలో పాఠకుని భాషా నైపుణ్యం పెంచడానికి ఉపయోగపడుతుంది. (RajiniReddy : 9-15).

యంత్రానుగత నిఘంటువు :

యంత్రానువాదంలో నిఘంటువుల పాత్ర చాలా ముఖ్యమైనది. ఈ నిఘంటువులలో మూలభాషలోని సందర్భాలకు సంబంధించిన అర్థాన్నిచ్చే లక్ష్యభాషా పదాలను పొందుపరచాలి. కాని అలాంటి సమగ్రమైన నిఘంటువులు ఇంకా రాలేదు. నిఘంటువులు ఆయా అవసరాల కోసం ఆయా విషయాలకు అనుగుణంగా కూడా తయారు చేయబడతాయి.

సాధారణంగా నిఘంటువులు భాషా వ్యవహర్తల ఉపయోగం కొరకు నిర్మించబడతాయి. వ్యవహర్తల భాషలలోను సమానార్థకాలను ఇవ్వటం వల్ల మూలభాషలోను పదాల అర్థం ఆ నిఘంటువును ఉపయోగించే వారికి తెలుస్తుంది. ఉదాహరణకు 'always = ఎల్లప్పుడు' వంటివి. అటువంటి సమానార్థాకాలు లక్ష్యభాషలో లభించనపుడు వివరణల రూపంలోనూ, నిర్వచనాల రూపంలోనూ ఇవ్వటం జరుగుతుంది. చదువరులు ఆ నిర్వచనాలను బట్టి, వివరణలను బట్టి ఆ మూలభాషా పదాన్ని 'అర్థం' చేసుకుంటారు. అట్లా అర్థం చేసుకోవడానికి వారికి గల 'ప్రపంచజ్ఞానం', ఆలోచనాశక్తి తోడ్పడతాయి. యంత్రానికి మానవునికున్న ఆలోచనాశక్తి ఉండదు. కనుక యంత్రానువాద సందర్భంలో ఈ వివరణలు/నిర్వచనాలు పని చెయ్యవు.

యంత్రానికి సరిపడే నిఘంటువును యంత్రం చదివే నిఘంటువు, యంత్రానుగత నిఘంటువు (Machine Readable Dictionary) అంటారు. దానిలో పదం పక్కన దాని లక్ష్యభాషలోని విభాగం (category), దాని విభిన్న రూపాల సంపుటి తరగతిని (paradigm class) ఇస్తారు. కాని పదానికి నిర్వచనాలను, వివరణాత్మక విషయాలను ఇవ్వరు. ఈ యంత్రం చదివే నిఘంటువు (అర్థం చేసుకునే) ఎలక్ట్రానిక్ నిఘంటువు రూపంలో ఉంటుంది. కంప్యూటరుచే చదవబడుతుంది. ఇది సహజభాషా సమాకరణ (Natural Language Processing-NLP) ప్రక్రియకు ఉపయోగపడే విధంగా రూపొందించబడుతుంది.

యంత్రానుగత నిఘంటువులో ఏ పదాన్నైనా క్షణంలో ఇస్తుంది. ఈ నిఘంటువు పరిమాణం పెంచుకోవచ్చు. ఎప్పటికప్పుడు పరిపూరణం (update) చేసుకోవచ్చు. ముద్రణ కోసం ఎదురు చూడవలసిన పని లేదు. దీనిలో ఎన్ని పదాలనైనా ఎవరైనా (నైఘంటికుడు) ఎప్పుడైనా ఎక్కువ ఖర్చు లేకుండా, ఎక్కువ సమయం తీసుకోకుండా, ఏ చోట ఉండైనా తక్కువ శ్రమతో జోడించవచ్చు. అంతేగాకుండా వీటిని ఎక్కడికైనా ప్లాపీ, సిడీల రూపంలో, అంతర్జాలం (internet)లో కూడా తీసుకుపోవచ్చు.

లభ్యమవుతున్న యంత్రానుగత నిఘంటువులు :

యంత్రానుగత నిఘంటువులు ఇంగ్లీషు, తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, తులు భాషలలో లభ్యమవుతున్నాయి. తెలుగుకు పర్యాయపదకోశ నిఘంటువు కూడా కలదు. హైదరాబాదు విశ్వవిద్యాలయంలోని అనువర్తిత భాషాశాస్త్ర & అనువాద అధ్యయన కేంద్రం (Center for Applied Linguistics and Traslation Studies (CALTS)) లో వీటి రూపకల్పన జరుగుచున్నది. కొన్ని నిఘంటువులు యంత్రానువాదానికి అందుబాటులో ఉన్నాయి.

2.1.3. ఇంగ్లీషు-తెలుగు యంత్రానువాదం

(English-Telugu Machine Translation, ETMT)

"హైదరాబాదు విశ్వవిద్యాలయంలోని అనువర్తిత భాషాశాస్త్ర & అనువాద అధ్యయన కేంద్రం (Center for Applied Linguistics and Traslation Studies (CALTS)), LTRC IIIT హైదరాబాదు వారు సంయుక్త నిర్వహణలో రూపొందించబడిన/బడుతున్న ఇంగ్లీషు - తెలుగు యంత్రానువాద సిస్టమ్ (ETMT system) రెండు ముఖ్య భాగాలుగా పనిచేస్తుంది. అవి

1. ఇంగ్లీషు, మూలభాషకు సంబంధించిన భాగం (English, SL component),
2. తెలుగు, లక్ష్యభాషకు సంబంధించిన భాగం (Telugu, TL component).

1. ఇంగ్లీషు, మూలభాషకు సంబంధించిన భాగం (English, SL component) :

ఇంగ్లీషు భాగం (English component) లో మూడు ముఖ్య విభాగాలు ఉన్నాయి.

1) పద విశ్లేషిణి (Morph Analyser),

2) Chunker,

3) Parser.

ఇంగ్లీషు పదవిశ్లేషిణి (morph analyser), పాఠంలోని ప్రతి పదాన్ని విశ్లేషిస్తుంది. chunker అనేది సంబంధిత పదాలను జతపరిచి వాక్యనిర్మాణాత్మకంగా పొడవైన భాగాన్ని గుర్తిస్తుంది. parser అనేది ఈ వాక్య నిర్మాణ భాగాల్ని గుర్తుపట్టి వీటిని వేరే వేరే ప్రకార్య వర్గాలకు అప్పగిస్తుంది. ప్రతిపాఠం ఈ మూడు భాగాల గుండా వెళ్లి తెలుగు interface కు అందించబడుతుంది.

2. తెలుగు, లక్ష్యభాషకు సంబంధించిన భాగం (Telugu, TL component) :

తెలుగు interface అనేది లక్ష్యభాషకు సంబంధించినది. ఇందులో నాలుగు విభాగాలు ఉన్నాయి.

1)నియమావళి(Rules set): ఈ విభాగంలో సాధ్యమైన పదనిర్మాణాలన్నీ compile చేయబడి, మూలభాష పదనిర్మాణానికి, లక్ష్యభాష పద నిర్మాణం తిరిగి అమర్చబడుతుంది.

2) Lexical Transfer Module: ఇందులో మూడు విభిన్న భాషా వనరులను ఉపయోగిస్తారు. అవి -

1. ఈ యంత్రానువాదం కోసం ప్రత్యేకంగా తయారుచేయబడిన
   ఇంగ్లీషు - తెలుగు నిఘంటువు (ETMT Dictionary),
2. TAM (Tense Aspect Modality) lexicon ,
3. పదబంధ నిఘంటువు (Phrasal Dictionary).

3)పర్యాయపదలక్షణాల నకలు విభాగం(Semantic feature copying modality): సంక్లిష్టతకు పేరుగాంచిన తెలుగు పదరూపాల నిర్మాణం కొరకు ఈ విభాగం పనిచేస్తుంది. సహజభాషా సమాకరణ (Natural Language Processing - NLP) లో బాగా ఉపయోగపడే పర్యాయపదజాలిక (WordNet) ఈ విభాగ ఉత్పాదనే.

4) తెలుగు పదనిర్మాణి/పద ఉత్పాదిని (Telugu Generator) :

ఆధునిక ప్రామాణిక లిఖిత రూపంలో తెలుగు పదాలను ఈ విభాగం అందిస్తుంది. తెలుగులో సంక్లిష్ట పదరూపాన్ని సరిగ్గా అందిస్తుంది. ఇంతేకాక అర్థసందిగ్ధతలేని లక్ష్యభాషా వాక్యాలను పొందటానికి ప్రతిస్థాయిలోనూ పనిచేసే విభాగం ఇది.

పై అన్ని విభాగాల సహాయంతో ఇంగ్లీషు-తెలుగు యంత్రానువాదం (ETMT) లక్ష్యభాషను ఇస్తుంది. ఇది పరోక్ష పద్ధతిని అనుసరించే ప్రత్యక్ష యంత్రానువాద పద్ధతి. ఇందులో భాషా విశ్లేషణ లోతుగా ఉంటుంది. అందుకని ఇంగ్లీషు-తెలుగు యంత్రానువాద (ETMT)లక్ష్యభాష అంగీకారయోగ్యంగానూ, చదవటానికి వీలుగా/అనువుగానూ ఉంటుంది.” (Rajini Reddy :7,8).

(చూ. పుట: 35 ఇంగ్లీషు-తెలుగు యంత్రానువాద (ETMT) రేఖాచిత్రం)

ARCHITECTUE OF ENGLISH – TELUGU MACHINE TRANSLATION SYSTEM

(Architectue of A Typical Machine Translation System)



ఇంగ్లీషు-తెలుగు యంత్రానువాద (ETMT) రేఖా చిత్రం

(Amba kulakarni and Uma Maheswara Rao, 2008: 67)

2.1.4. భారతీయ భాషల అనువాదం (ILMT-ILMT)

కేవలం ఇంగ్లీషు-తెలుగు యంత్రానువాదం మాత్రమే కాక, ఈ విధంగానే తెలుగు-హిందీ అనుసారకతో పాటుగా భారతీయ భాషలనుండి భారతీయ భాషలలోకి కూడా యంత్రానువాదం (Indian Languages Machine Translation to Indian Languages Machine Translation (ILMT-ILMT)) బాగా ప్రాచుర్యం పొందింది.

భారతీయభాషల యంత్రానువాదానికి ఉపకరించే భాగాలు :

Preprocessor, Collector, Cleaner, and Formatter, Source Language Analyzer, Tokenizer, Morph analyzer, Sandhi splitter (optional), POS tagger, Chunker, Pruning, Head Computation, Vibhakti Computation, Named Entity Recognizer, Simple parser, Source to Target language Transfer, Transfer Grammar, Lexical substitution, Transliteration, Target language generator, Agreement, Feature, Intrachunk, Agreement, Local Word (Vibhakti) Splitter, Agreement Distribution, Word generator మొదలైన ఉపకరణాలతో యంత్రం భారతీయభాషలను అనువాదం చేస్తుంది.

తెలుగు-హిందీ, తెలుగు-తమిళ భాషలలో యంత్రానువాదం హైదరాబాదు విశ్వవిద్యాలయంలోని భాషానువర్తిత&అనువాద అధ్యయన కేంద్రం, IIIT హైదరాబాదు లో జరుగుతుంది. (చూ. పుట: 37, భారతీయ భాషల యంత్రానువాద రేఖాచిత్రం).

2.1.5. యంత్రానువాద సమస్యలు

మూలభాషను లక్ష్యభాషలోనికి యంత్రం అనువాదం చేసేటప్పుడు సమాన పదాలు, ప్రత్యయాలు జత కూర్చుకోవడంలోను, వాక్య నిర్మాణంలోను ఇలా అనేక రకాల సమస్యలు వస్తూ ఉంటాయి.

1) సందిగ్ధత (Ambiguity) :

A) పదసంబంధమైన సందిగ్ధత (Lexical Ambiguities)) లో like అనే ఇంగ్లీషు పదాన్ని తీసుకుంటే అది ఆ భాషలో క్రియగాను, విశేషణంగానూ వచ్చే అవకాశం ఉంది. అయితే ఇది ఇవ్వబడిన వాక్యంలో ఏ భాషాభాగానికి చెందిందో యంత్రం నిర్ణయించడానికి కావల్సిన పరిజ్ఞానం ఇవ్వటం చాలా కష్టసాధ్యమైన విషయం.



Figure 1.Architecture of ILMT System

భారతీయ భాషల యంత్రానువాద (ILMT) రేఖా చిత్రం

IIIT (Indian Institute of Inforamtion Technology), Hyderabad

ఉదా. : They like mangoes. (క్రియ)

It is like a mango. (విశేషణం)

B) నిర్మాణాత్మక సందిగ్ధతల (structural ambiguities) లో preposition phrase attachment, subordinate clause attachment లో కనిపిస్తుంది.

ఉదా. 'flying planes can be dangerous' అనే ప్రసిద్ధమైన 'చామ్‌స్కీ' వాక్యంలో flying ను విశేషణంగానూ, భావార్థకంగానూ గ్రహించవచ్చు. ఈ సందిగ్ధత వాక్య నిర్మాణానికి సంబంధించినది.

C) సంక్లిష్ట నామీకరణాల (complex nominal) లో border plants = plants for/ in the border అని రెండర్థాలు రావడానికి అవకాశం ఉంది. ఇలాంటప్పుడు యంత్రం దేనిని తీసుకోవాలో తేల్చుకోలేదు.

D) పూర్వసూచికలసందిగ్ధత (ambiguities in antecendents of anaphora).

ఉదా. Rama was sitting in his room.

He was thinking about his friend.

He was a student.

ఇందులో రెండో వాక్యంలోని he 'రాముణ్ణి' తెలియజేస్తుంది. కాని మూడో వాక్యంలోని he 'రాముడిని' తెలియజేస్తుందో, 'రాముని స్నేహితుడిని' తెలియజేస్తుందో యంత్రం నిర్ణయించుకోలేదు.

ఉదా. రాముడు వచ్చాడు.

అతను నా స్నేహితుడు. ఇక్కడ 'అతను' పూర్వసూచి.

కారణం: ఇది పూర్వ వాక్యంలోని 'రాముడు' అనే నామాన్ని సూచిస్తుంది.

E) పద-అర్థ సందిగ్ధత (Word Sense Ambiguity) లో 'he asked about the board' అన్నప్పుడు 'board' అంటే 'black board, committe, lodgings' అనే అర్థాలలో దేనిని తీసుకోవాలో తేల్చుకోలేదు. 'bank' కు 'ఒడ్డు, బ్యాంకు' అనే అర్థాలలో దేనిని తీసుకోవాలో తేల్చుకోలేదు.

2) ప్రత్యామ్నాయ పదాలకు సంబంధించిన చిక్కులు (Difficulties in Lexical Substitution): ప్రత్యామ్నాయ పదాలు దొరకకపోవడం, దొరికినా అవి అతి వ్యాప్తితోనో, అవ్యాప్తినో కలిగించేటట్లు ఉండడం. కల్పన పదాల (coining words)ను తయారుచేయడం లో క్లిష్టత.

3) నిర్మాణంలో భేదాలలో, మూలభాషలోని వాక్యనిర్మాణానికి లక్ష్యభాషలోని వాక్య నిర్మాణానికి భేదం ఉన్నప్పుడు వస్తుంది. అట్లా ఉండే సందర్భాలే ఎక్కువగా ఉంటాయి. ఇటువంటి సందర్భాలు యంత్రానువాదంలో ఎన్నో సమస్యలకు దారి తీస్తాయి.

"యంత్రానువాదం సంతృప్తికరంగా జరగడానికి ఈ క్రింది వనరులు తప్పనిసరిగా ఉండాలి. అవి :

i) శబ్దకోశ వనరులు :

శబ్దకోశ వనరులలోకి ఈ క్రింది అంశాలు చేరుతాయి.

1. సమాంతర భాషా సామాగ్రి (Parallel Corpora),
2. సరియైన నిఘంటువులు (Dictionaries),
3. పర్యాయపదకోశాలు (Synset Dictionaries),
4. పదజాలాలు (WordNets),
5. పదాలకు భాషాభాగాలకు, అర్థచ్ఛాయల, వ్యాకరణ వర్గాల సూచికలు పొందుపరచిన వ్యాకరణ సముదాయాలు,
6. పదబంధ నిఘంటువు : యంత్రానువాదానికి కావల్సిన శబ్దకోశ వనరులలో ఇది ఒకటి. మూల భాషలో సాధారణంగా వచ్చే పదబంధాలకు, ఉపవాక్యాలకు (according to, in accordance with, with refference to your letter మొ.) లక్ష్యభాషలో సమానమైన పదాలు/ పదబంధాలు ఇచ్చే నిఘంటువు.

ii) సమస్యలను గుర్తించి సమాకరించగల (process చేయగల) సామర్థ్యాన్ని సమకూర్చేందుకు తగిన భాషాశాస్త్ర పరిజ్ఞానం , కంప్యూటరు పరిజ్ఞానం.

iii) ప్రణాళిక బద్ధమైన పని విధానం; ఆర్థికవనరులు." (Narayana Murthy, K 2004:3-4).

పదజాలిక (WordNet) :

పదాల అర్థచ్ఛాయలను అన్నింటినీ పొందు పరచి నిర్మించిన ఒక లంకెల సముదాయమే పదజాలిక (WordNet). ఇది కూడా సత్తాక వర్గీకరణ (Ontological classification) మీద ఆధారపడి నిర్మించబడుతుంది. దీనిని 'Concept based Dictionary'గా వ్యవహరిస్తున్నారు. దీనిని అనులీన నిఘంటువు) (Online Dictionary)గాను, పర్యాయపదకోశంగాను (theasaurus), అనుసంఘటిత (taxonomic) నైఘంటిక వనరుగాను ఉపయోగించుకోవచ్చు.

దీనిని ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం వారు తయారుచేశారు. ఇందులో సుమారుగా 57,000ల పదాల వరకు ఉన్నాయి.

2.2. సత్తాకశాస్త్రం (Ontology)

సత్తాకశాస్త్రానికి (Ontology) సంబంధించిన విషయాలను గూర్చి చెప్పడం జరిగింది.తెలుగు సాహిత్యంలో దీనికి సంబంధించిన విషయ వివరణ లేదు. అందువలన ఇంగ్లీషు సాహిత్యం నుండి తీసుకున్న అంశాలను అనువాదం చేసి ఇక్కడ ఇవ్వడమైంది.

2.2.1. సత్తాకశాస్త్ర (Ontology) పరిచయం

'Ontology అనేది 'ontologia' అనే లాటిన్ భాషనుంచి వచ్చిన పదం. (The American Heritage Dicionary of the English Language). ఈ పదం ఇంగ్లీషు భాషలో 1721లో వచ్చిన Bailey's Dictionary లో మొదటిసారిగా కనిపిస్తుంది. దీనినే మళ్లీ 1989లో రెండవ ఎడిషన్‌గా వచ్చిన OED (Oxford English Dictionary) కూడా రికార్డు చేయడం జరిగింది. ఈ నిఘంటువు Ontology ని 'an Account of being in the abstract' గా నిర్వచించింది.

అంటే ఒక వస్తువును గాని పదాన్ని గాని అమూర్త స్థాయిలో గుర్తించడం, విశ్లేషించడం, నిర్ణయించడంగా చెప్పవచ్చు. కాని ఇంగ్లీషు భాషలో మొట్టమొదటి సారిగా Gideon Harvey (1636/7-1702) అనే వ్యక్తి ఈ Ontology అనే పదాన్ని ఉపయోగించినట్లుగా 2008 లో సమీక్షించబడిన On-line Edition of the OED చెబుతుంది.

ప్లేటో రచనలలో Ontology ని గురించిన ప్రస్తావన కనిపిస్తుంది. అరిస్టాటిల్ తన Metaphysics లో ఈ Ontology ని ఒక ప్రత్యేక శాఖగా చేసి విశ్లేషించడం జరిగింది.

Ontologyని ప్రకృతిలో ఉన్న జీవరాశుల, వస్తువుల, చరాచర సృష్టిని గురించిన తాత్విక అధ్యయనంగా చెప్పవచ్చు. ఇది ప్రకృతిలోని, భాషలోని సకల జీవరాశులను, పదజాలాన్ని వీలైనంత లోతుగా గ్రూపులుగా విభజిస్తుంది. వాటి మధ్య ఉన్న సంబంధాలను వ్యాఖ్యానిస్తుంది.

Ontology ని ఒకానొక నిఘంటువు "అస్తిత్వం యొక్క ప్రకృతిని అధ్యయనం చేసి అది భౌతికశాస్త్రం యొక్క ఒకానొక శాఖ" గా పేర్కొనడం జరిగింది. కాని ఇప్పుడు మనం సంగణాత్మక భాషా శాస్త్రం దృష్ట్యా దీనిని, కొన్ని concept లను కలిగి ఉండి, ఈ concept ల మధ్య మళ్లీ అంతర్గత సంబంధాన్ని కలిగి ఉండే ఒకానొక వైజ్ఞానిక వనరుగా చెప్పుకోవచ్చు. (Wikipedia.org)

2.2.2. Ontology : నైఘంటిక అర్థాలు (Dictionary meanings) :

అలాగే మరికొన్ని నిఘంటువులు Ontology గురించి ఏమంటున్నాయో పరిశీలించినట్లయితే,

1. Ontology : సత్తాశాస్త్రం (ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు, తెలుగు అకాడమి, హైదరాబాదు.)
2. Ontology : తర్కభేదము (బ్రౌణ్య ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.)
3. Ontology : సత్వవిచారము, సత్వమీమాంస, the science of real being. (శంకరనారాయణ, పి., ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు, 2007.)
4. Ontology : A branch or thought concerned with the nature of existence (Hornby, A S, 2009, Oxford Advanced Learner's Dictionary of current English, Fifth edition, Oxford Unversity press.)
5. Ontology : the study of the nature of being (Collins English Dictionary, 2009. Harper Collins publishers, Glashow)

6. Ontology : 1. the branch of metaphysics dealing with the nature of being, reality, or ultimate substance.
2. *pl.* Ontolgies : a particular theory about being or reality. (your.dictionary.com)

7. Ontology : 1. a branch of metaphysics concerned with the nature and relations of being.
2. a particular theory about the nature of being or the kinds of things that have existence. (Merian - Webster's Online Dictionary, 11th Edition)

2.2.3. Ontology : అధ్యయన అంశాలు

'ఈ Ontologyని అధ్యయనం చేసేటప్పుడు మనం చాలా రకాల అంశాలను గురించిన పూర్తి అవగాహన కల్గి ఉండాలి. అయితే ఈ అంశాలను ఒక్కో తత్వవేత్త ఒక్కో విధంగా నిర్వచించుకొని వాటికి అనుగుణంగా ఆయా పదాలను కేటగిరిలుగా విభజించడం జరిగింది.

Ontologyని అధ్యయనం చేసేటప్పుడు గమనించదగిన అంశాలు కొన్ని :

'అస్తిత్వం అంటే ఏమిటి?
ఈ అస్తిత్వం అనేది లక్షణమా? గుణమా? లేకుంటే ఏమిటి?
ఈ లక్షణాలలో ఏది ప్రాథమికమైనది.
ఎట్లా ఒక వస్తువు యొక్క లక్షణాలు ఆ వస్తువుతో సంబంధాన్ని కలిగి ఉంటాయి?
ఏ లక్షణాలను ప్రధానమైనవిగా, తప్పనిసరివైనవిగా చెప్పవచ్చు?
ఎన్ని రకాల అస్తిత్వాలను, వర్గీకరణలను, స్థాయిలను మనం చూడవచ్చు.
భౌతిక వస్తువు ఉన్నదను, దాని అస్తిత్వాన్ని మనం ఎలా చెప్పగలం?
భౌతికంగా లేని వస్తువు యొక్క గాని, పదార్థం యొక్క గాని అస్తిత్వాన్ని ఎలా చెప్పవచ్చు?
ఒక వస్తువుకు గుర్తింపును ఇచ్చేది ఏది? ఎప్పుడు ఒక వస్తువు తన అస్తిత్వాన్ని కోల్పోతుంది? మార్చుకొంటుంది?
ఎందుకు ఏ వస్తువైనా తన అస్తిత్వాన్ని కలిగి ఉండాలి? ఏమీ లేకుండా శూన్యంగా ఉండకూడదా?'

అనే అంశాలను గమనించవలసి ఉంటుంది.'

ఈ Ontologyలో మనం conceptsలను కేటగిరీలుగా విభజించడం జరుగుతుంది. అవి ఉదాహరణకు సార్వత్రిక, ప్రత్యేక, మూర్త, అమూర్త, సారాంశ, అస్తిత్వపు లక్షణాలను కలిగిన Conceptలుగా చెప్పవచ్చు.' (Fuji Ren, Hongchi Shi: 2362-2367).

2.2.4. ONTOLOGY నమూనా

Ontologyలను సంక్లిష్టమైన వ్యవస్థలుగా చెప్పవచ్చు. ఇవి ఒక వృక్ష నమూనాను పోలిన నిచ్చెన మెట్ల క్రమం అని చెప్పబడుతున్న వర్గస్థాయి (hierarchicay) తో వలలాంటి network నిర్మాణాన్ని కలిగి ఉంటుంది.

ఈ Ontology అనేది భాషలోని సకల పదాలను గుంపులుగా చేసి వాటిని ఒక క్రమంలో అంటే ఒక గుంపు నుంచి మరొక గుంపుకు పోయేటట్లు చేస్తుంది. ఈ గుంపులు కూడా కింది నుంచి పైకి, పై నుంచి కిందికి పోయే విధంగా ఉండాలి. ఈ గుంపులు సత్తాకానుగుణంగా ఉపరివర్గం (super group), ఉపవర్గం (sub group) గా ఒక క్రమ పద్ధతిలో ఉండాలి. అంటే ఒక వర్గస్థాయిలో (hierarchy) (నిచ్చెన మెట్ల క్రమం) లో ఇవ్వాల్సి ఉంటుంది. ఇది ఆయా పదాలు మధ్య ఉన్న పోలికలను, తేడాలను దృష్టిలో ఉంచుకొని చెయ్యాల్సి ఉంటుంది.

సాధారణంగా సహజ భాషా సమాకరణం (Natural Language Processing (NLP)లో, వాక్యంలో ఉన్న అన్ని భాగాల, పదాల మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించాల్సి ఉంటుంది. అలాగే సత్తాక వర్గీకరణ (ontology)లో కూడా ప్రత్యేకించి ఈ conceptల మధ్య సంబంధాన్ని అంటే inter-concept సంబంధాలను కూడా విశ్లేషించాల్సి ఉంటుంది. వాటిని సూచించాల్సి ఉంటుంది.

Ontology అనునది interconcept సంబంధాల మరియు inter-attribute సంబంధాలయొక్క నెట్‌వర్క్ (netork)లకు ప్రాతినిధ్యం వహించడానికి ప్రయత్నిస్తుంది. (Wikipedia.org, Mahesh : 1-15 & Fuji Ren, Hongchi Shi: 2362-2367) (చూ. రేఖాచిత్రం - పక్క పుటలు 44-45)

ONTOLOGY DIAGRAM -I

The Role of the Ontology (Mahesh : 3)

ONTOLOGY DIAGRAM -II

The Ontology situated in the NLP Architecture.(Mahesh : 4)

2.2.5. సత్తాక వర్గీకరణ నిర్మాణం (structure of ontology)

ఈ సత్తాక వర్గీకరణ (ontology) కోసం మనం కేవలం మూల భాష (source language)లో ఉన్న విడి పదాల అర్థాలను, వాక్య నిర్మాణానికి సంబంధించిన అంశాలనే కాకుండా తప్పని సరిగా లక్ష్యభాష కోసం ఒక రకమైన mapping చెయ్యాలి. అంటే దీనికి ప్రధానంగా తీసుకొన్న పాఠ్యాంశానికి ప్రాతినిథ్యం వహించే గుర్తులను, సంకేతాలను ఇవ్వాల్సి ఉంటుంది. ఇవి లక్ష్యభాష పాఠ్యాంశంలోగాని, మూలభాష పాఠ్యాంశంలోగాని సూచించకుండా అంతర్గతంగా, దాగి ఉంటాయి. ఇలా ఒక ప్రత్యేకమైన భాషకు సంబంధం లేకుండా ఈ సంకేతాలు అంతరభాష (interlingua) అర్థాలకు ప్రాతినిథ్యం వహించే విధంగా ఉంటూ అన్ని భాషలకు సంబంధించినవై, వాటికి కూడా ప్రాతినిథ్యం వహించే విధంగా ఉండాలి. ఇలా సూచించబడిన ఈ ప్రాథమిక సంకేతాలు Ontology లోనే కాకుండా, chunkingలో కూడా ఉపయోగపడతాయి.

సహజ భాషా సమాకరణ అప్లికేషన్స్ (NLP application) లలో సత్తాక వర్గీకరణ (ontology) అనేది నైఘంటిక ఆరోపాలకు, వాక్యానికి, అర్థ లక్షణాలకు ప్రాపంచిక జ్ఞానాన్ని అందజేస్తుంది.

Ontology ని పదనిధిగా చెప్పవచ్చు. ఇది పదాలకు సంబంధించిన ప్రపంచంలో/ ఆయా domainలలో ఉన్న కేటగిరీలను, కాన్సెప్ట్‌లను గురించి, ఆయా పదాలు కలిగి ఉన్న లక్షణాలను గురించి, మరియు ఎలా ఈ కాన్సెప్ట్‌లు, లక్షణాలు ఒకదానితో మరొకటి సంబంధాన్ని కలిగి ఉన్నాయనే దానిని గురించి తెలియజేస్తుంది.

ఇంకా సత్తాక వర్గీకరణ (ontology) పాఠ్యాంశపు అర్థాలలో సహజ సిద్ధంగా ఉండే, వచ్చే ఖాళీలను పూరిస్తుంది. అంటే ఆయా పాఠ్యాంశాలకు కావల్సిన ప్రాపంచిక జ్ఞానాన్ని గాని, భాషేతర సంబంధమైన అంశాలనుగాని అందిచ్చి దానిని పూర్తిగా అర్థమయ్యేటట్లు చేస్తుంది. ఈ ప్రక్రియలో ontology కాన్సెప్ట్‌లను అర్థం చేసుకొని, విశ్లేషించుకొని ఈ ఖాళీలను పూరిస్తుంది.

2.2.6. సత్తాక వర్గీకరణ ఉపయోగాలు

సత్తాకవర్గీకరణ (ontology) యంత్రానువాదంలో ప్రధాన స్థానాన్ని ఆక్రమించుకొని అది మూడు రకాల ఉద్దేశ్యాలను నెరవేరుస్తుంది. ఇది మూల, లక్ష్య భాషలలోని పదాల అర్థాలకు ప్రాతినిథ్యం వహించే concept లను అందజేస్తుంది. ఇలా

ఇది విశ్లేషించబడిన నైఘంటిక ఆరోపాలను అందిస్తుంది. ఇలా ఇవ్వడం వలన వేర్వేరు భాషలలో ఉన్న పదాలకు గల చాలా అర్థాంతరాలను, పర్యాయ పదాలను యంత్రం చాలా సులభంగా తెలుసుకోగలుగుతుంది. ఇలా తయారుచేయబడిన Ontology ఏ ఒక్క భాషకూ సంబంధం లేకుండా అన్ని భాషలకు ఉపయోగపడేటట్లుగా ఉంటుంది. ఇది ప్రతి భాషలోనూ పదాల విశ్లేషణకు word analysis, పదాల ఉత్పత్తికి word generation ఎంతగానో తోడ్పడుతుంది.

Ontology లోని concept ల వలయాలు అర్థ లక్షణాలతో కూడిన వలయాలైన semantic networks లకు కూడా సహాయం చేస్తాయి. ఇది అంతేగాకుండా పదాలకున్న అర్థ సందిగ్ధతను తొలగించడంలో కూడా తన వంతు సహాయం చేస్తుంది. మరియు అప్రామాణిక రూపాలను, ఆలంకారిక ప్రయోగాలతో కూడిన పదాలను కూడా ఇది చాలా సులభంగా అర్థం చేసుకోవడంలోనూ, సాధించడంలోనూ సహాయం చేస్తుంది.

Ontology అంటే ఏ ఒక్క భాష మీద ఆధారపడకుండా అన్ని భాషల లక్షణాలను దృష్టిలో ఉంచుకొని వీలైనన్ని సంకేతాలను, ఈ సంకేతాలమధ్య వీలైనన్ని సంబంధాలను సూచిస్తూ ఉంటుందని చెప్పుకోవచ్చు. ఇక్కడ సంకేతాలను concept లుగా నిర్వచించుకోవాల్సి ఉంటుంది. నిఘంటులోని పదాల, పాఠ్యాంశంలోని పదాల అర్థాలకు ప్రాతినిథ్యం వహించటంలో ఈ concept యొక్క అంతర్గత నిర్మాణం ప్రతిబింబిస్తుంది.

ఈ Ontologyని అంతర భాషా యంత్రానువాదం (interlingua machine translation)లో కూడా ఉపయోగించవచ్చు. దీనిలో Ontology వేర్వేరు భాషలకు సంబంధించిన నిఘంటువులలోని ఆరోపాలను ఇంకా శక్తివంతంగా, సామర్థ్యం కలిగే విధంగా తయారు చేస్తుంది. ఇది ఈ Ontology లోని విజ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా సాధ్యమవుతుంది. అంతేగాకుండా ఇది మూలభాషా విశ్లేషిణి (source language analyzer) లని మరియు లక్ష్యభాషా జనరేటర్‌ను (target language generator) కూడా శక్తివంతంగా పనిచేసేట్లు తయారు చేస్తుంది.

"The general ontology consists of a static layer and a dynamic layer, and it provides a real world knowledge model for the natural language processing system. Ontologies support better communication between

people and organization, better interoperability among software systems, and systems engineering with better specification, reusability, and reliability in development of information systems [2]. In recent years, the use of ontologies for electronic commerce, enterprise integration, knowledge management , and access to information on the Web has become more and more popular." (Fuji Ren, Hongchi Shi: 2362-2363).

సాధారణంగా Ontology అనేది రెండు స్థాయిలను కలిగి ఉంటుంది. అవి 1) Static layer, 2) Dynamic layer అవి NLP బయటనున్న వాస్తవ ప్రపంచపు విజ్ఞానాన్ని అందిస్తాయి.

Ontology మనుషుల మధ్య, సంస్థల మధ్య మంచి, ఉన్నతమైన సమాచార వ్యవస్థను అందించటానికి సహకరిస్తాయి. ఇది సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ (software systems) లో లోపల జరిగే ఆపరేషన్ (operation)లకు, సిస్టమ్ ఇంజనీరింగ్ (system engineering)కు, ఇన్‌ఫర్‌మేషన్ సిస్టమ్ (information system) లలో మన్నిక కోసం ఎంతో తోడ్పడతాయి. ఈ మధ్య కాలంలో Ontology ని ఎలక్ట్రానిక్ కామర్స్ (Electronic Commerce) లో, ఎంటర్‌ప్రైజ్ ఇంటిగ్రేషన్ (Enterprise Integration) లో, నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ (Knowledge Management)లో, వెబ్ (Web) నుంచి సమాచారాన్ని పొందడం కోసం ఎక్కువ వాడుతున్నారు. (Fuji Ren, Hongchi Shi: 2362-2367).

యంత్రానువాదంలో అర్థసందిగ్ధతను తొలగించడానికి ప్రధాన భూమికను పోషిస్తున్న నిఘంటువులు సత్తాక వర్గీకరణలోని నిర్మాణ స్వరూపాన్ని ఆధారంగా చేసుకొని రూపకల్పన చెందుతున్నాయని చెప్పవచ్చు.

సత్తాక వర్గీకరణ ఆధారంగా ఏర్పడిన నిఘంటువులు ముఖ్యంగా పదజాలిక (WordNet), పర్యాయ పదకోశం (SYNSET Dictionary), నామ సంజ్ఞాసూచి (NER) అని చెప్పవచ్చు. అవి

1) పదజాలిక (WordNet) :

పదాల అర్థచ్ఛాయలను అన్నింటినీ పొందు పరచి నిర్మించిన ఒక లంకెల సముదాయమే పదజాలిక (WordNet). ఇది కూడా సత్తాక వర్గీకరణ (Ontological classification) మీద ఆధారపడి నిర్మించబడుతుంది. దీనిని 'Concept based Dictionary' గా వ్యవహరిస్తున్నారు. దీనిని అనులీన నిఘంటువు) (Online Dictionary) గాను, పర్యాయపదకోశంగాను (theasaurus), అనుసంఘటిత (taxonomic) నైఘంటిక వనరుగాను ఉపయోగించుకోవచ్చు.

దీనిని ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం వారు తయారుచేశారు. ఇందులో సుమారుగా 57,000ల పదాలు ఉన్నాయి. WordNet, EDR Generalized Upper Model (GUM) లను ప్రసిద్ధమైన Ontology లుగా వాటిని చెప్పుకోవచ్చు. ఈ WordNet ను సాధారణంగా అన్ని రకాల ప్రయోజనాల కోసం కాన్సెప్ట్‌లను తయారుచేసుకొంటూ, రూపకల్పన చేయబడిన సాధారణ ఉద్దేశ్య కాన్సెప్ట్ నిఘంటువుగా చెప్పవచ్చు. (Fuji Ren, Hongchi Shi: 2362-2363).

2) పర్యాయపదకోశం (నిఘంటువు) (SYNSET Dictionary) :

పదాలు (ఒకటి అంతకంటే ఎక్కువ) సమానమైన, భిన్నమైన అర్థచ్ఛాయలను కలిగి ఉంటాయి. సమానమైన అర్థచ్ఛాయలను కలిగిన పదాలే పర్యాయపదాలు. అనగా ఒకే రకమైన అర్థాన్ని సూచించే పదాలను పర్యాయపదాలు అంటారు. ఈ పదాల సమూహమే పర్యాయపదకోశం.

ఈ పర్యాయ పదాలను ఒకచోట చేర్చి వాటిని యంత్రానువాదంలో ఉపయోగించు కోవడానికి వీలుగా తయారుచేసే యంత్రానువాద పర్యాయపద కోశాలను ఆంగ్లంలో Electronic SYNSET Dictionaries అంటారు. ఇవి పూర్తిగా అర్థసంబంధమైన (semantics) అంశాలపై ఆధారపడి ఉంటాయి. వీటిని యంత్రానువాదంలో ఎక్కువగా ఉపయోగించుకుంటారు.

ముఖ్యంగా రెండు వేర్వేరు భాషా కుటుంబాలకు చెందిన భాషల మధ్య అనువాద ప్రక్రియ జరిగేటప్పుడు ఈ పర్యాయపదకోశాలు చాలా ఉపయోగకారిగా ఉంటాయి.

ఉదాహరణకు హిందీలో ఒకే పదాన్ని వేర్వేరు సందర్భాలలో వేర్వేరు అర్థాలను సూచించే విధంగా వాడితే అది తెలుగుకి వచ్చినప్పుడు అనేక పదాలకు నిలయంగా మారవచ్చు.

ఉదా. హిందీ - బైఠనా - బైఠనా - (bETanA).

దీనికి సందర్భానుసారంగా తెలుగులో 'కూర్చోవడం, గడపడం, కలవడం, పదిలమవ్వడం, నిలవడం, స్థిరపడడం' మొదలగు అర్థాలు ఉంటాయి. భాషా వ్యవహర్తలు అందునా ద్విభాషావేత్తలు సందర్భానుసారంగా అర్థాన్ని గ్రహించి దానిని తెలుగులోనికి స్వేచ్ఛగా అనువదిస్తారు. కాని యంత్రానికి ఆ స్వయంబోధ లేదు. కనుక యంత్రానికి సందర్భానుసారంగా పదాల మధ్య వ్యత్యాసాలను సూచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి సమస్యలను రాకుండా చేయడానికి నిర్మిస్తున్నదే 'హిందీ - తెలుగు పర్యాయపదకోశం (Hindi - Telugu Synset Dictionary)'.

ఈ పర్యాయపద నిఘంటువు సాధారణ అవసరాల కోసం, యంత్రానువాద అవసరాల కోసం నిర్మించే విధానంలో తేడాలు (భేదాలు) ఉంటాయి. సాధారణ అవసరాలలో పాఠకుడికి అర్థమయ్యేవిధంగా ఉండాలి. అలాగే యంత్రానువాద అవసరాలలో యంత్రానికి అర్థమయ్యే విధంగా, యంత్రం ఆ పదాన్ని లేదా అర్థాన్ని గ్రహించేవిధంగా ఉండాలి. కనుక దీనిని యంత్రానువాదంలో ఉపయోగించుకోవడానికి వీలుగా తయారుచేసే సమయంలో ఒక పద్ధతిని పాటించడం జరుగుతుంది. అది ఈ క్రింది విధంగా ఉంటుంది. (ఇది Language Technology Lab, CALTS, University of Hyderabad లో నిర్మించబడుతున్నది.)

ID ::
CATEGORY ::
CONCEPT ::
EXAMPLE ::
SYNSET ::

ప్రతి పదానికి ఒక గుర్తింపు సంఖ్య (ID), దాని భాషాభాగం (CATEGORY), దానిని వ్యక్తీకరించే సందర్భం (CONCEPT) మరియు దానిని ఒక ఉదాహరణ (EXAMPLE) లో వివరిస్తూ, అన్నింటికంటే చివర పర్యాయపదాల

(SYNSET)ను ఇవ్వడం జరుగుతుంది. చివరగా ఇచ్చిన పర్యాయపదాలకు ఒక్కొక్క దానికి ఒక్కొక్క సంఖ్య ప్రాధాన్యతననుసరించి హిందీ పదాలననుసరించి ఇవ్వడం జరుగుతుంది.

ఉదా. : HINDI : xakRiNa, xakRINa, xakRINa, xakRIna_xiSA

TELUGU : దక్షిణం HIN1, దక్షిణము HIN2, దక్షిణ_దిక్కు HIN3.

ఈ విధంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ కోశాలు కాని, నిఘంటువులు కాని ఏవైనా భాషల యొక్క అర్థసందిగ్ధత (WSD) ను తగ్గించటానికి తద్వారా యంత్రానువాద ఫలితాల నాణ్యతను పెంచడానికి చేసే కొని ప్రక్రియలు. అందులో ముఖ్యమైనది పదాల భాషాభాగ నిర్ణయం.

ఉదా. కాలు	-	నామం (Noun)	- leg
	-	క్రియ (Verb)	- burn
చెయ్యి	-	నామం (Noun)	- hand
	-	క్రియ (Verb)	- do
రాయి	-	నామం (Noun)	- stone
	-	క్రియ (Verb)	- write

నిత్యజీవితంలో చాలా సాధారణంగా వాడే మామూలు పదాల మధ్యనున్న ఈ వ్యత్యాసం, అర్థసందిగ్ధత యంత్రానువాదంలో భాషాభాగ నిర్ణయంలో సాధ్యపడుతుంది. కాని కేవలం పర్యాయపద కోశాలనూ, భాషాభాగ నిర్ణయాలతోను అర్థసందిగ్ధత యంత్రానువాదంలో భాషాభాగ నిర్ణయాలలో సాధ్యపడుతుంది. కాని కేవలం పర్యాయపద కోశాలతోనూ, భాషాభాగ నిర్ణయాలతోనూ అర్థసందిగ్ధత నివారించబడదు. దానికంటే ఎక్కువగా ఒక పదం ఇవ్వగానే దాని సమూల విశ్లేషణ, దానికి సంబంధ బాంధవ్యాలు అన్నింటిని వివరించే సత్తాకవర్గీకరణ (Ontology) అవసరమవుతుంది.

మొదట ఆ వివరాలన్ని యంత్రంలో నిక్షిప్తపరచిన తరువాత ఆ వివరాలను పర్యాయపదకోశాల తయారీలో, నిఘంటువుల తయారీలో ఉపయోగిస్తారు. సత్తాక వర్గీకరణ అనేది భాషాభాగాలతో పాటు పదాల గుర్తింపుకు, కంప్యూటరు జ్ఞప్తికి

(computer memory)లో ఆ పదాల స్థానాన్ని తెలియజేయడానికి ఉపయోగపడుతుంది. ఈ విధంగా యంత్రానువాద సందర్భంగా కలిగే అర్థసందిగ్ధతను తొలగించడానికి సత్తాక వర్గీకరణ చేసిన పదాలు ఎంతగానో ఉపయోగపడతాయి.

3) నామసంజ్ఞా సూచి (Named Entity Recogniser-NER) :

నామాల సత్తాక వర్గీకరణలో అత్యంత ప్రధానమైన విభాగం ఈ నామసంజ్ఞాసూచి. భాషలో వస్తువులన్నింటికి పేర్లు ఉంటాయి. ఇవి ఒక భాష నుండి మరొక భాషలోకి అనువాద సందర్భంలో ఆ భాషా స్వరూప స్వభావాలను బట్టి ఇవి మారుతూ ఉంటాయి.

అయితే భాషానువాదంలో అనువదించకూడని నామాలు కూడా ఉంటాయి. వ్యక్తుల పేర్లు, స్థలాల పేర్లు ఇంకా వ్యవహారంలో బాగా రూఢియైన నామాలను అనువదించక వాటిని వాటి యొక్క వ్యవహారనామంతోనే ఇతర భాషలలోకి కూడా గ్రహించడం జరుగుతుంది. కాబట్టి ఇటువంటి వాటిని ఈ నామ సంజ్ఞాసూచిలో పొందుపరచడం జరుగుతుంది. సత్తాక వర్గీకరణ ఆధారంగా చేసుకుని ఈ నామసంజ్ఞాసూచి కూడా రూపొందించబడుతుంది.

ఇందులో ప్రధానంగా వ్యక్తుల నామాలు, స్థలాల నామాలు, నదులు, సముద్రాల పేర్లు, ప్రసిద్ధిచెందిన కార్యాలయాల పేర్లు ఇలాంటివి అన్నీ ఇందులో పొందుపరచబడతాయి. ఈ నిఘంటువు రూపకల్పన ఇంకా జరగలేదు. ఈ దిశగా అధ్యయనం జరుగుతుంది. ప్రస్తుత అధ్యయనంలో వీటికి సంబంధించిన నామాల సమాచారాన్ని కొంతవరకు ఇవ్వడం జరిగింది.

2.2.7. భాషాభాగాలు - సత్తాక వర్గీకరణ

యంత్రానువాదంలో అర్థసందిగ్ధతను తొలగించేందుకు ముఖ్య భూమికను పోషిస్తున్న సత్తాక వర్గీకరణ (ontology) ను కేవలం నామవాచకాలకే కాక క్రియలు, విశేషణాలు, అవ్యయాలకు కూడా సత్తాక వర్గీకరణ చేయవచ్చు. వాటిని ఎలా చేయవచ్చనే విషయాన్ని సూచనమాత్రంగా పరిచయం చేయడం జరుగుతుంది.

ఈ చెప్పబోయే భాషాభాగాల సత్తాక వర్గీకరణకు సంబంధించిన అంశాలను ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు, పుష్పక్ భట్టాచార్య గార్లు సంయుక్తంగా రాసిన విశ్వభరత్ ప్రచురణలనుండి గ్రహింపబడింది. అవి

2.2.7.1. విశేషణాల సత్తాక వర్గీకరణ

విశేషణాలను కూడా సత్తాక వర్గీకరణ ద్వారా విశ్లేషించవచ్చు.

Adjective : http://tdil.mit.gov.in/tdiljan2002.pdf

- Descriptive
  - Weight (ADJ-DES-WT, eg. BArIpuswaka)
  - Shape (ADJ-DES-SHP, eg.laMba rAswA)
  - Colour (ADJ-DES-CLR, eg. lAla kapadZa)
  - Strength (ADJ-DES-STRNGTH, eg. Kamajazora kadZI)
  - Qualitative (ADJ-DES-QUAL, eg. acCA ladZakA)
  - Appearance (ADJ-DES-APPR, eg. suMxaraceharA)
  - Speed (ADJ-DES-SPD, eg. XimI cAla)
  - Depth (ADJ-DES-DPTH, eg. gaharA jFAna)
  - Existence (ADJ-DES-EXSt, eg. upasWiwa loga)
  - Numeral (ADJ-DES-NUM, eg. pAMzca uMzgaliyAMz)
  - Temparature (ADJ-DES-TEMP, eg. garama xUXa)
  - Quantitative (ADJ-DES-QUAN, eg. WocZa pAnI)
  - Respective (ADJ-DES-RESP, eg. SrImawI iMxirA gAMXI)
  - Emotion (ADJ-DES-EMOT, eg. kroXIwa vyakwi)
  - Demonstrative (ADJ-DEMOn, eg. yaha ladZakA)
  - Interrogative (ADJ-INTRO,eg. kisakA makAna hE?)
  - Relational (ADJ-REL, eg. mOserA BAI)

Special Adjective Attribute :

- Nouns used as Adjective (N-ADJ), eg, kaMpyUtara Kela, majaxUra saMGa)

2.2.7.2. అవ్యయాల సత్తాక వర్గీకరణ

అవ్యయాలను కూడా సత్తాక వర్గీకరణ ద్వారా విశ్లేషించవచ్చు.

Adverb : http://tdil.mit.gov.in/tdiljan2002.pdf

- Time (ADV-TIME, eg. ke pahale)
- Frequency (ADV-FREQ, eg. bAra bAra, xo bAra)
- Place (ADV-PLC, eg. hara jagaha)
- Manner (ADV-MAN, eg. wejZI, se)
- Quantity (ADV-QUAN, eg. bahuwa)
- Reason (ADV-RSN, eg. Isalie)
- Interrogative (ADV-INTRO, eg. kaba)
- Affirmative (ADV-AFRM,eg. niSciwa hI)
- Negative (ADV-NGTV, eg. nahIM, SAyaxa)

2.2.7.3. క్రియల సత్తాక వర్గీకరణ :

క్రియలను కూడా సత్తాక వర్గీకరణ ద్వారా విశ్లేషించవచ్చు.

Verb : http://tdil.mit.gov.in/tdiljan2002.pdf

- State (STE)
  - ⇨ Physical State (INANI-STE-PHSCL)
- Verb of Action (VOA)
  - Change (VOA-CHNG, eg. baxalanA)
  - Cognition (VOA-COGN, eg, vicAra karan,nirNaya lenA)
  - Commencement (VOA-CMNCT, eg. Barasane laganA)
  - Communication (VOA-COMM, eg. liKanA, bolanA)
  - Competition (VOA-CMPLT, eg. KA cukanA)
  - Consumption (VOA-CNSMP, eg. KanapInA)
  - Contact (VOA-CNTCT, eg. CUnA)
  - Destruction (VOA-DSTN, eg. cUra-cUra karanA)

- Emotion (VOA-EMOT, eg. haMzsanA)
- Event (VOA-EVNT, eg. barasanA, himapAwa honA)
- Grooming (VOA-GROOM, eg. saMzvaranA)
- Maintenance (VOA-MNTC, eg. yaWAsWiwi banAe raKanA)
- Motion (VOA-MOTN, eg.calanA)
- Perception (VOA-PRCP, eg. xeKana, sunanA)
- Performance (VOA-PREM, eg.nQwya karanA)
- Posession (VOA-POSS, eg. kabjZa karanA)
- Social (VOA-SCL, eg. cunAva ladZanA SAxi karanA)

- Verb of State (VOS)
  - Physical State (VOS-PHY, eg. kadZa rahanA)
  - Mental State (VOS-MNTST, eg. oiDZana)
- Temporal Verbs (TMP, eg. calanA)
- Verbs of Continuity (CONT, eg. bahanA)
- Verbs of Volition (VLTM, eg. Kana)
- Verbs of No-volition (NVLTN, eg. vivaSa honA)

Special Verb Attributes :

- Idiom (V-IDM, eg. BArIpuswaka)

2.2.7.4. నామవాచకాల -సత్తాక వర్గీకరణ

నామవాచకాల సత్తాక వర్గీకరణ ఈ క్రింది విధంగా చూడవచ్చు. నామవాచకాల సత్తాక వర్గీకరణనకు ప్రధానంగా మూడు రకాల వర్గీకరణలను పరిశీలించడమైంది. అవి

1.WordNet : ఇందులో నామవాచకాలను 25 గ్రూపులుగా విభజించారు. ఈ గ్రూపుల ప్రధానంగా తీసుకొని సత్తాకవర్గీకరణ చేయటం జరుగుతుంది.(George A. Miller:16)

1. UNIQUE BEGINNERS : WORD NET NOUNS

{act, action, activity}

{animal, fauna}

{artifact}

{attribute, property}

{body, corpus}

{cognition, knowledge}

{communication}

{event, happening}

{feeling, emotion}

{food}

{group, collection}

{location, place}

{motive}{natural object}

{person, human being}

{natural phenomenon}

{plant, flora}

{possession}

{process}

{quantity, amount}

{relation}

{shape}

{state, condition}

{substance}

{time}

Topics	-	**Unique beginners for Nouns**
1. act	-	denoting acts or actions
2. animal	-	denoting animals
3. artifact	-	denoting man-made objects
4. attribute, property	-	denoting property
5. body	-	denoting attributes of people and objects
6. cognition	-	denoting cognitive process and contents
7. communication	-	denoting communicative processes and contents
8. event	-	denoting natural events
9. feeling	-	denoting feelings and emotions
10. food	-	denoting food and drinks

11. group - denoting of people or objects
12. location - denoting spatial position
13. motive - denoting goals
14. natural object - denoting natural objects (not man-made)
15. person - denoting people
16. phenomenon - denoting natural phenomena
17. plant - denoting plants
18. possession - denoting and transfer of possession
19. process - denoting natural process
20. quantity - denoting quantities and units of measure
21. relation - denoting relations between people or things or ideas
22. shape - denoting two and three dimensional shapes
23. state - denoting stable states of affairs
24. substance - denoting substances
25. time - denoting time and temporal relations

2. Noun : http://tdil.mit.gov.in/tdiljan2002.pdf

- Proper Noun (PROP, eg, rAma)
- Common Noun (If a noun is neither Proper nor Collective then it is taken for granted that it is Common Noun and hence, no symbol is kept for it.)
- Collective Noun (COLCT, eg, BidZa)
- Animate (ANIMT)

- Flora (FLORA)
  - ⇨Shrubs (FLORA-SHRB, eg. tulasI)
  - ⇨Aquatic plants (FLORA-AQTC, eg. kamala)
  - ⇨Climbers (FLORA-CLIMB, eg. aMgura kI bela)
  - ⇨Trees (FLORA-TREE, eg. Ama)
- Fauna (FAUNA)
  - ⇨Mammals
    - Person (ANIMT-FAUNA-MML-PRSN, eg. ladZaki)
    - Ape (ANIMT-FAUNA-MML-APE, eg. laMgUra)
    - Lesser Mammals (ANIMT-FAUNA-MML-LSMML, eg.dAzlPZina)
  - ⇨Reptiles (ANIMT-FAUNA-RPTL, eg.sAMzpa)
  - ⇨Amphibians ((ANIMT-FAUNA-AMPHB, eg.kaCuA)
  - ⇨Aquatic Animals (ANIMT-FAUNA-AQAN, eg.kekadZa)
  - ⇨Birds (ANIMT-FAUNA-BIRD, eg.wowA)
  - ⇨Fish (ANIMT-FAUNA-FISH, eg.SArka)
  - ⇨Insects (ANIMT-FAUNA-INSCT, eg.wiwall)
  - ⇨Micro organism (ANIMT-FAUNA-MCROG, eg.bEktIriyA)
  - ⇨Imaginary Animals (ANIMT-FAUNA-IMGYAN, eg.drEgana)

- Inanimate (INANI)
  - Object
    - ⇨Artifact (INANI-ARTTFCT, eg.cammaca)
    - ⇨Natural Object (INANI-NAT-OBJCT, eg.pahAdZa)

⇨Edible (INANI-EDBL-OBJCT, eg. miTAI)

⇨Anatomical (INANI-ANTM-OBJCT, eg. uMgalI, bAla)

⇨Chemical (INANI-CHML-OBJCT, eg. amla)

⇨Physical (INANI-PHSCL-OHJCT, eg. Kalama, maMca)

⇨Imaginary (INANI-IMGN-OBJCT, eg.amQwa)

- Place
  - ⇨ Imaginary Place (INANI-IMGY-PLC, eg. svarga)
  - ⇨ Physical Place (INANI-PHSCL-PLC, eg.pATaSAlA)
- Event
  - ⇨ Natural Event (INANI-NAT-EVENT, eg. BukaMpa)
  - ⇨ Historical Event (INANI-HIST-EVENT, eg. praWama viSvayuxXa)
  - ⇨ Planned Event (INANI-PLND-EVENT, eg. bama-visPota)
  - ⇨ Social Event (INANI-SCL-EVENT, eg. janma)
  - ⇨ Fateful Event (INANI-FTFL-EVENT, eg. IaztarI nikalanA)
  - ⇨ Fatal Event (INANI-FTL-EVENT, eg. xurGatanA)
- Abstract (ABS)

⇨Quality (INANI-ABS-QUAL, eg. acCAI)

⇨Perception (INANI-ABS-PRCP, eg. sUcanA)

⇨Cognition (INANI-ABS-COGN, eg. kalpanA)

⇨Colour (INANI-ABS-COLR, eg. lAla)

⇨Title (INANI-ABS-TITL, eg.propZesara)

⇨Measurement (INANI-ABS-MSRMNT, eg.lambAI)

⇨Time (TIME)

1. Period (INANI-ABS-TIME-PRD, eg. GaMtA)
2. Season (INANI-ABS-TIME-SSN, eg. garmI)
3. Historical ages (INANI-ABS-TIME-HIST, eg. pARANa yuga)

⇨Action

1.Social (INANI-ABS-ACT-SCL, eg. vivAha)

2.Anti-social (INANI-ABS-ACT-ANTISCL, eg. corI)

3.Occupation (INANI-ABS-ACT-OCP, eg.axyApana)

4.Communication (INANI-ABS-ACT-COMM, eg. parAmarSa)

5. Physical Action (INANI-ABS-ACT-PHSCLACT, eg. dubakI)

⇨Object (INANI-ABS-OBJCT, eg. SabXa)

⇨Logos

1.Religion (RLGN)

2.Philosophy (PHIL) :

(Meta physics, Epistemology, Logic, Ethics)

3.Social Sciences (SCLSC) :

political science, economics, commerce, law, public aministration, social servies, education, anthropology, psychology, sociology, folklore.

4.Language (LNG) (Grammar)

5.The Arts (ARTS) :

Fine and Performing Arts (Music, Literature, Painting, Sculpture, Film, Drama), Aesthetics and Rhetoric, Useful arts & Crafts.

6.Geography (GEOG)

7.History (HIST)

8.Natural Sciences (NATSC)

(Physics, Chemistry, Bio-sciences, Astronomy, Geology)

9.Mathematics (MATHS)

10.Applied Sciences (APPSC) :

Engineering, Agriculture, Medicine & Health, Manufacturing,

Building &Construction, Ecology.

11.Sports (SPRT) :

(Indoor games, Outdoor games)

12.Transport (TRNSPT)

13.Home Science (HSC) (Food & Nutrition)

14.Mass Media (MSMDA) (Journalism, Advertising)

15.Fashion Designing (FSHD) (Dresses, Textile)

16. Miscellaneous (MSL)

- State (STE)

⇨Physical State (INANI-STE-PHSCL)

1.Solid (INANI-STE-PHSCL-SLD, eg. pawWara)

2.Liquid (INANI-STE-PHSCL-LQD, eg. xUXa)

3.Gas (INANI-STE-PHSCL-GAS, eg. AzksIjana)

⇨Disease (INANI-STE-DIS)

⇨Biological State (INANI-STE-BIO, eg. bacapana)

⇨Mental State (INANI-STE-MNTL, eg.avasAxa)

⇨Social State (INANI-STE-SCL, haMgAmA)

- Process (PRCS)

  ⇨Physcical Process (INANI-PHYS-PRCS, eg.KanA banAne kI viXi)

  ⇨Mental Process (INANI-MNTL-PRCS, eg. yojanA)

Miscellaneous Noun Attributes :

- Abbrevation (ABRV, eg.UNL)
- Acronym (ACRNM, eg. UNESCO)
- Heading (HEAD, eg. THE INTERNATIONAL TELECOMMUNICATION UNION)

3. NAIVE SEMANTICS ((2.4. Nominal Terminal Nodes నుండి)

justice	**IDEAL_THING**	←	INDIVIDUAL & IDEAL
sentence	**PROPOSITION**	←	INDIVIDUAL & PROPOSITONAL
one	**NUMERICAL**	←	INDIVIDUAL & QUANTITY
inch	**MEASURE**	←	INDIVIDUAL & QUANTITY
unicorn	**IMAGINARY**	←	INDIVIDUAL & IRREAL

man	**PERSON**	←	INDIVIDUAL & SENTIENT & NATURAL
nurse	**ROLE**	←	INDIVIDUAL & SENTIENT & SOCIAL
hurricane	**ACT_OF_GOLD**	←	INDIVIDUAL & NATURAL & EVENT
party	**SOCIAL_EVENT**	←	INDIVIDUAL & SOCIAL & EVENT
heat	**NATURAL_STATE**	←	INDIVIDUAL & NATURAL & STATE
love	**SOCIAL_STATE**	←	INDIVIDUAL & SOCIAL & STATE
tree	**PLANT**	←	INDIVIDUAL & NATURAL & STATIONARY & LIVING
mountain	**NATURAL_PLACE**	←	INDIVIDUAL & NATURAL & STATIONARY & NON LIVING
elephant	**ANIMAL**	←	INDIVIDUAL & NATURAL & SELFMOVING & LIVING
spore	**LOWER_ORDER**	←	INDIVIDUAL & SENTIENT & NONSELFMOVING & LIVING
river	**FLOW**	←	INDIVIDUAL & NATURAL & NONSELFMOVING & NON LIVING
rock	**MINERAL**	←	INDIVIDUAL & NATURAL & NONSELFMOVING & NON LIVING
building	**SOCIAL_PLACE**	←	INDIVIDUAL & SOCIAL & STATIONARY & NON LIVING
wheat	**DOMESTIC_PLANT**	←	INDIVIDUAL & SOCIAL & STATIONARY & LIVING
steer	**DOMESTIC_ANIMAL**	←	INDIVIDUAL & SOCIAL & SELFMOVING & LIVING
e. coli	**CULTURE**	←	INDIVIDUAL & SOCIAL & NONSELFMOVING & LIVING
truck	**VEHICLE**	←	INDIVIDUAL & SOCIAL & SELF MOVING & NON LIVING

knife	**MAN MADE OBJECT**	←	INDIVIDUAL & SOCIAL & NONSELFMOVING & LIVING
-----	**PLACE**	←	INDIVIDUAL & NON LIVING & STATIONARY
-----	**ARTIFACT**	←	INDIVIDUAL & SOCIAL & NON LIVING
-----	**DOMESTIC_VERTEBRATE**	←	DOMESTIC_ANIMAL
chicken	**DOMESTIC_BIRD**	←	DOMESTIC_VERTEBRATE
bird	**VERTEBRATE**	←	ANIMAL
sparrow	**BIRD**	←	VERTEBRATE
trout	**FISH**	←	VERTEBRATE
bovine	**MAMMAL**	←	VERTEBRATE
moose	**BOVINE**	←	MAMMAL
monkey	**PRIMATE**	←	MAMMAL
John	**HUMAN**	←	PRIMATE
law	**IDEAL_GROUP**	←	COLLECTIVE & IDEAL
novel	**DISCOURSE**	←	COLLECTIVE & PROPOSITIONAL
host	**IRREAL_GROUP**	←	COLLECTIVE & IRREAL
crowd	**BODY**	←	COLLECTIVE & SENTIENT & NATURAL
clinic	**INSTITUTION**	←	COLLECTIVE & SENTIENT & SOCIAL
monsoon	**ACT_OF_GOD_GROUP**	←	COLLECTIVE & NATURAL & EVENT
winter	**NATURAL_STATE_GROUP**	←	COLLECTIVE & NATURAL &STATE
forest	**FLORA**	←	COLLECTIVE & NATURAL & STATIONARY & LIVING
range	**REGION**	←	COLLECTIVE & NATURAL & STATIONARY & NON LIVING
pod	**FAUNA**	←	COLLECTIVE & NATURAL & SELF MOVING & LIVING
mold	**LOWER_ORDER GROUP**	←	COLLECTIVE & NATURAL & NON SELF MOVING & LIVING

river system	**FLOW_GROUP**	←	COLLECTIVE & NATURAL & SELFMOVING & NON LIVING
gold	**STUFF**	←	COLLECTIVE & NATURAL & NON SELF MOVING & NON LIVING
renaissance	**HISTORICAL_EPOCH**	←	COLLECTIVE & SOCIAL & EVENT
marriage	**SOCIAL_STATE_GROUP**	←	COLLECTIVE & SOCIAL & STATE
wheat	**CROP**	←	COLLECTIVE & SOCIAL & STATIONARY & LIVING
shopping mall	**COMPLEX**	←	COLLECTIVE & SOCIAL & STATIONARY & NON LIVING
drove	**HERD**	←	COLLECTIVE & SOCIAL & SELF MOVING & LIVING
penicillin	**CULTUR_GROUP**	←	COLLECTIVE & SOCIAL & NON SELF MOVING & LIVING
armada	**FLEET**	←	COLLECTIVE & SOCIAL & SELF MOVING & NON LIVING
assemblage	**COLLECTION**	←	COLLECTIVE & SOCIAL & NON SELF MOVING & NON LIVING
-----	**PRODUCT**	←	COLLECTIVE & SOCIAL & NON LIVING
-----	**AREA**	←	COLLECTIVE & NON LIVING & STATIONARY

2.3. నామవాచకాల స్వరూప స్వభావాలు

తెలుగులో ఐదు రకాలు.
నామవాచకం,
సర్వనామం,
విశేషణం,
క్రియ,
అవ్యయం.

వీటిలో నామవాచక స్వరూప స్వభావాలను మాత్రమే తెలియజేయడమైంది.

2.3.1. నామవాచకం (Noun) :

"Noun can be difined as the form capable of taking case suffixes. Gender and number are also the properties of the noun in old Telugu." (Ramanarasimham, P-105). నామవాచకం అనగా 'లింగ, వచన, విభక్తి ప్రత్యయ గ్రహణ సామర్థ్యం కలిగినది' నామవాచకం. దీనినే 'విశేష్యం' అని కూడా అంటారు.

2.3.1.1. లింగం (Gender) :

స్త్రీ, పురుషాది భేదాలను తెలిపేది లింగం. భాషను బట్టి లింగ వ్యవస్థ మారుతూ ఉంటుంది. అన్ని భాషల్లో లింగనిర్ణయం ఒకే విధంగా ఉండక, భాషలను బట్టి మారుతూ ఉంటుంది.

సంస్కృత భాషలో శబ్దాన్ని బట్టి లింగాన్ని నిర్ణయిస్తారు. సంస్కృతంలో పుంలింగం, స్త్రీ లింగం, నపుంసక లింగం అని మూడు విధాలు.

ఉదాహరణకు : భార్య, ఆ అర్థాన్ని ఇచ్చే (అనగా పర్యాయ పదాలు) పదాలు ఏవైనా తెలుగులో స్త్రీలింగ ద్యోతకాలు. కాని సంస్కృతంలో మాత్రం భార్యకు పర్యాయవాచకాలైన పదాలు విభిన్న లింగాలుగా వ్యవహరిస్తున్నారు.

ఉదా. :	దారాః (భార్య)	-	పుం. లింగం
	భార్య (భార్య)	-	స్త్రీ లింగం
	కళత్రమ్ (భార్య)	-	నపుంసక లింగం.
	వృక్షః (వృక్షం)	-	పుం.లింగం(వృక్షం తెలుగులో అమహద్వాచకం)

విభక్తి ప్రత్యయాలు కూడా దీనికి అనుగుణంగానే చేరతాయి.

కాని తెలుగులో అర్థాన్ని బట్టి లింగాన్ని నిర్ణయిస్తారు. ఈ భేదం వల్లనే తెలుగులో లింగం అనే పదాన్ని కాక, బదులుగా వాచకం అనే పదాన్ని వాడతారు

తెలుగులోని లింగం వచనంతో ముడిపడి ఉంటుంది. దీన్ని రామనరసింహం ఈ క్రింది విధంగా వివరించారు. : "తెలుగు సర్వనామాలలోని (నామవాచకాలలో కూడా) లింగభేదం వచనంతో కలిసి ఉంటుంది. ఈ కింది రేఖా చిత్రం చూడండి."



మహద్వాచకంలోకి వచ్చే నామాలు : మనుష్య వాచక దేవ వాచక పుంలింగ నామాలు,
మగవారిపేర్లు: ఉదా. అన్న, తండ్రి, తమ్ముడు, దొంగ, విద్యార్థి మొదలైనవి.
మగవారి పేర్లు: గోపి, రాముడు, రవి, నాయుడమ్మ మొదలైనవి
దేవ వాచక నామాలు: దేవుడు; సూర్యుడు, బ్రహ్మ, విష్ణువు మొదలైనవి.

మహతీ వాచకంలోకి వచ్చే నామాలు : మనుష్య వాచక దేవ వాచక స్త్రీలింగ నామాలు.
ఉదా. : అమ్మ, అక్క, చెల్లెలు, స్నేహితురాలు, సీత, భారతి, సరోజ మొదలైనవి.

అమహద్వాచకంలోకి వచ్చే నామాలు : తిర్యగ్వాచకాలు, జడవాచకాలు.
ఉదా. ఆకు)లు), చెట్టు/చెట్లు, కుక్క(లు), కోతి/కోతులు, చీమ(లు), రాయి/రాళ్లు, నిప్పు(లు), నీరు/నీళ్లు, నేల, ఆలోచన(లు), కోపం/కోపాలు, ఆకలి (ఆకళ్లు), అగ్ని (దేవ వాచకం కానప్పుడు), వాయువు (దేవవాచకం కానప్పుడు) మొదలైనవి.

మహన్మహతీవాచకంలోకి వచ్చేనామాలు: మనుష్యవాచక దేవవాచక స్త్రీపుంలింగ నామాలు.

ఉదా. అన్నలు, అన్నదమ్ములు, అక్కలు, అక్కజెల్లళ్లు, స్త్రీలు,
పురుషులు, స్త్రీ పురుషులు, తల్లి దండ్రులు, పిల్లు, మనుషులు;
దేవతలు; పార్వతీ పరమేశ్వరులు మొదలైనవి."

(రామనరసింహం. 2009: P-11)

స్త్రీ సమాలు :

తెలుగు పదాలలో కొన్ని 'స్త్రీ సమాలు' గా వ్యాకర్తలుగా గుర్తించాయి. ఇవి స్త్రీలింగ సమాలు. ప్రథమైక వచన ప్రత్యయాలు లోపించిన వానిని స్త్రీ సమాలు అంటారు. ఈ స్త్రీ సమాలలో పుం, స్త్రీ, నపుంసక లింగాలు కూడా ఉంటాయి.

ఉదా : తల్లి, తండ్రి, గోడ, దూడ, మేడ మొదలైనవి.

2.3.1.2. వచనం (Number) :

వస్తువుల సంఖ్యను తెలియజేసేది వచనం. భాషను బట్టి వచన స్వరూపం మారుతూ ఉంటుంది. అంటే ఇది భాషలన్నింటిలో ఒకే విధంగా ఉండవచ్చు, ఉండకపోవచ్చు. సాధారణంగా భాషల్లో ఏక వచనం, బహువచనం అనే రెండు విధాలైన వచనాలు ఉంటే, సంస్కృతంలాంటి భాషల్లో ద్వివచనం కూడా ఉంది. కనుక సంస్కృతంలో రెండు వస్తువులను తెలిపే ద్వివచనం తెలుగునందు బహువచనంగానే వ్యవహరింపబడుతుంది.

తెలుగులో వచనం రెండు రకాలు. 1. ఏక వచనం, 2. బహు వచనం. అవి

1. ఏకవచనం : ఒక వస్తువును తెలియజేసే నామవాచకం ఏక వచనం.
2. బహువచనం: రెండు లేక అంతకన్నా ఎక్కువ వస్తువులను తెలియజేసే నామవాచకం.

ఇవే కాక ఇంకా నిత్యైక, నిత్య బహు వచనాలు ఉన్నాయి.

1. నిత్యైక వచనాలు : ఏకవచన రూపాలు మాత్రమే కలిగి బహువచన రూపాలు లేనివి.
ఉదా. : అక్కడ, వరి, ఉప్పు, వెండి, తెలుపు మొ.

2. నిత్య బహువచనాలు : ఏక వచన రూపం లేక బహువచన రూపాలు మాత్రమే కలవి.
ఉదా. : పెసలు, కందులు, పాలు, నీరు, అందరు మొ.

2.3.1.3. విభక్తి (Case Marker) :

"..... నామానికీ, క్రియకూ గల కారకత్వ సంబంధాన్ని వాక్యంలో వ్యక్తం చేసేది విభక్తి. పూర్తిగా ఇది వాక్య స్థాయికి చెందినది. విభక్తి అనే మాటకు 'విభజన' అని అర్థం. నామవాచకాల కారకత్వ భేదాలను విభజించి చూపేది విభక్తి అని చెప్పవచ్చు. సంస్కృత మర్యాదను అనుసరించి తెలుగువ్యాకర్తలు ఏడుగా నిరూపించారు."(రామనరసింహం. 11,12) ప్రాతిపదిక, ధాతువుల ధర్మాన్ని తెలిపేది విభక్తి. ప్రాతిపదిక ఆధారంగా నామాలకు చేరే విభక్తులు నామ విభక్తులు.

నామ విభక్తులు :

డు, ము, వు, లు మొదలైన ప్రత్యయాలు చేరేవి. ఇవి ప్రథమ నుండి సప్తమీ వరకు గలవి. అంటే ప్రాతిపదికకు ఈ ప్రథమాది విభక్తి ప్రత్యయాలైన డు, ము, వు, లు చేరి నామవాచకాలు ఏర్పడతాయి. విభక్తిని బట్టి దానికి చేరే ప్రత్యయాలు కూడా మారుతూ ఉంటాయి.

విభక్తి - ప్రత్యయాలు

1. "డు - ము - వు - లు ప్రథమ
2. ను వర్ణంబు ద్వితీయ
3. చేత తోడ తృతీయ
4. కొఱకు - కయి చతుర్థి
5. వలన - కంటె - పట్టి పంచమి
6. కు యొక్క లోపల షష్ఠి
7. అందు - న సప్తమి" (తత్సమ పరిచ్ఛేదం, బాల వ్యాకరణం)

2.3.2. నామవాచకాల రకాలు (Types of Nouns) :

తెలుగుభాషలో నామవాచకాలు నాలుగు విధాలుగా చెప్పవచ్చు.

అవి : 1. సంజ్ఞా వాచకాలు (Proper Nouns),

2. జాతి వాచకాలు (Common Nouns),

3. సముదాయ వాచకాలు (Collective Nouns),

4. గుణ వాచకాలు (Abstract Nouns).

1. సంజ్ఞా వాచకాలు (Proper Nouns) : మనుష్యులు, స్థలాలు, వస్తువులు మొదలైన వాని పేర్లను తెలిపేవి సంజ్ఞా వాచకాలు.
   ఉదా : రవి, హైదరాబాదు, రామాయణం మొదలైనవి.
2. జాతి వాచకాలు (Common Nouns) : జాతిని లేదా తెగను తెలిపేవి జాతి వాచకాలు. వీటినే సామాన్య నామవాచకాలని కూడా అంటారు.
   ఉదా : మానవులు, నగరం, గ్రంథం మొదలైనవి.
3. సముదాయ వాచకాలు (Collective Nouns) : సమూహాన్ని తెలియచేసేవి సముదాయ వాచకాలు. వీటినే సమూహవాచకాలని కూడా అంటారు.
   ఉదా : సైన్యం, మంద, గుత్తి మొదలైనవి.
4. గుణ వాచకాలు (Abstract Nouns) : గుణ, స్వభావాలను తెలిపేవి గుణ వాచకాలు. వీటినే భావవాచకాలని కూడా అంటారు.
   ఉదా : మంచితనం, తెలుపు, పొట్టి మొదలైనవి.

2.3.3. నామ ప్రాతిపదికల నిర్మాణం

రామనరసింహంగారు సూత్రీకరించిన నిర్మాణ స్వరూపం ద్వారా తెలుగులో నామప్రాతిపదికల ఏర్పడే విధానాన్ని గ్రహించవచ్చు.

"Noun: Noun can be difined as the form capable of taking case suffixes. Gender and number are also the properties of the noun in old Telugu. But most of the nouns are not marked for gender though it is inherent and the singular number is always unmarked. Wherever gende is marked, it forms part of the noun stem to which the number and case suffixes are added.

Structure of the noun stem

NB (GM)
AB + ((FS) + ** SDS)
VB + [PDS + GM]

(NB: nominal base; GM: gender marker; AB; adjectival base; VB: verbal base; PDS: primary derivative suffix; FS: formative suffix; SDS: secondary derivative suffix.)

GM does not occur when the stem is ending is SDS.
AB does not occur without FS and /or SDS
SDS marks for gender in the nouns classified as 'marked forgender'.

This configuration gives us the following types of nouns stems.

Types of noun stems
1. Nominal Base : taMḍri 'father'; eddu, 'an ox'; 'snake'; inumu 'iron'
2. NB + GM : manumaṃḍu 'grandson'; 'daughter- in law'; aMda-mu 'beauty'.
3. NB + SDS : illu + alu -> illalu ' a housewife'.
4. NB + (FS + SDS) : 'a poor woman' ; vilu-kā-nḍu 'an archer'.
5. AB + SDS : nalla-na 'blackness'; oka-Mdu 'one male person'.
6. AB + (FS + SDS) : maMci-tanna-mu 'goodness'.
7. VB + PDS : imd- 'to swim' = imta 'swim'.
8. VB + (PDS+GM) : add- 'to press' + ama-mu -> addakamu 'dyeing'.
9. (VB + PDS) + SDS : (caduv - 'to read' + u 'deucation') + ari -> caduvari 'a reader'.
10. (VB + PDS) + (FS + SDS) (iMd-Mta) 'swimming' + gāMḍu -> īmtagāMḍu

In addition to the secondary derivation, a third level derivation is also possible where the secondary derivative form functions as the base on which a formative suffix and a third level derivative suffix are added.

i. (NB + SDS) + (FS + third level derivative sufix) : kalla ' a lie' + ari -> kallari ' a liar' + *(i-Mdu) -> kallariMdu 'a liar'.*

ii. ((VB + PDS) + SDS) + (FS + third level derivative suffix): *(neruc-* 'to learn' + *pu* ' skill') + *ari* 'a skilled person) + (*tana-mu -> neruparitanamu* 'the skill'.

Some of the formative suffixes occuring in the formation of the secondary derivative noun stems occur in the third level derivation also." (Ramanarasimham, 2003: P-105,106)

1. NB	=	Nominal Base	=	నామ ప్రాతిపదిక
2. GM	=	Gender Marker	=	లింగ ప్రత్యయం
3. AB	=	Adjectival Base	=	విశేషణ ప్రాతిపదిక
4. VB	=	Verbal Base	=	క్రియాధాతువు
5. PDS	=	Primative Derivative Suffix	=	ప్రాథమిక నిష్పాదక ప్రత్యయం
6. SDS	=	Secondary Derivative Suffix	=	రెండవ స్థాయి నిష్పాదక ప్రత్యయం
7. FS	=	Formative Suffix	=	నిర్మాణ ప్రత్యయం

ఈ రకమైన సూత్రీకరణ వలన తెలుగులో నామ ప్రాతిపదికలు ఏర్పడుతున్నాయి.

1. Nominal Base: నామ ప్రాతిపదిక -> ఎద్దు, పాము, ఇనుము

2 . NB + GM : నామ ప్రాతిపదిక + లింగప్రత్యయం -> మనుమండు, కోడలు, అందము

3. NB + SDS:నామ ప్రాతిపదిక+రెండవస్థాయినిష్పాదక ప్రత్యయం->ఇల్లు+ఆలు= ఇల్లాలు

4. NB + (FS + SDS) : నామ ప్రాతిపదిక + (నిర్మాణ ప్రత్యయం + రెండవ నిష్పాదక ప్రత్యయం) -> విలుకాండు

5. AB + SDS : విశేషణ ప్రాతిపదిక + రెండవస్థాయి నిష్పాదక ప్రత్యయం -> నల్లన, ఒకండు

6. AB + (FS + SDS) : విశేషణ ప్రాతిపదిక + (నిర్మాణ ప్రత్యయం + రెండవ నిష్పాదక ప్రత్యయం) -> మంచి-తన-ము -> మంచితనము

7. VB + PDS : క్రియాధాతువు + ప్రాథమిక నిష్పాదక ప్రత్యయం -> ఈత

8. VB + (PDS+GM) : క్రియా ధాతువు + (ప్రాథమిక నిష్పాదక ప్రత్యయం + లింగ పత్యయం) -> అద్దకము

9. (VB + PDS) + SDS : (క్రియా ధాతువు + ప్రాథమిక నిష్పాదక ప్రత్యయం) + రెండవ నిష్పాదక ప్రత్యయం -> (చదువ + అరి) చదువరి

10. (VB + PDS) + (FS + SDS) : (క్రియా ధాతువు + ప్రాథమిక నిష్పాదక ప్రత్యయం) + (నిర్మాణ ప్రత్యయం + రెండవ నిష్పాదక ప్రత్యయం) ఈతగాండు.

ఈ విధంగా నామ ప్రాతిపదికలకు, క్రియా ప్రాతిపదికలకు ప్రాథమిక, రెండవ నిష్పాదక ప్రత్యయాలు చేరి తెలుగులో నామ ప్రాతిపదికలు ఏర్పడుతున్నాయి.

అంతేగాక ఇంకా ...

i. (NB + SDS) + (FS + third level derivative sufix) :
(నామ ప్రాతిపదిక + రెండవ నిష్పాదక ప్రత్యయం) + (నిర్మాణ ప్రత్యయం + మూడవ నిష్పాదక ప్రత్యయం) -> కల్ల + అరి + ఇండు -> కల్లరిండు

ii. ((VB + PDS) + SDS) + (FS + third level derivative suffix):
((క్రియా ధాతువు + ప్రాథమిక నిష్పాదక ప్రత్యయం) + రెండవ నిష్పాదక ప్రత్యయం + (నిర్మాణ ప్రత్యయం + మూడవ నిష్పాదక ప్రత్యయం) -> నేర్చ్ + పు + అరి + తన-ము -> నేర్పరితనము

ఈ విధంగా ప్రాథమిక, రెండవ నిష్పాదక ప్రత్యయం మీద మూడవ నిష్పాదక ప్రత్యయం చేరి కూడా తెలుగులో నామ ప్రాతిపదికలు ఏర్పడుతున్నాయి.

* * *

3. తెలుగు నామవాచాకాలు : సత్తాక వర్గీకరణ

సత్తాక (Ontology) :

'సత్' అంటే ఉనికి, 'సత్ + త' = ఉన్నతీరును చెప్పడం. 'సత్తాక' అంటే ఉనికిని చెప్పడం అనవచ్చు.

ప్రతి పదం (వస్తువు) కొన్ని లక్షణాల సంపుటి. ప్రతి లక్షణం కొన్ని ఉపలక్షణ సంపుటిగా కూడా ఉంటుంది. ఆ లక్షణాలు అసంఖ్యాకంగా ఉండక పరిమితంగా ఉంటాయి. కాని వాటి సమ్మేళనం భిన్నంగా ఉంటుంది. సమ్మేళనంలో ఉన్న వైవిధ్యం చేత అసంఖ్యాక లక్షణాల సంపుటాలు ఏర్పడుతుంటాయి. ఈ అసంఖ్యాక లక్షణ, ఉపలక్షణ సంపుటాల చేత పదం (వస్తువు) ఉనికిని తెలుసుకొనవచ్చు (గుర్తించవచ్చు). ఆ లక్షణ, ఉపలక్షణాల సంపుటాలుగా గుర్తించడమే సత్తాక వర్గీకరణ చేయడం. లక్షణ సంపుటాల లక్షణాల వర్గీకరణే Ontology.

అలాగే నామవాచకాలు కూడా కొన్ని లక్షణ, ఉపలక్షణ సంపుటాలను కలిగి ఉంటాయి. ఈ లక్షణ, ఉపలక్షణాల సంపుటాలుగా గుర్తించే స్థితిని ప్రస్తుత పరిశోధనాంశం కొరకు చూస్తున్నాం.

3.1. నామవాచాకాల సత్తాక వర్గీకరణ (Ontological Classification of Nouns)

తెలుగులోని నామవాచాకాలను పద స్వరూపాన్ని కాక, పదార్ధ ధర్మాన్ని, దాని లక్షణాలను, స్వరూప స్వభావాలను బట్టి వర్గీకరణ చేయడం జరిగింది. దీని కోసం నామాల స్వరూపం తెలియడం కోసం నామాల లక్షణాలను, అందులోని జీవుల జీవలక్షణాలను కొంచెం ఎక్కువగా చెప్పవలసి వచ్చింది. ఇక్కడ జీవలక్షణాలను కొంచెం ఎక్కువగా చెప్పినట్లు అనిపిస్తున్నప్పటికీ దీని వలన నామాల లక్షణాలను పూర్తిగా తెలియజెప్పే ప్రయత్నం జరిగింది. దీని వలన నామాలను సరిగా అర్థం చేసుకొని లక్షణ సంపుటలను ఇవ్వడం సులభతరమవుతుంది.

(ఈ జీవలక్షణాలకు సంబంధించిన సమాచారాన్ని బ్రిటానికా ఎన్‌సైక్లోపిడియా, ఇంటర్‌నెట్, వికీపీడియా ఇంకా అనేక రకాల వెబ్‌సైట్‌ల నుండి గ్రహించడం జరిగింది.)

తెలుగులోని నామాలను వాటి స్థితిని బట్టి రెండు వర్గాలుగా విభజించడం జరిగింది. అవి

1. మూర్త వాచకాలు (Concrete Nouns),

2. అమూర్త వాచకాలు (Abstract Nouns).

1. మూర్త వాచకాలు (Concrete Nouns) : భౌతికమైన రూపం కలిగినవి మూర్తవాచకాలు.

"A noun which denotes some kind of physical object, such as dog, child, tree, house or iron." (Trask, R.L. 1997 :50)

'కొన్ని రకాల భౌతిక పదార్థాలను సూచించే నామవాచకాలు మూర్తవాచకాలు. కుక్క, పిల్ల, చెట్టు, ఇల్లు, గుర్రం, ఇనుము లాంటివి.'

2. అమూర్త వాచకాలు (Abstract Nouns) : భౌతికమైన రూపం కాక మనోభావన కలిగినవి అమూర్తవాచకాలు.

"A noun whose meaning is a general mental concept, rather than a physical object. Ex. beauty, happiness, deceit, history, size. This term is also commonly extended to nouns denoting events, like explosion, murder and destruction." (Trask, R.L. 1997 : 2)

'భౌతిక పదార్థాన్ని కాక, సాధారణ మనో భావనలు అర్థంగా కల నామాలు అమూర్త వాచకాలు. ఉదా. అందం, సంతోషం, చరిత్ర, పరిమాణం. ఈ పదం సహజంగా హత్య, కరువుకాటకాలు లాంటి సంఘటనలకు కూడా ఉపయోగించబడుతుంది.'

3.1.1. మూర్త వాచకాలు (Concrete Nouns)

భౌతికమైన రూపం కలిగినవి మూర్త వాచకాలు. మూర్త వాచకాలను మరల రెండు విధాలుగా చెప్పవచ్చు. అవి

1) జీవం ఉన్నవి (Living),

2) జీవం లేనివి (Non-Living)

3.1.1.1. జీవం ఉన్నవి (Living)

సృష్టిలో ప్రతి దానిని ఒక వస్తువుగా పరిగణించవచ్చు. అయితే వీటిలో స్వతంత్రంగా వ్యవహరించే వాటిని ప్రాణం ఉన్నవని, ప్రాణులని, జీవులని వ్యవహరిస్తున్నారు. మానవులను, జంతువులను జంగమాలుగా పరిగణిస్తారు. (చూ. రేఖాచిత్రం, పుట: 77)

Nouns Main chart-1 -Telugu

కాని వృక్షాలకు కూడా జీవం ఉందని, అవి కూడా జీవులేనని ప్రఖ్యాత జీవశాస్త్రవేత్త జగదీశ్ చంద్రబోస్ తెలియజేయడంతో వృక్షజాతిని కూడా ఈ విభాగంలో చేర్చటం జరిగింది.

ప్రాణం (ఆత్మ) ఉండటమే కాక ధైర్యం, పౌరుషం, తెగువ, చలనం కలిగి ఉండుట అనే లక్షణాలను బట్టి ఈ జీవం (Living) ఉన్నవాటిని రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

1. జంతు వాచకాలు (జంగమాలు) (Animate),
2. స్థావర వాచకాలు (Inanimate).

3.1.1.1.1. జంగమాలు/ జంతువాచకాలు (Animate)

చరించే లక్షణం కలిగిన జీవులను జంగమాలు అంటారు. తిరిగే స్వభావం కలిగిన మనుష్యులు, జంతు పశుపక్ష్యాదులన్నీ కూడా జంగమాలే.

ప్రాణం (ఆత్మ)తో నిండి ధైర్యం, పౌరుషం, తెగువ కలిగి, మరొక ప్రాణికి పుట్టుకనిచ్చేవి జీవులను ప్రాణులు అనవచ్చు. ప్రాణం ఉన్న జీవులు కావున వీటిని ప్రాణులు అంటారు. ఇవి పరపోషకాలు. ఆహారం కొరకు ఇతర జీవులపై ఆధారపడి జీవించును. ఇవి స్వయం చలనం కలిగినవి. లైంగిక ప్రత్యుత్పత్తి కలిగిన జీవులు.

జంతుజాలం (Fauna) : ఒక ప్రత్యేక భూభాగానికి (region) లేక కాలానికి చెందిన జంతువుల సమూహమే Fauna (జంతుజాలం). మనుష్యులు కూడా జంతువులలో ఒక జాతి. కాలక్రమేణా వీటికున్ని విశిష్ట లక్షణాల ద్వారా ఇవి జంతువుల నుండి వేరుచేయబడ్డాయి.

గ్రహణశక్తి, ఆలోచనాశక్తి, వాగ్రూపశక్తి (కలిగి ఉండుట, లేకపోవుట) అనే లక్షణాల ద్వారా ఈ జంతు వాచకాలను మరలా రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

1) మనుష్య వాచకాలు (Human),
2) అమనుష్య వాచకాలు/ మనుష్యేతర వాచకాలు (Non-Human).

3.1.1.1.1.1. మనుష్య వాచకాలు (Human)

మనుష్యులను తెలిపే వాచకాలు మనుష్య వాచకాలు.

ఈ ప్రాణి వాచకాలు గ్రహణశక్తి, ఆలోచనాశక్తి, వాగ్రూపశక్తి, విచక్షణా జ్ఞానం అనే ప్రత్యేక లక్షణాలను కలిగియుండుట ద్వారా ఇవి మిగతా ప్రాణి వాచకాల నుండి వేరుచేయ బడుతున్నాయి. మనుష్యత్వం కలిగి ఉన్నందున వీటిని మనుష్యులు (మానవులు)గా వ్యవహరిస్తున్నారు. (చూ. రేఖాచిత్రం, పుట: 79)

Human – Telugu – (chart-4)

I) లింగ నిర్ణయం (Gender) :

మనుష్యులలో ఉన్న లింగ వ్యత్యాసాన్ని బట్టి రెండు రకాలుగా విభజించవచ్చు. అవి
1) స్త్రీలు, 2) పురుషులు.

ఈ భేదాల వలన వీటికి ఉపయోగించే పదాలు కూడా వేర్వేరుగా ఉంటాయి.

ఉదా. మహిళ, పురుషుడు

II) మానవ జీవిత దశలు (Stages) :

అలాగే మానవ జీవపరిణామ క్రమాన్ని ఈ క్రింది దశలుగా చూడవచ్చు. ఆయా దశలకు తగ్గట్లుగా స్త్రీ, పురుషలిరువురికి ఉపయోగించే పదజాలం వేరుగా ఉంటుంది.

అవి 1) శైశవం (Infancy),

2) బాల్యం (Childhood),

3) యవ్వనం/ కౌమారం (Adolescence),

4) వయోజన దశ (Adulthood),

5) వృద్ధాప్యం (Old age),

6) మరణదశ (Expired stge).

ఎదిగే క్రమాన్ని తెలిపే ఈ విధమైన దశలు, మానవజాతిలో తప్ప మరే జాతిలోనూ ఇన్ని విధాలుగా కనిపించవు. (విద్యామనో విజ్ఞాన శాస్త్రం :35)

1) శైశవం (Infancy) : మనుష్య జన్మ ప్రారంభమయ్యే దశ. అమ్మ కడుపులో ఉన్న శిశువును శిశువుగానూ బిడ్డగానూ వ్యవహరిస్తాం. ఈ శిశు దశ (శైశవం)లో లింగ నిర్ణయం ఉండదు. కనుక ఈ దశలో ఉపయోగించే పదజాలం ప్రత్యేకంగా ఉండదు.

ఉదా. శిశువు, బిడ్డ

తల్లి కడుపునుండి జనించిన తరువాత మాత్రమే శిశువు లింగనిర్ణయం జరుగుతుంది. అప్పుడు ఆడ, మగ అనే విశేషణాలను వాడతారు.

ఉదా. మగ శిశువు, మగ బిడ్డ
ఆడ శిశువు, ఆడ బిడ్డ

తరువాత దశలైన బాల్య, యవ్వన/కౌమార, వయోజన, వృద్ధాప్యాలలో లింగ భేదం ఉంటుంది. కనుక ఈ దశల్లో ఉపయోగించే పదజాలం వేరువేరుగా ఉంటుంది.

2) బాల్యం (Childhood) : ఈ దశ 1వ సం. నుండి 12 సంవత్సరాల వరకు ఉండే దశ. కనుక ఈ దశల్లో ఉపయోగించే పదజాలం వేరువేరుగా ఉంటుంది.

ఉదా. బాలిక, బాలుడు

3) యవ్వనం/కౌమారం (Adolescence) : ఈ దశ 13వ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు ఉండే దశ. బాలబాలికలు యవ్వనారంభమయ్యే దశ. ఈ దశలో శరీరాకృతి మార్పులకులోనై శారీరక పెరుగుదల ఉండే దశ. కనుక ఈ దశల్లో ఉపయోగించే పదజాలం వేరువేరుగా ఉంటుంది.

ఉదా. యువతి, యువకుడు

4) వయోజన దశ (Adulthood) : ఈ దశ 20 వ సంవత్సరం నుండి 50 సంవత్సరాల వరకు ఉండే దశ. యువతీయువకులకు యవ్వనం పూర్తై, శరీరం పూర్తి స్థిరత్వాన్ని సంతరించుకుని, పెరుగుదల ఆగిపోయే దశ. వివాహం చేసుకొని జీవితంలో స్థిరపడే దశ. ఈ దశ పూర్తయిన తరువాత శరీరం పటుత్వాన్ని కోల్పోతూ, జవసత్వాలు తగ్గడం మొదలవుతాయి.

కనుక ఈ దశల్లో ఉపయోగించే పదజాలం వేరువేరుగా ఉంటుంది.

ఉదా. మహిళ, పురుషుడు

5) వృద్ధాప్యం (Old age) : ఈ దశ 50వ సంవత్సరం నుండి మరణం సంభవించే వరకు ఉండే దశ. వయస్సు పెరగటం వలన శరీరం క్రమేణా పటుత్వాన్ని కోల్పోయి, జవసత్వాలు ఉడికిపోయే దశ. కనుక ఈ దశల్లో ఉపయోగించే పదజాలం వేరువేరుగా ఉంటుంది.

ఉదా. వృద్ధురాలు, వృద్ధుడు

6) మరణసంబంధ వాచకాలు (Expired stage) :

మానవ జీవితం పుట్టుకతో ఆరంభమై మరణంతో ముగుస్తుంది. మరణానంతరం జీవికి ప్రాణం పోయి చలనం కోల్పోవడం జరుగుతుంది. తదనంతరం దేహం శుష్కస్థితిని పొంది నశిస్తుంది. కనుక మృతదేహానికి జీవం ఉండదు, చలనం ఉండదు, భౌతికస్థితిని కోల్పోతుంది. మరణసంబంధ వాచకాలను వేరుగా చెప్పవలసి ఉంటుంది.

ఉదా. : శవం, మృతదేహం, స్వర్గస్తుడు, స్వర్గస్తురాలు ...

III) పాత్రలు / నిర్వహణా బాధ్యతలు (Roles) :

స్త్రీ, పురుషులు వారి : జాతి, కులం, మతం, వృత్తులు, ఆధికారిక హోదాలు, సంబంధాలు, లక్షణాలను, బట్టి స్త్రీ పురుషులకు ఉపయోగించే వాచకాలను వేర్వేరుగా చూస్తాం. ఇంకా పురాణ పురుషులను కూడా వేర్వేరుగా చెప్పవలసి ఉంటుంది.

ఇంకా సాహిత్యంలో నాయికా నాయకులను, వారి లక్షణాలను తెలిపే పాత్రలను వేర్వేరుగా చెప్పవలసి ఉంటుంది.

i) జాతి (Race) :

మనుష్యులలో దేశాన్ని, ప్రాంతాన్ని, రంగును బట్టి ఇలా అనేక రకాల జాతులు ఉన్నాయి. జాతి వాచకాలను తెలిపే పదాలు ఇందులో సూచించటం జరిగింది.

ఉదా. : భారతీయుడు, తెల్లవాళ్లు, పిగ్మీలు

ii) కులం (Caste) :

మనుష్యులు వారు చేసే వృత్తుల (పనుల) ను బట్టి కులాలుగా ఏర్పడ్డారు. ఈ కులాలు భారతదేశంలో చాలా ఎక్కువ. ఈ విధమైన కుల విభజన మిగతా దేశాలలో తక్కువ. కాని తెలుగు వారిలో ఇవి ఎక్కువ. అందువలన ఆ కులాలను సూచించే వాచకాలను ప్రత్యేకంగా సూచించటం జరిగింది.

ఉదా. : బ్రాహ్మణుడు, క్ష త్రియుడు, వైశ్యుడు, శూద్రుడు

iii) మతం (Religious) :

మనుష్యులు వారు ఆరాధించే దైవాన్ని బట్టి వారిని వివిధ మతస్థులుగా భావిస్తుంటాం. భారతదేశం భిన్నమతాల భిన్న సంస్కృతుల కలయిక. కాబట్టి ప్రతి మతాన్ని తెలియజేసే పదాలుంటాయి. ఆ మతస్థులను ప్రత్యేకంగా చెప్పటం జరిగింది.

ఉదా. : జైనుడు, క్రైస్తవుడు, సన్యాసి, సన్యాసిని, ఫాదర్, పోప్ ...

iv) వృత్తులు (Occupations) :

మనుష్యుల సాంప్రదాయకంగా వచ్చే కుల వృత్తులు కాకుండా ప్రవృత్తి పరంగా చేసే పనులే వృత్తులుగా మారుతున్నాయి.

ఉదా. : కంసాలి, అధ్యాపకుడు, పనివాడు ...

v) ఆధికారిక హోదాలు (Designations) :

మనుష్యులు వారు నిర్వహించే బాధ్యతలను బట్టి, వారి హోదాలు నిర్ణయించబడతాయి.

ఉదా. : మంత్రి, అధికారి, అధికారిణి ...

vi) సంబంధాలు (Relations) :

మనుష్యులు సంఘ జీవులు. ఒకరితో మరొకరికి సంబంధాలు ఉంటాయి. ఈ సంబంధ వాచకాలను తెలిపే పదాలను రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

a) బంధుత్వ వాచకాలు (Kinship relations) : మనుష్యుల మధ్య ఉండే రక్త సంబంధాలను తెలిపే వీటిని బంధుత్వ వాచకాలుగా చెప్పవచ్చు.

ఉదా. : తల్లి, తండ్రి, అన్న, అక్క

b) సాంఘిక సంబంధాలు (Social relations) : మనుష్యులు సంఘ జీవులు. ఒకరితో మరొకరికి సంబంధాలు ఉంటాయి. సమాజంలోని సంబంధాలను తెలిపే వీటిని సాంఘిక సంబంధాలుగా చెప్పవచ్చు.

ఉదా. : మిత్రుడు, మిత్రురాలు

vii) లక్షణాలు (Qualities) :

మనుష్యులకు అనేక లక్షణాలు ఉంటాయి. అలాగే అనేక విశేషణాలతో చెప్పబడుతూ ఉంటాయి. ఈ విశేషణాలకే లింగబోధ ప్రత్యయాలు చేరి, మనుష్యవాచకాలుగా వ్యవహరింపబడతాయి.

ఉదా. : మంచివాడు - మంచిది, అందగాడు - అందగత్తె

IV) పురాణ పురుషులు (వ్యక్తులు) (Mythological persons) :

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు చాలా వరకు పురాణేతిహాసాల మీద ఆధారపడి ఉన్నాయి. ఈ పురాణ పురుషులనే భారతీయులు కేవలం వ్యక్తులుగా కాకుండా మహిమాన్విత వ్యక్తులుగా, దైవాంశలుగా భావిస్తున్నారు. కనుక వీరిని ప్రత్యేకంగా చెప్పవలసి ఉంటుంది.

ఉదా. : బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, సరస్వతీ, లక్ష్మీ, శక్తి

దివ్యత్వ, తద్వ్యతిరేక లక్షణాలను బట్టి వీరిని రెండు రకాలుగా చెప్పవచ్చు.

i) దివ్య స్వభావులు (Devine) : దివ్యత్వం కలిగినవారు.

ఉదా. దేవత, దేవుడు, దైవం

ii) దుష్టస్వభావులు (Evil) : దుష్టత్వం కలిగినవారు.

ఉదా. : దెయ్యం, భూతం, రాక్షసుడు, రాక్షసి

V) సాహిత్య నాయికా నాయకులు (Literature related) :

తెలుగు సాహిత్యంలో నాయికా నాయకులను, వారి లక్షణాలను తెలిపే పాత్రలను వేర్వేరుగా తెలియటం జరుగుతుంది. ఈ పాత్రలు సాంఘిక జీవనంలో ఉండవు. కేవలం సాహిత్యంలోనే కనిపిస్తాయి. కనుక వీటిని కూడా మనం ప్రత్యేకంగా చూడవలసి ఉంటుంది.

ఉదా. : ధీరోద్ధతుడు, ధీరశాంతుడు, వాసకసజ్జిక, మధ్యధీర, వీరహోత్కంఠిత

3.1.1.1.1.2. అమనుష్య వాచకాలు (Non-Human)

మనుష్యేతరులను తెలిపే నామ వాచకాలు అమనుష్యవాచకాలు.

మనుష్యులు కాకుండా ఉన్న జీవులు అమనుష్యులు. మనుష్యత్వం కలిగి లేనందున వీటిని అమనుష్యులుగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాణి వాచకాలు గ్రహణశక్తి, ఆలోచనాశక్తి, వాగ్రూపశక్తి, విచక్షణా జ్ఞానం అనే ప్రత్యేక లక్షణాలు లేకపోవుట ద్వారా ఇవి మనుష్యజాతి నుండి వేరుచేయబడుతున్నాయి.

అమనుష్యులైన ఈ జీవులలో వెన్నెముక ఉండటం, లేకపోవటం, ఎగరటం, ఎగరక పోవటం, కంటికి కనిపించటం, కనిపించక పోవటం అనే లక్షణాలను బట్టి వీటిని మరలా నాలుగు రకాలుగా విభజించటం జరిగింది. అవి

1) జంతువులు (Animals)

2) పక్షులు (Birds)

3) క్రిమి కీటకాలు (Insects)

4) సూక్ష్మజీవులు (Micro-organisms)

3.1.1.1.1.2.1. జంతువులు (Animals) (చూ. రేఖాచిత్రం, పుట: 85)

జంతువులు మనుష్యులవలే కొన్ని సమాన లక్షణాలు, మరికొన్ని భిన్న లక్షణాలు కలిగి ఉన్నాయి. గ్రహణశక్తి, ఆలోచనాశక్తి, వాగ్రూపశక్తి, విచక్షణా జ్ఞానం అనే ప్రత్యేక లక్షణాలు లేకపోవుటం ద్వారా ఇవి మనుష్యజాతి నుండి వేరుచేయబడి జంతువులుగా పిలవబడుతున్నాయి. ఇవి కూడా స్వయం చలనం కలిగినవి.

ఇవి పరపోషకాలు. కాగా కొన్ని శాకాహారులు, మరికొన్ని మాంసాహారులు, ఇంకొన్ని ఉభయాహారులు. క్షీరద సంతతికి చెందినవి కొన్ని, మరికొన్ని గుడ్లు పెడతాయి, ఇంకొన్ని గుడ్లు పెట్టినా పాలిస్తాయి.

కొన్ని ఉష్ణ రక్త (warm blood) జీవులు, మరికొన్ని శీతల రక్త (cold blood) జీవులు. కొన్ని సకశేరుకాలు, మరికొన్ని అకశేరుకాలు (వెన్నెముక ఉన్న జీవులు కొన్ని, లేనివి మరికొన్ని). వెన్నెముక అడ్డంగా ఉండడం వలన చేతులు కాళ్లగా మారి నాలుగు కాళ్లను కలిగి ఉన్నాయి. ప్రధానంగా ఈ కారణం చేతనే ఇవి మనుష్యుల నుండి వేరుచేయబడ్డాయి. కనుక వీటి శరీర నిర్మాణ వ్యవస్థ అన్నింటిలో ఒకేలే ఉండక చాలా భిన్నంగా ఉంటుంది.(మానవుల్లో వెన్నెముక నిటారుగా ఉండుటవలన రెండు కాళ్లు రెండు చేతులు ఏర్పడ్డాయనవచ్చు.)

Animals – Telugu – (chart-5T)

జంతు సమూహం (Animals) :

జంతువులు నివసించే (సంచరించే) ప్రాంతాలను/ ప్రదేశాలను బట్టి వాటిని ఈ క్రింది విధాలుగా చెప్పవచ్చు. అవి

1) భూచరాలు (Terreistraials),

2) జల చరాలు (Aquatics),

3) ఉభయ (భూ/జల) చరాలు (Amphibians).

[జీవుల జీవలక్షణాలను గమనిద్దాం...

A) సకశేరుకాలు (Vertebrates) :

వెన్నెముక కలిగిన జీవులను సకశేరుకాలు అంటారు. కాబట్టి ప్రతి జీవి వెన్నెముక కలిగి ఉండటం, లేకపోవుటం అనే లక్షణాన్ని కలిగి ఉంటాయి. కనుక జంతు రాజ్యాన్ని విభజించేటప్పుడు ప్రాథమికంగా ఈ లక్షణం ద్వారానే రెండు విభాగాలుగా చేస్తారు.

క్షీరదాలు, సరీసృపాలు, ఉభయచరాలు, చేపలు, పక్షులు వెన్నెముక కలిగిన జీవులు. జీవులన్నింటిలో ఈ వెన్నెముక ఒకే తీరుగా ఉండదు. కొన్నింటిలో నిలువుగాను, మరికొన్నింటిలోను అడ్డంగాను ఉంటుంది. దీనిని బట్టి జీవుల రూపం మారుతుంది.

క్షీరదసంతతికి చెందిన మనుష్యులలో ఈ వెన్నెముక నిలువుగా ఉంటుంది. దీనివలన వీళ్లు రెండు చేతులు, రెండు కాళ్లను కలిగి ఉండి, కేవలం కాళ్ల ద్వారానే సంచరిస్తారు. కాని క్షీరద సంతతికి చెందిన జంతువులలో మాత్రం ఈ వెన్నెముక అడ్డంగా ఉంటుంది. దీనివలన ఇవి నాలుగు కాళ్లను కలిగి, వీటి ద్వారా సంచరిస్తాయి.

సరీసృప సంతతికి చెందిన వాటిలో కూడా ఈ వెన్నెముక అడ్డంగా ఉంటుంది. సరీసృప సంతతికి చెందిన బల్లులులాంటి వాటిలో వెన్నెముక ఉండి, కాళ్లను కలిగి ఉన్నప్పటికినీ ఇవి శరీరాన్ని నేలను తాకిస్తూ కదులుతాయి. అందువల్ల వీటి చలనాన్ని పాకటం అంటారు. పాములాంటి సరీసృపాలలో ఇది దళసరిగా ఉండి శరీరం గుండ్రంగా చుట్టలాగా చుట్టడానికి అవకాశం ఉండే విధంగా ఉంటుంది.

ఉభయచరాలలో, చేపల్లాంటి వాటిలో కూడా ఈ వెన్నెముక అడ్డంగా ఉంటుంది. ఇవి నీటిలో ఈదుతాయి.

పక్షులలో కూడా వెన్నెముక అడ్డంగా ఉంటుంది. వీటి వెన్నెముక కూడా దళసరిగా ఉంటుంది. వీటి శరీరం తేలికగా ఉండి గాలిలో ఎగరడానికి వీలుగా ఉంటుంది.

B) అకశేరుకాలు (Invertebrates) :

వెన్నెముక లేని జీవులను అకశేరుకాలు అంటారు. క్రిమి కీటకాలు వంటి జీవులకు వెన్నెముక ఉండదు. అందువలన వీటి శరీర నిర్మాణం వెన్నెముక ఉన్న జీవులకంటే చాలా భిన్నంగా ఉంటుంది.

C) క్షీరదాలు (Mammals) :

క్షీరదాలకు గల విభిన్నమైన లక్షణాల వలన ఇవి ఇతర జంతువుల నుండి వేరుచేయబడుతున్నాయి. దాదాపుగా అన్ని క్షీరదాల దేహం వెంట్రుకలతో/బొచ్చుతో కప్పబడి ఉంటుంది. ఇవి శరీర ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోగల సమర్థతను కలిగిఉంటాయి. క్షీరదాల జీవక్రియ (metabolism) వాటి ఉష్ణోగ్రత ఉత్పత్తని నియంత్రిస్తుంది, మరియు వాటికున్న స్వేదగ్రంధులు శరీరం చల్లబడటానికి దోహదం చేస్తాయి. ఇవి వీటి శరీర ఉష్ణోగ్రతను పరిసరాల ఉష్ణోగ్రతతో సంబంధం లేకుండా స్థిరంగా ఉంచుకోవటానికి ఉపకరిస్తాయి. పూర్తి రూపాన్ని సంతరించుకున్న శిశువులకు జన్మనివ్వడం క్షీరదాలకు గల ఇంకొక ముఖ్యమైన లక్షణం. వీటిని పెంచడానికి ఆడ క్షీరదాలు పాలను ఉత్పత్తిచేస్తాయి.

చాలా క్షీరదాలు నాలుగు కాళ్లతో నడుస్తాయి. కేవలం మానవులు మాత్రమే రెండు కాళ్లతో నడుస్తారు.

జలచర క్షీరదాలు నీటిలో ఈదటానికి అనుగుణంగా కాళ్లకు బదులుగా తెడ్లవంటి చేతులను (flippers, or fins) (మొప్పలు, తోకలను) కలిగి ఉంటాయి.

మానవులు, కోతులు లాంటి primates సాధారణ క్షీరదాలు.

తిమింగలం, డాల్ఫిన్, సీలుచేపలు (whales, dolphins, seals) జలచర క్షీరదాలు.

D) సరీసృపాలు (Reptiles) :

ఇవి సకశేరుకాలు (వెన్నెముక కలిగిన జీవులు). అయినప్పటికీ వీటి శరీర నిర్మాణం భిన్నంగా ఉంటుంది. వీటి శరీరం ఒక విధమైన పొలుసులతో (scales or horny plates)తో నిర్మించబడి ఉంటుంది. ఇవి శీతల రక్త జీవులు. అందువలన ఇవి తమ శరీర ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోలేవు. వీటి శరీర ఉష్ణోగ్రత బయటి వాతావరణ ఉష్ణోగ్రత మీద ఆధారపడి ఉంటుంది. ఇవి ఊపిరితిత్తుల (lungs) సహాయంతో శ్వాస ప్రక్రియను జరుపుతాయి. గుడ్లుపెట్టుటం ద్వారా సంతానోత్పత్తి చేస్తాయి. ఈ రకమైన జీవులు సరీసృపాల జాతి (సంతతి)కి చెందినవి.

సరీసృపాలలో గుర్తించదగిన ముఖ్య లక్షణం పొలుసులతో కప్పి ఉన్న వాటి దేహం. అయినప్పటికీ ఇవి వాటి ఊపిరితిత్తుల (lungs) సహాయంతో శ్వాసిస్తాయి. కొన్ని సరీసృపాలు తమ నోటిలో ఉన్న మొప్పల్లాంటి పలుచని పొరల ద్వారా నీటిలోని ఆక్సిజన్‌ను గ్రహించగలుగుతాయి.

మొసళ్లు, అలిగేటర్లు (alligators) చాలా పెద్ద ఉభయచర సరీసృపాలు (amphibious reptiles). ఇవి మెత్తల్లాంటి పాదాల (webbed feet)తో భూమిమీద నడవగలవు. వీటికుండే పొడవైన తోక సహాయంతో ఇవి నీటిలోనూ ఈదుతాయి. వీటి ఆహారం పెద్ద పెద్ద జంతువులు. ఇవి భూమి మీదనైనా నీటిలోనైనా పట్టిన పెద్ద జంతువులను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారాన్ని చీల్చడానికి బలిష్ఠమైన దవడలు, పళ్లు కలిగి ఉంటాయి.

బల్లులు, పాములు సరీసృపాల్లో ఒక పెద్ద వర్గానికి చెందినవి. బల్లులు నాలుగు కాళ్లు, పొడవైన తోకను కలిగిన జీవులు. ఇవి తమ శత్రువుల దృష్టిని మరల్చి వాటినుండి రక్షించుకోవటానికి తమ తోకను శరీరంనుండి వేరుచేసుకుంటాయి. తరువాత మరలా వాటికి కొత్త తోక పెరుగుతుంది.

ఊసరవెల్లి లాంటి కొన్ని బల్లులు పరిసరాలకు అనుగుణంగా వాటి రంగులను మార్చుకుంటాయి. ఇవి ఇలా రంగుల మార్చుకోవటం తమ శత్రువుల నుండి రక్షించుకోవటానికి ఉపయోగంగా ఉంటుంది.

పాములకు పాదాలు (limbs) ఉండవు. అవి నేల మీద పాకుతాయి. తాచుపాము (cobra), rattle snake మరియు eastern green mamba లాంటి కొన్ని పాములు విషపూరితాలు. అవి వాటికున్న కోరలతో కాటువేసి విషాన్ని పంపిస్తాయి. కొండచిలువ లాంటి ఇతర పాములు తమ ఆహారమయ్యే ప్రాణిని చుట్టుకొని నలపడం వలన చంపుతాయి. చాలా పాములు తమ కంటే పెద్దవైన ఆహారం లేదా వేటను మింగటానికి వాటి దవడలను స్థానభ్రంశం చెందిస్తాయి.

ఉదా. : బల్లి, పాము, మొసలి, డైనోసారులు

E) శాకాహారులు (Herbivores) :

కేవలం వృక్షజాతులకు సంబంధించిన ఆకులు, గింజలు, మొక్కలు, కాయలు, పండ్లు మొదలైన వాటి మీద ఆధారపడే జీవులు. ఆవు, జింక, ఉడుత, కుందేలు లాంటివి శాకాహారులు.

F) మాంసాహారులు (Carnivores) :

జంతువులు, పక్షుల, క్రిమికీటకాదులపై ఆధారపడి జీవించే జీవులు మాంసాహారులు. సింహం, పులి, నక్క మొదలగునవి మాంసాహారులు.

G) ఉభయహారులు (Omnivores) :

వృక్షజాతులకు సంబంధించిన ఆహారంతో పాటు, మాంసాన్ని కూడా తినే జీవులు ఉభయాహారులు. మనుష్యులు, ఎలుగుబంటులు మొదలగునవి ఉభయాహారులు.

(తరువాత రాబోయే జంతువుల లక్షణాలను ఈ విధంగా గ్రహించగలరు.)]

1) **భూచరాలు (Terreistraials) :**

ఇవి భూమి మీద తిరిగే జంతువులు. ఈ విభాగంలో అన్ని రకాల భూచరాలను తెలపడం జరుగుతుంది.

ఈ భూచరాలను జీవ లక్షణాలను బట్టి ప్రధానంగా ఈ క్రింది విధంగా చూడడం జరిగింది.

అవి A) సకశేరుకాలు (Vertebrates),

B) అకశేరుకాలు (Invertebrates).

A) సకశేరుకాలు (Vertebrates) : వెన్నెముక కలిగిన జీవులు. వీటిని మళ్లీ రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి I) క్షీరదాలు (mammals),

II) సరీసృపాలు (reptiles).

I) క్షీరదాలు : ఇవి పాలిచ్చి పెంచే జంతువులు. ఇవి తీసుకునే ఆహారాన్ని బట్టి మరలా మూడు రకాలుగా చెప్పవచ్చు. అవి

i) శాకాహారులు (herbivores),

ii) మాంసాహారులు (carnivores),

iii) ఉభయాహారులు (omnivores).

i) శాకాహారులు (Herbivores) : ఇవి శాకాహారాన్ని తినే జంతువులు. ఇవి నివసించే ప్రాంతాన్ని బట్టి వీటిని మరలా రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

a) పెంపుడు జంతువులు (domestic animals),

b) వన్యజంతువులు (wild animals).

a) పెంపుడు జంతువులు (Domestic animals) : ఇవి సాధు జీవులు. మానవులు వీటిని మచ్చిక చేసుకొని తమ అవసరాల నిమిత్తం పెంచుకుంటూ ఉంటారు. అందువలన ఇవి

మనుష్యులతో పాటు సహజీవనం చేస్తూ మనుష్యులకు వ్యవసాయం, వ్యవసాయేతర పనుల్లో ఉపయోగపడుతున్నాయి.

ఉదా. : ఆవు, గేదె, ఎద్దు, దున్న, మేక, గొర్రె

b) వన్య జంతువులు/ వన్యమృగాలు (Wild animals) : ఇవి జన జీవనానికి దూరంగా ఊరి చివరల్లోను, అడవుల్లో నివసిస్తూంటాయి.

ఉదా. : ఉడుత, కుందేలు, లేడి, దుప్పి, జింక, ఏనుగు

ii) మాంసాహారులు (Carnivores) : ఇవి మాంసాహారాన్ని తినే జంతువులు. వీటిని ఇవి నివసించే ప్రాంతాన్ని బట్టి మరలా రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

a) పెంపుడు జంతువులు (domestic animals),

b) వన్యజంతువులు (wild animals).

a) పెంపుడు జంతువులు (Domestic animals) : మానవులు వీటిని మచ్చిక చేసుకొని తమ అవసరాల నిమిత్తం పెంచుకుంటూ ఉంటారు.

కుక్క, పిల్లులు సహజంగా మాంసాహారులు. కాని మానవులు వాటికి తమ ఆహారాన్ని అలవాటు చేయటం వలన ఇవి ఉభయాహారులుగా కనిపిస్తున్నప్పటికీ ఇవి స్వాభావికంగా మాంసాహారులు.

ఉదా. : కుక్క, పిల్లి

b) వన్య జంతువులు/ వన్యమృగాలు (Wild animals) : ఇవి జన జీవనానికి దూరంగా ఊరి చివరల్లోను, అడవుల్లో నివసిస్తూంటాయి.

ఉదా. : సింహం, పులి, నక్క

iii) ఉభయాహారులు (Omnivores) : ఇవి శాకాహారాన్ని, మాంసాహారాన్ని తినే ఉభయాహార జంతువులు. ఇవి నివసించే ప్రాంతాన్ని బట్టి వీటిని మరలా రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

a) పెంపుడు జంతువులు (domestic animals),

b) వన్యజంతువులు (wild animals).

a) పెంపుడు జంతువులు (Domestic animals) : మానవులు వీటిని మచ్చిక చేసుకొని తమ అవసరాల నిమిత్తం పెంచుకుంటూ ఉంటారు.

ఉదా. : పంది

b) వన్య జంతువులు/ వన్యమృగాలు (Wild animals) : ఇవి జన జీవనానికి దూరంగా ఊరి చివరల్లోను, అడవుల్లో నివసిస్తూంటాయి.

ఉదా. : కోతులు, గొరిల్లాలు, ఎలుగుబంటి

II) సరీసృపాలు (Reptiles) :

ఇవి సకశేరుకాలు (వెన్నెముక కలిగిన జీవులు). అయినప్పటికీ వీటి శరీర నిర్మాణం భిన్నంగా ఉంటుంది. వీటి శరీరం ఒక విధమైన పొలుసులతో (scales or horny plates)తో నిర్మించబడి ఉంటుంది. ఇవి శీతల రక్త జీవులు. ఇవి గుడ్లు పెట్టుటం ద్వారా సంతానోత్పత్తి చేస్తాయి. ఇవి తీసుకునే ఆహారాన్ని బట్టి మరలా మూడు రకాలుగా చెప్పవచ్చు. అవి

i) శాకాహారులు (herbivores),

ii) మాంసాహారులు (carnivores),

iii) ఉభయాహారులు (omnivores).

i) శాకాహారులు (Herbivores) : ఇవి శాకాహారాన్ని తినే జంతువులు.

ఉదా. : తాబేలు.

ii) మాంసాహారులు (Carnivores) : ఇవి మాంసాహారాన్ని తినే జంతువులు.

ఉదా. : పాములు

iii) ఉభయాహారులు (Omnivores) : ఇవి శాకాహారాన్ని, మాంసాహారాన్ని తినే ఉభయాహార జంతువులు.

ఉదా. : తాబేలు

B) అకశేరుకాలు (Invertebrates) : ఇవి వెన్నెముక లేని జీవులు.

ఉదా. : తేలు, మండ్రకప్ప

2) **జల చరాలు (Aquatics) :**

నీటిలో నివసించే జీవులు. వీటిలో కొన్ని క్షీరదసంతతికి చెందినవి. మరికొన్ని గుడ్లు పెట్టటం ద్వారా సంతానోత్పత్తి చేస్తాయి. నీటిలో జీవించేవి అయినప్పటికీ వీటి శరీర నిర్మాణ

వ్యవస్థ ఒకే విధంగా ఉండదు. వీటిలో కొన్ని సకశేరుకాలు, మరికొన్ని అకశేరుకాలు. వీటిలో మళ్లీ అనేక రకాలు ఉన్నాయి. క్రిమికీటకాలు, బ్యాక్టీరియా... ఇలా అనేక విభిన్న జాతులు నీటిలో నివసిస్తూంటాయి. అయితే వీటినన్నింటిని నివసించే ప్రాంతం ఆధారంగా చేసుకొనే జలచరాలు అనే ఒకే విధమైన వర్గంగా తీసుకోవటం జరిగింది.

ఉదా. : చేప, రొయ్య

ఈ జలచరాల జీవలక్షణాలను బట్టి ప్రధానంగా ఈ క్రింది విధంగా చూడడం జరిగింది.

అవి I) సకశేరుకాలు (Vertebrates),

II) అకశేరుకాలు (Invertebrates).

I) సకశేరుకాలు (Vertebrates) : వెన్నెముక కలిగిన జీవులు. వీటిని మళ్లీ రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

i) క్షీరదాలు (mammals),

ii) సరీసృపాలు (reptiles).

i) క్షీరదాలు (mammals) : ఇవి పాలిచ్చి పెంచే జంతువులు. జలచర క్షీరదాలు చాలా తక్కువ.

ఉదా. తిమింగలం, డాల్ఫిన్, సీలుచేప

ii) సరీసృపాలు (reptiles) :

ఇవి సకశేరుకాలు (వెన్నెముక కలిగిన జీవులు). అయినప్పటికీ వీటి శరీర నిర్మాణం భిన్నంగా ఉంటుంది. ఇవి శీతల రక్త జీవులు. ఇవి గుడ్లు పెట్టుట ద్వారా సంతానోత్పత్తి చేయునవి.

ఉదా. నీళ్లపాము

II) అకశేరుకాలు (Invertebrates) : ఇవి వెన్నెముక లేని జీవులు.

ఉదా. : రొయ్య, జలగ

3) **ఉభయ చరాలు** (Amphibians) :

ఇవి భూమిమీద మరియు నీటిలో నివసించే జీవులు. ఇవి ప్రత్యుత్పత్తి అవసరాల కోసం వాటి జీవిత కాలంలో కొంత భూమిమీద, మరికొంత నీటిలో జీవిస్తాయి. ఉభయచరాలు గుడ్లుపెట్టుటం ద్వారా సంతానోత్పత్తి చేస్తాయి. ఇవి దాదాపుగా నీటిలోనే గుడ్లు పెడతాయి. పుట్టిన చిన్న పిల్లలు నీటిలోనే జీవిస్తాయి. చేపలాగా నీటిలో ఈదడానికి అనువుగా ఇవి తోకను

కలిగి ఉంటాయి. ఇవి మొప్పలు (gills) కలిగి యుండుటవలన నీటిలోనే శ్వాస ప్రక్రియను జరుపుకుంటాయి. కొన్ని ఉభయచరాలు నీటిలోనే నడవటం, ఈదటం చేస్తాయి. వీటి శరీర నిర్మాణ వ్యవస్థ చాలా భిన్నంగా ఉండి నేలపైన, నీటిలోనూ నివసించడానికి అనువుగా ఉంటుంది.

ఉదా. : కప్ప, తాబేలు

ఈ ఉభయచరాల జీవలక్షణాలను బట్టి ప్రధానంగా ఈ క్రింది విధంగా చూడడం జరిగింది. అవి

I) సకశేరుకాలు (Vertebrates),

II) అకశేరుకాలు (Invertebrates).

I) సకశేరుకాలు (Vertebrates) : వెన్నెముక కలిగిన జీవులు. ఉభయచరాలలో సరీసృపాలే వెన్నెముక కలిగిన జీవులు.

i) సరీసృపాలు (reptiles).

ఇవి సకశేరుకాలు (వెన్నెముక కలిగిన జీవులు). వీటి శరీర నిర్మాణం భిన్నంగా ఉంటుంది. ఇవి శీతల రక్త జీవులు. ఇవి గుడ్లు పెట్టుట ద్వారా సంతానోత్పత్తి చేస్తాయి.

ఉదా. కప్ప, మొసలి, అలిగేటర్లు

II) అకశేరుకాలు (Invertebrates) : ఇవి వెన్నెముక లేని జీవులు.

ఉదా. : వానపాము

5) పురాణ జంతువులు (Mythological animals) :

పురాణ, ఇతిహాసాలలో చెప్పబడే జంతువులు. పురాణ, ఇతిహాసాల ప్రకారం ఇవి దివ్యశక్తులను కలిగి ఉంటాయి. మామూలుగా చెప్పబడే ఆవు, ఏనుగు, గుర్రం మొదలైన జంతువులకే కొన్ని దివ్యశక్తులను ఆపాదించి పురాణేతిహాసాలలో చెప్పడం వలన అవి మనకు దివ్య మైనవిగా కనిపిస్తాయి.

ఇటువంటి దివ్య లక్షణాలు కలిగిన జంతువులను పురాణేతిహాసాలు చదివినప్పుడు ఊహించుకోవటమే తప్ప ప్రకృతి సిద్ధంగా కనిపించవు. వీటిలో కొన్ని జంతువులకు మనుష్యత్వాన్ని ఆపాదిస్తాము.

ఉదా. : కామధేనువు, ఐరావతం, ఉచ్చైశ్రవం

ఆదిశేషు, వాసుకి, తక్షకుడు (మనుష్యత్వం ఆపాదించినవి)

I) జంతువుల లింగ నిర్ధారణ (Gender) :

జంతువులలో ఉన్న లింగ వ్యత్యాసాన్ని బట్టి రెండు రకాలుగా విభజించవచ్చు. అవి

1) ఆడ, 2) మగ.

ఈ భేదాల వలన వీటికి ఉపయోగించే నామాలు కూడా వేర్వేరుగా ఉంటాయి.

జంతువులలో పెంపుడు జంతువుల (domestic animals)లో మాత్రమే ఆడ, మగ అని వేరువేరు భేదాలతో చూస్తున్నాము. అవి కూడా మానవులు తాము పెంచుకునే జంతువులలో ఆహారాది ఉత్పత్తులనిచ్చే ఆవు, గేదె, మేక, గొర్రె లాంటి జంతువులను మాత్రమే ఆడ, మగ అనే భేదంతో వ్యవహరిస్తున్నారు. వీటికి సంబంధించి మాత్రమే ప్రత్యేక వాచకాలు తెలుగులో కనిపిస్తున్నాయి.

ఉదా. : ఆవు (cow) - ఎద్దు (ox),
గేదె (buffalo) - దున్న

మిగతా జంతువుల అన్నింటిని ఆడ, మగ అని విశేషణాలను వాడి వాటి భేదాలను వేరుగా చూస్తున్నాము.

ఉదా. : ఆడ కుక్క (bitch) - మగ కుక్క (dog)
ఆడ పిల్లి (queen) - మగ పిల్లి (tom)
ఆడ పులి (female tiger) - మగ పులి (male tiger)
ఆడ ఏనుగు (cow) - మగ ఏనుగు (bull)

ఇంగ్లీషులాంటి కొన్ని భాషలలో ఇతర జంతువులను కూడా ఆడ, మగ భేదాలను వేరువేరుగా చూస్తున్నారు. వాటికి వేరువేరు వాచకాలు ఉన్నాయి.

ఉదా. : ఆడ జింక (doe/hind) - మగ జింక (buck/hart/stag)
ఆడ గుర్రం (mare) - మగ గుర్రం (stallion)
ఆడ సింహం (lioness) - మగ సింహం (lion)

ఇలా (రెండు విధాలుగా చూస్తున్నప్పటికీ) జంతువులలో లింగ నిర్ధారణ ఉన్నప్పటికిని తెలుగుభాష మాత్రం వీటిని ఒకే విధంగా చూస్తుంది. అందుకే ఆడ, మగ అనే భేదం లేకుండా ఈ రెండింటిని అమహద్వాచకాలుగా గుర్తించి, వాటికి ఒకే ప్రత్యయాన్ని ఉపయోగిస్తుంది.

ఉదా. : ఆవు వచ్చింది.
ఎద్దు వచ్చింది.

II) **జంతువుల దశలు (Stages) :** జంతువుల జీవిత దశలలో ప్రధానంగా రెండు దశలు కనిపిస్తున్నాయి.అవి 1. బాల్యం(చిన్న) **(childhood),**

2. పెద్ద **(adulthood).**

పెంపుడు జంతువులైన గో, మహిష జాతులలో మాత్రమే యవ్వనం అనే మరొక దశను ప్రత్యేకంగా చూస్తున్నాం. ఈ దశలో వీటిని వ్యవహరించడానికి ప్రత్యేక వాచకాలున్నాయి.

3. యవ్వనం/కౌమారం **(adoloscence)**

ఉదా. :

1. గోజాతి :		బాల్యం	-	యవ్వనం
	ఆవు	- దూడ	-	పెయ్య
	ఎద్దు	- దూడ	-	కోడె/గిత్త
2. మహిషజాతి :				
	బర్రె	- దూడ	-	పడ్డ
	దున్న	- దూడ	-	---

ఏనుగు లాంటి కొన్ని జంతువులకు మాత్రం ఈ యవ్వన దశను చెప్పడానికి 'గున్న' అనే పదాన్ని చేర్చి వ్యవహరిస్తారు. ఇవి యవ్వనంలో ఉన్న జంతువులని అర్థం.

ఉదా. గున్నఏనుగు

జంతువులలో కనిపించే చిన్న, పెద్ద అనే రెండు దశలలో పెద్ద వాటిని తెలియజెప్పే ప్రత్యేకమైన పదజాలం (వాచకాలు) లేవు. వీటిలో బాల్యం చాలా తక్కువగా ఉంటుంది, బాల్యదశను ఎక్కువగా గమనించము కూడా. కాబట్టి పెద్ద వాటికి ప్రత్యేకమైన వాచకాలు కాకుండా ఆ జాతి పేర్లతోనే కుక్క, పిల్లి, పులి, సింహం అనే వ్యవహరిస్తారు.

జంతువుల పిల్లలకు కూడా వాటి జాతి (జంతువు పేరుకు) పేర్లకు 'పిల్ల, కూన, దూడ' అని వ్యవహరిస్తారు. సాధారణంగా 'పిల్ల' అనే ఎక్కువగా ఉపయోగిస్తారు. 'కూన, దూడ' అనునవి కొన్ని ప్రత్యేక జంతువులకు మాత్రమే ఉపయోగిస్తారు.

ఉదా. పిల్లికూన, పందికూన, ఆవుదూడ, బర్రెదూడ
కుక్కపిల్ల, గుర్రపుపిల్ల, పులిపిల్ల, జింకపిల్ల

అయితే ఇంగ్లీషు, ఇంకా ఇతర భాషల్లో మాత్రం వేర్వేరు పేర్లతో వ్యవహరిస్తున్నారు. వాటికి ప్రత్యేక వాచకాలున్నాయి.

ఉదా. కుక్క పిల్ల - **pup,** గుర్రపుపిల్ల - **foalt/colt,**
సింహపుపిల్ల - **cub.**

3.1.1.1.1.2.2. పక్షులు (Birds)

పక్షులు 150 మిలియన్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించాయి. ఇప్పుడు దాదాపు భూమి మీద అంతటా పక్షులు నివసిస్తున్నాయి. వీటిలో సుమారు 8,000 రకాల జాతులున్నాయి.

పక్షులు మూడు ప్రధానమైన లక్షణాలను కలిగిఉన్నాయి. 1) ఎగరటానికి రెక్కలు, 2)ఈకలు, 3) పళ్లకు బదులుగా పొడవైన ముక్కును కలిగి ఉంటాయి.

పక్షులు కూడా వెన్నెముక కలిగిన జీవులు. ఇవి వీటి వెన్నెముక కలిగిన అస్థిపంజరాన్ని (vertebrate skeleton) ఎగరటానికి అనుగుణంగా చేసుకున్నాయి. వీటి ఎముకలు, పుర్రె (bones and skull) చాలా పలుచగా ఉండి వీటి శరీరాన్ని తేలికగా ఉండేటట్లు చేస్తాయి. ఎగరటానికి వీలుగా వీటి అస్థిపంజరం (skeleton) కొన్ని అవసరమైన మార్పులను కలిగి ఉంటుంది. రెక్కలు కలిగి ఉండటం అవసరమైన/ఖచ్చితమైన మార్పుల్లో ఒకటి. ఈ రెక్కలు ఎగరటానికి దోహదం చేస్తాయి.

రెక్కలు కలిగి ఉన్నప్పటికీ అన్ని పక్షులు ఎగరవు. నిప్పుకోడిలాంటి కొన్ని పక్షులు ఎగరలేవు. కోడి, నెమలి లాంటి మరికొన్ని పక్షులు అవసరం మేరకు అప్పుడప్పుడు మాత్రమే ఎగురుతాయి. అనగా ఎగరటం అంటే ఎగరటం చేత ప్రయాణం చెయ్యటం.

పక్షులను కూడా అవి తినే ఆహారాన్ని బట్టి వాటిని మూడు రకాలుగా చూడవచ్చు. వీటిలో కూడా శాకాహారులు (Herbivores), మాంసాహారులు (Carnivores), ఉభయాహారులు (Omnivores) ఉన్నాయి.

చిలుక, పావురం లాంటి పక్షులు శాకాహారులు. కాకి, గద్ద లాంటి పక్షులు మాంసాహారులు. కోడి, సీగల్స్ వంటి పక్షులు ఉభయాహారులు. అయితే ఈ విభాగాలను ప్రస్తుత అధ్యయనం కోసం చూడడం లేదు.

పక్షులను మానవులతో ఉన్న సహజీవనం ఆధారంగా రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి ((చూ. రేఖాచిత్రం, పుట: 97)

1) పెంపుడు పక్షులు (Domestic birds),

2) వన్య/ అడవి పక్షులు (Wild Birds).

Birds – Telugu – (chart-6- T)

1) పెంపుడు పక్షులు (Domestic Birds) :

మనష్యులతో సహజీవనం చేస్తూ సంఘ జీవనాన్ని గడుపుతుంటాయి. కోడిలాంటి పక్షులు మానవ ఆహారావసరాలకు ఉపయోగపడుతుంటాయి. చిలుకలాంటి పక్షులను సరదాగా పెంచుకుంటూ ఉంటారు.

వీటిలో ఎగరటం, ఎగరక పోవటం అనే లక్షణాలను బట్టి వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

i) ఎగిరేవి (Aviates),

ii) ఎగరనివి (Non-Aviates).

i) ఎగిరేవి (Aviates) : ఈ విభాగంలో ఎగిరే పక్షులను చూపడం జరిగింది.

ఉదా. : చిలుక, పావురం

ii) ఎగరనివి (Non-Aviates) : రెక్కలు ఉన్నప్పటికీ కొన్ని పక్షులు ఎగరవు. ఎగరని పక్షులను ఈ విభాగంలో చూపడమైనది.

ఉదా. : కోడిపెట్ట (hen) - పుంజు (cock).

2) వన్య/ అడవి పక్షులు (Wild Birds) :

ఇవి జనజీవన స్రవంతికి దూరంగా ఊరి చివరలోనూ, అడవుల్లోనూ సంచరించే పక్షులు. వీటిలో కూడా ఎగరటం, ఎగరక పోవటం అనే లక్షణాలను బట్టి వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. ఎగిరేవి అంటే ఎగరటం చేత సంచారం చేసేవి, విహంగాలు అని అర్థం. అవి

i) ఎగిరేవి (Aviates),

ii) ఎగరనివి (Non-Aviates).

i) ఎగిరేవి (Aviates) : ఈ విభాగంలో ఎగిరే పక్షులను చూపడం జరిగింది.

ఉదా. : నెమలి, డేగ, గద్ద

ii) ఎగరనివి (Non-Aviates) : అడవిలో సంచరిస్తూ రెక్కలు ఉన్నప్పటికీ కొన్ని పక్షులు ఎగరవు. ఎగరని పక్షులను ఈ విభాగంలో చూపడమైనది.

ఉదా. : నిప్పుకోడి

I) పక్షుల లింగ నిర్ధారణ (Gender) :

పక్షులలో లింగ నిర్ధారణ చేయడం కష్టం. తెలుగులో కోడి లాంటి పెంపుడు పక్షులకు తప్ప మిగతా వాటికి లింగనిర్ధారణ చూపించే ప్రత్యేక పదజాలం (వాచకాలు) తెలుగులో లేవు. తెలుగులో ఏ పక్షి కైనా లింగ నిర్ధారణ చేయడం కోసం ఆడ, మగ అనే విశేషణాలు ఉపయోగించి చూపడం జరుగుతుంది.

ఉదా. ఆడ నెమలి - మగ నెమలి
ఆడ కాకి - మగ కాకి
ఆడ చిలుక - మగ చిలుక

కాని ఇంగ్లీషులాంటి కొన్ని భాషలలో చాలా వరకు పక్షులకు ఆడ, మగ నిర్ధారణ చేసే ప్రత్యేక వాచకాలు) పదజాలం ఉంది.

ఉదా.	ఆడ		మగ
కోడి (Chicken)	- పెట్ట (hen)	-	పుంజు (cock)
హంస (Swan)	- ఆడ హంస (pen)	-	మగ హంస (cob)

II) దశలు (Stages) :

పక్షులు గుడ్లుపెట్టుట ద్వారా సంతానోత్పత్తి చేసేవి. తరువాత ఈ గుడ్లు పొదగడం ద్వారా పిల్లలు బయటకు వస్తాయి. వీటిలో ఈ శైశవ దశ గాక, మిగతా దశలను గుర్తించడం కూడా కష్టం.

శైశవంలో ఉన్న పక్షి పిల్లలను ప్రత్యేకంగా చూడడానికి తెలుగులో ప్రత్యేక వాచకాలు ఏమీ లేవు. ఆయా పక్షుల పేర్లకు తరువాత 'పిల్ల' అని చేర్చి వ్యవహరిస్తున్నారు.

ఉదా. కోడి పిల్ల, కాకి పిల్ల, కోయిల పిల్ల

కాని ఇంగ్లీషులాంటి కొన్ని భాషలలో మాత్రం పక్షుల పిల్లలను సూచించే ప్రత్యేక వాచకాలున్నాయి.

ఉదా. కోడిపిల్ల - chicken
హంసపిల్ల - cygnet
ఓస్ట్రిచ్ - chick

3.1.1.1.1.2.3. క్రిమికీటకాలు (Insects)

క్రిమి కీటకాలు వెన్నెముక లేని జీవులు (అకశేరుకాలు). ఇవి కూడా శీతల రక్త జీవులు. వాన్ సీబోల్డ్ 'ఆర్థ్రోపోడ' వర్గాన్ని ఏర్పరచారు. మనకు తెలిసిన జంతు జాతుల్లో 80 శాతం ఆర్థ్రోపోడకి చెందినవే. 'ఆర్థ్రోపోడ ఇన్‌సెక్టా విభాగం' జంతు రాజ్యంలోకెల్లా అతి పెద్ద విభాగం. మొత్తం జంతువుల పరంగా చూసినా, జాతుల సంఖ్యలో చూసినా అన్ని వర్గాల కంటే 'ఆర్థ్రోపోడ' వర్గం పెద్దది. (చూ. రేఖాచిత్రం, పుట: 101)

'ఆర్థ్రోపోడ' అంటే 'కీళ్లతో ఏర్పడిన ఉపాంగాలు' అని అర్థం. నేల, నీరు, గాలి వంటి వివిధ ఆవాసాలలో నివసించటానికి ఆర్థ్రోపోడ జంతువులు అలవాటు పడ్డాయి. అవి అన్నింటి కంటే అద్భుతమైన అనుకూల వికేంద్రీకరణాన్ని ప్రదర్శిస్తాయి. వీటిలో సాలీడ్లు, తేళ్లు, పీతలు, రొయ్యలు, గాజుపురుగులు, జెర్రులు, కీటకాలుగా ఉన్నాయి.

కీటకాలు మానవాళికి ఉపయోగపడే విధానాన్ని బట్టి వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

1. ఉత్పాదక కీటకాలు (productive insects) : పట్టుపురుగు, తేనెటీగ, లక్క కీటకం
2. హానికర కీటకాలు (harmful insects) : ఈగ, దోమ, నల్లి, పేను

ఈ విధమైన విభాగాలను ప్రస్తుత అధ్యయనం కోసం చూడడంలేదు.

కీటకాలను కూడా ఎగరటం, ఎగరక పోవటం అనే లక్షణాలను బట్టి వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

i) ఎగిరేవి (Aviates),

ii) ఎగరనివి (Non-Aviates).

i) ఎగిరేవి (Aviates) : ఈ విభాగంలో ఎగిరే కీటకాలను చూపడం జరిగింది.

ఉదా. : తేనెటీగ, ఈగ, దోమ

ii) ఎగరనివి (Non-Aviates) : ఎగరని కీటకాలను ఈ విభాగంలో చూపడమైనది.

ఉదా. : పట్టుపురుగు, నల్లి, పేను

Insects + Micro-organisms – Telugu – (chart-7-T)

I) లింగ నిర్ధారణ (Gender) :

కీటకాలలో కూడా లింగ నిర్ధారణ చేయడం కష్టం. వీటికి లింగ నిర్ధారణ చూపించే ప్రత్యేక పదజాలం (వాచకాలు) తెలుగులో లేవు. తెలుగులో ఏ క్రిమికీటకాలకైనా లింగ నిర్ధారణ చేయడం కోసం ఆడ, మగ అనే విశేషణాలు ఉపయోగించి చూపడం జరుగుతుంది.

ఉదా. ఈగ - మగఈగ - ఆడ ఈగ

దోమ - మగదోమ - ఆడ దోమ

కాని ఇంగ్లీషులాంటి కొన్ని భాషలలో చాలా వరకు కీటకాలకు కూడా ఆడ, మగ నిర్ధారణ చేసే ప్రత్యేక పదజాలం ఉంది.

II) దశలు (Stages) :

క్రిమి కీటకాలలో ఈ దశను చూడడం కష్టం.

3.1.1.1.1.2.4. సూక్ష్మ క్రిములు (Micro organisms)

ఇవి కంటికి కనపడనంత చిన్నవిగా ఉంటాయి. వీటిని కేవలం సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) సహాయంతో మాత్రమే చూడగలం. ఇవి శీతల రక్త జీవులు (cold blood). ఇవి నేల, నీరు, గాలి వంటి వివిధ ఆవాసాలలో నివసిస్తూంటాయి. ఇవి ఉపయోగకారిగాను, హానికారిగాను ఉంటాయి. (చూ. రేఖాచిత్రం, పుట: 101)

ఉదా. : బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్, ప్రోటోజోవా

3.1.1.1.2. స్థావర వాచకాలు (Inanimate)

స్థావరం అనగా చలనం లేక స్థిరంగా ఉండేవని అర్థం. స్థావరాలను తెలియజేసే వాచకాలు స్థావరవాచకాలు. జీవం ఉన్నప్పటికినీ చలనం లేని వృక్షజాతులను, జంతువుల దేహభాగాలు, జంతువుల దేహంలో ఉంటూ జీవం కలిగిన ద్రవ్యాలు ఈ విభాగంలో చెప్పడమైనది. అవి

1) వృక్షజాలం (Flora)

2) దేహ భాగాలు (Anatomical parts)

3) జీవపదార్థాలు (Anatomical objects)

3.1.1.1.2.1. వృక్షజాలం (Flora)

వీటికి జీవం ఉంటుంది. కాని స్థానచలనం (locomotion) ఉండదు. ఇవి స్థిరత్వం కలిగి ఉంటాయి. వీటికి అటూఇటూ ఊగడం లాంటి కదలిక ఉంటుంది. జంతుజాలానికి వలే వీటి దేహ నిర్మాణం ఒక నిర్దిష్టంగా క్రమబద్ధీకరణమై కాక, యధేచ్ఛగా ఉంటుంది. జంతువులు ఏదేని కారణం వల్ల అవయవాలు కోల్పోతే, ఆ స్థానంలో కొత్త అవయవాలు మళ్లీ పెరగటం జరగదు, ఏవో బల్లిలాంటి కొన్ని జంతువుల్లో తప్ప. కాని వృక్షాల్లో మాత్రం కొమ్మలు నరికినా మళ్లీ కొమ్మలు వస్తాయి. అలాగే ఆకులు, పూలు, కాయలు రాలినా, మళ్లీ వాటి స్థానంలో కొత్తవి వస్తాయి. వృక్ష జాతులలో చాలా వరకు ఆకులు, కొమ్మలు లాంటి భాగాలు కూడా ప్రత్యుత్పత్తికి దోహదం చేస్తాయి.

వృక్ష జాతిలో పుష్పించుటం, ఫలించటం అనే వివిధ లక్షణాలను బట్టి వీటిని వేరు విధంగా గుర్తించటం జరుగుతుంది. అలాగే అవి ఎదిగే క్రమం (ఏపు/ గుబురు/ అల్లుకొనేవి (తీగలు)/ సమాంతరం), వాటి ఆకారం, స్వరూపం, స్వభావం, ఉపయోగాలు, అవి ఉండే ప్రాంతాలను బట్టి వీటిని వేరువేరు జాతులుగా గుర్తించాలి. ఈ దృష్టితో చూసినప్పుడు వృక్షజాతిని అనేక విధాలుగా చూడవలసి ఉంటుంది. (తెలుగులో వృక్షం అనే దానికి సమానార్థకంగా ఇంగ్లీషులో Plant అని వ్యవహరించబడింది.) (చూ. రేఖాచిత్రం, పుట: 103)

వృక్ష జాతులు ఉండే/ పెరిగే ప్రాంతాలను బట్టి వీటిని మూడు విధాలుగా వర్గీకరించవచ్చు. అవి

1. భూ రుహాలు (భూ సంబంధ వృక్షాలు) (Terrestrial Plants),
2. జల రుహాలు (జల సంబంధ వృక్షాలు) (Aquatica Plants),
3. ఉభయ రుహాలు (భూ-జల సంబంధ వృక్షాలు) (Amphibian Plants).

3.1.1.1.2.1.1. భూ రుహాలు (భూ సంబంధ వృక్షాలు) (Terrestrial Plants)

ఈ వృక్షాలు భూమి మీద పెరిగేవి. వృక్ష జాతిలో పుష్పించుటం, ఫలించటం అనే వివిధ లక్షణాలను బట్టి వీటిని వేరు విధంగా గుర్తించటం జరుగుతుంది. అలాగే అవి ఎదిగే క్రమం (ఏపు/ గుబురు/ అల్లుకొనేవి (తీగలు)/ సమాంతరం), వాటి ఆకారం, స్వరూపం, స్వభావం, ఉపయోగాలను బట్టి వీటిని వేరువేరు జాతులుగా గుర్తించి విభజించడమైంది. అవి

1) తృణ (గడ్డి) జాతులు (Grass),
2) గుల్మాలు (Herbs),
3) పొదలు (Shrubs),
4) తీగలు/లతలు (పాకేవి) (Climbers)
5) మొక్కలు (Plants),
6) చెట్లు/వృక్షాలు (Trees).

Flora/ Plants – Telugu – (chart-8)

1) తృణ (గడ్డి) జాతులు (Grass) :

ఇవి గడ్డిజాతి మొక్కలు. దళసరియైన కాండాన్ని కలిగి, కలపను ఇవ్వని (nonwoody) పచ్చని మొక్కలు, ఎక్కువగా తృణ (గడ్డి) జాతి కుటుంబానికి సంబంధించినవి. ఎక్కువగా గడ్డి మొక్కలు రెండు క(గ)ణుపుల మధ్య బోళగా ఉన్న గుండ్రని కాండాన్ని కలిగి, మొనదేలిన ఆకులతో గుబురైన వేళ్లను కలిగి ఉంటాయి.

గడ్డి మొక్కలలో పుష్పించే మొక్కల కుటుంబాల జాతికి చెందినవి ఎన్నో ఉన్నాయి. కాని ఇంచుమించుగా 8,000ల నుండి 10,000ల రకాలు నిజమైన గడ్డి మొక్కలు Cyperalas జాతికి సంబంధించినవి. ఇవి పుష్పించే/పుష్పజాతి మొక్కలన్నింటిలో ఆర్థికంగా చాలా ముఖ్యమైనవి. ఇవి పోషక విలువలు కలిగి భూమిని సారవంతం చేస్తాయి.

గడ్డిజాతి మొక్కలు మిడతల్లాంటి జీవులకు, క్రూరమృగాలకు నివాసయోగ్యాలుగానూ, జంతువులకు, మానవులకు ఆహారంగానూ, ఇంకా గృహ నిర్మాణాలకు, గృహోపకరణాలకు, గృహాలంకారణ సామగ్రిగానూ ఉపయోగపడతాయి.

కొన్ని రకాల జాతులు ఉద్యానవనాలకు సొగసును కలిగించే ఆభరణాలుగా పెరుగుతాయి. ఇంకా వీటిని పచ్చికబయళ్లకు, ఉల్లాసపరిచే ప్రాంతాలకు మరియు నీరు ఇంకకుండా కప్పి ఉంచడంకోసం సాగుచేస్తారు.

ఈ వృక్షజాతులు అనేక రకాలుగా ఉపయోగపడుతున్నప్పటికీ, కేవలం మానవ ఆహారయోగ్య మైనవి, కానివి అనే దృక్పథంతోనే ప్రస్తుత అధ్యయనం కోసం చూడడం జరిగింది. కాబట్టి మానవ ఆహారయోగ్యతను బట్టి చూడడం ద్వారా వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

i) ఆహారయోగ్య మైనవి (Edibles),

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles).

i) ఆహారయోగ్య మైనవి (Edibles): కొన్ని వృక్షజాతులు వాటి ఉత్పత్తుల ద్వారా ఆహారయోగ్యమవుతుంటే మరికొన్ని అవే స్వయంగా ఆహారయోగ్యాలవుతున్నాయి. ఈ దృష్టితో చూసినప్పుడు మరలా వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (స్వయం ఆహారయోగ్యాలు) (self),

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products).

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (self) : తృణజాతులైన ఇవి వాటికి అవే స్వయంగా ఆహార యోగ్యాలవుతున్నాయి.

ఉదా. చెరకు, తోటకూర, గోంగూర

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products) : తృణ జాతులైన ఇవి అనేక రకాల ధాన్యాలను ఇవ్వడం ద్వారా ఆహారానికి ఉపయోగపడుతున్నాయి. ఇవి ఆహారధాన్యాలు, పప్పుధాన్యాలను ఉత్పత్తిచేస్తాయి.

ఉదా. ఆహారధాన్యాలను ఇచ్చేవి : వరి, గోధుమ, మొక్కజొన్న

పప్పుధాన్యాలను ఇచ్చేవి : మినుము, పెసర

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles):

మరికొన్ని తృణజాతులు మానవులకు ఆహారంగా కాక, ఇతరత్రా ఉపయోగపడుతున్నాయి. వాటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు.

పుష్పజాతి మొక్కలు, సుగంధాలనిచ్చేవి (సౌగంధిక జాతులు), ఔషధాలనిచ్చేవి (ఔషధ జాతులు), మత్తుపదార్థాలనిచ్చేవి (మాదక జాతులు), విషపదార్థాలనిచ్చేవి (విష జాతులు). ఈ విధంగానే కాక ఇంకా అనేక విధాలుగా ఉపయోగపడుతున్నాయి. సాధారణంగా ఉండే తృణ జాతులు కూడా ఉన్నాయి.

(ఈ విభాగాలలో ఉదాహరణలు తెలియని వాటిని వదిలేయడం జరిగింది. ఈ విధంగా పరిశీలించవచ్చు అనే ఉద్దేశ్యంతో విభాగాలు చేయబడ్డాయి. వృక్ష జాతులలో అన్ని రకాలు దొరకడం లేదు.)

1) పుష్పజాతికి చెందినవి (Flower) : ఇవి పుష్పాలనిచ్చేవి.

ఉదా. గడ్డిచేమంతి, నాచుపూలు, గడ్డిపూలు

2) సుగంధాలనిచ్చేవి (Aromatics) : ఇవి సుగంధాలగాను, వాటి తయారీలోను ఉపయోగపడతాయి.

ఉదా. మరువం

3) ఔషధాలునిచ్చేవి (Medicine/herbals) : ఇవి ఔషధాలనిచ్చే మొక్కలు.

ఉదా. తులసీ

4) మత్తుపదార్థాలనిచ్చేవి (Narcotics) : వీటి ఉత్పత్తులు మత్తు పదార్థాలుగాను, అవి తయారుచేయడానికి ఉపయోగపడుతున్నాయి.

ఉదా. పొగాకు, గంజాయి

5) విష పదార్థాలనిచ్చేవి (Posionous) : ఇవి విష పదార్థాలగానూ, వాటి తయారీలోను ఉపయోగపడుతున్నాయి.

6) సాధారణ ఉపయోగాలు (General) : ఇవి ఆహారంగాకాక, మానవ అవసరాలకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంటాయి.

ఉదా. వెదురు.

2) గుల్మాలు (Herbs) :

చిన్నచిన్న వృక్షజాతి గుబురులను గుల్మాలు అనవచ్చు. లేతగా (persistent tissue) ఉండి, సాధారణంగా ప్రతి పెరిగే కాలం (ఋతువు) అయ్యేసరికి చనిపోయే లక్షణం కలిగిన కలపను ఉత్పత్తి చేయలేని (not produce woody) దళసరి కాండం కలిగిన మొక్కలు గుల్మాలు. ఇవి ఒక విభిన్న మైన గుబురులు. వీటిలో ఎక్కువగా ఔషధ విలువలు ఉంటాయి. వీటిని సుగంధద్రవ్యాలోను, ఔషధాల (మందుల) గానూ, ఆహారంలో సువాసనల కోసం ఉపయోగిస్తారు.

కాబట్టి మానవ ఆహారయోగ్యతను బట్టి చూడడం ద్వారా వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

i) ఆహారయోగ్య మైనవి (Edibles),

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles).

i) ఆహారయోగ్య మైనవి (Edibles): కొన్ని వాటి ఉత్పత్తుల ద్వారా ఆహారయోగ్యమవుతుంటే మరికొన్ని అవే ఆహారయోగ్యాలవుతున్నాయి. ఈ దృష్టితో చూసినప్పుడు మరలా వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (self) : ఇవి వాటికి అవే స్వయంగా ఆహార యోగ్యాలవుతున్నాయి. ఉదా. అల్లం, పసుపు, ఉల్లిపాయ

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products)

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles) :

మరికొన్ని గుల్మాలు మానవులకు ఆహారంగా కాక, ఇతరత్రా ఉపయోగపడుతున్నాయి. వీటిని సుగంధ ద్రవ్యాలోను, ఔషధాల (మందుల) గానూ, ఆహారంలో సువాసనల కోసం ఉపయోగిస్తారు.

1) పుష్పజాతికి చెందినవి (Flower) : ఇవి పుష్పాలనిచ్చేవి.

2) సుగంధాలనిచ్చేవి (Aromatics) : ఇవి సుగంధాలగాను, వాటి తయారీలోను ఉపయోగపడతాయి.

3) ఔషధాలునిచ్చేవి (Medicine/herbals) : ఇవి ఔషధాలనిచ్చే మొక్కలు.
ఉదా. తులసీ

4) మత్తుపదార్థాలనిచ్చేవి (Narcotics) : వీటి ఉత్పత్తులు మత్తు పదార్థాలుగాను, అవి తయారుచేయడానికి ఉపయోగపడుతున్నాయి.
ఉదా. పొగాకు, గంజాయి

5) విష పదార్థాలనిచ్చేవి (Posionous) : ఇవి విష పదార్థాలగానూ, వాటి తయారీలోను ఉపయోగపడుతున్నాయి.

6) సాధారణ ఉపయోగాలు (General) : ఇవి ఆహారంగాకాక, మానవ అవసరాలకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంటాయి.
ఉదా. ఉత్తరేణి

3) పొదలు (Shrubs) :

దట్టమైన ఎక్కువ కొమ్మలు కలిగి వుండి, సుమారుగా 3 మీటర్ల (10 అడుగుల) కన్నా తక్కువ పొడవు ఉన్న వృక్ష జాతి గుబురులను పొదలు (shrubs) అంటారు.
ఉదా. గులాబీ, మల్లె.

మానవ ఆహారయోగ్యతను బట్టి చూడడం ద్వారా వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు.

అవి i) ఆహారయోగ్యమైనవి (Edibles),

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles).

i) ఆహారయోగ్యమైనవి (Edibles): కొన్ని వాటి ఉత్పత్తుల ద్వారా ఆహారయోగ్యమవుతుంటే మరికొన్ని అవే ఆహారయోగ్యాలవుతున్నాయి. ఈ దృష్టితో చూసినప్పుడు మరలా వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (స్వయం ఆహారయోగ్యమయ్యేవి) (self),

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products).

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles) : మరికొన్ని పొదలు మానవులకు ఆహారంగా కాక, ఇతరత్రా ఉపయోగపడుతున్నాయి. వీటిని సుగంధద్రవ్యాలోను, ఔషధాల (మందుల) గానూ, ఆహారంలో సువాసనల కోసం ఉపయోగిస్తారు.

1) పుష్పజాతికి చెందినవి (Flower) : ఇవి పుష్పాలనిచ్చేవి.
ఉదా. మల్లె, మొగలి

2) సుగంధాలనిచ్చేవి (Aromatics) : ఇవి సుగంధాలగాను, వాటి తయారీలోను ఉపయోగపడతాయి. ఉదా. గులాబి

3) ఔషధాలునిచ్చేవి (Medicine/herbals) : ఇవి ఔషధాలనిచ్చేవి.
ఉదా. తులసీ

4) మత్తుపదార్థాలనిచ్చేవి (Narcotics) : వీటి ఉత్పత్తులు మత్తు పదార్థాలుగాను, అవి తయారుచేయడానికి ఉపయోగపడుతున్నాయి.
ఉదా. గంజాయి

5) విష పదార్థాలనిచ్చేవి (Posionous) : ఇవి విష పదార్ధాలగానూ, వాటి తయారీలోను ఉపయోగపడుతున్నాయి.
ఉదా. వసనాభి

6) సాధారణ ఉపయోగాలు (General) : ఇవి ఆహారంగాకాక, మానవ అవసరాలకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంటాయి.

4) తీగలు/లతలు (పాకేవి) (Climbers) :

ప్రాకే మొక్కలను తీగలు, లతలు (Climbers) అంటారు. ఇవి భూమికి సమాంతరంగానూ, ఏదైనా ఆధారంతో పైకి ఎగబ్రాకేవి.

ఉదా. : ద్రాక్ష, చిక్కుడు, దొండ

మానవ ఆహారయోగ్యతను బట్టి చూడడం ద్వారా వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు.

అవి i) ఆహారయోగ్యమైనవి (Edibles),

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles).

i) ఆహారయోగ్యమైనవి (Edibles) : కొన్ని వాటి ఉత్పత్తుల ద్వారా ఆహారయోగ్యమవుతుంటే మరికొన్ని అవే ఆహారయోగ్యాలవుతున్నాయి. ఈ దృష్టితో చూసినప్పుడు మరలా వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (స్వయం ఆహారమయ్యేవి) (self) ,

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products).

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (self) : ఇవి వాటికి అవే స్వయంగా ఆహార యోగ్యాలవుతున్నాయి. ఉదా. తీగ బచ్చలి

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products) : ఇవి అనేక రకాలుగా ఆహారయోగ్యంగా ఉపయోగపడే ఉత్పత్తులనిస్తున్నాయి. వీటిలో కూరగాయలనిచ్చేవి ఒక రకం, కాయలు, పండ్లనిచ్చేవి మరొక రకం.

ఉదా. కూరగాయలు (vegetables): బీర, పొట్ల, చిక్కుడు, దొండ

పండ్లు (fruits) : ద్రాక్ష, గుమ్మడి

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles) :

మరికొన్ని తీగలు మానవులకు ఆహారంగా కాక, ఇతరత్రా ఉపయోగపడుతున్నాయి. వీటిని సుగంధద్రవ్యాలనిచ్చేవిగాను, ఔషధాల (మందుల)నిచ్చేవిగాను, పుష్పాలనిచ్చేవి గాను ఇంకా అనేక రకాల ఉత్పత్తులనిచ్చేవిగా వీటిని చూడవచ్చు.

1) పుష్పజాతికి చెందినవి (Flower) : ఇవి పుష్పాలనిచ్చే తీగలు.

ఉదా. జాజి, సంపెంగ, సన్నజాజి

2) సుగంధాలనిచ్చేవి (Aromatics) : ఇవి సుగంధాలగాను, వాటి తయారీలోను ఉపయోగపడతాయి.

3) ఔషధాలునిచ్చేవి (Medicine/herbals) : ఇవి ఔషధాలనిచ్చే మొక్కలు.

4) మత్తుపదార్థాలనిచ్చేవి (Narcotics) : వీటి ఉత్పత్తులు మత్తు పదార్థాలుగాను, అవి తయారుచేయడానికి ఉపయోగపడుతున్నాయి.

ఉదా. పొగాకు, గంజాయి

5) విష పదార్థాలనిచ్చేవి (Posionous) : ఇవి విష పదార్థాలగానూ, వాటి తయారీలోను ఉపయోగపడుతున్నాయి.

6) సాధారణ ఉపయోగాలు (General) : ఇవి ఆహారంగాకాక, మానవ అవసరాలకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంటాయి.

5) మొక్కలు (Plants) :

కలపనివ్వని కాండాన్ని కలిగిన వాటిని మొక్కలు (Plants) అనవచ్చు. కాని చెట్లను ఎదిగేక్రమంలో వాటిని కూడా మొక్కలు అనే అంటారు. అప్పుడు వీటి కాండం కూడా దళసరిగానే ఉంటుంది. ఏ వృక్షజాతినైనా మొక్క అనడం పరిపాటి.

కలపను ఇవ్వలేని అరటి, జామ లాంటి వాటిని కూడా మొక్కలు అనవచ్చు. కాని వీటిన అరటిచెట్లుగా వ్యవహరిస్తున్నారు.

మానవ ఆహారయోగ్యతను బట్టి చూడడం ద్వారా వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి:

i) ఆహారయోగ్యమైనవి (Edibles),

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles).

i) ఆహారయోగ్యమైనవి (Edibles): కొన్ని వాటి ఉత్పత్తుల ద్వారా ఆహారయోగ్యమవుతుంటే మరికొన్ని అవే ఆహారయోగ్యాలవుతున్నాయి. ఈ దృష్టితో చూసినప్పుడు మరలా వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (స్వయం ఆహారయోగ్యమయ్యేవి) (self) ,

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products).

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (self) : ఇవి వాటికి అవే స్వయంగా ఆహార యోగ్యాలవుతున్నాయి. ఆకుకూరలను (leavy vegetables) అన్నింటిని ఈ విభాగంలో ఉంచడమైంది.

ఉదా. తోటకూర, గోంగూర

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products) : ఇవి అనేక రకాలుగా ఆహారయోగ్యంగా ఉపయోగపడే ఉత్పత్తులనిస్తున్నాయి. వీటిలో కూరగాయలనిచ్చేవి (vegetables) ఒక రకం, కాయలు, పండ్లనిచ్చేవి మరొక రకం. కూరగాయలనిచ్చే మొక్కలనన్నింటిని ఈ విభాగంలో ఉంచడమైంది.

ఉదా. కూరగాయలు (vegetables) : వంగ, మిరప

పండ్లు (fruits) : రేగు

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles) :

మరికొన్ని తీగలు మానవులకు ఆహారంగా కాక, ఇతరత్రా ఉపయోగపడుతున్నాయి. వీటిని సుగంధద్రవ్యాలనిచ్చేవిగాను, ఔషధాల (మందుల)నిచ్చేవిగాను, పుష్పాలనిచ్చేవి గాను ఇంకా అనేక రకాల ఉత్పత్తులనిచ్చేవిగా వీటిని చూడవచ్చు.

1) పుష్పజాతికి చెందినవి (Flower) : ఇవి పుష్పాలనిచ్చే మొక్కలు.

ఉదా. బంతి, చామంతి

2) సుగంధాలనిచ్చేవి (Aromatics) : ఇవి సుగంధాలగాను, వాటి తయారీలోను ఉపయోగపడతాయి.

ఉదా. మరువం.

3) ఔషధాలునిచ్చేవి (Medicine/herbals) : ఇవి ఔషధాలనిచ్చే మొక్కలు.
ఉదా. కలబంద

4) మత్తుపదార్థాలనిచ్చేవి (Narcotics) : వీటి ఉత్పత్తులు మత్తు పదార్థాలుగాను, అవి తయారుచేయడానికి ఉపయోగపడుతున్నాయి.
ఉదా. గంజాయి

5) విష పదార్థాలనిచ్చేవి (Posionous) : ఇవి విష పదార్థాలగానూ, వాటి తయారీలోను ఉపయోగపడుతున్నాయి.

6) సాధారణ ఉపయోగాలు (General) : ఇవి ఆహారంగాకాక, మానవ అవసరాలకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంటాయి.
ఉదా. జిల్లేడు, ప్రత్తి

6) చెట్లు/వృక్షాలు (Trees) :

సాధారణంగా కలపను ఇవ్వగలిగే బలమైన కాండం(బోదె) కలిగి, 6 మీటర్ల కంటే ఎక్కువ పొడవుతో గుబురు ఆకారం (crown shape)లో వృక్షజాతిని చెట్లు/వృక్షాలు (Trees) అంటారు. అరటి లాంటి వాటిని కూడా చెట్లు అనే వ్యవహరిస్తున్నారు. కాని దీని కాండం కలపనిచ్చేదికాదు. ఉదా. : మామిడి, వేప

మానవ ఆహారయోగ్యతను బట్టి చూడడం ద్వారా వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు.
అవి i) ఆహారయోగ్యమైనవి (Edibles),
ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles).

i) ఆహారయోగ్యమైనవి (Edibles) : కొన్ని వాటి ఉత్పత్తుల ద్వారా ఆహారయోగ్యమవుతుంటే మరికొన్ని అవే ఆహారయోగ్యాలవుతున్నాయి. ఈ దృష్టితో చూసినప్పుడు మరలా వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (స్వయం ఆహారయోగ్యమయ్యేవి) (self) ,

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products).

a) ఆహారంగా ఉపయోగమయ్యేవి (self) : ఇవి వాటికి అవే స్వయంగా ఆహారయోగ్యాలవుతున్నాయి. పూర్తిగా తినగలిగే చెట్లు దాదాపుగా ఉండవు. ఒకవేళ ఉన్నట్లైతే వాటిని ఈ విభాగంలో చేర్చవచ్చును. (ప్రస్తుతం నేను అధ్యయనం చేస్తున్న

వాచకాలలో వీటికి సంబంధించిన పదాలు లేవు.)

b) ఆహార ఉత్పత్తులనిచ్చేవి (products) : ఇవి అనేక రకాలుగా ఆహారయోగ్యంగా ఉపయోగపడే ఉత్పత్తులనిస్తున్నాయి. వీటిలో కూరగాయలనిచ్చేవి (vegetables) ఒక రకం, కాయలు, పండ్లనిచ్చేవి మరొక రకం.
ఉదా. మామిడి, తాటిచెట్టు, కొబ్బరిచెట్టు

ii) ఆహారయోగ్యం కానివి (Non-Edibles) :

మరికొన్ని తీగలు మానవులకు ఆహారంగా కాక, ఇతరత్రా ఉపయోగపడుతున్నాయి. వీటిని సుగంధద్రవ్యాలనిచ్చేవిగాను, ఔషధాల (మందుల)నిచ్చేవిగాను, పుష్పాలనిచ్చేవి గాను ఇంకా అనేక రకాల ఉత్పత్తులనిచ్చేవిగా వీటిని చూడవచ్చు.

1) పుష్పజాతికి చెందినవి (Flower) : ఇవి పుష్పాలనిచ్చే చెట్లు.

2) సుగంధాలనిచ్చేవి (Aromatics) : ఇవి సుగంధాలగాను, వాటి తయారీలోను ఉపయోగపడతాయి.
ఉదా. గంధం

3) ఔషధాలునిచ్చేవి (Medicine/herbals) : ఇవి ఔషధాలనిచ్చేవి
ఉదా. వేపచెట్టు, గంటుబారంగి

4) మత్తుపదార్థాలనిచ్చేవి (Narcotics) : వీటి ఉత్పత్తులు మత్తు పదార్థాలుగాను, అవి తయారుచేయడానికి ఉపయోగపడుతున్నాయి.
ఉదా. ఈతచెట్టు (ఈతకల్లు తీస్తారు. ఇది ఒక మత్తు పానీయం)

5) విష పదార్థాలనిచ్చేవి (Posionous) : ఇవి విష పదార్ధాలగానూ, వాటి తయారీలోను ఉపయోగపడుతున్నాయి.

6) సాధారణ ఉపయోగాలు (General) : ఇవి ఆహారంగాకాక, మానవ అవసరాలకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంటాయి.
ఉదా. కలప, దేవదారు

మానవుల ఆహారం కొరకు, ఇంకా ఇతర అవసరాల కొరకు ఈ వృక్షజాతులను ప్రత్యేకమైన భూభాగాలలో ఎక్కువ ఉత్పత్తులను సాధించడానికి పైరులుగా వేసి వ్యవసాయం చేస్తారు. ఇవి కేవలం ఆహారం కోసమే కాక, కలప కోసం ఇంకా ఇతర అవసరాల కోసం సాగుచేస్తారు. ఉదాహరణకు టేకు లాంటివి కలప కోసం, రబ్బరు చెట్లు పేపరు కోసం ఇలా వేర్వేరు ప్రయోజనాల కోసం పంటలుగా వేస్తారు. వీటన్నింటిని ఒకసారిగా ఎక్కువ రాబడి ఆశించి వేస్తే అవి పంటలు.

పైరులు/పంటలు (Crops) :

ఒక ప్రత్యేకమైన ఋతువులోను, ప్రాంతం (స్థలం) లోను ఇవి ఒకేసారి ఎక్కువ మొత్తాన్ని ఉత్పత్తి చేస్తాయి. అనగా పొలాలలో వ్యవసాయ యోగ్యంగా చల్లే (పోసే) విత్తనాలు (ఇత్తులు) నారుగా (సన్నని మొక్కలుగా) పెరుగుతాయి. వీటిని పైరులు అనవచ్చు.

ధాన్యం, కూరగాయలు, పండ్లు మొదలైన వాటిని సాగుచేసే మొక్కలు లేక వ్యవసాయయోత్పత్తులను ఇచ్చేవే పంటలు. ధాన్యం, కూరగాయలు, పండ్లు మొదలైన వాటినే కాక పత్తి, పొగాకు వంటి వాటిని కూడా పంటల రూపంలో సాగుచేస్తారు.

వీటిలో కొన్ని పూర్తిగా నీటి మీద ఆధారపడినవి. వీటిని మాగాణి పంటలు అంటారు. మరికొన్ని నీటి అవసరం ఎక్కువగా లేకుండా ఉన్న పంటలు. వీటిని మెట్టపంటలు అంటారు.

ఉదా. : వరిపైరు, జొన్న పైరు, కందిపైరు, మిరపపైరు మొ.

3.1.1.1.2.1.2. జలరుహాలు (జల సంబంధ వృక్షాలు) (Aquatic Plants)

ఈ వృక్షా లు నీటిలో పుట్టి పెరిగేవి. దాదాపుగా ఇవి ప్రవహించే నీటిలో కాక మడుగులు, సరస్సులు, చెరువులు లాంటి జలాశయాలలో పెరుగుతూ ఉంటాయి. కొన్ని పూరిగా నీటిలో పెరిగితే, మరికొన్ని నీటి ఆధారంగా పెరుగుతాయి.

ఇవి పెరిగే క్రమాన్ని బట్టి మరలా వీటిని కూడా వేరువేరుగా విభజించవచ్చు. అవి

i) ఏపుగా పెరిగేవి (Non-Climbers)

ii) లతలు/తీగలు/పాకేవి (Climbers)

iii) నాచు జాతి

i) ఏపుగా పెరిగేవి (Non-Climbers): ఇవి నీటిలో ఏపుగా పెరుగుతాయి. ఉదా.: రెల్లు

ii) తీగలు/లతలు/పాకేవి (Climbers) : ప్రాకే మొక్కలు. నీటిలో నిటారుగా కాక, నీటిపైన సమాంతరంగా పెరుగుతుంటాయి. వీటిని తీగలు, లతలు అని అంటారు.

ఉదా. : తామర (lotus), కలువ (ఇవి పూలనిచ్చేవి)

iii) నాచు జాతి : ఇవి నీటిలో లేదా నీటి తేమని ఆధారంగా చేసుకొని పెరిగే ఒక రకమైన వృక్షజాతి. ఉదా. : నాచు, పాచి

(కేవలంపై విధంగానే కాక, వీటిలో ఉన్న లక్షణాలను బట్టి ఇంకా అనేక రకాలుగా పరిశీలించవలసి ఉంటుంది.)

3.1.1.1.2.1.3. ఉభయరుహాలు (భూ-జల సంబంధ వృక్షాలు) (Amphibian Plants)

భూమిపైన, నీటిలోనూ రెండింటిలోనూ నివసించే మొక్కలను ఉభయరుహాలు (Amphibian plants) అంటారు. వీటిలో కొన్ని నీరు ఉన్నప్పుడు పెరిగి నీరు ఎండిపోయిన బ్రతికే ఉంటాయి. అలాగే మరికొన్ని భూమిమీద పుట్టి నీరు ప్రవహిస్తున్నప్పటికీ బ్రతికే ఉంటాయి. సహజంగా మొక్కలు నీటి ఆధారంతో పెరుగుతాయి.

భూమి మీద పెరిగే మొక్కలు నీటి ఆధారంగా బ్రతుకుతున్నప్పటికీ నీరు లేకపోవడం వలన చచ్చిపోతాయి. అలాగే పూర్తిగా నీటిలో పెరిగే మొక్కలు నీరు ఎండిపోతే ఆ మొక్కలు కూడా చచ్చిపోతాయి. కాని ఇవి మాత్రం రెండింటిలోనూ జీవిస్తాయి.

ఉదా. జమ్ము, గుర్రపుడెక్క, రెల్లు

I) లింగ నిర్ధారణ (Gender) :

ఇక వృక్షజాతులలో లింగ నిర్ధారణ గమనించినట్లైతే, మనుష్య, జంతువులలో చూసినట్లుగా వీటిలో లింగ భేదం (ఆడ, మగ అనే భేదం) గుర్తించటం కష్టం.

వృక్ష జాతిలో పుష్పించుటం, ఫలించుటం అనే వాటిని బట్టి వీటిని ఆడ, మగ భేదాలుగా కొన్ని ప్రత్యేక జాతుల్లో మాత్రమే చూస్తున్నారు. కాని సహజంగా పుష్పించి, ఫలించేవాటిని ఆడవాటిగాను, పుష్పించని ఫలించని వాటిని మగవానిగానూ వ్యవహరిస్తారు. ఒకే జాతి వృక్షాల్లో ఇలా పుష్పించేవి, పుష్పించనివి ఉంటే వాటిని ఈ విధంగా పేర్కొనవచ్చు. కాని వృక్షజాతిలో చాలా వరకు పుష్పించనివి, ఫలించనివి ఉన్నాయి. అలాంటి వాటివన్నీ మగవి అని చెప్పడం కష్టం. కొన్ని సహజంగానే పుష్పించని, ఫలించని జాతులు ఉన్నాయి. వాటిని అలా చూడడమే తప్ప వీటిని ప్రత్యేకంగా మగ జాతిగా పరిగణించరు. అయితే అనంతమైన వృక్ష జాతిలో ఈ భేదం గుర్తించటం కూడా కష్టం.

కాని ఒకటి, రెండు రకాల జాతుల్లో ఈ ఆడ, మగ భేదంతో వ్యవహరిస్తున్నారు. అవి కొబ్బరిచెట్టు, తాటిచెట్టు లాంటివి. వీటి ఉత్పత్తులు మనుష్యులకు ఆహారయోగ్యాలు. కనుక ఇటువంటి వాటిని మాత్రమే ఇలా వ్యవహరించగలుగుతున్నారు.

ఉదా. 1. పోద్దాడు (మగ తాటిచెట్టు - ముంజలు రానిది)
పర్పుదాడు (ఆడ తాటిచెట్టు - ముంజలు వచ్చేది)

2. మగ కొబ్బరి చెట్లు - కాయలు కాయనివి
ఆడ కొబ్బరి చెట్లు - కాయలు కాసేవి

కొన్నింటిని ఈ విధంగా చూస్తున్నప్పటికీ, అలా చూస్తున్నవాటికి ఆడ, మగ అనే విశేషణాలను వృక్షజాతులకు చేర్చి వ్యవహరిస్తారు.

ఈ భేదం వలన భాషలో వచ్చిన ప్రత్యేక మార్పులేమీ లేవు. తెలుగుభాష మాత్రం వీటిని ఒకే విధంగా చూస్తుంది. అందుకే తెలుగులో ఆడ, మగ అనే భేదం లేకుండా ఈ రెండింటిని అమహద్వాచకాలుగా గుర్తించి, వాటికి ఒకే ప్రత్యయాన్ని ఉపయోగిస్తుంది.

ఉదా. పోద్దాడు కూలింది. - పర్పుదాడు కూలింది.

3.1.1.1.2.2. జైవికమైనవి/ జీవ పదార్థాలు (Anatomical Parts)

ఇవి జీవ పదార్థాలు. జీవులకు సంబంధించిన పదార్థాలు జైవికాలు (జీవసంబంధ పదార్థాలు). జీవుల దేహం, దేహ భాగాలు, దేహం నుండి వచ్చే పదార్థాలను జైవిక పదార్థాలు (Anatomical/Bilogical objects) అంటారు. అయితే జీవుల దేహంతో కలిసి విడదీయరాని/ లేని సంబంధం కలిగినవి కొన్ని, జీవుల దేహం నుండి లోపల లేక బయటకు స్రవించబడేవి మరికొన్ని. కాబట్టి ఈ విధమైన తేడాలను బట్టి ఈ జీవ పదార్థాలను రెండు రకాలుగా చెప్పవచ్చు. (చూ. రేఖాచిత్రం, పుట: 117) అవి

i) శరీరభాగాలు (body parts),

ii) శరీర ద్రవాలు/స్రవాలు (releases).

a) ఉపయోగకాలు / మైనవి (useful)

b) విసర్జనాలు (non-useful (excretions))

3.1.1.1.2.2.1. శరీర (దేహ)భాగాలు (Body parts)

ఇవి ప్రాణుల శరీరంలో భాగాలు. అనగా జీవించి వున్న ప్రాణుల శరీరం నుండి వేరు కానంతవరకు ఇవి జీవంతోనే ఉంటాయి. ప్రాణుల ప్రాణం కోల్పోయిన లేక ప్రాణుల శరీరంనుండి వేరయిన ఇవి జీవాన్ని కోల్పోయి నిర్జీవులవుతాయి. వీటిలో ఒక్కొక్క అవయవం ఒక్కొక్క పనిని నిర్వ ర్తిసూంటాయి.

అయితే ఈ భాగాలు రెండు రకాలుగా ఉన్నవని చెప్పవచ్చు. ఒక రకమైనవి, దేహం నుండి ఏదేని కారణంచేత విడివడినట్లైతే, వాటి స్థానంలో మరొకటి రావడం జరుగదు. ఉదాహరణకు శరీరం నుండి చేతులు వేరైనట్లైతే, మరలా ఆ స్థానంలో కొత్త చేతులు రావు, అంతేగాక వాటి స్థానంలో వేరేవి అమర్చడం కూడా జరగదు.

మరొక రకం భాగాలు శరీరం నుండి వేరుచేసిన అవి పెరుగుతూనే ఉంటాయి, లేదా మరలా వాటి స్థానంలో కొత్తవి రావటం కూడా జరుగుతుంది. ఉదాహరణకు వెంట్రుకలు, గోళ్లు శరీరం నుండి మనం తొలగించినప్పటికీ మరలా పెరుగుతూనే ఉంటాయి.

కాబట్టి ఇవి ప్రాణుల దేహంతో విడదీయరాని/లేని సంబంధాన్ని కలిగి ఉంటాయని చెప్పవచ్చు. ఈ అవయవాల సమాహారమే ప్రాణి. ఈ అవయవ నిర్మాణం అన్ని ప్రాణులకి ఒకే విధంగా ఉండక, ఒక్కొక్క ప్రాణికి ఒక్కొక్క రకంగా ఉంటుంది. దీని వలనే ప్రాణులు ఒకదానికొకటి భిన్నంగా ఉంటాయి.

మనుష్యులు కూడా ఒక రకమైన జంతువులే. దాదాపు మనుష్యుల మనుష్యేతరాలైన పశుపక్ష్యాదుల శరీర నిర్మాణంలో సారూప్యం ఉంటుంది. కనుక వీటి అవయవాలలో కూడా చాలా వరకు సారూప్యం కనిపిస్తుంది. అటువంటి దేహ భాగాలన్నింటిని మనుష్య, జంతు, పక్షులు అనే భేదం లేకుండా ఈ విభాగంలోనే చెప్పడం జరిగింది. ఇవి అన్ని జీవులలో ఉండే సాధారణమైన శరీరభాగాలు. ఉదా. కన్ను, కాళ్లు

జీవులలో సహజంగా ఉన్న భాగాలు కాక ప్రత్యేకంగా ఉన్నవాటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు. అవి

I) మనుష్య శరీరభాగాలు (Human body parts),

II) మనుష్యేతర శరీరభాగాలు (Non-Human body parts).

I) మనుష్య శరీరభాగాలు (Human body parts) :

మనుష్య శరీర నిర్మాణం మిగతా జీవులకంటే భిన్నంగా ఉంటుంది. అందువలన వీటి శరీర భాగాలు కూడా కొంత భిన్నంగా ఉంటాయి. కాబట్టి మనుష్యులలో లింగభేదం లేకుండా స్త్రీ పురుషులిరువురిలో సాధారణంగా ఉండే భాగాలన్నీ ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. చేతులు, వేళ్లు

మనుష్య శరీర నిర్మాణ క్రమంలో స్త్రీ, పురుషుల శరీర భాగాలలో వ్యత్యాసం ఉన్నందున వీటిని భిన్నంగా చెప్పవలసి ఉంటుంది. సాధారణంగా స్త్రీ, పురుషులు ఇద్దరిలోను కొన్ని అవయవాలు (జననాంగాలాంటివి) తప్ప మిగతావి అన్ని సమానంగానే ఉంటాయి. కాబట్టి వీటిని వేర్వేరుగానే చూడాలి. కనుక స్త్రీ, పురుషుల శరీర భాగాలను వేర్వేరుగా చూడడం జరిగింది. అవి

i) పురుషుల శరీరభాగాలు (male body parts),

ii) స్త్రీల శరీరభాగాలు (female body parts).

i) పురుషుల శరీరభాగాలు (male body parts) : పురుషులలో మాత్రమే ప్రత్యేకంగా ఉన్న అవయవాలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. గడ్డం, మీసాలు

ii) స్త్రీల శరీరభాగాలు (female body parts) : స్త్రీలలో మాత్రమే ప్రత్యేకంగా ఉన్న అవయవాలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. కుచము, బంధుర.

II) మనుష్యేతర శరీరభాగాలు (Body parts of Non-human).

సాధారణంగా మనుష్యులలోను, మనుష్యేతర జీవులైన పశుపక్ష్యాదులలో కొన్ని ప్రత్యేకమైన అవయవాలు తప్ప మిగతావన్నీ సమానంగానే ఉంటాయి. కాబట్టి వాటిని మాత్రం వేరుగా చూస్తే సరిపోతుంది.

ఈ విభాగంలో మనుష్యేతర జీవులైన పశుపక్ష్యాదులలో సాధారణంగా ఉన్న భాగాలు ఇక్కడ చెప్పడం జరిగింది. ఉదా. తోక

మనుష్యేతరాలైన జంతువులు, పక్షులలో కొన్ని భాగాలు సాధారణంగా ఉన్నా, వాటిలో కూడా కొన్ని ప్రత్యేకమైన భాగాలు ఉంటాయి. అవి

i) జంతువుల శరీరభాగాలు (Animal body parts)

ii) పక్షుల శరీరభాగాలు (Bird body parts)

i) జంతువుల శరీరభాగాలు (Animal body parts) :

సాధారణంగా మనుష్యులు, జంతువులలోను కొన్ని ప్రత్యేకమైన అవయవాలు (తోక, తొండం) తప్ప మిగతావి అన్ని సమానంగానే ఉంటాయి. కాబట్టి వాటిని మాత్రం వేరుగా చూస్తే సరిపోతుంది. జంతువుల్లో కూడా ఆడ, మగ జంతువులు ఉన్నందున రెండింటిలో సాధారణంగా వచ్చే శరీర భాగాలను మాత్రమే ఇక్కడ చెప్పడం జరిగింది.

ఉదా. తొండం, గిట్టలు

మానవుల శరీరనిర్మాణం వలెనే జంతువుల శరీర నిర్మాణంలో కూడా ఆడ, మగ శరీర భాగాలలో వ్యత్యాసం ఉన్నందున వీటిని కూడా భిన్నంగా చెప్పవలసి ఉంటుంది. అయితే ఈ భేదాలు మనం ఆవు, గేదె, ఎద్దు, దున్న లాంటి కొన్ని రకాల పెంపుడు జంతువుల్లో మాత్రమే గమనించగలుగుతున్నాం.

కనుక జంతువుల శరీర భాగాలను కూడా రెండు విభాగాలుగా చెప్పవచ్చు.

a) మగ జంతువుల శరీరభాగాలు (Body Parts of male animals),

b) ఆడ జంతువుల శరీరభాగాలు (Body Parts of female animals).

a) మగ జంతువుల శరీరభాగాలు (Body Parts of male animals) : జంతువులలో కేవలం మగవాటికి మాత్రమే ఉన్న ప్రత్యేకమైన శరీర భాగాలను ఇక్కడ చెప్పడం జరిగింది.

ఉదా. మూపురం, గంగడోలు

b) ఆడ జంతువుల శరీరభాగాలు (Body Parts of female animals): జంతువులలో కేవలం ఆడవాటికి మాత్రమే ఉన్న ప్రత్యేకమైన శరీర భాగాలను ఇక్కడ చెప్పడం జరిగింది.

ఉదా. పొదుగు

ii) పక్షుల శరీరభాగాలు (Body Parts of Birds) :

సాధారణంగా జంతువుల్లోను, పక్షుల్లోను కొన్ని ప్రత్యేకమైన భాగాలు (రెక్కలు, ఈకలు) తప్ప మిగతావి అన్ని సమానంగానే ఉంటాయి. కాబట్టి వాటిని మాత్రం వేరుగా చూస్తే సరిపోతుంది.

అలాగే మానవుల, జంతువుల శరీర భాగాల్లో వ్యత్యాసం ఉన్నట్లు పక్షుల శరీర భాగాల్లో ఆడ, మగ అనే వ్యత్యాసం లేనందున వీటిని భిన్నంగా చూడాల్సిన అవసరంలేదు. కనుక వీటి శరీర భాగాలను వేర్వేరు విభాగాలుగా చెప్పనవసరంలేదు. అయితే కొన్ని కోడిపెట్ట, కోడిపుంజు లాంటి కొన్ని పక్షుల్లో మాత్రమే ఆడ, మగ భేదాలు గుర్తిస్తున్నప్పటికీ, వాటి శరీర నిర్మాణంలోనూ, శరీర భాగాల్లోనూ గుర్తించదగిన ప్రత్యేకమైన మార్పులు ఉండనందున వాటిని ప్రత్యేకంగా చూడం. కనుక ఈ విభాగంలో కేవలం పక్షుల శరీర భాగాలను మాత్రమే చెప్పడం జరిగింది.

ఉదా. : రెక్కలు, ఈకలు

iii) వృక్ష భాగాలు (Parts of the Plants) :

వృక్షాలకు ఉండే భాగాలు కూడా జీవ సంబంధమైనవే. వీటికి కూడా జీవం ఉంటుంది. మానవుల, జంతువుల శరీరభాగాలకు, వృక్ష భాగాలకు కొంత తేడా ఉంది.

మనుష్య/మనుష్యేతర శరీర భాగాలు వాటి శరీరం నుండి వేరుపడిన తరువాత జీవాన్ని కోల్పోతాయి, మరియు ఆ స్థానంలో మళ్లీ కొత్త భాగాలు జనించవు. అంతేగాక వాటి స్థానంలో ఇతరుల భాగాలను కూడా అమర్చలేము. ఏవో మూత్రపిండం లాంటివి కొన్ని తప్ప, కాళ్లు చేతులు లాంటివి అమర్చడం కుదరదు. కాని వెంట్రుకలు లాంటివి మాత్రం మళ్లీమళ్లీ

పెరుగుతాయి.

కాని వృక్ష భాగాలైన కాండం, కొమ్మ, ఆకు లాంటివి వృక్షాల నుండి వేరుపడిన/వేరుచేసిన మరలా ఆ స్థానంలో కొత్తవి చిగురిస్తాయి. అలాగా వేరుపడిన భాగాలు కూడా వెంటనే జీవాన్ని కోల్పోక మరలా చిగురిస్తాయి.

ఉపయోగాలు : ఇంకా మానవ శరీరభాగాలు ఆహారయోగ్యం కావు. పులి, సింహం లాంటి మాంసాహార జంతువులు మానవులను కూడా ఆహారంగా తింటాయి. కాని మాంసాహార జంతువులను కాకుండా ఉన్న జంతువుల్లో మేక, గొర్రె లాంటి శాకాహార జంతవులను కొన్నింటిని, ఇంకా కొన్ని రకాల కోడి లాంటి పక్షులను మనుష్యులు ఆహారంగా ఉపయోగిస్తున్నారు.

కాని వృక్షజాతులు మాత్రం చాలా వరకు మానవులకు, జంతువులకు, పక్షులకు ఆహారంగా ఉపయోగపడుతున్నాయి. వృక్షాలనుండి వచ్చే గింజలు, కాయలు, పూలు, పండ్లు మొదలైనవన్నీ ఆహారయోగ్యాలు. కేవలం ఆహారయోగ్యంగానే కాక, ఇంకా ఔషధాలుగాను, ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తాయి.

అంతేగాక ఇవి అనేక రకాల ఉత్పత్తుల తయారీలోనూ మరియు నిర్మాణాల్లోను, గృహోపకరణాలుగాను ఇంకా అనేక రకాలుగా ఉపయోగిస్తున్నాయి. కనుక వీటి ఉపయోగాలు అనేకం అనవచ్చు.

మానవుల, జంతువుల్లో వలే వృక్షాల్లో లింగ నిర్ణయం లేదు. (అయితే కొన్ని వృక్షాల్లో ఆడ, మగ భేదాలు ఉన్నప్పటికి వాటిని ప్రత్యేకంగా చూడనవసరం లేదు.) అందువలన వృక్ష భాగాలన్నింటిని ఒకే విభాగంగా పరిగణించవచ్చు.

ఉదా. : కాండం, బోదె, కొమ్మ, ఆకు ...

మానవ ఆహారదృష్ట్యా ఈ వృక్ష భాగాలను పరిశీలించినట్లైతే వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

1) ఆహారయోగ్యాలు (edibles),

2) ఆహారయోగ్యం కానివి (non-edibles).

1) ఆహారయోగ్యాలు (Edibles): వృక్షభాగాలు దాదాపుగా మానవ ఆహారయోగ్యంగా ఉపయోగపడుతున్నాయి. అయితే ఒక్కొక్కదానిలో ఒక్కో భాగం ఆహారయోగ్యమవుతున్నాయి. అవి

i) లేతవి (tendure) : చింతచిగురు

ii) ఆకులు (leaves) : కరివేపాకు, తోటకూర, గోంగూర

iii) గింజలు (grain) : వరి, గోధుమ, జొన్న, కందులు, పెసలు

iv) పూలు (flowers) : కుంకుమపువ్వు, కాబేజి, అరటిపువ్వు

v) కూరగాయలు (vegetables) : బెండకాయ, వంకాయ, దోసకాయ

vi) కాయలు (unriped fruits):జామకాయ,మామిడికాయ, కొబ్బరికాయ

vii) పండ్లు (fruits) :అరటిపండు, మామిడిపండు, ద్రాక్షపండు

2) ఆహారయోగ్యం కానివి (Non-Edibles) :

కొన్ని ప్రత్యేకమైన వృక్షజాతుల భాగాలు మాత్రమే మానవ ఆహారయోగ్యంగా ఉపయోగపడుతున్నాయి. మిగతావి ఆహార యోగ్యాలుగా కాక, వివిధ రకాలుగా ఉపయోగపడుతున్నాయి. ఆహారయోగ్యం కాని వాటిని ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

i) లేతవి (tendure) : మొలక, పిందెలు

ii) గింజలు (grain) : పత్తివిత్తనాలు,

iii) పూలు (flowers) : గులాబి, మల్లెపూవు, జాజి

iv) కాయలు (unriped fruits) : గన్నేరుకాయ, గచ్చకాయ

v) పండ్లు (fruits) : మేడిపండు,

vi) తాలు (husk) : టెంక, జీడి, తొక్క

vii) సాధారణభాగాలు(general): ఆకు, కొమ్మ, కాండం

ఈ వృక్ష భాగాలన్నీ అనేక విధాలుగా ఉపయోగపడుతున్నప్పటికీ ఇక్కడ కేవలం మానవ ఆహారయోగ్యతా దృష్టితో మాత్రమే చూడడం జరిగింది.

3.1.1.1.2.2.2. జీవ పదార్థాలు (Anatomical Objects)

జీవుల శరీరంలో ఉన్న జీవపదార్థాలు. ఇవి జీవులు జీవించడానికి, పెరుగదలకు తోడ్పడుతున్నాయి. వీటిలో ఉన్న జీవకణాల వలన ఈ పదార్థాలకు కూడా జీవం ఉన్నదని చెప్పవచ్చు. ఇవి జీవి పెరుగుదలకే కాక, జీవుల ప్రత్యుత్పత్తి వ్యవస్థకు తోడ్పడి మరలా జీవి పుట్టుకకు కారణమవుతున్నాయి.

కాబట్టి జీవుల శరీరంలో ఉండి, మరలా జీవుల పుట్టుకకు కారణమవడం, జీవుల

జీవక్రియకు కారణమవుతున్న పదార్థాలను ఈ విభాగంలో చెప్పబడ్డాయి. కాబట్టిని వీటిని రెండు విధాలుగా చూడవచ్చు. అవి

1. జీవక్రియకు దోహదం చేసేవి. (జీవించడానికి కారణభూతం)
2. ప్రత్యుత్పత్తికి దోహదం చేసేవి (పుట్టుకకు కారణభూతం)

1. జీవించడానికి కారణభూతం :

జీవించడానికి కారణమైన వాటిలో అత్యంత ప్రధానమైన జీవ పదార్థం. దీనిలోని కణసముదాయం జీవించి ఉండడం వలన దీనికి జీవం ఉన్నదని చెప్పవచ్చు. ఇది ద్రవ స్థితిలో ఉండడం వలన దీనిని ప్రత్యేకంగా చెప్పుకోవలసి వస్తుంది. ఇది శరీరంలో ప్రవహిస్తూ జీవి జీవనానికి కారణమవుతుంది. శరీరంలో ఉన్నంతవరకు ఇది జీవించే ఉంటుంది. శరీరం నుండి బయటకు పోవడం వలన దీనిలోని జీవకణాలు మరణించి ఇది కూడా నిర్జీవమవుతుంది. ఇది ఎక్కువగా పోవడం, లేకపోవడం, శరీరంలో ఉండవలసిన స్థాయికన్నా తక్కువగా ఉండడం వలన జీవులు నిర్జీవులవుతాయి (చనిపోతాయి). మనుష్య, జంతు, పక్షులు, క్రిమికీటకాలు అని, ఆడ మగ భేదం లేకుండా ప్రతి జీవిలోను ఉంటుంది. ప్రతి జీవి జీవనానికి అత్యంత ప్రధానం. అందుకే దీనిని Vital Organ అంటారు. ఇది పోతే జీవి జీవక్రియ ఆగినట్లే.

ఉదా. రక్తం (blood) - జీవక్రియకు

2. ప్రత్యుత్పత్తికి దోహదం చేసేవి (పుట్టుకకు కారణభూతం) :

జీవుల శరీరంలో ఉండి ప్రత్యుత్పత్తికి ఉపయోగపడే జీవ పదార్థం. ఇందులోని కణాలు జీవించి ఉన్నప్పుడే ఫలధీకరణం సాధ్యమవుతుంది, కనుక దీనికి జీవం ఉన్నదని చెప్పవచ్చు. జీవులకు యుక్త వయస్సు వచ్చిన తరువాతే జీవిలో దీని ఉత్పత్తి మొదలై, వార్ధక్యం సంభవించే సమయానికి దీని ఉత్పత్తి ఆగిపోతుంది. కనుక ఇది జీవి పుట్టుకతో మొదలై, మరణం వరకు ఉండేది కాదు. జీవుల శరీరంలో ఉన్నంతవరకు ఇవి జీవాన్ని కలిగి ఉంటాయి. జీవి శరీరం నుండి బయటకు విడుదలైన తరువాత ఫలధీకరణం జరగడానికి కారణమైన మరో జీవపదార్థంతో కలిసినప్పుడే ఇది జీవి పుట్టుకకు కారణమవుతుంది. అలా జరగక బయటకు విడుదలైతే అది వ్యర్థ పదార్థమవుతుంది.

ఈ జీవ పదార్థం మనుష్యులలోను, మనుష్యేతర జీవులలోను వేరువేరుగా ఉంటుంది. అందువలన ఈ భేదంతో వీటిని క్రింది విధంగా చెప్పడమైంది.

1. మనుష్య సంబంధి (human related),
2. మనుష్యేతర సంబంధి (female related)

1. మనుష్య సంబంధి (Human related) : మనుష్యులలో స్త్రీ పురుషులలోని ఈ జీవ

పదార్థమే ఫలధీకరణం చెంది జీవి పుట్టుకకు కారణమవుతుంది. కనుక స్త్రీ పురుషులలో ఉండే ఈ జీవ పదార్థం భిన్నంగా ఉంటుంది. కనుక వాటిని వేరువేరుగా చెప్పవలసి ఉంటుంది.

మనుష్యుల శరీరంలో ఉండే ఈ జీవపదార్థాలు రెండు రకాలుగా చెప్పడమైంది. అవి

1. స్త్రీ సంబంధి (female related),
2. పురుష సంబంధి (male related).

1) స్త్రీ సంబంధి (female related) : ఇది స్త్రీ శరీరం నుండి వెలువడి ప్రత్యుత్పత్తికి ఉపయోగపడుతుంది. స్త్రీ శరీరంలో ఉన్నప్పుడు ఇది జీవాన్ని కలిగి ఉంటుంది. స్త్రీ శరీరం నుండి విడుదలైన వెంటనే పురుష శుక్రకణంతో కలియడం వలన ఫలధీకరణం జరిగి జీవి పుట్టుకకు కారణమవుతుంది. అలాగాక శుక్రకణంతో కలవక బయటకు వెలువడిన అండం, జీవాన్ని కోల్పోయి వ్యర్థమవుతుంది.

ఉదా. అండం

2) పురుష సంబంధి (male related) : ఇది పురుషుని శరీరం నుండి వెలువడి ప్రత్యుత్పత్తికి ఉపయోగపడుతుంది. ఇది కూడా పురుషుని శరీరంలో ఉన్నంతవరకు జీవాన్ని కలిగి ఉంటుంది. పురుషుని శరీరం నుండి విడుదలైన తరువాత స్త్రీ అండంతో కలియడం వలన ఫలధీకరణం జరిగి జీవి పుట్టుకకు కారణమవుతుంది.

అలాగాక స్త్రీ అండంతో కలవక బయటికి వెలువడిన వీర్యం, జీవాన్ని కోల్పోయి వ్యర్థమవుతుంది.

ఉదా. వీర్యం

2. మనుష్యేతర సంబంధి (Non-Human related) : మనుష్యులలో వలెనే మనుష్యేతరాలైన జంతువులలోను, పక్షులలోను కూడా ఈ జీవ పదార్థం ఉంటుంది. అయితే జంతువుల్లో, పక్షుల్లో ఉండే జీవపదార్థాలను వేరువేరుగా వ్యవహరిస్తారు. ఇంకా వీటికి వేర్వేరు ప్రయోజనాలు కూడా
ఉన్నాయి. అందువలన వీటిని ప్రత్యేకంగా చెప్పడం జరిగింది.

1. జంతు సంబంధి (animal related),
2. పక్షుల సంబంధి (bird related).

1. జంతుసంబంధి (Animal related) : జంతువులలో కూడా మనుష్యులలో వలెనే ఈ జీవ పదార్థం ఉంటుంది. వీటిలో కూడా మనుష్యులవలెనే దాదాపు అవే (సమాన) వాచకాలను వ్యవహరిస్తారు. మనుష్యులు, క్షీరదజాతికి చెందిన జంతువులకు మాత్రమే ఈ విధంగా వ్యవహరిస్తారు. ఉదా. వీర్యం, రేతస్సు

జంతువులలోని క్షీరదజాతికి, మిగతా జాతి జంతువులకు ప్రత్యేకమైన భేదాలు ఉన్నాయి. జంతువులలో సరీసృపాలు, ఉభయచరాలు పక్షులవలే గుడ్లు పెట్టుటం ద్వారా సంతానాన్ని పొందుతాయి. అయితే కొన్ని జంతువులు, పక్షులు పెట్టే గుడ్లు మరికొన్ని జాతి పక్షులకు, జంతువులకు ఆహారమవుతున్నాయి.

ఇవి ఆడ జంతువుల నుండి విడుదలయ్యేవి. వీటికి వ్యవహరించే పదజాలం మిగతా జంతువులకు వ్యవహరించే పదజాలం భిన్నంగా ఉండి పక్షులకు వ్యవహరించే వాటితో సమానంగా ఉంటుంది.

ఉదా. అండం, గుడ్లు

2. పక్షుల సంబంధి (Bird related) : పక్షులు సంతానం కోసం విడుదల చేసే జీవపదార్థం గుడ్డు రూపంలో ఉంటుంది. అంటే పక్షులు గుడ్ల ద్వారా సంతానాన్ని పొందుతాయి. ఈ గుడ్డుకు జీవం ఉంటుంది. దీనిని ఆడపక్షి పొదగటం ద్వారా కొన్ని రోజులకు గుడ్డు పగిలి పిల్ల బయటికి వస్తుంది.

కొన్ని పక్షులు, జంతువుల పెట్టే గుడ్లు మరికొన్ని జాతి పక్షులకు, జంతువులకు ఆహారమవుతున్నాయి. కోడి, బాతులాంటి పక్షులు పెట్టే గుడ్లు మనుష్యులకు ఆహారయోగ్యంగా కూడా ఉపయోగపడుతున్నాయి.

ఉదా. గ్రుడ్డు, అండం

3.1.1.2. జీవం లేనివి (NON - LIVING) :

జీవం లేని వాటిని రెండు రకాలుగా విభజించడం జరిగింది.(చూ. రేఖాచిత్రం, పుట: 125) అవి

1. స్థల వాచకాలు (Places),
2. పదార్థాలు (Objects).

3.1.1.2.1. స్థలవాచకాలు (Places) :

ఒక నిర్థిష్ట లేక అనిర్థిష్ట సరిహద్దులతో కూడిన మేర ప్రదేశం/ప్రాంతం/స్థలం. ఇవి ప్రత్యేకంగా సౌకర్యవంతమైన స్థలంగా ఉండవచ్చు. ఒక బాటసారి లేదా ప్రయాణికుడు లేదా పరిశీలకుడు నిలబడే, కూర్చొనే ప్రదేశం. ఒక వ్యక్తి లేదా వస్తువు కోసం ప్రత్యేకంగా ఆక్రమించబడిన లేక కేటాయించబడిన స్థలం. ప్రత్యేక ప్రయోజనం కోసం ఉపయోగించే భవనం లేదా ప్రదేశం. ఉదా. ప్రార్థనా స్థలం. పట్టణంలో గృహాలతో కూడుకున్న ఒక వాడ లేదా ప్రజావాసాలు, ఒక నివాసయోగ్యమైనది. పట్టణం, నగరం లాంటి ప్రాంతాలు వీటన్నింటిని స్థలవాచకాలుగా పేర్కొనవచ్చు. (చూ. రేఖాచిత్రం, పుట: 126)

Non+living – Telugu – (chart-12)

places – Telugu – (chart-12)

విశ్వం అనంతమైనది. ఈ విశ్వంలో భూమి, ఆకాశం, గ్రహాలు, ఉపగ్రహాలు, గాలి, శూన్యం ఇలా ఇవన్నీ కలిసి విశ్వం. ఇందులో ప్రాణుల నివాసయోగ్యమైనది భూభాగం (భూమి). ఈ భూభాగం అంతా పూర్తిగా భూమితో కాక, మూడొంతులు నీటితో జలమయమై ఉంది.

కనుక ఈ విధంగా పరిశీలిస్తున్నప్పుడు వీటిలో ఉన్న భిన్నతను బట్టి వీటిని మూడు రకాలుగా విభజించవచ్చు. అవి

i) భూ భాగం (భూమి) (Terrestrial/earth),

ii) జల భాగం (జలప్రాంతాలు/ జలాశయాలు) (Aquatica/water),

iii) ఆకాశ భాగం (అంతరిక్షం) (Spatial/space/sky).

3.1.1.2.1.1. భూభాగం (భూమి) (Terrestrial/ Earth) :

జీవులు నివాసయోగ్యమైనది భూభాగం (భూమి). ఈ భూభాగమంతా వృక్షాలతోను, కొండలు, పర్వతాలతోనూ నిండి ఉంటుంది. జీవుల నివాసయోగ్యమైన ప్రాంతం ఎంత ఉంటుందో, నివాస యోగ్యంకాని ప్రాంతం అంతకంటే ఎక్కువగా ఉంటుంది.

మనుష్యులు నాగరికత పెరుగుతున్నకొద్దీ, అవసరాలు పెరుగుతున్నాయి. ఈ అవసరాల కోసం భూమిపైన నిర్మాణాలు చేపట్టి వాటిని అనేక విధాలుగా ఉపయోగించుకుంటున్నారు. ఈ దృష్టితో చూసినప్పుడు ఈ భూభాగాన్ని రెండు రకాలుగా విభజించి చెప్పవచ్చు. అవి

1) సహజమైనవి (Natural places),

2) నిర్మాణాలు (Artifact places/Constructions).

1) సహజమైనవి (Natural places) :

ప్రకృతి పరంగా ఉన్న ప్రదేశాలు. ఇవి మానవ నిర్మితాలు కాక సహజమైనవి. ఈ ప్రదేశాలు మానవులకు, అంతకన్నా ఎక్కువగా మిగతా జీవులకు నివాస యోగ్యాలుగా ఉపయోగపడుతున్నాయి. కాబట్టి నివాస యోగ్యత, అయోగ్యతలను బట్టి వీటిని రెండు విధాలుగా చెప్పవచ్చు.

i) నివాస యోగ్య ప్రాంతాలు (residential places)

ii) నివాస అయోగ్య ప్రాంతాలు (non-residential places)

i) నివాసయోగ్య ప్రాంతాలు (Residential Places) :

భూభాగం వృక్షసంపదతోను, రాళ్లూ రప్పలతో గుట్టలుగాను, గుహలుగా సహజంగా

ఏర్పడతాయి. మానవులు ఈ ప్రాంతాలను సహజంగా ఉన్నదున్నట్లుగా నివాసాలుగా ఉపయోగించుకోవటం ఉండదు. వీటిని కొంత యోగ్యంగా చేసుకొని, అనగా వాటి స్వరూపాన్ని మార్చి నివాసం ఉండటం జరుగుతుంది, కనుక అటువంటి సాంఘిక జీవనం కోసం ఏర్పాటు చేసుకున్న ప్రాంతాలు మరొక విభాగంలో చెప్పటం జరిగింది.

వీటిని నివాస యోగ్యాలుగా చేసుకొని జంతువులు, పక్షులు, వివిధ రకాల ప్రాణులు మాత్రమే నివసిస్తూ ఉంటాయి.

1) జంతువుల నివాసాలు (animal living places),

2) పక్షుల నివాసాలు (birds living places).

1) జంతువుల నివాసాలు (Animal living places) : జంతువులు నివసించే ప్రాంతాలు. సింహాలు, పులులు లాంటి జంతువులు గుహలను ఆవాస యోగ్యాలుగా చేసుకుంటాయి. అలాగే ఎలుకలు బొరియలను, పాములు, చీమలు పుట్టలను నివాసయోగ్యాలుగా చేసుకొని జీవిస్తుంటాయి.

ఉదా. గుహలు, బొరియలు, గూడు

2) పక్షుల నివాసాలు (Birds living places) : పక్షులు చెట్ల బోదెలను, చెట్లమీద గూడులను ఏర్పాటు చేసుకొని జీవిస్తూంటాయి. వీటన్నింటిని సహజమైనవిగా చెప్పవచ్చు. ఇటువంటి వాటిని ఈ విభాగంలో చెప్పటం జరుగుతుంది.

ఉదా. పక్షి గూడు, జాలకం

ii) నివాస అయోగ్య ప్రాంతాలు (Non-Residential Places) :

భూభాగం (భూమి)లో నివాసయోగ్య మైన ప్రాంతం కన్నా అయోగ్య మైన భూభాగం ఎక్కువ. ఈ భూభాగమంతా వృక్షా లతోను, కొండలు, పర్వతాలతోనూ నిండి ఉంటుంది. ప్రాణుల నివాసయోగ్య మైన ప్రాంతం ఎంత ఉంటుందో, నివాస యోగ్యంకాని ప్రాంతం అంతకంటే ఎక్కువగా ఉంటుంది. అడవుల్లాంటి ప్రాంతాలను జంతువులు ఆవాసయోగ్యాలుగా చేసుకొని జీవిస్తున్నప్పటికీ మానవ నివాసయోగ్యం కావు. ఎడారి లాంటి ప్రాంతాలు జీవుల నివాసానికి అంత యోగ్యాలు కావు.

అలాగే భూమిలోపల సహజంగా ఏర్పడే గనులు వంటి వాటి ద్వారా ఇనుము, బొగ్గు లాంటి మానవులకు ఉపయోగపడే ముడిసరకు లభ్యమవుతుందే గాని, మానవులకు నివాసయోగ్యాలు కావు. కనుక ఇటువంటి నివాసయోగ్యం కాని స్థలవాచకాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : కొండ, పర్వతం, ఎడారి, గనులు

a) చారిత్రక స్థలాలు (Heritage places) :

సహజంగా ఏర్పడి, కొంత చరిత్రను కలిగియుండి కాలక్రమేణా పర్యాటక స్థలంగా ఏర్పడిన స్థలాలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. బొర్రాగుహలు (ఇవి సహజంగా ఏర్పడినవి)

2) నిర్మాణాలు (Artifact places) :

విశాలమైన ఈ భూభాగాన్ని కొంతమేర మానవులు నివాస యోగ్యంగాను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. నాగరికత పెరుగుతున్న కొద్దీ మానవులు తమ అవసారాల నిమిత్తం ఈ భూభాగంపై అనేక నిర్మాణాలు చేపట్టి వాటిని సౌకర్యవంతంగా చేసుకొని ఉపయోగించు కుంటున్నారు.

నివాస యోగ్యత, అయోగ్యతలను బట్టి మానవులు చేసే నిర్మాణ స్థలాలను రెండు రకాలుగా చెప్పవచ్చు.

i) నివాసయోగ్య ప్రాంతాలు (Residential places)

ii) నివాస అయోగ్య ప్రాంతాలు (Non-Residential places)

i) నివాసయోగ్య ప్రాంతాలు (Residential Places) :

మానవులు కేవలం తమ కోసమే కాక, తమతో పాటు సహజీవనం చేస్తున్న పశుపక్ష్యాదులు కూడా నివాస సౌకర్యాలను ఏర్పాటుచేస్తున్నాడు.

పట్టణంలో గృహాలతో కూడుకున్న వాడలు లేదా ప్రజావాసాలు, నివాసయోగ్యమైన పట్టణం, నగరం లాంటి ప్రాంతాలు వీటన్నింటిని పేర్కొనవచ్చు.

కాబట్టి వీటిని బట్టి ఈ నివాస యోగ్యాలను రెండు విధాలుగా చెప్పవచ్చు. అవి

1) మనుష్యుల నివాసాలు (Human living places),

2) జంతువుల నివాసాలు (Animal living places).

1) మనుష్యుల నివాసాలు (Human living places) : మనుష్యులు తాము నివసించడం కోసం నిర్మించుకున్న/ ఏర్పాటుచేసుకున్న నివాస యోగ్య ప్రాంతాలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. ఇల్లు, భవనం

2) జంతువుల నివాసాలు (Animal living places) : జంతువులు నివాసాల కోసం మనుష్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నివాస స్థలాలు ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. పాక, చావిడి, కొట్టం, అశ్వశాల

ii) నివాస అయోగ్య ప్రాంతాలు (Non-Residential places) :

ఏదైనా ప్రదేశం/ ప్రాంతం/ స్థలాలను ప్రత్యేకంగా సౌకర్యవంతమైనవిగా చేసుకొని మానవులు వివిధ అవసరాలకు ఉపయోగిస్తున్నారు. ఇలా ఏదైనా ప్రత్యేక అవసరాల కోసం ప్రత్యేకంగా కేటాయించబడిన స్థలాలు, ప్రత్యేక ప్రయోజనం కోసం ఉపయోగించే భవనాలు లాంటి నివాసయోగ్యాలు కాని ప్రజా స్థలవాచకాలు (public places)గా పేర్కొనవచ్చు. వీటిని ఈ విధంగా విడివిడిగా చూడవచ్చు. అవి

i) విద్యాపర స్థలాలు (Educational)

ii) సేవాపర స్థలాలు (Charitable)

iii) మతపరమైన స్థలాలు (Religious places)

iv) వినోద స్థలాలు (Recreational)

v) వ్యాపార స్థలాలు (Business)

vi) ప్రభుత్వ స్థలాలు (Government places)

vii) కార్యాలయాలు (Institutions)

viii) చారిత్రక స్థలాలు (Heritage places)

ix) స్మశాన స్థలాలు (Burial grounds)

x) దారులు (Ways)

xi) సాధారణమైనవి (General)

i) విద్యా పరమైన స్థలాలు(Educational places): విద్య కోసం ఏర్పరచినవి విద్యాలయాలు. ఈ విద్యాసంస్థలకు సంబంధించిన వాచకాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : పాఠశాల, బడి, విశ్వవిద్యాలయం

ii) సేవాసంస్థలు/స్థలాలు(Charitable places): అనాథలకు, శరణాగతులకు సేవచేసే అవసరాల నిమిత్తం ఏర్పాటుచేసినవి. వీటికి సంబంధించిన వాచకాలను ఈ విభాగంలో చెప్పడమైంది. ఉదా. : సత్రం, శరణాలయం

iii) మతపరమైన స్థలాలు (Religious places) :

ప్రజలు తమ మతపరమైన కార్యకలాపాల కోసం ఏర్పాటు చేసుకున్న స్థలాలు, నిర్మాణాలను మతపరమైన స్థలాలు (religious places) గా పేర్కొనవచ్చు. మతాలను బట్టి

వాటి నిర్మాణం కూడా మారుతూ ఉంటుంది. మతవరమైన స్థలవాచకాలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. : గుడి, మసీదు, చర్చి

iv) వినోద స్థలాలు (Recreational places) :

ప్రజలు తమ వినోద కార్యకలాపాల కోసం ఏర్పాటు చేసుకున్నవి. ఇక్కడ తమ దైనందిన జీవితం నుండి కాసేపు విశ్రమిస్తుంటారు. విరామ, వినోద కార్యకలాపాల కోసం ఏర్పాటుచేసుకున్న ఈ స్థల వాచకాలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. : ఆటస్థలం, ఉద్యానవనం, సినిమాహాలు

v) వ్యాపారస్థలాలు (Business places) :

ప్రజలు తమ అవసరాల కోసం అవసరమైన సామాగ్రిని నిత్యం అమ్మడం, కొనడం అనే నిరంతర వ్యాపారం చేస్తూ ఉంటారు. ఈ వ్యాపార లావాదేవీల కోసం ఏర్పాటుచేసుకున్న ప్రత్యేక స్థలాలు. వీటిని ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : అంగడి, దుకాణం, కొట్టు, మార్కెట్టు

vi) ప్రభుత్వ స్థలాలు (Government places) :

ప్రభుత్వం ప్రజా కార్యకలాపాల కోసం, పరిపాలనా కార్యకలాపాల కోసం, ప్రభుత్వ అవసరాల కోసం, కార్యకలాపాల కోసం కేటాయించబడిన భవనాలు, కార్యాలయాలు, స్థలాలు, సంస్థ (organisations)లు ప్రభుత్వ అధీనంలో ఉన్న స్థలాలను ప్రభుత్వ స్థలాలు (Government places) అనవచ్చు. ఇటువంటి స్థలాలు, భవనాలను ఇందులో చేర్చడమైనది.

ఉదా. : సచివాలయం, ఐక్యరాజ్యసమితి

vii) కార్యాలయాలు (Institutions) :

ఏవైనా భవనాలను ప్రత్యేకంగా సౌకర్యవంతమైనవిగా చేసుకొని మానవులు వివిధ అవసరాలకు ఉపయోగిస్తున్నారు. ఇలా ఏదైనా ప్రత్యేక అవసరాల కోసం ప్రత్యేక ప్రజా ప్రయోజనం కోసం ఉపయోగించే భవనాలు లాంటి వాటిని కార్యాలయాలు (institutions) గా పేర్కొనవచ్చు.

ఉదా. : ఈనాడు కార్యాలయం

viii) చారిత్రక స్థలాలు (Heritage places) :

సాధారణంగా నిర్మించిన నిర్మాణాలు కాలక్రమేణ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి, విశిష్టతను సంతరించుకొని ఉంటాయి. ఇలా చరిత్రలో విశిష్టతను సంతరించుకున్నప్రదేశాలు, ప్రాంతాలు, కట్టడాలను చారిత్రక స్థలాలుగా పేర్కొనవచ్చు. ఇవి కాలక్రమేణా పర్యాటక స్థలాలుగా ప్రాచుర్యాన్ని పొందుతాయి. ఇటువంటి చారిత్రకమైన విశిష్టతను కలిగిన ప్రదేశాలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. : చార్మినారు, తాజ్‌మహలు, అజంతా, ఎల్లోరా

ix) స్మశాన స్థలాలు (Burial grounds) :

మానవులు మానవ మరణాంతరం వారి దేహాలను ఖననం చేయడానికి, తదుపరి చేయాల్సిన కార్యక్రమాలను కొన్ని ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేసుకున్నారు. వీటిని ఇంతకు పూర్వం ఊరి వెలుపల ఒక ప్రత్యేక స్థలాల్లో మాత్రమే చేసేవారు. కాని ఆధునికతలో భాగంగా వీటి కోసం ఇప్పుడు ప్రత్యేక నిర్మాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇటువంటి వాటిని ఈ విభాగంలో పేర్కొనవచ్చు.

ఉదా. : స్మశానం

x) దారులు (Ways) :

ఒక స్థానం నుండి మరొక స్థానానికి వెళ్లడానికి వీలైనది. ఇవి నిర్మించినవి, నిర్మించనివి అయిఉండవచ్చు. సహజంగా ఒక చోట నుండి మరొక చోటకి వెళ్లడానికి నిర్మాణాలు ఏమి చేయకపోయినా, మనుష్యులుగాని, జంతువులుగాని, వాహనాలు గాని పదేపదే సంచరించడం వలన దారులు ఏర్పడతాయి. గమనం సులువు కావడానికి నిర్మాణాలు చేయడం జరుగుతుంది. అయితే రైల్లు లాంటి వాహనాలు తిరగడానికి ప్రత్యేక మార్గాల ఏర్పాటు ఉంటుంది. కాని నీటిపైన ప్రయాణం చేయడానికి మాత్రం వాటిపై వంతెనలాంటి ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేస్తారు. వీటికి సంబంధించిన వాచకాలు ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : దారి, మార్గం, రోడ్డు, రైల్వేట్రాకు

xi) సాధారణమైనవి (General) :

మానవులు పెరుగుతున్న నాగరికత, వాటితో పెరుగుతున్న తమ అవసరాల కోసం నిరంతరం కొత్తకొత్త నిర్మాణాలు చేస్తూనే ఉంటారు. వీటన్నింటిని కేవలం పై విభాగాలలో ఇమడ్చం సాధ్యం కాదు. అలా పై విభాగాలలోని రాని నిర్మాణాలను ఈ సాధారణ విభాగంలో చేర్చడమైంది.

తరువాత ఇందులో ఉన్న వాచకాలను ఇంకా విభాగాలుగా చేసుకోవచ్చు. ఉదా. అడితి

3.1.1.2.1.2. జల భాగం (జల ప్రాంతాలు/ జలాశయాలు) (Aquatics/water)

భూభాగం అంతా పూర్తిగా భూమితో కాక, మూడొంతులు నీటితో జలమయమై ఉంది. ఈ జల ప్రాంతాన్ని మానవులు నివాసయోగ్యాలుగా ఉపయోగించుకోక పోయినప్పటికి, అంతకంటే ఎక్కువగా జీవనానికి ఉపయోగపడుతున్నాయి. జీవికి జీవనాధారమైనది నీరు. ప్రవాహయోగ్యం కలిగిన ఈ నీటిని తమ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేసి అనేక విధాలుగా ఉపయోగించుకుంటున్నారు. కాబట్టి ఈ జల ప్రాంతాలను రెండు రకాలుగా విభజించి చెప్పవచ్చు. అవి

1) సహజమైనవి (Natural places),

2) నిర్మాణాలు (Artifact places/constructions).

1) సహజమైనవి (Natural places) :

భూభాగంలో ఎక్కువ మేర జలమయమై ఉంది. నీటికున్న సహజ గుణం ప్రవాహం. సహజంగా మెరక నుండి పల్లానికి ప్రవహిస్తుంది. ఈ లక్షణం చేత నీరు భూభాగంలోని లోతట్టు ప్రాంతాలలోకి ప్రవహించి నదులు, సముద్రాలు, మహాసముద్రాలుగా ఏర్పడి స్థిరంగా నిలిచిపోయింది. వీటిలో కొన్నిచోట్ల నీరు ప్రవహించక నిశ్చలంగా ఉండి ఉంటుంది. కాబట్టి ప్రవహించుట, ప్రవహించకపోవుట అనే లక్షణాలను బట్టి ఈ జలప్రాంతాలను రెండు రకాలుగా విభజించటం జరిగింది. అవి

i) ప్రవాహాలు (Flows),

ii) అప్రవాహాలు (Non-flows).

i) ప్రవాహాలు (Flows) :

నీటికున్న సహజ గుణం ప్రవాహం. సహజంగా నీరు ఎత్తునుండి పల్లానికి ప్రవహిస్తుంది. ఈ ప్రవాహ గుణం చేత నీరు భూభాగమంతా ప్రవహిస్తూ నదులు, సముద్రాలు, మహాసముద్రాలుగా ఏర్పడ్డాయి. ఇవన్నీ సహజంగా ఏర్పడినవే తప్ప ఎవరూ ఏర్పాటు చేసినవి కాదు. కాలువలు, నదులు, సముద్రాలు ఎవరూ ఏర్పాటు చేయకపోయినా కాలువలు లాంటివి మాత్రం కొన్ని సహజంగా ఏర్పడగా, మరికొన్ని మానవులు నిర్మించినవిగా కూడా ఉంటాయి. సెలయేర్లు మాత్రం కొండలు, గుట్టలు లాంటి ప్రాంతాలనుండి క్రిందికి ప్రవహిస్తూంటాయి. కనుక నీటిని స్వయం చలనం కలిగినవిగా చెప్పవచ్చు.

ఉదా. : కాలువ, నది, సముద్రం, సెలయేరు

ii) అప్రవాహాలు (Non-Flows) :

నీటికి ప్రవాహమనే సహజ లక్షణం ఉన్నప్పటికీ, సహజంగా నీరు ఎత్తునుండి పల్లానికి

ప్రవహిస్తుంది. కనుక పల్లపు ప్రాంతాలలోకాని, లోతట్టు ప్రాంతాలలోకి చేరిన నీరు అక్కడ నుండి ప్రవహించే మార్గం లేక స్తబ్దత పొంది, నిశ్చలంగా ఉంటుంది. కనుక ప్రవాహాన్ని ఆపుకొని నిశ్చలంగా ఉన్న జలాశయాలను అప్రవాహాలు అనవచ్చు. ఇవి సహజంగాను, మానవ నిర్మాణం వలననూ ఏర్పడవచ్చు.

ఉదా. : సరస్సు, మడుగు, గుంట, బావి, ...

2) నిర్మాణాలు (Artifacts/Constructions) :

ప్రవాహయోగ్యం కలిగిన ఈ నీటిని మానవులు తమ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేసి అనేక విధాలుగా ఉపయోగించుకుంటున్నారు. వర్షపునీరు, నదులనీరు సముద్రాలలో చేరకుండా ఉండటం కోసం, వాటిని సేద్యం చేయడం, విద్యుత్తు తయారీలాంటి అవసరాల కోసం నిర్మాణాలు చేపట్టి నీటి ప్రవాహాన్ని ఆపుతున్నారు.

ప్రవహించుట, ప్రవహించకపోవుట అనే లక్షణాలను బట్టి ఈ జలప్రాంతాలను రెండు రకాలుగా విభజించటం జరిగింది. అవి

i) ప్రవాహాలు, ii) అప్రవాహాలు.

i) ప్రవాహాలు : నీరువృధా కాకుండా ఒక క్రమపద్ధతిలో ప్రవహింపచేస్తూ అవసరాలను తీర్చుకోవడం కోసం ప్రత్యేకమైన నిర్మాణాలను నిర్మిస్తారు. వీటి ద్వారా ప్రవహింపచేసే నీటిని ప్రజావసరాల కోసం, పంటల కోసం కోసం ఉపయోగిస్తారు. ప్రవాహయోగ్యం ఉండేటట్లు నిర్మితమైయున్న ఈ ప్రదేశాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. కాలువ

ii) అప్రవాహాలు : నీటిని నిలువచేయడం కోసం ప్రత్యేకమైన నిర్మాణాలను నిర్మిస్తారు. వీటి ద్వారా నిల్వ ఉంచి నీటిని ప్రజావసరాల కోసం, పంటల కోసం, జల విద్యుత్తు కోసం ఉపయోగిస్తారు. ఇలాంటి ఆనకట్టలు, రిజర్వాయర్లు లాంటి వీటిని ఇక్కడ పేర్కొనడం జరిగింది.

ఉదా. : బావి, చెరువు, నాగార్జునసాగరు, శ్రీశైలం డ్యామ్

3.1.1.2.1.3. ఆకాశ భాగం (అంతరిక్షం) (Spatial/sky/space)

విశ్వం అనంతమైనది. ఈ విశ్వంలో భూమి, ఆకాశం, గ్రహాలు, ఉపగ్రహాలు, గాలి, శూన్యం ఇలా ఇవన్నీ కలిసి విశ్వం. కనుక ఈ ఆకాశం/ అంతరిక్షంలో ఉన్న విశేషాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : ఆకాశం, సూర్యమండలం, చంద్రమండలం

ఇంకా మరో రెండు ఇతర విభాగాలు :

I) స్థానం (Location) :

ప్రకృతిలో భాగమై మనుష్య ప్రయోజనాలకు ఉపయోగమయ్యే ఈ ప్రదేశాలే కాక, ఒక నిర్ధిష్టమైన స్థానాన్ని చూపే వాచకాలను కూడా స్థలవాచకాలలో చేర్చి చెప్పడమైంది.

ఉదా. స్థానం, చోటు

II) పౌరాణికమైనవి (Mythological places) :

ఇవి పురాణాల ద్వారా ఊహించబడిన ప్రదేశాలు. ఇవి సత్యాలు (సహజాలు) కావు. పురాణాలు, కావ్యాలు ద్వారా వీటిని ఊహించుకోవడమే గాని, నిజంగా వీటిని దర్శించలేము.

ఈ పురాణాలలో తెలిపే స్థలవాచకాలలో కూడా భౌతికమైన స్థలాలో వలె కొన్ని నిర్మించబడినవి, మరికొన్ని నిర్మాణాలు కానివి. దీనిని బట్టి వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు.

i) నిర్మాణాలు/ నిర్మించినవి (construct)

ii) అనిర్మాణాలు/ నిర్మించనవి (non-construct)

i) నిర్మాణాలు/ నిర్మించినవి (construct) : పురాణాలలో చెప్పబడి, నిర్మాణమై ఉన్న స్థలవాచకాలు ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

ఉదా. : మయసభ

ii) అనిర్మాణాలు/ నిర్మించనవి (non-construct) : పురాణాలలో చెప్పబడి, నిర్మితాలు కాని స్థలవాచకాలు ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

ఉదా. : స్వర్గం, నరకం, ఇంద్రలోకం

3.1.1.2.2. పదార్థాలు (Objects)

గాలి, నీరు, అగ్ని, భూమి, ఆకాశం అనే ఈ ఐదింటిని పంచభూతాలు అంటారు. పదార్థాలన్నీ ఈ పంచభూత నిర్మితాలని చెప్పవచ్చు. కనుక సృష్టి అంతా పదార్థ నిర్మితం. ప్రతి వస్తువు ఘన, ద్రవ, వాయు స్థితుల్లో ఏదో ఒక స్థితిలో నిర్మితమై ఉంటుంది. కాబట్టి వీటిని బట్టి పదార్థాలను మూడు రకాలుగా చెప్పవచ్చు. అవి

1) ఘన పదార్థాలు (Solid)

2) ద్రవ పదార్థాలు (Liquid)

3) వాయు పదార్థాలు (Gas)

3.1.1.2.2.1. Solid (ఘన పదార్థాలు) :

ఇవి ఘన స్థితిలో ఉంటాయి. ఇవి జడ పదార్థాలు. వీటికి జీవం ఉండదు, స్వయం చలనం ఉండదు. కాని కొంత శక్తిని ఉపయోగించటం వల్ల వీటిని కదపవచ్చు. ఈ ఘన పదార్థాలను క్రింది విధంగా పేర్కొనవచ్చు. (చూ. రేఖాచిత్రం, పుట: 137)

ఘన పదార్ధాలను రెండు రకాలుగా చూడవచ్చు.

I) సహజమైనవి (Natural),

II) నిర్మితాలు (Artifacts).

I) సహజమైనవి (Natural) :

ఇవి మానవ నిర్మితం కాక, ప్రకృతి సహజంగా ఏర్పడినవి. వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

i) జైవికమైనవి/ జీవసంబంధమైనవి (Biological),

ii) న (Phenomena),

iii) ఖనిజలవణాలు (Minerals),

iv) రసాయనాలు (Chemicals),

v) ద్రవ్యాలు (Consumables),

vi) వస్తువులు (Durables).

1) జైవికం/జీవసంబంధి (Bilogical) :

జీవులకు సంబంధించిన పదార్థాలు జైవికాలు (జీవసంబంధ పదార్థాలు). జీవుల దేహం, దేహ భాగాలు, దేహం నుండి వచ్చే పదార్థాలను జైవిక పదార్థాలు (Bilogical objects) అంటారు. వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

a) ఆహారయోగ్యాలు (edibles),

b) విసర్జనాలు/ విసర్జన పదార్థాలు (excretions).

a) ఆహారయోగ్యాలు (Edibles) :

జీవ పదార్థాలలో కొన్ని ఆహారయోగ్యాలు ఉన్నాయి. మనుషులనుండి లభ్యమయ్యే ఆహారాలలో ఘన పదార్థాలు ఏమీ లేవు. ఈ ఆహార పదార్థాలను రెండు రకాలుగా చూడవచ్చు. అవి

1. జంతు సంబంధమైన (లభ్యం) (animal related),

2. పక్షి సంబంధమైన (లభ్యం) (bird related),

3. వృక్ష సంబంధమైన (లభ్యం) (plant related).

1. జంతు సంబంధమైనవి (animal related) :

జంతు సంబంధమైన వాటిలో మేక, గొర్రె లాంటి పెంపుడు జంతువుల మాంసం ఆహారయోగ్యంగా మానవులు ఉపయోగిస్తున్నారు. కనుక ఇటువంటి పదార్థాలను ఇక్కడ చెప్పడం జరిగింది.

ఉదా. మాంసం, మేక మాంసం, ఏటమాంసం

2. పక్షి సంబంధమైనవి (bird related) :

పక్షుల సంబంధమైన వాటిలో కోడి, బాతు లాంటి పక్షుల మాంసం, అలాగే అవి పెట్టే గ్రుడ్లు ఆహారయోగ్యంగా ఉపయోగిస్తున్నారు. కనుక పక్షుల నుండి లభ్యమయ్యే వాటిలో ఆహారంగా ఉపయోగించే వాటిని ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. గ్రుడ్లు, కోడిగ్రుడ్లు, కోడిమాంసం

3. వృక్ష సంబంధమైనవి (plant related).

మనుష్యులు, జంతువులు, పక్షులు అన్ని రకాలు జీవులు వృక్ష సంబంధమైనవాటిని ఆహారంగా చేసుకొని జీవిస్తున్నాయి. కనుక వృక్ష భాగాలనుండి వచ్చే ప్రతిది ఆహారయోగ్యమవుతుంది. ఈ ఆహారయోగ్య మైన పదార్థాలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. కాయలు, పండ్లు

b) విసర్జనాలు (Non-useful /Excretions) :

జీవుల శరీరం నుండి విసర్జింపబడే పదార్థాలు. ఇవి జీవుల శరీరంనుండి ఉత్పన్నమవుతున్నప్పటికీ జీవపదార్థాలకు ఉండవలసిన లక్షణాలు లేనందున వీటిని నిర్జీవాలు అనవచ్చు. అందుకనే ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

జీవులలో శరీరానికి ఉపయోగపడని పదార్థాలు, తీసుకున్న ఆహారంలో జీర్ణం కానివి వ్యర్థాలుగా రూపాంతరం చెంది బయటకు తోసివేయబడతాయి. ఇవి ఘన, ద్రవ, వాయు రూపస్థితిలో ఉంటాయి. ఈ విభాగంలో ఘన విసర్జక పదార్థాలను చెప్పడం జరిగింది. ఇవి మరలా మరొక జీవికి ఆహారమవుతున్నాయి.

జీవులను బట్టి ఈ విసర్జన పదార్థాలకు వ్యవహరించే వాచకాలు వేరువేరుగా ఉంటాయి. వీటిని ఈ విధంగా విభజించవచ్చు.

1. మనుష్య సంబంధి (Human related),
2. జంతు సంబంధి (Animals related),
3. పక్షి సంబంధి (Birds related).

1. మనుష్యసంబంధి (Human related) : మనుష్యులలో విసర్జించబడేవాటిని ఈ విభాగంలో చెప్పడమైంది. ఇందులో స్త్రీ, పురుష సంబంధమైనవి అనే తేడా లేక సాధారణంగా కలిసే ఉంటాయి. ఉదా. : మలం, గుబిలి

2. జంతు సంబంధి (Animals related) : జంతువులలో విసర్జించబడేవాటిని ఈ విభాగంలో చెప్పడమైంది. ఉదా. : పేడ, లద్ది, కుబుసం (పాము)

3. పక్షి సంబంధి (Birds related) : పక్షులలో విసర్జించబడే వాటిని ఈ విభాగంలో చెప్పడమైంది. ఉదా.: రెట్ట

ii) Phenomena :

"An occurrence, a circumstance, or a fact that is perceptible by the senses." అసాధ్యకరమైన సంభవం, అద్భుతం. ఇంద్రియ గోచరమైనవి.

ఉదా. ఇంద్రధనస్సు, అగ్ని

iii) లోహ సంబంధమైనవి (లోహాలు/ఖనిజాలు) (Minerals) :

ఖచ్చితమైన రసాయన చర్య, రంగు, స్వచ్ఛత, గట్టిగా ఉండటం అనే లక్షణాలు కలిగి సహజసిద్ధమైన, ఒకే కోవకు చెందిన నిర్జీవ ఘనపదార్థం. బంగారం, వెండి లాంటివి వివిధ రకాలైన సహజపదార్థాలు.

భూమి నుండి లేక నీటినుండి తీసి ఆర్థిక లావాదేవీల కోసం ఉపయోగించే రాళ్లు, ఇసుక, ఉప్పు, బొగ్గు, పెట్రోలియం లాంటి పదార్థాలు.

మానవులకు, జంతువులకు, వృక్షాలకు అత్యంత పోషక విలువలను కలిగించే నిర్జీవ పదార్థాలైన ధాతువులు, కాల్షియం, ఇనుము, పొటాషియం, సోడియం, జింకు లాంటివి.

ఇటువంటి లోహసంబంధమైన వాచకాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. బంగారం, వెండి, రత్నం, బొగ్గు, ఇసుక, రాళ్లు

iv) రసాయనాలు (Chemicals) :

సహజంగా భూమిలోనే అనేక రకాల రసాయన పదార్థాలు లభ్యమవుతాయి. వీటిని గ్రహించి ఇంకా అనేక చర్యలు జరిపి నిత్యజీవితంలో అనేక రకాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ విభాగంలో రసాయన ఘన పదార్థాలను చెప్పడం జరిగింది.

ఉదా. సోడియం క్లోరైడ్, యురేనియం, రేడియం, మెగ్నీషియం

v) ద్రవ్యాలు (Consumables):

ద్రవ్యం అనగా ద్రవించేది, కరిగిపోయేది, అయిపోయేది అని అర్థం. వాడకం చేత తరిగిపోయే పదార్థాలను ద్రవ్యాలు అంటారు. అనగా వీటిని ఉపయోగించడం వలన ఇవి లేకుండా కరిగిపోవడమే ఉంటుంది. ఒకసారిని వీటిని ఉపయోగించినట్లైతే, మరి ఉపయోగించడానికి ఉండవు.

ఇవి భౌతిక స్వరూపం కలిగినవని చెప్పవచ్చు. తినగలగటం, తినలేక పోవటం అనే ఉపయోగాలను బట్టి వీటిని ఈ క్రింది విధాలుగా చూడవచ్చు.

A) ఆహార పదార్థాలు (edible)

B) ఆహారయోగ్యం కానివి (non-edible)

A) ఆహార పదార్థాలు (Edible objects) :

జీవం ఉన్నప్రతిజీవి ఆహారం తీసుకొనే జీవిస్తాయి. ఆహారం లేకుండా ఏ జీవి జీవింపదు. ఐతే మొక్కలు లాంటి జీవులు స్వయం పోషకాలు, కాగా తక్కిల ప్రాణులన్నీ పరపోషకాలే. ఇవి ఆహారం కొరకు ఇతర జీవులపైన, జీవుల నుండి లభ్యమయ్యే పదార్థాల పైన, మొక్కలపైన, మొక్కల నుండి లభించే పదార్థాల పైన ఆధారపడతాయి. కాబట్టి ప్రాణులను బట్టి వాటి ఆహారపు అలవాట్లు మారుతూ ఉంటాయి.

వృక్ష సంబంధమైన ఆహారం మాత్రమే తీసుకొనే జీవులను శాకాహారులు అని, ఇతర జీవులను/ ప్రాణులను ఆహారంగా తీసుకొనే వాటిని మాంసాహారులు అని, రెండింటిని ఆహారంగా తీసుకొనే వాటిని ఉభయాహారులని వ్యవహరిస్తారు.

కాబట్టి ప్రాణులను బట్టి వాటి ఆహార స్వభావ స్వరూపాలు కూడా మారుతుంటాయి. కనుక వీటి ఆధారంగా ఆహార పదార్థాలను పరిశీలిద్దాం. (చూ. రేఖాచిత్రం, పుట: 141) అవి

a) మనుష్య ఆహారం (edibles of human)

b) జంతు ఆహారం (edibles of animal)

edible objects – Telugu – (chart-14)

c) పక్షుల ఆహారం (edibles of birds)

d) పితృ దేవతల ఆహారం (rituals)

e) పౌరాణిక (myth)

a) మనుష్య ఆహారం (Edibles of Human) :

సహజంగా మనుష్యులు ఉభయాహారులు. వీరు ఆహారం కోసం వృక్షజాతులనుండి, జంతువుల నుండి లభ్యమయ్యే పదార్థాలపై ఆధారపడి జీవిస్తూ ఉంటారు.

మనుష్యులు తాము తినే ఆహారం ప్రకృతి సహజంగా ఉన్నవాటిని అలాగే తీసుకోవడం, వాటిని వండి ఆహారంగా తీసుకోవడం జరుగుతుంది. వండిన తరువాత వాటి స్వభావం, వాటికున్న పేర్లు మారుతూంటాయి.

కాబట్టి వండిన, వండని (తయారుచేయబడినవి, చేయబడనివి) పదార్థాలుగా వీటిని పరిశీలిద్దాం. (ఈ విభాగంలో కేవలం ఘన ఆహార పదార్థాలను మాత్రమే వివరించడం జరిగింది)

శాకాహారం :

వండినవి/తయారుచేయబడినవి : అన్నం, కూర, మజ్జిగ

వండనివి/తయారుచేయబడనవి : పప్పులు, ధాన్యాలు, కాయలు, పండ్లు

మాంసాహారం :

వండినవి/తయారుచేయబడినవి : మాంసంకూర, చేపల పులుసు

వండనివి/తయారుచేయబడనవి : గుడ్డు, గుడ్డుజెన

b) జంతు ఆహారం (Edibles of Animals) :

జంతువులు తినే ఆహారాన్ని బట్టి జంతువులను శాకాహారులు, మాంసాహారులు, ఉభయాహారులు అనవచ్చు.

మనుష్యులు అనేక అవసరాల కోసం జంతువులను మచ్చిక చేసుకొని వాటితో సహజీవనం చేస్తున్నారు. ఆహార పదార్థాల విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకొని వాటి ఆరోగ్యం పట్ల కూడా ప్రాముఖ్యతను చూపిస్తున్నారు. అందువల్ల ఇప్పుడు ఈ పెంపుడు జంతువుల (domestic animals) కోసం ప్రత్యేకంగా తయారుచేసిన పదార్థాలు కూడా లభ్యమవుతున్నాయి.

కాబట్టి జంతువులు తినే ఆహారాన్ని కూడా తయారుచేసినవి, తయారుచేయనివి అనే రెండు రకాలుగా చెప్పవచ్చు.

i) శాకాహారం : ప్రతి ప్రాణి సహజంగా మొక్కలను, గడ్డిని ఆహారంగా తీసుకుంటాయి.

ii) మాంసాహారం : సాధారణంగా ఏ జంతువైనా శాకాహార జంతువులను మాత్రమే ఆహారంగా తీసుకుంటాయి. అయితే సహజంగా ఇవి తమ కంటే చిన్న వైనా వాటిని ఆహారంగా తీసుకుంటాయి. కాని సింహం, పులి లాంటి (ఉన్నత జంతువులు) క్రూరమృగాలు మాత్రం మరీ చిన్నచిన్న జంతువులను కాక జింక లాంటి వాటిని వేటాడి చంపి తింటాయి. కుక్క లాంటి నీచ జంతువులు మాత్రం వేటాడక, చనిపోయిన ఏ జంతువు మాంసంమైనా ఆహారంగా తీసుకుంటాయి.

తయారుచేసినవి : దాణా, తవుడు

c) పక్షుల ఆహారం (Edibles of Birds) :

పక్షులను కూడా అవి తినే ఆహారాన్ని బట్టి శాకాహారులు, మాంసాహారులు, ఉభయాహారులు అనవచ్చు.

ఇవి సహజంగా మొక్కలను, చిన్నచిన్న క్రిమి కీటకాలను తిని జీవిస్తాయి. అయితే కోడి లాంటి పెంపుడు పక్షుల కోసం ప్రత్యేకమైన పదార్థాలను తయారుచేస్తారు. అందువల్ల ఇప్పుడు పెంపుడు పక్షుల (pet birds) కోసం ప్రత్యేకంగా తయారుచేసిన పదార్థాలు లభ్యమవుతున్నాయి.

కాబట్టి వీటి ఆహారాన్ని కూడా తయారుచేసినవి, తయారుచేయనివి అనే రెండు రకాలుగా చూడవచ్చు.

ఉదా. తయారుచేసినవి : దాణా, కోళ్ల ఆహారం

d) పితృ, దేవతల ఆహారం (ritual) :

i)మనుష్యులు దేవతలకు, దేవతల ప్రతిమలకు ఆహారాన్ని సమర్పణ (పూజ్యనీయంగా ఏర్పాటు) చేయడం, తరువాత వాటిని గ్రహించడం లాంటివి ఉంటాయి. ఈ విధమైన ఆహారపదార్థాల నామాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : ప్రసాదం, నైవేద్యం

ii)మానవులు ప్రాణం పోయిన తరువాత స్వర్గం, నరకం లాంటి లోకాలకు వెళతారని, తరువాత మరలా జన్మిస్తారని నమ్మకం. అందువలన చనిపోయిన వారికి సంవత్సరానికి ఒక రోజు సాంవత్సరీకం అంటూ పిండ ప్రదానం చేసి శ్రాద్ధ కర్మలను నిర్వహిస్తూంటారు. ఇలా పితృదేవతల కొసగే ఆహారాన్ని ఇందులో చేర్చటం జరిగింది. ఇందులో కొన్ని ఆహారయోగ్యంగా తీసుకోవడం, మరికొన్ని తీసుకోక పోవడం ఉంటుంది.

ఉదా. : పిండం, శ్రాద్ధాన్నం

e) పౌరాణిక సంబంధి (Mythological) :

పురాణాలలో చెప్పబడిన పదార్థాలను మనం ఊహించుకోవడమే తప్ప మనం నిజంగా దర్శించలేము. అవి చాలా విలువైన, పూజ్యనీయమైన పదార్థాలుగా చెబుతుంటారు. అయితే వీటిని సహజమైన ఆహారపదార్థాలుగా వినియోగించడం ఉండదు.

ఉదా. : అమృతం

హాలహలం (ఆహారయోగ్యం కానిది, విషం)

B) ఆహారయోగ్యం కానివి (Non-Edibles) :

ఆహారంగా ఉపయోగింపక, ఇతర ఉపయోగాల కోసం ఉపయోగించేవి. వీటిని ఆహారంగా కాకపోయినప్పటికీ సేవించవచ్చు. (చూ. రేఖాచిత్రం, పుట: 145) అవి

a) సుగంధ ద్రవ్యాలు/ పదార్థాలు (aromatics),

b) ఔషధాలు (medicines

c) మత్తు పదార్థాలు (narcotics)

d) విష పదార్థాలు (poisons)

a) సుగంధ ద్రవ్యాలు/ పదార్థాలు (aromatics) : ఇవి సువాసన భరితాలైన పదార్థాలు. వీటిని మానవులు తమ దైనందిన జీవితంలో అనేక శుభ సందర్భాలలో వీటిని ఉపయోగిస్తుంటారు. ఉదా. : గంధం, చందనం

b) ఔషధాలు (medicines) : మానవులు తమ ఆరోగ్య పరిరక్షణకోసం ఉపయోగించేవి. ఉదా. : హోమియోపతి, అల్లోపతి మందులు

c) మత్తు పదార్థాలు (narcotics) : మనుష్యులు తీసుకునే మత్తుపదార్థాలు.

ఉదా. : గంజాయి, పొగాకు

d) విష పదార్థాలు (poisons) : ఇవి తీసుకుంటే ప్రాణనష్టం కలగుతుంది. అటువంటి విషపదార్థాలు ఈ విభాగంలో చెప్పడమైంది.
ఉదా. కాలకూటం, గన్నేరుపప్పు (ఇది విష పదార్థం)

v) వస్తువులు (Durables) :

వాడకం చేత తరగని వాటిని వస్తువులు అంటారు. రాళ్లూరప్పలు వస్తువులు కాకపోయినప్పటికి ఇవి అరగని సహజమైన ఘనపదార్థాలు.

ఉదా. రాళ్లురప్పలు

NON-EDIBLE +TELUGU CHARU -15

II) మనుష్య నిర్మితాలు (Artifacts) :

మనుష్యులు చేత నిర్మించబడేవి. మనుష్యులు తమ నిత్యావసరాల కోసం అనేక పదార్థాలను, వస్తువులను తయారుచేసి వాడుకోవటం జరుగుతుంది. వాటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు.

i) రసాయనాలు (chemicals),

ii) ద్రవ్యాలు (consumbles),

iii) వస్తువులు (durables).

i) రసాయనాలు (chemicals) :

సహజంగా లభ్యమయ్యే రసాయనాలను వేరే వాటితో చర్యలు జరిపించి కొత్త మిశ్రమాలు తయారుచేసి అనేకానేక అవసరాల కోసం ఉపయోగిస్తుంటారు. ఇలా మిశ్రమ రసాయనాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. మెగ్నీషియం సల్ఫేట్, సోడియం సల్ఫేట్, అమ్మోనియా సల్ఫేట్

ii) ద్రవ్యాలు (consumbles) :

వాడకం చేత తరిగేవి ద్రవ్యాలు. మనుష్యులు తమ అవసరాల కోసం వీటిని తయారుచేసుకుని ఉపయోగించుకుంటున్నారు. వీటిని ముఖ్యంగా ఆహారయోగ్యతను బట్టి చూస్తూ రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

A) ఆహారయోగ్యాలు (edibles),

B) ఆహారయోగ్యం కానివి (non-edibles).

A) ఆహారయోగ్యాలు (Edibles) :

ప్రకృతిలో సహజంగా దొరికే పదార్థాలనుండి మనుష్యులు తమకు, తమతో పాటు సహజీవనం చేస్తున్న పశుపక్ష్యాదులకు కూడా అవసరమైన ఆహారపదార్థాలను తయారు చేస్తున్నాడు. ఈ విభాగంలో మనిషి చేత తయారుకాబడుతున్న ఆహార పదార్థాలను చెప్పడం జరిగింది.

a) మనుష్య ఆహారం (Edibles of Human)

b) జంతు ఆహారం (Edibles of Animals)

c) పక్షుల ఆహారం (Edibles of Birds)

d) పితృ దేవతల ఆహారం (Rituals)

వీటికి సంబంధించిన ఉదాహరణలను పై విభాగంలో తెలుపబడ్డాయి.

B) ఆహారయోగ్యం కానివి (Non-Edibles) :

ఆహారంగా ఉపయోగింపక, ఇతర ఉపయోగాల కోసం ఉపయోగించేవి. వీటిని ఆహారంగా కాకపోయినప్పటికీ సేవించవచ్చు.

a) సుగంధ ద్రవ్యాలు/ పదార్థాలు(Aromatics)

b) ఔషధాలు(Medicines)

c) మత్తు పదార్థాలు (Narcotics)

d) విష పదార్థాలు (Poisons)

iii) వస్తువులు (Durables) :

వాడకం చేత తరగనివి వస్తువులు. ఇవి భౌతికమైన రూపం కలిగి, మానవులు మానవ అవసరాల కోసం తయారుచేసుకున్నవి (నిర్మించుకున్నవి). వీటిని మనుష్యులు ఉపయోగించే వాటిని బట్టి వాటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు. (చూ. రేఖాచిత్రం, పుట: 148) అవి

i) గ్రంథాలు (books),

ii) సాంస్కృతిక (cultural),

iii) ధారణయోగ్యాలు (asessories /garments),

iv) గృహోపకరణాలు (household),

v) స్టేషనరీ (staionery),

vi) ఉపకరణాలు (implements),

vii) వాయిద్యాలు (musical instruments),

viii) యంత్రాలు (machines),

ix) ఆయుధాలు (weapons),

x) వాహనాలు (vehicles),

xi). బాణాసంచా (fireworks),

xii) పౌరాణిక (mythological),

xiii) సాధారణ (general).

ARTIFACTS +TELUGU – CHART-16

i) గ్రంథాలు (Books) :

ఈ విభాగంలో గ్రంథాలకు సంబంధించిన విషయాలు చెప్పబడ్డాయి.
ఉదా. ఇతిహాసం, ఆయుర్వేద శాస్త్రం

ii) సాంస్కృతికమైనవి (Cultural objects) :

సంస్కృతీ సంప్రదాయాలలో భాగంగా సాధారణ వస్తువులనే అవసరాలను బట్టి వీటిని ప్రత్యేకంగా ఉపయోగిస్తారు. ఇందులో దైవపూజల కోసం ఉపయోగించేవి, ఆ సమయంలో స్త్రీ పురుషులు ధరించేవి వేర్వేరుగా ఉంటాయి. వీటిని ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అలాగే పండుగలు లాంటి వేడుకల సమయంలో అలంకరణల కోసం ఇంకా ఇతరత్రా ఉపయోగించే వస్తువులను ఈ విభాగంలో చేర్చడమైనది.

ఉదా. : కర్పూరం, సాంబ్రాణి, కుంకుమ, మొ. పూజా ద్రవ్యాలు
జంధ్యం, కంకణం, మంగళ సూత్రం

iii) ధారణయోగ్యమైనవి (Asessories) :

ధారణయోగ్యమైన వస్తువులు ఆభరణాలు లాంటివి ఈ విభాగంలో చేర్చడమైంది. కేవలం మనుష్యులకే కాక జంతువులకు కూడా ధరింపచేసే వస్తువులు ఉన్నాయి. ఈ విధంగా చూసినప్పుడు వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

1) మనుష్య ధారణయోగ్యాలు (human related),

2) జంతువుల ధారణయోగ్యాలు (animal related).

1) మనుష్యధారణ యోగ్యాలు (Human related) :

మానవులు ధరించే దుస్తులు, ఆభరణాలు ఈ విభాగంలో చేరతాయి. ఇవి సంస్కృతిలో ఒక భాగం. మానవులు నాగరికతను అభివృద్ధితో పాటు ఇవి నిర్మించబడి, వీటి వినియోగం కూడా పెరిగింది. ఇవి మానవ దేహాన్ని సంరక్షించడంతో పాటు, అందాన్ని కలిగిస్తాయి. అవి

i) వస్త్రాలు (clothes) : మరలా ఇందులో సహజంగా గృహ అవసరాల కోసం ఉపయోగించేవి, స్త్రీ పురుషులు ధరించే వస్త్రాలు విభిన్నాలు. కనుక వాటి వరకు వేర్వేరుగా చెప్పుకోవలసి ఉంది. ఇవి దాదాపుగా వస్త్ర నిర్మితాలు.

ఉదా. : స్త్రీలు ధరించేవి : చీర, జాకెట్టు
పురుషులు ధరించేవి : పంచ, చొక్కా

ii) ఆభరణాలు (ornaments) : మానవులు సొగసుగా/అందంగా కనిపించడానికి అలంకారణార్థం ఉపయోగించే వస్తువులే ఆభరణాలు. ఇవి కలవ, గాజు, పూస, మణి మాణిక్య లోహ నిర్మితాలు. అయితే ఇందులో పురుషులు, స్త్రీలు ఉపయోగించే ఆభరణాలలో కొన్ని ఒకే రకమైనప్పటికీ, మరికొన్ని వేర్వేరుగా ఉంటాయి. వాటిని ప్రత్యేకంగా చెప్పకోవాలి.

ఉదా. : రత్నాలహారం, పజ్రపుటుంగరం

2) జంతువుల ధారణయోగ్యాలు (Animal related): మనుష్యేతర జంతువులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం కొన్ని వస్తువులను తొడుగుతారు. ఆ వస్తువులను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. : ముక్కుతాడు, చిక్కం, జీను

iv) గృహోపకరణాలు (Household articles) :

మానవులు ఇంటికి, ఇంటిలో ఉపయోగించే వస్తువుల జాబితాను ఈ విభాగంలో చేర్చడమైనది.

ఉదా. : గిన్నె, కుర్చీ, సోఫా, మంచం

v) స్టేషనరీ (Staionery) :

ఆఫీసులో ఉపయోగించే వస్తువుల జాబితాను ఈ విభాగంలో చేర్చడమైనది.

ఉదా. : కలం, కాగితం, పిన్ను, రబ్బరు

vi) ఉపకరణాలు (Implements) :

పనులు సులభంగా చేయడానికి మానవులు వివిధ రకాలైన వస్తువులను ఉపయోగిస్తారు. వీటిని అవసరాలకనుగుణంగా అనేక రకాలుగా తయారుచేస్తారు. వివిధ పనులకు ఉపయోగించే పరికరాలు, పనిముట్లను ఈ విభాగంలో చేర్చడమైనది.

ఉదా. : నాగలి, పొలుగు, పార

vii) వాయిద్యాలు (Musical Instruments) :

సంగీతానికి ఉపయోగించే వాయిద్య పరికరాలను ఈ విభాగంలో చేర్చడమైనది. ఇవి కలప, జంతువుల చర్మం, లోహతంత్రులు మొదలైన వాటితో వివిధ ఆకారాలతో నిర్మించబడి, వీనులవిందైన ప్రత్యేకమైన శబ్దతరంగాలను కలిగిస్తాయి.

ఉదా. : వీణ, తంబుర, డోలు, సన్నాయి

viii) యంత్రాలు (Machines) :

వివిధ అవసరాల కోసం మానవులు తన పనిని సులభతరం చేసుకోవడానికి నిర్మించినవి. ఇవి ఆయిలు (oil), వాయువు (gas), విద్యుత్తు (current) మొదలైన వాటితో పని చేస్తాయి.

ఉదా. : కంప్యూటరు, కాలెక్యులేటరు, జనరేటరు

ix) ఆయుధాలు (Weapons) :

మానవులు తమ ప్రత్యర్థుల నుండి రక్షించబడడం కోసం, శత్రువులను ఎదుర్కొనడానికి లేక పోరాడడానికి ఉపయోగించే పరికరాలే ఆయుధాలు. వీటిని ఈ విభాగంలో చేర్చడమైనది. ఇవి దాదాపుగా లోహ నిర్మితాలు. అయితే పట్టుకునేందుకు ఆధారంగా చెక్కతో చేసిన వాటిని కూడా ఉపయోగిస్తారు. ఇవి పదునుగా ఉండి కోయడానికి, నరకడానికి అనువుగా ఉంటాయి. మరికొన్ని పేలుడు స్వభావాన్ని కలిగి ఉంటాయి. వీటిలో కొన్ని కేవలం మారణాయుధాలుగా ఉపయోగపడుచుండగా, మరికొన్ని ఇతరత్రా అవసరాలుగా కూడా ఉపయోగపడుతున్నాయి. వీటిని ఉపయోగించే తీరు భిన్నంగా ఉంటుంది.

ఉదా. : కత్తి, ఈటె, బాణం, పిస్తోలు ...

పురాణ సంబంధి (Mythological) :

వజ్రాయుధం, ఆగ్నేయాస్త్రం, పాశుపతాస్త్రం లాంటివి పురాణాలలో కనిపించే ఆయుధాలు.

x) వాహనాలు (Vehicles) :

మానవులు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి సులువుగా వెళ్లడానికి లేక ఏవైనా సామాగ్రిని తరలించడానికి అనుగుణంగా నిర్మించబడినవి. మరికొన్ని వ్యవసాయోపగకాలు.

ఇందులో కొన్ని స్వయంచోదకాలు. మరికొన్ని పరచోదకాలు. స్వయం చోదకాలు నూనెలు (oil), వాయువు (gas), విద్యుత్తు (current) మొదలైన వాటిని ఇంధనంగా గ్రహించడం వలన చలనశక్తిని కలిగిఉంటాయి. అయితే వీటిని నియంత్రించడానికి మానవ అవసరం ఉంటుంది. ఇక పరచోదకాలు మాత్రం మనుషులు, జంతువుల సహాయంతో నడుస్తాయి. వీటికి ఇంధన అవసరం ఉండదు.

వీటి గమనానికి కొన్నింటికి ప్రత్యేకమైన మార్గాలుండాలి, మరికొన్నింటికి ప్రత్యేకమైన మార్గాలు లేక పోయినా ఇవి నడవగలవు.

అయితే వీటి గమన మార్గాన్ని బట్టి ఈ క్రింది విధంగా చూడవచ్చు. అవి

1. భూ గమనం (terrestrial),

2. జల గమనం (aquatic),

3. ఆకాశ గమనం (Spatial/sky/space).

మరలా వీటిని స్వయం చలనం కలిగినవి, స్వయంచలనం లేనివి అని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

1. భూ గమనం (Terrestrial related) : ఇవి కేవలం భూమిమీద మాత్రమే సంచరిస్తాయి. వీటిలో కొన్నింటికి ప్రత్యేకమైన మార్గాల అవసరం ఉంది. మరికొన్ని రోడ్లమీద, లేక సహజమైన దారుల మీద కూడా నడవగలవు.

ఉదా. : a) స్వయం చలనం లేనివి : సైకిలు, రిక్షా, ఎద్దులబండి

b) స్వయం చలనం కలిగినవి : స్కూటరు, కారు, బస్సు, రైలు

2. జల గమనం (Aquatic related) : ఇవి కేవలం నీటిలో మాత్రమే సంచరిస్తాయి. వీటిలో కొన్నింటికి ప్రత్యేకమైన మార్గాల అవసరం ఉంది. మరికొన్ని సహజంగా నీటిలో నడవగలవు.

ఉదా. : a) స్వయం చలనం లేనివి : బల్లకట్టు, నావ

b) స్వయం చలనం కలిగినవి : పడవ, ఓడ, నౌక

3. ఆకాశ (అంతరిక్ష) గమనం (Spatial/sky) : ఇవి కేవలం ఆకాశంలో మాత్రమే సంచరిస్తాయి. వీటిలో కొన్నింటికి ప్రత్యేకమైన మార్గాల అవసరం ఉంది. మరికొన్ని రోడ్లమీద, లేక సహజమైల దారుల మీద కూడా నడవగలవు.

ఉదా. : స్వయం చలనం కలిగినవి: విమానం, హెలికాప్టరు

xi) బాణాసంచా (Fire works) :

ఏదైనా పేలుడు స్వభావాన్ని, మండి బూడిదయ్యే స్వభావాన్ని కలిగినవి. అనేక రంగులతో వెలిగి, పొగను, శబ్దాన్ని కలిగించి పేలి బూడిదవుతాయి. వీటిలో కొన్ని పేలి, పెద్దపెద్ద శబ్దాలను కలిగిస్తాయి. మరికొన్ని ఆకాశంలోకి వెళ్లి రంగులను విరజిమ్ముతాయి, మరికొన్ని రంగులను విరజిమ్మి పేలతాయి. దాదాపుగా వీటిని మానవులు సంతోషాన్ని వ్యక్తపరిచే సమయంలో వీటిని వాడతారు.

ఉదా. : మతాబులు, చిచ్చుబుడ్డి, తారాజువ్వ

xii) పౌరాణిక (Mythological) :

పురాణాల్లో అనేక రకాల వస్తువులు మనకు కనిపిస్తున్నాయి. అవి ఒక్కొక్కటి ఒక్కొక్క విశిష్టతను సంతరించుకొని ఉంటాయి. ఇవి మానవ నిర్మాణ అసాధ్యాలు.

ఉదా. : అక్షయపాత్ర

xiii) సాధారణ (General) : వస్తు సముదాయం అనంతం. అయితే పై విభాగాలలోనే వస్తు సముదాయం అంతా ఇమడదు. అయితే నేను తీసుకున్న పదాలను పై విభాగాలలోకి ఇమిడాయి. అందువలన వాటిని ఆయా విభాగాల్లోకి చేర్చడమైంది. వాటిలోకి రాని వస్తువులు ఈ సాధారణ విభాగంలో చేర్చవచ్చు.

3.1.1.2.2.2. ద్రవ పదార్థాలు (LIQUIDS)

ద్రవ పదార్థాలను కూడా రెండు రకాలుగా చెప్పవచ్చు. (చూ. రేఖాచిత్రం, పుట: 154) అవి

I) సహజమైనవి (Natural),

II) మానవ నిర్మితాలు (Artifacts),

I) సహజమైనవి (Natural) : ద్రవ పదార్థాలలో కూడా సహజమైన వాటిని ఈ క్రింది విధంగా చెప్పవచ్చు. అవి

i) జీవసంబంధమైనవి (bilogical),

ii) రసాయనాలు (chemicals),

iii) నూనెలు (oils).

iv) నూనెలు కానివి (non-oils).

i) జీవసంబంధమైనవి (Bilological) :

జీవుల శరీరం నుండి ఏవో కొన్ని ద్రవాలు/స్రవాలు బయటకు ఉత్పన్నమవుతూనే ఉంటాయి. ఇందులో కొన్ని లోపల ఉండడం వలన, మరికొన్ని బయటకు తోయబడడం వలన జీవులకు ఉపకారిగాను ఉంటున్నాయి.

ఈ ద్రవపదార్థాలు కొన్ని శిశువులకు ఆహారంగానూ, జీవులు జీవించడం కోసం, మరికొన్ని శరీరంలోని వ్యర్థపదార్థాలను బయటకు పంపడం కోసం ఇలా అనేక రకాలుగా ఉపయోగపడుతున్నాయి.

కాబట్టి ఈ విధంగా చూస్తున్నప్పుడు వీటిని రెండు రకాలుగా చెప్పవచ్చు...

liquids – Telugu – (chart-17)

జీవసంబంధమైనవి రెండు రకాలుగా చెప్పవచ్చు.

a) ఉపయోగకాలు (useful)

b) విసర్జనాలు (un-useful (excretions))

a) ఉపయోగకాలు / మైనవి (Useful) :

జీవుల శరీరం నుండి ఉత్పన్న మై, తమ సంతానానికి ఇతర జీవులకు ఆహారయోగ్యం అవుతున్నాయి. సహజంగా క్షీరదాలు తమ సంతానానకి పాలిచ్చి పెంచుతాయి. క్షీరదాలనగా మనుష్యులు, జంతువులు. సహజంగా ఈ ద్రవపదార్థం ఆడవాటినుండి ఉత్పన్నమవుతుంది. మనుష్యుల నుండి వచ్చేవి తమ సంతానానికే ఆహారమవుతున్నాయి. కాగా జంతువులనుండి లభ్యమయ్యేవి వాటి సంతానంతో పాటు మానవాళికి కూడా ఆహారయోగ్యమవుతున్నాయి.

ఇవి జీవుల నుండి ఉత్పన్న మైనా కేవలం ఆహారంగానే ఉపయోగపడుతున్నాయి. వీటిలోని జీవకణాలు వేరే జీవులకు ప్రాణాధారం కావడంలేదు. ఇది కేవలం జీవులనుండి కొన్ని ప్రత్యేక సమయాల్లో ఉత్పన్నమయ్యే ఆహారపదార్థమే. ఇవి లేకపోవడం చనిపోవడం లాంటివి ఏమీ జరుగవు. దీనికి ప్రత్యేకంగా జీవపదార్థాల లక్షణాలు కనిపించడం లేదు. కనుక ఈ పదార్థాన్ని నిర్జీవపదార్థాలలో చేర్చడమైంది.

ఉదా. : పాలు (ఇవి స్త్రీలలో, ఆడ క్షీరదజంతువులలో ఉత్పన్నమవుతాయి)

b) విసర్జనాలు (un-useful (Excretions)) :

జీవుల శరీరం నుండి ఏవో కొన్ని ద్రవాలు/స్రవాలు బయటకు ఉత్పన్నమవుతూనే ఉంటాయి. ఈ ద్రవపదార్థాలు శరీరంలోని వ్యర్థపదార్థాలను బయటకు పంపడం కోసం ఉపయోగపడుతున్నాయి. ఇవి బయటకు విసర్జించబడడం వలన జీవులకు ఉపకారిగా ఉంటున్నాయి.

ఈ విసర్జనాలు మనుష్యులలోను, జంతువులలోను ఉత్పన్నమయ్యేవాటిని బట్టి వీటిని ప్రత్యేకంగా చెప్పవలసి వస్తుంది. వీటిని ఈ విధంగా చూడవచ్చు.

1. మనుష్య సంబంధి (human related),

2. జంతు సంబంధి (animal related),

3. వృక్ష సంబంధి (plant related).

1. మనుష్య సంబంధి (Human related) :

మనుష్యులలో విడుదలయ్యే విసర్జనాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది. ఇవి స్త్రీలకు, పురుషులకు సంబంధించిన విసర్జనాలు

ఉదా. మూత్రం, చెమట, చీము

a) స్త్రీ పురుషులను బట్టి ఈ వ్యర్థాలు వేర్వేరుగా ఉంటాయి. ఆడ వారిలో ఏర్పడే వ్యర్థాలు మగవారిలో ఏర్పడవు. పురుషులలో ప్రత్యేకంగా విసర్జించబడే ద్రవ విసర్జనాలు ఏమీ లేవు. కాని ప్రత్యేకించి స్త్రీలలోనే విడుదలయ్యే ప్రత్యేకమైన విసర్జనాలున్నాయి.

b) స్త్రీలసంబంధి (Female related) :

స్త్రీలల్లో ప్రత్యుత్పత్తి అవసరాల కోసం అండం విడుదలవుతుంది. స్త్రీలలోని అండం, శుక్రకణంతో కలిసి ఫలదీకరణం చెందుతుంది. అలా ఫలదీకరణం చెందని అండాలు మృతిచెంది ప్రతినెలా స్త్రీలనుండి ముట్టురూపంలో బయటకు విసర్జించబడుతుంది. ఇవి స్త్రీలనుండి వచ్చే ప్రత్యేక విసర్జకం.

వీటికి జీవం ఉండదు. కనుక వీటిని నిర్జీవాలలో చేర్చి, వీటికి సంబంధించిన వాచకాలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. ముట్టునెత్తురు, రజస్సు

2. జంతు సంబంధి (Animal related) :

జంతువులు విసర్జించే విసర్జక ద్రవపదార్థాలు ఈ విభాగంలో చెప్పడం జరిగింది.
ఉదా. మూత్రం, గోపంచకం (గోవు మూత్రం)

3. వృక్ష సంబంధి (Plant related) :

వృక్షాల్లో ప్రతి భాగం ఏదో ఒక విధంగా మానవాళికి ఉపయోగపడుతుంది. వృక్షాల నుండి ఏవో కొన్ని స్రవాలు బయటకు ఉత్పన్నమవుతూనే ఉంటాయి. ఇలా వృక్షాలనుండి కూడా వ్యర్థాలు బయటకు విసర్జించబడతాయి. ఇవి వ్యర్థా లైనప్పటికీ ఇతర అవసరాల నిమిత్తం మానవులకు ఉపయోగపడుతున్నాయి. వీటిని ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. పాలు, జిగురు, సొన

ii) రసాయనాలు (Chemicals) : ఇవి రసాయన ద్రవ పదార్థాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. క్లోరోఫామ్, సల్ఫ్యూరిక్ యాసిడ్, ఇథైల్ ఎసిటేట్

iii) నూనెలు (Oils) : ద్రవ పదార్థాలలో ఇవి ప్రత్యేకమైనవి. కొన్ని జిడ్డు స్వభావాన్ని కలిగి ఉంటాయి. కొన్నిఉష్ణజనకాలుగా మరికొన్ని ఉష్ణవాహకాలుగా పనిచేస్తూంటాయి. వీటిలో కొన్ని మానవునికి ఆహారయోగ్యాలుగా కాక ఇంధనంగా ఉపయోగపడుతున్నాయి. అవి

a) ఆహారయోగ్యాలు (Edibles) : ప్రకృతిని నుండి నేరుగా ఆహారంగా ఉపయోగపడే నూనె పదార్థాలు లేవు.

b) ఆహారయోగ్యాలు కానివి (Non-Edibles).

ఉదా. పెట్రోలు, డీజిలు, కిరసనాయిలు

iv) నూనెలు కానివి (Non-Oils) : ఇవి నూనెలు కాని సహజమైన ద్రవపదార్థాలు. నీరులాంటివి. ఇవి ప్రకృతి సిద్ధమై మానవాళికి అనేక రకాలుగా ఉపయోగపడుతున్నాయి. ప్రధానంగా ఆహారయోగ్యంగా వీటిని ఈ విధంగా చూడవచ్చు.

a) ఆహారయోగ్యాలు (Edibles) : త్రాగడానికి యోగ్యమైన సహజద్రవాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. నీరు

b) ఆహారయోగ్యాలు కానివి (Non-Edibles) : ప్రకృతి సహజమై ఆహారయోగ్యం కాని ద్రవపదార్థాలను ఈ విభాగంలో చెప్పడమైంది. వీటికి మంచి, చెడు అనే లక్షణాలు వాడడం వలన వీని ఉపయోగాన్ని చెప్పవచ్చు.

ఉదా. మురుగునీరు

II) మనుష్య నిర్మితాలు (Artifacts) :

ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ద్రవ పదార్థాలే కాకుండా మనుష్యుల తమ అవసరాల కోసం ప్రకృతిలోని అనేక ముడిసరుకులను ఉపయోగించి మరలా తయారు చేసుకుంటారు. ఇటువంటి మనుష్యులచే తయారుచేయబడిన ద్రవ పదార్థాలను ఈ విభాగంలో చెప్పడమైంది. వాటిని కూడా ఈ విధంగా చూడవచ్చు. అవి

i) రసాయనాలు (Chemicals),

ii) నూనెలు (Oils),

iii) నూనెలు కానివి (Non-oils).

i) రసాయనాలు (Chemicals) : ఈ రసాయన ద్రవ పదార్థాలను మనుష్యులు అనేక అవసరాల కోసం ఉన్న రసాయనాలను అనేక రసాయనిక చర్యల ద్వారా మరికొన్ని రసాయనాలను తయారుచేస్తారు.

ఉదా. సల్ఫ్యూరిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్

ii) నూనెలు (Oils) : మనుష్యులు తమ అవసరాల కోసం అనేక రకాల ద్రవ పదార్థాలను ఉపయోగిస్తుంటారు. వీటిని దాదాపు వృక్ష జాతులనుండి, అనేక రకాల ధాన్యపుగింజల నుండి తయారుచేస్తారు. వీటిని ప్రధానంగా ఆహారం కోసం ఉపయోగిస్తాం. ఇంకా ఇతర అవసరాల కోసం కూడా ఉపయోగిస్తారు. ఇటువంటి వాటిని ఈ విభాగంలో చేర్చడమైంది.

a) ఆహారయోగ్యాలు (Edibles) ఉదా. శెనగనూనె, వనస్పతి నూనె, కొబ్బరి నూనె

b) ఆహారయోగ్యాలు కానివి (Non-Edibles). ఉదా. వేపనూనె

iii) నూనెలు కానివి (Non-Oils) : వృక్ష జాతులనుండి నూనెలు కాకుండా సహజంగా వచ్చే ద్రవాలు, పండ్ల రసాలు మొదలగునవి ఆహారయోగ్యాలవుతున్నాయి. ఇంకా ఇవి కాక అనేక రకాల ద్రవాలు వస్తూంటాయి. వాటితో అనేక రకాల ఉత్పత్తులను తయారుచేస్తుంటారు.

a) ఆహారయోగ్యాలు (Edibles) : ఉదా. చెరకురసం, మామిడి రసం

b) ఆహారయోగ్యాలు కానివి (Non-Edibles) : ఉదా. జిగురు, రబ్బరుపాలు

3.1.1.2.2.3. వాయు పదార్థాలు (GAS) :

ఘన, ద్రవ పదార్థాలు కానివి వాయు పదార్థాలు. వీటికి భౌతికమైన రూపం లేదు. కనుక వీటిని దర్శించలేము. వీటిని స్పర్శ ద్వారా తెలుసుకోగలుగుతాము. వీటిలో కొన్నింటిని వాసన ద్వారా తెలుసుకోగలుగుతాము. (చూ. రేఖాచిత్రం, పుట: 159)

వాయు పదార్థాలను కూడా రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి

I. సహజమైనవి (Natural),

II. నిర్మితమైనవి (Artifacts).

I. సహజమైనవి (Natural) :

మనుష్య నిర్మితం కాక ప్రకృతి సిద్ధమైనవి. ఈ సహజమైన వాయువులను మూడు రకాలుగా చెప్పవచ్చు. అవి

1. జీవసంబంధమైనవి (Biological),

2. రసాయనాలు (Chemical).

3. రసాయనాలు కానివి (Non-chemical).

Gas objects – Telugu – (chart-18)

1. జీవసంబంధమైనవి (Biological) :

జీవుల దేహంలో ఉన్న వ్యర్థ మైన గాలి పాయువు ద్వారా విసర్జింపబడుతుంది. ఇది వ్యర్థమైనది. దీనివలన జీవి శరీరానికి ప్రత్యేకమైన ప్రయోజనం ఉండదు. ఇది పోవడమే జీవికి ఉపయోగం.

ఉదా. అపానవాయువు

2. రసాయనాలు (Chemicals) : సహజమైన రసాయన వాయువులను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. ఆక్సిజను

3. రసాయనాలు కానివి (Non-chemicals) : రసాయనాలు కాని సహజమైన వాయువులను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. గాలి, వాయువు

II. నిర్మితమైనవి (Artifacts) :

ఇవి ప్రకృతి సిద్ధమైనవి కాక, మనుష్యుల అవసరాల కోసం, మనుష్యులు చేసే వ్యాపారాలతో నిర్మితమై ఉన్నది.

1. రసాయనాలు (Chemicals),

2. రసాయనాలు కానివి (Non-Chemicals).

1. రసాయనాలు (Chemicals) : ఇవి రసాయనిక చర్యల ద్వారా తయారు చేసేవి. ఈ రసాయన వాయువులను అనేక అవసరాల కోసం ఉపయోగిస్తారు. మనుష్యులు అనేక రసాయన ప్రక్రియల ద్వారా తయారుచేసిన రసాయన వాయువులను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. నైట్రోజను, హైడ్రోజను

2. రసాయనాలు కానివి (Non-Chemicals) : ఇవి రసాయనాలుగా కాక, ఇతర అవసరాల కోసం మనుష్యులు తయారుచేసేవి. పశువుల విసర్జనమైన పేడ మొదలైనవాటినుండి, ఇంకా వేర్వేరు పదార్థాలనుండి వీటిన తయారుచేసి ఇంధనంగాను ఇంకా ఇతరత్రా అవసరాల కోసం ఉపయోగిస్తారు. కర్మాగారాలనుండి వచ్చే పొగలాంటి వాటిని కూడా ఈ విభాగంలోనే చేర్చడమైంది.

ఉదా. మార్ష్ గ్యాస్, గోబర్ గ్యాస్.

3.1.2.0. అమూర్త వాచకాలు (Abstract Nouns)

"A man whose meaning is a general mental concept, rather than a physical object. Ex. beauty, happiness, deceit, history, size. This term is also commonly extended to nouns denoting events, like explosion, murder and destruction." (Trask, R.L. 1997 : 2)

'దేని అర్థాన్ని మనిషి భౌతిక పదార్థంగా కాక, సాధారణంగా మానసిక భావన యందు కలిగి ఉంటాడో అవి అమూర్త వాచకాలు. ఉదా. : అందం, సంతోషం, చరిత్ర, పరిమాణం. ఈ పదం సాధారణంగా హత్య, కరువుకాటకాలు లాంటి సంఘటనలకు కూడా ఉపయోగించబడుతుంది.' (Trask, R.L. 1997 : 2)

ఇంద్రియ గోచరం కాని గుణ స్వభావాలను తెలిపేవి (గుణ) అమూర్త వాచకాలు. వీటినే భావవాచకాలు అని కూడా అంటారు.
ఉదా : మనసు, హృదయం, మంచితనం మొదలైనవి.

ఇవి భౌతికమైన రూపాన్ని కలిగి ఉండక, కేవలం భావనల పైనే ఆధారపడి ఉంటాయి. ఈ భావనలు వ్య క్తిని బట్టి, వ్య క్తి దృష్టిని బట్టి మారుతూ ఉంటాయి. మరికొన్ని వ్య క్తి దృష్టిని బట్టి మారక నిర్ది ష్టంగా ఉన్నప్పటికీ, వాటికి భౌతికమైన ఆకారం ఉండదు. కనుక వీటికి స్థిరత్వం ఉండదని చెప్పవచ్చు. ఇటువంటివి అన్నీ అమూర్తాలు. (చూ. రేఖాచిత్రం, పుట: 163)

అమూర్త వాచకాలను (Abstract Nouns) ఈ క్రింది విధంగా చూడవచ్చు.

1) బౌద్ధికమైన (Cognition)

2) లక్షణాలు (Qualities)

3) నైపుణ్యాలు (Skills)

4) ఆదర్శవిషయాలు (Ideals)

5) కాంతిగతవాచకాలు (Light)

6) వర్ణవిశేషాలు/రంగులు (Colours)

7) రుచులు (Tastes)

8) దిశలు/దిక్కులు (Directions)

9) స్థితి (State)

10) కాలగత (Temporal)

11) గణనీయాలు/గణాంకాలు (Quantifier)

12) సంఘటనలు (Events)

13) చర్యలు (Actions)

14) విధానం (Process)

15) ధ్వనులు/ధ్వన్యనుకరణాలు (Onamatopeic/ Sounds)

16) మనుష్య సంబంధి (Human related)

17) పరిభాష (Terminology)

3.1.2.1. బౌద్ధికమైనవి (Cognition)

సృష్టిలో ప్రతిదీ ఇంద్రియ గోచరం కాదు. ఇంద్రియ గోచరం కాక, కేవలం బుద్ధితో మాత్రమే గ్రహించగలిగే వాటిని ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : కల్పన, ఊహ, అందం

3.1.2.2. లక్షణాలు (Qualities)

సృష్టిలో ప్రతి వస్తువు కొన్ని ప్రత్యేక స్వరూప స్వభావాలను కలిగి ఉంటాయి. వీటి వలన అవి మిగతా వాటికంటే భిన్నంగా ఉండి వాటి ప్రత్యేకతను చాటుకుంటాయి. ఇలా ఏవైనా వస్తువుల ఆకార, రూప, గుణ స్వభావాలను తెలిపే లక్షణ వాచకాలు ఈ విభాగంలో చెప్పబడినవి.

ఉదా. : మంచి, చెడు

3.1.2.3. నైపుణ్యాలు (Skills)

ఏదైనా పనిని చేయడానికి ఆ పనికి సంబంధించి శ్రద్ధా, సామర్థ్యాలు, మెలకువలు అవసరం. వీటి వలన ఆ పనులు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటాయి. ఇలా ఏవైనా పనులు చేయడానికి అవసరమైన/చూపించే సామర్థ్యాలే నైపుణ్యాలు. ఇలాంటి నైపుణ్యాలకు సంబంధించిన వాచకాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : నేర్పు, నైపుణ్యం, పనితనం, నేర్పరితనం

ABSTRACT –MAIN CHART-3

3.1.2.4. ఆదర్శాలు (Ideals)

(ఆదర్శమనబడే భావన. ఏదైతే ఒక ప్రామాణిక లేదా రూపం లేదా శ్రేష్ఠతయైనటువంటిది.) ఏదైనా ఒక స్థిరమైన ప్రామాణికతను, శ్రేష్ఠతను కలిగి ఆదర్శమనబడే భావనలు కలిగి ఉన్నవి. ఇవి అందరికి ఆదర్శవంతమై ఆచరణనీయమైనవి. ఇటువంటి ఆదర్శవంతమైన విషయాలకు సంబంధించిన పదాలను ఈ విభాగంలో చేర్చడం జరిగింది.

ఉదా. : న్యాయం, ధర్మం, చట్టం, తీర్పు

3.1.2.5. కాంతిగత వాచకాలు (Light)

కాంతి దృగ్గోచరం. దీపపు కాంతి, సూర్యకాంతి, ఆకాశంలో మెరుపులు మనం చూడగలుగుతాము. కంటితో చూసినప్పటికిని ఎలా ఉందో చెప్పడం కష్టం. అలాగే వస్తువుల యందు ఆశ్రితమైన కాంతి బౌద్ధికమైనది. ఇలా వస్త్వాశ్రితమై ఉన్న కాంతిని, మెరుపును బుద్ధితో మాత్రమే గ్రహించగలుగుతాము. ఈ కాంతిగత వాచకాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : వెలుగు, ప్రకాశం, మెరుపు, కాంతి, చీకటి, నీడ, ఛాయ

3.1.2.6. వర్ణ విశేషాలు/రంగులు (Colours)

ఇవి దృగ్గోచరం. అయితే వీటికి ప్రత్యేకమైన స్థితి లేదు. ఇవి వస్త్వాశ్రయాలు. వస్తువు యొక్క వెలుగే మనకు వర్ణవిశేషంగా గోచరిస్తుంది. ఇప్పుడు రసాయన మిశ్రమాలతో ఈ రంగులను తయారుచేసి అనేక రకాలుగా ఉపయోగిస్తున్నారు. ఏ పదార్థాలలో వీటిని కలిపితే అవి ఆ రంగులో కనిపిస్తాయి, ఆ (ఘన, ద్రవ, వాయు) స్థితిలోకి మారతాయి. కొన్ని స్థిరీకరించిన వర్ణ విశేషాలు తప్ప మిగతా వర్ణాల (రంగుల)ను భిన్నంగా చూస్తుంటాం.

ఇవి కూడా భావనలే. వర్ణ విశేషాన్ని వస్తువునాశ్రయించి ఉన్నప్పుడు మాత్రమే చూడగలము, చూపగలము. కాని విడిగా చూడలేము, ఎలా ఉందో చెప్పడం కష్టం. కనుక వస్తువునాశ్రయించి ఉన్న వెలుగు (కాంతి) విశేషమే వర్ణం (రంగు) అనవచ్చు. ఇవి కూడా బౌద్ధికమైనవి. కాని వస్త్వాశ్రయమై ఉన్నప్పుడు గుర్తించడం జరుగుతుంది. ఈ విభాగంలో వర్ణాలకు సంబంధించిన వాచకాలను చెప్పడమైనది.

ఉదా. : ఎరుపు, పసుపు, తెలుపు

3.1.2.7. రుచులు (Tastes)

నాలుక ద్వారా మాత్రమే గ్రహించగలిగే ఒక భావనే రుచి. కనుక ఇవి జిహ్వాగ్రాహకాలు. ఈ రుచులను మానవులు తమ నాలుక ద్వారానే గ్రహించి తెలుసుకోగలుగుతారు. వీటి గురించి ఇతరులకు తెలియజేసినప్పటికీ వారు కూడా వాటిని అస్వాదించినపుడు మాత్రమే తెలుసుకోగలుగుతారు. కనుక ఇవి నోటి ద్వారా తెలుసుకునే భావనలే. ఇవి మొత్తం ఆరు రకాలు

అని చెబుతున్నా, ఇవి సంఖ్యాపరంగా తక్కువే. అయినా ఈ రుచులను తెలిపే వాచకాలను ప్రత్యేక విభాగంగా చేర్చడమైంది.

ఉదా. : తీపి, పులుపు, వగరు, చేదు

3.1.2.8. దిశలు/దిక్కులు (Directions)

మానవులు తమ దిశ, గమనాలను సులువుగా నిర్దేశించడం కోసం (తెలుసుకోవడం కోసం) సూర్యుని గమనాన్ని బట్టి ఏర్పరచుకున్నవి. వీటికి భౌతికమైన రూపం ఉండదు. ఇవి భావనలే. సూర్యుని గమనాన్ని బట్టి ఏర్పరచినవి కనుక ఒకరు సూచించిన దిశ మరొకరికి అదే దిశ కాకపోపచ్చు. వీటిని సూర్యునిరాకను బట్టి, వీటి కోసం తయారుచేసుకున్న ప్రత్యేక యంత్రమైన దిక్సూచిని బట్టి మాత్రం గమనించగలం.

సముద్రాలలో ప్రయాణించే వారు ఈ దిక్సూచి సహాయంతోనే దిక్కులను నిర్దేశించుకొని గమ్యాన్ని చేరుకుంటారు. అలాగే మనం నిలబడి చూసే స్థానం, ఒక చోటనుండి చూస్తే ఒక దిశ, మరో స్థానం నుండి చూస్తే వారికి అది వేరే దిక్కుగాను గోచరమవ్వవచ్చు. కనుక ఇవి ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. కనుక ఇవి కూడా తెలుసుకునే భావనలే తప్ప వీటిని దర్శింపచేయలేము. వీచి సంఖ్య తక్కువే అయినప్పటికీ ఈ దిగ్వాచకాలన్నీ ఈ విభాగంలో ఉంటాయి.

ఉదా. : తూర్పు, పడమర, ఈశాన్యం, ఆగ్నేయం

3.1.2.9. స్థితి (State) (చూ. రేఖాచిత్రం, పుట: 166)

ఏ పదార్థ స్థితి ఒకేలా ఉండదు. వాటిలోని కణజాల నిర్మాణం భిన్నంగా ఉండుటవలన వాటికి స్థిరత్వం, చలనం, తేలికగా ఉండడం అనే లక్షణాలు కలిగి ఉంటాయి.

I) భౌతిక స్థితి (Physical State) :

i) ఘన (Solid) : ఇవి స్థిరమైన రూపాన్ని కలిగి, కదలిక లేనివి. ప్రయత్నం చేతనే వీటిని కదిలించగలం.

ఉదా. : రాయి, వస్తువులు ఇవన్నీ ఘనస్థితిలో ఉంటాయి.

ii) ద్రవ (Liquid) : ఇవి ఘన స్థితిలో స్థిరంగా ఉండక, చలనం కలిగి ప్రవాహించే తత్త్వం కలిగినవి. ఈ స్థితిలో ఉన్న పదార్థాలు మెరక నుండి పల్లానికి చలనం కలిగి ఉంటాయి.

ఉదా. : నీరు, పెట్రోలు లాంటివి ద్రవపదార్థాలు.

Abstract + STATES – TELUGU – (chart-21)

iii) వాయు (Gas) : ఇది ఘన, ద్రవ స్థితి కంటే భిన్న మైనది. ఇందులో కణజాలం అమరిక భిన్నంగా ఉండడం వలన తేలికగా ఉండి వ్యాపించే గుణాన్ని కలిగి ఉంటాయి. ఉదా. : గాలి

II) జైవిక స్థితి/ జీవ స్థితి (Biological State) : జీవపరిణామ దశలు, జీవులకు సంబంధించిన స్థితులు ఈ విభాగంలో చెప్పబడినవి. ఇవి కూడా భావనలే. వీటిని గ్రహించడమే కాని వీటికి భౌతిక రూపం ఉండదు.

ఉదా. : బాల్యం, కన్నెరికం, ఆడతనం, మగతనం

III) మానసిక స్థితి (Mental State) : మనస్సు అనేక భావనలను కలిగి ఉంటుంది. ఈ కనుక వీటి శరీర నిర్మాణ వ్యవస్థ అన్నింటిలో ఒకేలే ఉండక చాలా భిన్నంగా ఉంటుంది. వీటిని మానసికంగా భావించడమే తప్ప, వీటిని పంచేంద్రియాలలో దేనిద్వారాను గుర్తించలేము. ఇవి వ్యక్తిగత భావనలు.

ఉదా. : అలసట, ఉద్వేగం, కోపం

IV) సాంఘిక/సామాజిక స్థితి (Social state) : సమాజంలో ఉన్న స్థితిగతులకు సంబంధించిన వాచకాలు ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : కోలాహలం, గందరగోళం, అలజడి

V) రోగాలు (Diseases) : ప్రతి జీవికి దేహంలో నిత్యం జరిగే క్రియలు జరగకపోయినా, వేటివల్లనైనా ఆటంకం కలిగినా, దేహం తన సహజ స్థితిని కోల్పోయి అస్వస్థతకు లోనవుతుంది. దీని వలన సహజంగా జరిగే శారీరక చర్యలకు అవరోధం కలుగుతుంది. వీటిని నివారించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుంది.

అయితే ఈ అస్వస్థత మనుష్యులకు, మనుష్యేతర ప్రాణులకు భిన్నంగా ఉంటుంది. వాటి ఆహార స్థితిగతులను, శరీరనిర్మాణ స్థితిని బట్టి ఇవి మారుతూ ఉంటాయి, వాటికి వచ్చే రోగాలు, వ్యాధులు కూడా భిన్నంగా ఉంటాయి. కనుక మనుష్యులకు, మిగతా ప్రాణులకు వచ్చే రోగాలు ప్రత్యేకంగా చెప్పడమైనది. అవి

a) మనుష్య సంబంధమైనవి (Human related),

b) అమనుష్య సంబంధమైనవి (Non-Human related),

a) మనుష్య సంబంధమైనవి (Human related) : మనుష్యులకు శారీరక, మానసిక బలహీనతలను బట్టి వచ్చే రోగాలను శారీరక రోగాలు, మానసిక రోగాలు అని

చెప్పవచ్చు. కాని ఇక్కడ మానసిక రోగాలను ప్రత్యేకంగా చెప్పడం లేదు. అలాగే శారీరకంగా వచ్చే వాటిలో శారీరక బలహీనతను బట్టి వచ్చేవి, బ్యాక్టీరియా ద్వారా వచ్చేవి భిన్నంగా ఉంటాయి. వీటిని రోగాలు, వ్యాధులు అంటారు. అలాగే వీటిలో ఆ బ్యాక్టీరియా సోకడం వలన అవి ఒకరినుండి మరొకరికి సంక్రమించే అవకాశం ఉంది. వీటిని అంటువ్యాధులు అంటారు. అయితే ప్రస్తుత వీటిని ప్రత్యేక విభాగాలుగా కాక, ఒకే విధంగా (భాగంగా) చూడడం జరిగింది.

మనుష్యులలో స్త్రీ పురుషులకు సంబంధించిన రోగాలు కొంత వరకు సమానంగానే ఉన్న, వారి శరీర నిర్మాణ వ్యవస్థను బట్టి అవి మారుతూ ఉంటాయి. కాబట్టి స్త్రీ పురుషులకు వచ్చే రోగాలను వేర్వేరుగా చెప్పవలసి వస్తుంది. లింగ వివక్ష లేక ఎవరికైనా వచ్చే రోగాలు ఈ విభాగంలో ఉంటాయి.

ఉదా. : జ్వరం, జలుబు, కేన్సర్

స్త్రీ పురుషుల రోగాలను వేరువేరుగా చెప్పవలసి వచ్చినప్పుడు ...

i) స్త్రీ సంబంధమైనవి (Female related),

ii) పురుష సంబంధమైనవి (Male related).

i) స్త్రీ సంబంధమైనవి (Female related) : స్త్రీల శరీర నిర్మాణాన్ని బట్టి వీరికి కొన్ని ప్రత్యేకమైన రోగాలు వస్తాయి. ఇవి కేవలం స్త్రీలకు మాత్రమే వచ్చే రోగాలు. వీటిని ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : బ్రస్ట్ కేన్సర్, గుర్రపువాతం, ప్రదరం (ఆడదానికి కలిగే రక్తస్రావ రోగం)

ii) పురుష సంబంధమైనవి (Male related) : పురుషుల శరీర నిర్మాణాన్ని బట్టి వీరికి కొన్ని ప్రత్యేకమైన రోగాలు వస్తాయి. ఇవి కేవలం పురుషులకు మాత్రమే వచ్చే రోగాలు. వీటిని ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : వరిబీజం

b) అమనుష్య సంబంధమైనవి (Non-Human related) :

మనుష్యులకు వచ్చే రోగాలు పశుపక్ష్యాదులకు వచ్చే రోగాలు వేర్వేరుగా ఉంటాయి. అందువలన వాటిని వేరుగా చెప్పవలసిన అవసరం ఉంది. వాటిని వేరుగా చూసినప్పుడు ...

i) జంతు సంబంధమైనవి (Animals related),

ii) పక్షుల సంబంధమైనవి (Birds related),

iii) వృక్ష సంబంధమైనవి (Plants related).

i) జంతు సంబంధమైనవి (Animals related) : జంతువుల శరీర నిర్మాణం మానవుల శరీరనిర్మాణం కంటే భిన్నంగా ఉంటుంది. అందువలన వీటికి వచ్చే రోగాలు ప్రత్యేకంగా ఉంటాయి. కేవలం మానవులతో సహజీవనం చేసే పెంపుడు (domestic animals) జంతువులైన ఆవు, గేదె లాంటి వాటిలోను, ఇంకా పెంపుడు కుక్క,ల్లాంటి వాటిల్లోను మాత్రమే ఈ రోగాలను గమనించగలము. వీటి కోసం ఇప్పుడు ప్రత్యేకమైన వైద్య సౌకర్యాలు కూడా ఉన్నాయి. ఈ విభాగంలో కేవలం జంతువులకు వచ్చే రోగాలు మాత్రమే చెప్పబడ్డాయి.

ఉదా. : శీతరోగం, కింక, కురం - ఇవి పశువులకు కలిగెడు శీతరోగాలు.

ii) పక్షుల సంబంధమైనవి (Birds related) : పక్షుల శరీర నిర్మాణం మానవుల, జంతువుల శరీరనిర్మాణం కంటే భిన్నంగా ఉంటుంది. అందువలన వీటికి వచ్చే రోగాలు ప్రత్యేకంగా ఉంటాయి. కేవలం మానవులతో సహజీవనం చేసే కోళ్లలాంటి పెంపుడు (domestic birds) పక్షుల్లో మాత్రమే ఈ రోగాలు గమనించగలము. కోళ్లలాంటి పక్షులకు అంటురోగాలు వచ్చే అవకాశం ఉంది. వీటి కోసం కూడా ఇప్పుడు ప్రత్యేకమైన వైద్యసౌకర్యాలు ఉన్నాయి. ఈ విభాగంలో కేవలం పక్షులకు వచ్చే రోగాలు మాత్రమే ఉంటాయి.

ఉదా. : కొక్కెర తెగులు

iii) వృక్ష సంబంధమైనవి (Plants related) : ప్రాణులకు వచ్చే రోగాలు/వ్యాధులు వృక్షజాతులకు వచ్చే రోగాలు వేర్వేరుగా ఉంటాయి. వీటిలో కేవలం మొక్కలకు వచ్చే రోగాలు, అలాగే పంటలకు వచ్చే రోగాలు ఒకటిగాను, వేర్వేరుగాను ఉండవచ్చు. పంటపొలాల్లో మొక్కలకు, ఆకులకు, కాండానికి, పంటలకు ప్రత్యేకమైన రోగాలు వస్తాయి. మొక్కలకు, పంటపొలాలకు క్రిమికీటకాలవలన ఎక్కువ రోగాలు వచ్చి, వీటి వలన పంట నష్టం కలిగి రాబడి తగ్గుతుంది. కాబట్టి ఇవి రాకుండా ముందస్తుగా మందులను పిచికారి చేస్తారు. వీటి కోసం ప్రత్యేకమైన అధ్యయనాలు జరుగుతున్నాయి. ఇటువంటి వృక్షసంబంధమైన రోగాలు, పంటలకు(సస్యాలు) వచ్చే రోగాలను ప్రత్యేకంగా ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. : తెగులు, ఆకుమచ్చ తెగులు, ఆకుపాచి, నట్టు (సస్యరోగ విశేషం)

3.1.2.10. కాలగత వాచకాలు (Temporal)

కాలానికి సంబంధించిన కాలం, ఋతువులు, యుగాలు మొదలైన కాలగత వాచకాలను చెప్పడం జరిగింది.

i) కాలం (Period): సూర్యుని గమనాన్ని బట్టి మనకు రాత్రింబవళ్లు ఏర్పడుతున్నాయి. వీటిని బట్టి మనం సమయాన్ని, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, యుగాలుగా గణిస్తున్నాము. అలా ఒక ప్రత్యేక కాలానికి సంబంధించిన సమయం, వారం, నెలలు, సంవత్సరాలు, యుగాలు మొదలగు కాలగత వాచకాలను ఇందులో చెప్పడం జరిగింది. అయితే వీటిని మనం ఒక క్రమపద్ధతిలో విభజించుకోవడం వలన మనం వీటిని గమనించగల్గుతున్నాం.

ఉదా. : పొద్దు, ఉదయం, సెకను, నెల

ii) ఋతువులు (Seasons): ప్రకృతిలో శీతోష్ణస్థితి ఎప్పుడూ ఒకేలా ఉండక మారుతూ ఉంటుంది. ఉష్ణోగ్రత కొంత కాలం తక్కువగాను, మరికొంత కాలం ఎక్కువగాను, ఇంకొంత కాలం సమంగాను ఉంటుంది. ఇలా ఉష్ణోగ్రత స్థిరంగా ఉండక మార్పులు సంభవిస్తుండగా, వీటి మార్పులకు అనుగుణంగా వాతావరణంలో కూడా మార్పులు సంభవించి కొంతకాలం ఉష్ణం (వేడి)గాను, ఇంకొంత కాలం శీతలం(చలి)గాను, మరికొంత కాలం సమశీతోష్ణస్థితిని కలిగి ఉంటుంది. దీనికి తగ్గట్లుగా ప్రకృతి కూడా మారుతూ ఉంటుంది. వీటిని బట్టి ఋతువులు ఏర్పడుతున్నాయి. ప్రకృతిలో మారుతున్న మార్పులకనుగుణంగా మనం వీటిని గుర్తించ గలుగుతాము. వీటిని మూడు కాలాలుగా, ఆరు ఋతువులుగా విభజించడం జరిగింది. ఈ కాల, ఋతువులను తెలిపే కాలగత వాచకాలను ఇందులో చెప్పడం జరిగింది.

ఉదా. : వేసవి, వసంత ఋతువు, శిశిరం

iii) చారిత్రక యుగాలు (Historical ages): కొన్ని వేల సంవత్సరాలు కలిసి యుగాలుగా ఏర్పడుతున్నాయి. అయితే కాలగర్భంలో ఎన్నో యుగాలు కలిసిపోయాయి. అయితే చరిత్రకారులు లిఖించిన చరిత్ర వలన కొన్ని యుగాల విశేషాలు మనకు తెలుస్తున్నాయి. వీటిని మనం చారిత్రక విశేషాల ద్వారానే గమనించగలుగుతాము. అలా ప్రాచీన విశేషాలను
తెలిపే చారిత్రక యుగాలను ఇందులో చెప్పడం జరిగింది.

ఉదా. : శిలా యుగం, రాతి యుగం

3.1.2.11. గణన వాచకాలు/గణనీయాలు (Quantifier)

ఏ వస్తువునైనా గణించి వాటి మొత్తాన్ని తెలుసుకోగలుగుతాం. వస్తువుల సంఖ్యను గణించడం, వాటి కొలతలను తెలుసుకోవడం మొదలైన వాటికి సంబంధించిన గణన వాచకాలను ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

i) సంఖ్యా వాచకాలు (Numerals): వస్తువులు ఎన్ని అని ప్రశ్నిస్తే వాటి గణనాలను చెప్పాలి. ఇలాంటి వాటి గణన సూచకాలే అంకెలు, సంఖ్యలు. ఈ అంకెలు, సంఖ్యలను తెలిపే సంఖ్యావాచకాలను ఇందులో తెలపడం జరిగింది.

ఉదా. : మూడు, తొమ్మిది

ii) కొలతలు (Measurements): ఏవైనా వస్తువుల పరిమాణం తెలుసుకోడానికి/ కొలవడానికి ఉపయోగించే గణన సూచకాలే కొలతలు. వీటి ద్వారా వస్తువుల ఎత్తు, బరువు, పరిమాణాలను తెలుసుకోగలుగుతాము. కనుక ఈ పరిమాణ వాచకాలైన కొలతలను ఈ విభాగంలో చెప్పడమైంది.

ఉదా. : మీటరు, సెం.మీటరు, అడుగు, కిలో

iii) దూరాలు (Distances): ఈ విభాగంలో దారాలను తెలియజేయడమైంది.

ఉదా. : ఆమడ, కోసు, క్రోశము

3.1.2.12. సంఘటనలు (Events)

ఏదైనా సంభవించడం, లేక జరగడమే సంఘటన. ఇందులో కార్యపరంపర ఉంటుంది. కార్యం పూర్తయి, మరొక రూపాన్ని సంతరించుకున్న తరువాతనే జరిగిన పనికి సంబంధించిన విషయాన్ని తెలుసుకోగలుగుతాం. కనుక ఇందులో కార్యపరంపర అంతరంగా మిళితమై ఉంటుందే కాని ఆ జరిగిన కార్యాన్ని విడదీసి చూపలేము, చెప్పలేము.

ఇవి సహజంగా ప్రకృతిపరంగా జరగడం, తెలిసి జరగడం, తెలియకుండా జరిగి, జరిగిన తరువాత తెలవడం, లేదా అనుకోకుండా జరగడం, పథకం ప్రకారం చేయడం లాంటి సంఘటనలన్నీ ఈ విభాగంలోకి చేరతాయి. కాబట్టి ఈ సంఘటనలను ఈ క్రింది విధంగా చూడవచ్చు. (చూ. రేఖాచిత్రం, పుట: 172) అవి

i) సహజ సంఘటనలు (Natural events),

ii) పథకం ప్రకారం చేసేవి (Planned events),

iii) చారిత్రక సంఘటనలు (Historical events),

iv) సాంఘిక/ సామాజిక సంఘటనలు (Social events),

v) హఠాద్ఘటనలు (Accidents).

Events + telugu – (chart-24)

i) సహజ సంఘటనలు (Natural events): ఇవి ప్రకృతి పరంగా ప్రకృతిలో సంభవించే/ జరిగే సంఘటనలు. ఇవి మానవుడు సృష్టించలేనివి. ఇలా సహజంగా జరిగే సంఘటనా వాచకాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : భూకంపం, కరువు కాటకాలు, వరదలు

ii) పథకం ప్రకారం చేసేవి (Planned events): ఒక వ్యూహాత్మక రచన చేసి, ఆ పథకం ప్రకారం జరిపే సంఘటనలు. ఈ సంఘటనలు జరగడానికి వేసిన ప్రణాళికలు, చేసిన వ్యూహాత్మక రచనలు సంఘటన జరగడమో, భంగపడిన తరువాతనో తెలుస్తాయి. కనుక ఇటువంటి పథకం ప్రకారం జరిగే సంఘటనలు ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

ఉదా. : బాంబు పేలుడు, హత్య, ఆత్మహత్య

iii) చారిత్రక సంఘటనలు (Historical events): కొంత కాలం క్రితం జరిగి, చారిత్రకంగా ప్రాధాన్యతను కలిగి చరిత్రలో లిఖించి ఇప్పటికీ వాటి గురించి తలచుకునేంతటి ప్రాధాన్యతను కలిగిన సంఘటనలు ఇందులో చెప్పడం జరుగుతుంది.

ఉదా. : కళింగ యుద్ధం, మొదటి ప్రపంచ యుద్ధం, ఉప్పుసత్యాగ్రహం

iv) సాంఘిక/సామాజిక సంఘటనలు (Social events): ఇవి ప్రకృతి పరంగా సమాజంలో జీవుల మధ్య సంభవించే/జరిగే సంఘటనలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది. ఇవి సహజమైనప్పటికీ సామాజిక పరంగా జరిగేవి.

ఉదా. : పుట్టుక, మరణం .

v) హఠాద్ఘటనలు (Accidents) : హఠాత్తుగా కొన్ని పరిణామాలు జరుగుతుంటాయి. ఊహించని కోరదగని పరిణామాలకు చెందిన సంఘటనలే హఠాద్ఘటనలు. వీటిలో అనుకున్న రీతిలో జరిగి ఆనందాన్ని కలిగించేవి కావచ్చు, అనుకున్న దానికి భిన్నంగా జరిగి దుఃఖాన్ని కలిగంచేవి కావచ్చు, కొన్ని ఊహించని విధంగా జరగవచ్చు, వీటివలన సంతోషం, దుఃఖం ఏవైనా కలగవచ్చు. శుభ, అశుభ సూచకాలను ఈ క్రింది విధంగా చూడవచ్చు.

a) శుభ (అదృష్టకర) సంఘటనలు (Positive events): అనుకోకుండా జరిగే వాటిలో కొన్ని మంచిని చేసేవి, శుభాన్ని కలిగించేవి ఉంటాయి. వీటికి సంబంధించిన సంఘటనలు ఈ విభాగంలో చెప్పబడినవి.

ఉదా. : ఉద్యోగం రావడం, లాటరీ తగలడం

b) అశుభ (దురదృష్టకర) సంఘటనలు (Fatal events): అనుకోకుండా జరిగే సంఘటనల వలన మనస్తాపం కలుగుతుంది. ఇటువంటి దురదృష్టకర సంఘటనలు ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : దుర్ఘటన, ప్రమాదం, జారిపడడం

3.1.2.13. చర్యలు (కార్యకలాపాలు/పనులు) (Actions)

ఏదైనా కార్యాన్ని నిర్వ ర్తించుటయే చర్య. ఈ చర్యలు భౌతికంగా కనిపిస్తుంటాయి.. ఈ చర్యలను క్రింది విధంగా చూడవచ్చు. (చూ. రేఖాచిత్రం, పుట: 175)

1) భౌతికమైనవి (Physical actions),

2) సాంఘిక/ సామాజిక (Social actions),

3) అసాంఘిక/ అసామాజిక (Anti-social actions),

4) భాషణ (Communication),

5) వేడుకలు (Celebrations),

6) క్రీడావిశేషాలు/ ఆటలు (Sports).

1) భౌతికమైనవి (Physical actions):

భౌతికంగా జరిగే కార్యాల చర్యలను మనం చూడగలుగుతాము. అటువంటి ఏవైనా కార్యాన్ని నిర్వ ర్తించే చర్యలు భౌతికంగా కనిపించేవి ఈ విభాగంలో ఉంటాయి.

క్రియలు నామవాచకాలుగా మారి (క్రియలకు 'అడం/అటం' చేరడం వలన అవి కూడా నామవాచకాలుగా మారుతున్నాయి.), భౌతికమైన చర్యలను కలిగిన వాచకాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : మునగడం, రాయడం, చదవడం

2) సాంఘిక/ సామాజిక (Social actions):

సాంఘిక/ సామాజికంగా జరిగే కార్యకలాపాలు ఈ విభాగంలో చేర్చడమైనది. ఈ పనులు ప్రజామోదయోగ్యమైనవి అనవచ్చు.

ఉదా. : సభ, సన్మానం

3) అసాంఘిక/ అసామాజిక (Anti-social actions):

అసాంఘిక/ అసామాజిక కార్యకలాపాలను ఈ విభాగంలో చేర్చడమైనది. ఈ పనులు ప్రజామోదయోగ్యం కానివి. ఉదా. : దొంగతనం, హత్య

Actions + telugu – (chart-25)

4) భాషణ (Communication): భాషణకు సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చెప్పడమైంది. ఉదా. : పరామర్శ, భాష, ప్రశ్న, జవాబు, సంజ్ఞ, సూచన

5) వేడుకలు (Celebrations):

ప్రజలు సాధారణంగా జరుపుకునే వేడుకలు, ఉత్సవాలు, పండుగలు, సంబరాలు లాంటివి ఈ విభాగంలో ఉంటాయి. వేడుకలను జరుపుకునే వాటిని బట్టి ఈ క్రింది విధంగా చూడవచ్చు.

i) సాంస్కృతిక పరమైనవి (Cultural)

ii) మతపరమైనవి (Religious)

iii) సాంఘిక/సామాజికమైనవి (Social)

iv) చారిత్రకమైనవి (Historical)

i) సాంస్కృతిక పరమైనవి (Cultural celebrations):

ఇవి ఏ దేశ, ప్రాంత ప్రజలకైనా వారి సంస్కృతి సాంప్రదాయాలు అనుసరించి కొన్ని ప్రత్యేకమైన ఉత్సవాలు జరుపుకుంటారు. అందులో కొన్ని వ్యక్తిగత, మరికొన్ని సామూహిక ప్రాధాన్యతను సంతరించుకొని ఉంటాయి. వీటిని బట్టి ఈ క్రింది విధంగా చూడవచ్చు.

a) వ్యక్తిగతమైనవి (Personal celebrations):

b) సామూహికంగా చేసుకునేవి (Group celebrations) :

a) వ్యక్తిగతమైనవి (Personal celebrations): ఇవి వ్యక్తుల ప్రాధాన్యతను బట్టి వారు మాత్రమే చేసుకునే ప్రత్యేక వేడుకలు. అయితే వేడుకలు మాత్రం అందరి సమక్షంలో జరుగుతాయి. అయితే ఈ వేడుకలు కేవల సంతోష పరంగానే కాక, విషాద సంఘటనలను పురస్కరించుకొని కూడా జరుగుతూ ఉంటాయి. వీటిని మళ్లీ ఈ క్రింది విధంగా చూడవచ్చు.

A) సంతోషకరమైనవి (Happy celebrations),

B) విషాదకరమైనవి (Un-happy/ Demise celebrations).

A) సంతోషకరమైనవి (Happy celebrations) : ఇవి సంతోషకరమైనవై వ్యక్తిగతంగా చేసుకొనే వేడుకలు.

ఉదా. : జయంతి, సీమంతం, పెళ్లిరోజు

B) విషాదకరమైనవి (Un-happy/Demise celebrations): ఇవి విషాదకరమైన సంఘటనలను తలస్తూ జరిపే వేడుకలు. ఉదా. : వర్ధంతి, తద్దినం ...

b) సామూహికంగా చేసుకునేవి (Group celebrations): ఇవి సంస్కృతిలో భాగంగా సామూహికంగా జరుపుకునే వేడుకలు. ఉదా. : యజ్ఞం

ii) మతపరమైనవి (Religious celebrations):

ఇవి మత పరమైన వేడుకలు. మతాలను వారి విశ్వాసాలను బట్టి ఇవి జరపడం, జరపకపోవడం ఆధారపడి ఉంటాయి. వీటిలో కొన్ని వ్యక్తిగతంగా జరుపుతుండగా, మరికొన్ని సామూహికంగా జరుపుకునేవి. కనుక వీటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు.

a) వ్యక్తిగతమైనవి (Personal celebratios),

b) పండుగలు/పర్వదినాలు (Festivals).

a) వ్యక్తిగతమైనవి (Personal celebratios): మత విశ్వాసాలను బట్టి శుభాలను కోరుతూ ప్రతి ఒక్కరు జరుపుకునే వేడుకలు. ఇవి సామూహికంగా కాక, వ్యక్తిగతంగా వారి ఇష్టానుసారంగా జరుపుకునేవి. అయితే వీటిని వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకున్నప్పటికీ అందరూ కలిసి జరుపుకుంటారు.

ఉదా. : పూజ, యజ్ఞం, వ్రతం ...

b) పండుగలు/పర్వదినాలు (Festivals): ఏవైనా పర్వదినాలను పురస్కరించుకొని జరుపుకునే వేడుకలు. ఇవి వ్యక్తిగతంగా కాక, దాదాపు ఆ ప్రాంత ప్రజలందరూ కలిసి చేసుకునే వేడుకలు. ఇవి శుభాన్ని కోరుతూ జరుపుకునేవి.

ఉదా. : ఉగాది, సంక్రాంతి ...

iii) సాంఘిక/సామాజికమైనవి (Social celebrations):

ఇవి ఏవైనా ప్రత్యేక దినాలను పురస్కరించుకొని సామాజికంగా ఏర్పాటుచేసుకున్న వేడుకలు. కొన్ని కొన్ని సంఘటనలకు, విషయాలకు గుర్తుగా వీటిని ఏర్పాటుచేసుకొని, ప్రతి సంవత్సరం ఆ రోజున వాటిని జరుపుకుంటారు.

ఉదా. : మాతృభాషా దినోత్సవం, పర్యావరణ దినోత్సవం, ప్రేమికుల రోజు ...

iv) చారిత్రకమైనవి వేడుకలు (Historical celebrations):

చరిత్రలో జరిగిన సంఘటనలను పురస్కరించుకొని, వాటి తాలుకా త్యాగాలు, కష్టాలు,

సుఖసంతోషాలను తలచుకొని పూర్వులకు నీరాజనాలు ఇచ్చి స్మరించుకునేందుకు వీలుగా ప్రతి సంవత్సరం వీటిని జరుపుకుంటారు. అటువంటి వేడుకలన్నీ ఈ విభాగంలో ఉంటాయి.

ఉదా. : స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం

6) క్రీడా/ ఆటల విశేషాలు (Sports):

ఆటలు మానవుల జీవితంలో ఒక భాగం. ఆటలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. కొన్ని ఆటలు శారీరక శ్రమను, మరికొన్ని మానసిక శ్రమను కలిగిఉంటాయి. అందువలను క్రీడలను శారీరక క్రీడలు, మానసిక క్రీడలు అని రెండు విధాలుగా చెప్పవచ్చు. కొన్ని సరదాగా ఆడే ఆటలు కూడా ఉంటాయి. ఈ రోజుల్లో కంప్యూటర్లలో ఆటలు (Computer games) ఆడటం ఎక్కువగా కనిపిస్తుంది.

శారీరక శ్రమ కలిగిన ఆటలు శారీరకంగా బలవంతులను చేస్తుండగా, మానసిక శ్రమను కలిగినవి మేధస్సును బలోపేతం చేస్తాయి. మానసిక క్రీడలకు ప్రత్యేకమైన స్థలాలు అవసరం లేదు. కాని శారీరక క్రీడలకు వీటి అవసరం ఉంది. అందుకే వీటి కోసం ప్రత్యేక స్థలాలను ఏర్పాటుచేసుకుంటారు. వీటి వలన శారీరక వ్యాయామంతో పాటు ఆరోగ్యం కూడా సమకూరుతుంది. అయితే ఆడే స్థలాలను బట్టి వీటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు.

ఉదా. చదరంగం, క్యారమ్స్

ఆటలు ఆడే స్థలాలను బట్టి ఈ క్రింది విధంగా చూడవచ్చు.

I) భూమి మీద క్రీడలు(Terrestrail sports/earth),

II) జల క్రీడలు (Aquatica sports/water),

III) ఆకాశ క్రీడలు (Sky/space),

IV) వ్యక్తిత్వ వికాసం కలిగించేవి (Personality development).

I) భూమి మీద క్రీడలు (Terrestrail sports):

ఇవి కేవలం భూమి మీద ఆడే ఆటలు. అయితే వీటిని కొన్ని లోపల ఆడే ఆటలు కాగా, మరికొన్ని ప్రత్యేక మైదానాలలో ఆడే ఆటలు. కనుక ఆడే స్థలాలను బట్టి వీటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు.

i) లోపల ఆడే ఆటలు (Indoor games),

ii) బయట ఆడే ఆటలు (Outdoor games).

i) లోపల ఆడే ఆటలు (Indoor games): ఇవి ప్రత్యేకంగా నిర్మించిన గదులలోనూ, ప్రత్యేక స్థలం అంటూ అవసరం లేక సరదాగా ఆడే ఆటలు. వీటిలో సాధారణంగా ఆడే ఆటలు స్త్రీ పురుషులిరువురూ ఎవరైనా ఆడవచ్చు.

ఉదా. : షటిల్, బ్యాడ్మింటన్

మరికొన్నింటిలో స్త్రీ పురుషులిరువురు ఆడే ఆటలు వేర్వేరుగా ఉంటాయి. కనుక వాటిని వేర్వేరుగా చూడాలి.

a) స్త్రీల క్రీడలు (Female), b) పురుషుల క్రీడలు (Male).

a) స్త్రీల క్రీడలు (Female) : ఇవి కేవలం స్త్రీలు మాత్రమే ఆడే ఆటలు.

ఉదా. : అచ్చనగాయలు

b) పురుషుల క్రీడలు (Male) : ఇవి కేవలం పురుషులు మాత్రమే ఆడే ఆటలు.

ఉదా. : పాచికలు, పేకాట

ii) బయట ఆడే ఆటలు (Outdoor games): ఇవి ఆరుబయట ప్రత్యేక మైదానాలలో ఆడే ఆటలు. వీటిలో కొన్ని ఆటలకు ప్రత్యేకంగా నిర్మించిన మైదానాలు ఉంటాయి. ఆటలను బట్టి వాటి నియమావళి, వాటి మైదాన నిర్మాణం మారుతూ ఉంటుంది. గోళీలు, బిల్లంగోడు లాంటి ఆటలకు ప్రత్యేకమైన ఆటస్థలాల అవసరం ఉండదు. బహిరంగ ప్రదేశాలలో ఆడే ఆటలలో స్త్రీ పురుషులిరువురు ఆడే ఆటలు కొన్ని ఉన్నాయి.

ఉదా. : కోకో, కబడ్డీ, క్రికెట్.

మరికొన్నింటిలో స్త్రీ పురుషులిరువురు ఆడే ఆటలు వేర్వేరుగా ఉంటాయి. కనుక వాటిని వేర్వేరుగా చూడాలి. అవి

a) స్త్రీల క్రీడలు (Female related),b) పురుషుల క్రీడలు (Male related).

a) స్త్రీల క్రీడలు (Female): ఇవి కేవలం స్త్రీలు మాత్రమే ఆడే ఆటలు.

ఉదా. : తొక్కుడుబిల్ల,

b) పురుషుల క్రీడలు (Male): ఇవి కేవలం పురుషులు మాత్రమే ఆడే ఆటలు.

ఉదా. : కోతికొమ్మచ్చి, గోళీలు, బిల్లంగోడు

II) జల క్రీడలు (Aquatica sports):

ఇవి కేవలం నీటిలో మాత్రమే ఆడేవి. వీటిని స్త్రీ పురుషులెవరైనా ఆడవచ్చు. కనుక వీటిలో ప్రత్యేకమైన భేదాలు లేవు.

ఉదా. : ఈత, బోటింగు

III) ఆకాశ క్రీడలు (Sky/space):

ఇవి కేవలం ఆకాశంలో మాత్రమే ఆడేవి. వీటిని స్త్రీ పురుషులెవరైనా ఆడవచ్చు. కనుక వీటిలో కూడా ప్రత్యేకమైన భేదాలు లేవు.

ఉదా. : ఆకాశ విన్యాసాలు

IV) వ్యక్తిత్వ వికాసం కలిగించేవి (Personality development):

మనుష్యులు శారీరకంగా, మానసికంగా ఉండడానికి చేసే వాటిలో ఆటలతో పాటు వ్యాయామం, యోగ ప్రధానమైనవి. ఇవి వ్యక్తిత్వ వికాసాన్ని కలిగిస్తాయి. వీటికి సంబంధించిన వాటిని ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. యోగా, మల్లబంధం, కరాటే

3.1.2.14. విధానం (Process):

ఏదైనా ముగింపు కొరకు చేయు కార్యం యొక్క వరుస చర్యలే విధానం. ఏదైనా పని/కార్యం జరిగే విధానాన్ని చెప్పడం. ఇవి భౌతికంగాను, మానసికంగానూ జరగవచ్చు. భౌతికంగా జరిగే వాటిని మనం చూడవచ్చు, కాని మానసికంగా జరిగే వాటిని భావన చేసుకోవాలి. ఇటువంటి జరిగే విధానాలకు సంబంధించిన వాచకాలు ఈ విభాగంలో ఉంటాయి. కాబట్టి వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవి

i) భౌతిక (Physical process),

ii) మానసిక (Mental process).

i) భౌతిక (Physical process): ఇవి భౌతికంగా జరిగేవి, వీటిని మనం చూడవచ్చు,

ఉదా. : చదువు, పరిశోధన, పరీక్ష, వంట

ii) మానసిక (Mental process): ఇవి మానసికంగా జరిగేవి. వీటిని మనం చూడలేం, కేవలం వీటిని భావన చేసుకుంటాం.

ఉదా. : వికాసం, నిర్ణయం, యోజన, పద్ధతి

3.1.2.15. ధ్వన్యనుకరణాలు/ధ్వనులు (Onamatopoeic/Sounds):

ఇవి శబ్దాలు/ధ్వనులు/ధ్వన్యనుకరణాలు. వీటిని మనం వినడం ద్వారా గ్రహించ గలము. అనగా ఇవి కేవలం శ్రవణ గ్రాహ్యకాలు. ధ్వనులను/శబ్దాలను అనుకరించడం ద్వారా మనం ఇతరులకు తెలియజేయవచ్చు. వీటిని మనం రెండు రకాలుగా పరిశీలించివచ్చు. (చూ. రేఖాచిత్రం, పుట: 181)

Sounds + telugu – (chart-27)

అవి : I) సహజమైనవి (Natural)

II) భౌతికమైనవి (Physical)

I) సహజమైనవి (Natural): ప్రకృతిలో సహజంగా సృష్టించబడిన శబ్దాలు.

ఉదా. : ఉరుములు, సముద్ర ఘోష

II) భౌతికమైనవి (Physical): ప్రాణుల చేత, ఇతర వస్తువుల చేత సృష్టించబడిన శబ్దాలు ఇందులో పేర్కొనబడినవి. వీటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు.

i) మానవ ధ్వనులు (సంబంధించినవి) (Human related),

ii) జంతువుల ధ్వనులు (సంబంధించినవి) (Animals related),

iii) పక్షుల ధ్వనులు (సంబంధించినవి) (Birds related),

iv) వస్తువుల ధ్వనులు (సంబంధించినవి) (Objects related).

i) మానవ ధ్వనులు (సంబంధించినవి) (Human related): మానవుల చేత సృష్టించబడిన ధ్వనులు. మానవులు చేసే అనేక రకాల ధ్వనులు, అరుపులు, కేకలు ఇలా నోటితో చేసే ధ్వనులు, చేతులతో చేసే అనేక రకాల ధ్వనులు ఈ విభాగంలో ఉంటాయి.

ఉదా. : ఈల, చప్పట్లు, తుమ్ము, దగ్గు, మూలుగు

ii) జంతువుల ధ్వనులు (సంబంధించినవి) (Animals related): జంతువుల చేత సృష్టించబడిన ధ్వనులు. జంతువులు చేసే అనేక రకాల ధ్వనులు, అరుపులు, కేకలు ఈ విభాగంలో ఉంటాయి. వాటిని మనం అదే విధంగా పలకలేము, కనుక వాటిని అనుకరించడం ద్వారానే అవి ఏ జంతువు అరుపులో తెలుసుకోగలుగుతాం. ప్రతి జంతువు భిన్నంగా అరుస్తుంది. కనుక వాటిని మనం అనుకరించడం ద్వారా ఆ జంతువులను స్పష్టంగా తెలుసుకోగలుగుతాం.

ఉదా. : మ్యావ్ మ్యావ్, భౌభౌ, అంబా ...

iii) పక్షుల ధ్వనులు (సంబంధించినవి) (Birds related) : పక్షుల చేత సృష్టించబడిన ధ్వనులు. పక్షులు చేసే అనేక రకాల ధ్వనులు, అరుపులు, కేకలు ఈ విభాగంలో ఉంటాయి. వాటిని మనం అదే విధంగా పలకలేము, కనుక వాటిని అనుకరించడం ద్వారానే అవి ఏ పక్షి అరుపులో తెలుసుకోగలుగుతాం. ప్రతి పక్షి భిన్నంగా అరుస్తుంది. కనుక వాటిని మనం అనుకరించడం ద్వారా ఆ పక్షులను స్పష్టంగా తెలుసుకోగలుగుతాం.

ఉదా. : కుహుకుహు, కిలకిల, కిచకిచలు ...

iv) వస్తువుల ధ్వనులు (సంబంధించినవి) (Objects related): మానవులు, జంతువులు, పక్షులు రకరకాల ధ్వనులు చేయడం తెలుసు. అలాగే వస్తువులను స్పృశించిన ధ్వనులు ఉత్పన్నమవుతాయి. కొన్ని శబ్ద ఉత్పాదకాలు. ఇలా వస్తువుల ద్వారా ఉత్పన్నమయ్యే ధ్వనులను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : గలగల, గింగురు, ఠంగుఠింగు

వీటిలో ఎక్కువగా ధ్వనులు కలిగించే వాటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు.

a) వాయిద్యాల ధ్వనులు (Instrumental),

b) వాహనాల ధ్వనులు (Vehicle),

c) సాధారణ ధ్వనులు (General).

a) వాయిద్యాల ధ్వనులు (సంబంధించినవి) (Instrumental): వాయిద్యాలు శబ్ద ఉత్పాదకాలు. వీటిని ఒక క్రమ పద్ధతిలో మీటటం, ఊదడం, వాయించడం వలన వీనుల విందైన సంగీతాన్ని అందిస్తాయి. ఇలా వాయిద్యాల ద్వారా వచ్చే ధ్వనులను, వాటి అనుకరణ ధ్వనులను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : క్వణనం (వీణలోనగు వాని మ్రోత)

b) వాహనాల ధ్వనులు (Vehicle sounds): వాహనాలు చేసే ధ్వనులు, వాటికున్న హారను శబ్దాలు, ఇంకా వాటి ద్వారా వచ్చే ఇతర శబ్దాలు ఇందులో చెప్పడం జరిగింది.

ఉదా. : హారను ...

c) సాధారణ ధ్వనులు (General sounds) : పై విభాగాలలోకి రాకుండా ఉన్న ధ్వన్యనుకరణ వాచకాలను ఈ విభాగంలో చేర్చడమైనది.

ఉదా. : సలసల, వలవల...

3.1.2.16. మానవ సంబంధి (Human related)

మానవులకు సంబంధించిన జాతి, కుల, మత, భాష, వృత్తులు, బిరుదులు, పురస్కారాలు మొదలైన అనేక విషయాల గురించి ఈ విభాగంలో చెప్పడం జరిగింది. అవి (చూ. రేఖాచిత్రం, పుట: 184)

i) జాతి వాచకాలు (Race), ii) కుల వాచకాలు (Caste),

iii) మత వాచకాలు (Religion), iv) వృత్తులు (Occupations),

v) హోదాలు/పదవులు (Professions/Designations),

vi) కళలు (Arts). vii) బిరుదులు/పురస్కారాలు (Titles),

Humanrelated + telugu – (chart-28)

i) జాతి వాచకాలు (Race): మానవుల రంగు, రూపులను బట్టి వారిని వేర్వేరు జాతులుగా వ్యవహరిస్తున్నారు. జాతి వాచకాలను తెలిపే పదాలన్నీ ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

ఉదా. : తెలుగువాళ్లు, తెల్లవాళ్లు, నల్లవాళ్లు

ii) కుల వాచకాలు (Caste): మానవుల వృత్తి ప్రవృత్తులను బట్టి వారిని వేర్వేరు కులాలుగా వ్యవహరిస్తున్నారు. ఇవి అనాది కాలం నుండి వస్తున్నాయి. ఆయా కుల వాచకాలను తెలిపే పదాలన్ని ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

ఉదా. : బ్రాహ్మణ, క్ష త్రియ, వైశ్య, శూద్ర, రెడ్డి, కమ్మ, కాపు

iii) మత వాచకాలు (Religion) : మానవులు వారి విశ్వాసాలను బట్టి దేవతార్చన చేస్తూ ఆయా మతాలను విశ్వసిస్తారు. ఆయా మత వాచకాలను తెలిపే పదాలన్నీ ఈ విభాగంలో చెప్పబడ్డాయి. ఉదా. : హిందు, ముస్లిం, క్ర ైస్తవ, బౌద్ధ, జైన

iv) వృత్తులు (Occupations): మానవులు చేసే వివిధ పనులు ఆధారంగా వివిధ రకాల వృత్తులు ఏర్పడ్డాయి. ఆ వృత్తులను తెలిపే వాచకాలు ఇందులో చెప్పబడ్డాయి.

ఉదా. : కంసలి, కమ్మరి

v) హోదాలు/పదవులు (Professions/Designations): మానవులు వారి చేసే పనులు, పదవులను ఆధారంగా చేసుకొని వారికి వివిధ రకాల పేర్లు ఉన్నాయి. ఆ హోదాలను, పదవులను తెలిపే వాచకాలు ఇందులో చెప్పబడ్డాయి. ఉదా. : మంత్రి, డాక్టరు, కలెక్టరు

vi) కళలు (Arts): మానవులు తమ ఆనందం కోసం చేసే అనేక కార్యాలే కళలు. వీటిని వృత్తిగాను, ప్రవృత్తిగాను స్వీకరించి ఆనందిస్తూంటారు. ఈ కళలను సూచించే పదాలన్నీ ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

ఉదా. : సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, గానం

vii) బిరుదులు/పురస్కారాలు (Titles): మానవులు చేసిన గొప్ప గొప్ప సేవలకు, పనులకు నిదర్శనంగా ప్రభుత్వాలు వారిని వివిధ బిరుదులు, పురస్కారాలతో సత్కరిస్తారు. ఆ బిరుదులు/పురస్కారాలను తెలిపే వాచకాలు ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

ఉదా. : పద్మశ్రీ, కవికోకిల, ఆచార్య, డాక్టరేట్

3.1.2.17. పరిభాష (Terminology) :

సాహిత్యానికి సంబంధించిన విషయాలు, అన్ని పాఠ్యాంశాల విషయాలు, తెలుగుకి సంబంధించిన వ్యాకరణ విషయాలు ఈ విభాగంలో చెప్పబడ్డాయి. (చూ. రేఖాచిత్రం, పుట: 187)

I) భావ వ్యక్తీకరణలు (Metaphor Expressions),

II) వ్యాకరణ సంబంధి (Grammar related),

III) ఛందశాస్త్ర సంబంధి (Prosody related),

IV) విషయాలు (Subjects).

I) భావ వ్యక్తీకరణలు (Metaphor Expressions) : సహజంగా మనుష్యులు మాట్లాడే భావనలలో అనేక వ్యక్తీకరణలు వ్యక్తమవుతాయి. ఇవి జాతీయాలతోను, నుడికారాలతోను కలిసి సాధారణ జన వ్యవహారంలోనూ, సాహిత్యపరంగాను కనిపిస్తాయి. ఇవి వాక్యార్థం కంటే భిన్నమైన అర్థాన్నిస్తాయి.

ఉదా. దుమ్మెత్తి పోయడం, కారాలు మిరియాలు నూరడం

II) వ్యాకరణ సంబంధి (Grammar related): వ్యాకరణ విషయాలు ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

ఉదా. : అక్షరం, బిందువు, వాక్యం

III) ఛందశాస్త్ర సంబంధి (Prosody related): ఛందశాస్త్రానికి సంబంధించిన విషయాలు ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

ఉదా. : ఉపమాలంకారం, ఉత్పలమాల

IV) విషయాలు (Subjects): భాషలకు సంబంధించి, సాహిత్యానికి సంబంధించిన విషయాలు, పాఠ్యాంశాల విషయాలు, వాటికి సంబంధించిన ఈ విభాగంలో చెప్పబడ్డాయి. వీటిని ఈ క్రింది విధంగా చూడవచ్చు.

i) మానవీయశాస్త్ర పరంగా (Humanities related),

ii) సాంఘిక శాస్త్రాలు (Social Sciences),

iii) విజ్ఞాన శాస్త్రాలు (Sciences),

iv) సాంకేతిక శాస్త్రం (Technology),

v) ఇతరాలు (Etc).

Terminology + Telugu (chart-29)

i) మానవీయశాస్త్రాల పరంగా (Humanities related): భాషలు అనేకం. భాషలను బట్టి వాటిలో ఉపయోగించే సాహిత్యాంశాలు మారుతూ ఉంటాయి. కనుక భాషలననుసరించి వాటిని వేర్వేరుగా చూస్తాం.

a) తెలుగు (Telugu),

b) ఇంగ్లీషు/ఆంగ్లం (English),

c) హిందీ (Hindi),

d) ఇతరాలు (Etc.).

a) తెలుగు (Telugu) : కేవలం తెలుగు భాషలో ఉపయోగిస్తున్న సాహిత్య పదాలను ఇందులో చేర్చడం జరిగింది.

ఉదా. : ఉత్పలమాల, ఉపమాలంకారం ....

b) ఆంగ్లం/ ఇంగ్లీషు (English): కేవలం ఆంగ్లం/ఇంగ్లీషు భాషలో ఉపయోగిస్తున్న సాహిత్య పదాలను ఇందులో చేర్చవచ్చు.

c) హిందీ (Hindi): కేవలం హిందీ భాషలో ఉపయోగిస్తున్న సాహిత్య పదాలను ఇందులో చేర్చవచ్చు.

d) ఇతరాలు (Etc.): పై భాషలు కాకుండా ఇతర భాషలో ఉపయోగిస్తున్న సాహిత్య పదాలను ఇందులో చేర్చవచ్చు.

ii) సాంఘిక శాస్త్రాలు (Social Sciences): సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

a) ఆర్థిక శాస్త్రం (Economics)

b) రాజనీతి శాస్త్రం (Political Science)

a) ఆర్థిక శాస్త్రం (Economics): సాంఘిక శాస్త్రాలలో ఆర్థిక శాస్త్రానికి సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : ద్రవ్యోల్బణం, ఆర్థికమాంద్యం

b) రాజనీతి శాస్త్రం (Political Science): సాంఘిక శాస్త్రాలలో రాజనీతి శాస్త్రానికి సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

ఉదా. : రాజ్యాధికారం, పరిపాలన

c) ఇతరాలు (Etc.): సాంఘిక శాస్త్రాలలో పైన చెప్పిన ఆర్థిక, రాజనీతి శాస్త్రాలు కాక, ఇంకా ఇతర శాస్త్రాలకు సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చేర్చడమైంది.

iii) విజ్ఞాన శాస్త్రాలు (Sciences): విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన విషయాలు ఈ విభాగంలో చేర్చడమైంది. వీటిలో మళ్లీ అనేక రకాల శాస్త్రాలు కలవు. వాటిని విడివిడిగా చెప్పడం జరిగింది.

a) గణిత శాస్త్రం (Maths)

b) భౌతిక శాస్త్రం (Physics)

c) రసాయన శాస్త్రం (Chemistry)

d) జీవశాస్త్రం (Biology)

a) గణిత శాస్త్రం (Maths): గణిత శాస్త్రానికి సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : అంకగణితం, మాత్రికలు, త్రికోణమితి

b) భౌతిక శాస్త్రం (Physics): భౌతిక శాస్త్రానికి సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : అయస్కాంత క్షేత్రం, అయస్కాంత తత్త్వం

c) రసాయన శాస్త్రం (Chemistry): రసాయన శాస్త్రానికి సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : మూలకాలు, ఆర్బిటాలు

d) జీవశాస్త్రం (Biology): జీవ శాస్త్రానికి సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

ఉదా. : జీవపరిణామం, జీవక్రియ

iv) సాంకేతిక శాస్త్రం (Technology): సాంకేతిక శాస్త్రాలకు సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది. ఉదా. : సీడి, ఫ్లాపీ, హార్డవేర్, సాఫ్ట్‌వేర్

v) ఇతరాలు (Etc): పైన చెప్పిన గణిత, భౌతిక, రసాయన, జీవ, సాంకేతిక శాస్త్రాలు కాకుండా ఇతర శాస్త్రాలకు సంబంధించిన విషయాలను ఈ విభాగంలో చెప్పడం జరిగింది.

3.1.3. నామ సంజ్ఞా సూచి (Named Entity Recogniser (NER))

నామవాచకాలలో సత్తాక వర్గీకరణలో మరో ముఖ్యమైన విభాగం నామ సంజ్ఞా సూచి. నామ సంజ్ఞా సూచి అనగా వస్తువుయొక్క నామ సంజ్ఞలను సూచించడం.

వస్తువు యొక్క పేరును యంత్రం గుర్తించి, అది ఎటువంటి మార్పు లేకుండా ఉన్నది ఉన్నట్లుగానే మూల భాషనుండి లక్ష్యభాషలోనికి లిప్యంత్రీకరణం చేస్తుంది. దీనివలన మూలభాషలో రూఢి అయిన పదాలను లక్ష్యభాషలో కూడా అదేవిధంగా గ్రహించడం జరుగుతుంది. నామసంజ్ఞా సూచిలో మానవుల పేర్లను, స్థలాల పేర్లను, కార్యాలయాల పేర్లను, నదులు, సముద్రాల పేర్లను.. ఇలాంటి సంజ్ఞా వాచకాలన్నీ ఈ విభాగంలో చేర్చడమైంది.

1. మనుష్యుల నామాలు
2. స్త్రీల నామాలు
3. పురుషుల నామాలు
4. నదుల నామాలు
5. స్థలనామాలు
6. సంస్థల పేర్లు
7. నెలల పేర్లు,

ఇలా అనువాదం చేయకుండా ఉన్న నామాన్ని మాత్రమే గ్రహించగలిగేవన్నీ ఈ విభాగంలో చేరి ఇది ఒక ప్రత్యేక నిఘంటువుగా రూపొందుతుంది. అప్పుడు యంత్రానువాదంలో లక్ష్యభాషలో ఉన్న ఈ నామాలను ఉన్నవి ఉన్నట్లుగానే గ్రహించి మూలభాషలోకి అనువాదం చేయకుండా అలానే ఇస్తాయి. ఇలా చేయడం వలన వాటికున్న గుర్తింపు తొలగకుండా వాటిని సులువుగా అర్థంచేసుకోగలుగుతుంది.

దీని కోసం ప్రత్యేక నామసంజ్ఞాసూచి నిఘంటువును తయారుచేయడంవలన, ఇది ఇటువంటి నామాలను గ్రహించి వీటి ద్వారా వచ్చే అర్థసందిగ్ధతను తొలగించి, యంత్రానువాదం సులభతరమయ్యేటట్లు చూస్తుంది.

* * *

3.2. సత్తాక వర్గీకరణ రేఖాచిత్రాలు :

నామాల సత్తాక వర్గీకరణను రేఖాచిత్రాల రూపంలో ఈ విభాగంలో ఇవ్వడం జరిగింది. వీటిలో ఎక్కువ విభాగాలు ఉన్న ముఖ్య మైన వాటిని 3.1. సత్తాక వర్గీకరణ విభాగంలో కూడా ఇవ్వడం జరిగింది. ఈ విభాగంలో వేరువేరుగా తెలుగు, ఇంగ్లీషులలో విడివిడిగా ఇవ్వడం జరిగింది.

మొదటి మూడు ప్రధానమైన రేఖాచిత్రాలు. తరువాత వివిధ వర్గాలకు సంబంధించిన వాటి కొనసాగింపులతో ఉన్నవి. బ్రాకెట్లలో వాటి వరుస సంఖ్యలను చూచించడమైంది.

రేఖాచిత్రాల వివరాలు :

వ.నెం. తెలుగు	- వ.నెం.	- ఇంగ్లీషు	- వ.నెం.
1. నామవాచకాలు + జీవం ఉన్నవి	- 1 (T)	: Nouns + Living	- 1 (E)
2. నామవాచకాలు + జీవం లేనివి	- 2 (T)	: Nouns + Non-Living	- 2 (E)
3. అమూర్త వాచకాలు	- 3 (T)	: Abstract Nouns	- 3 (E)
4. మనుష్య వాచకాలు	- 4 (T)	: Human	- 4 (E)
5. జంతు వాచకాలు	- 5 (T)	: Animals	- 5 (E)
6. పక్షి వాచకాలు	- 6 (T)	: Birds	- 6 (E)
7. క్రిమికీటకాలు/ సూక్ష్మజీవులు	- 7 (T)	: Insects/Micro-organisms	-7(E)
8. వృక్షజాలం	- 8 (T)	: Plants (Flora)	- 8 (E)
9. జీవసంబంధ భాగాలు	- 9 (T)	:Anatomical Parts (Fauna+Flora)	- 9(E)
10. జీవసంబంధ భాగాలు	- 10 (T)	:Anatomical Objects (Fauna+Flora)	- 10(E)
11. సముదాయక వాచకాలు	- 11 (T)	: Collective/Groups	- 11 (E)
12. స్థల వాచకాలు	- 12 (T)	: Places	- 12 (E)
13. ఘన పదార్థాలు	- 13 (T)	: Solid Obects	- 13 (E)
14. ఆహార పదార్థాలు	- 14 (T)	: Edible Objects	- 14 (E)

15. ఆహారయోగ్యంకాని పదార్థాలు - 15 (T)	:	Non-Edible Object	- 15 (E)
16. నిర్మితాలు - 16 (T)	:	Artifact Objects	- 16 (E)
17. ద్రవ పదార్థాలు - 17 (T)	:	Liquid Objects	- 17 (E)
18. వాయు పదార్థాలు - 18 (T)	:	Gas Object	- 18 (E)
19. రసాయన పదార్థాలు - 19 (T)	:	Chemical Objects	- 19 (E)
20. అమూర్త నామవాచకాలు - 20 (T)	:	Abstract Nouns	- 20 (E)
21. స్థితులు - 21 (T)	:	States	- 21 (E)
22. కాలగత వాచకాలు - 22 (T)	:	Temporal Nouns	- 22 (E)
23. గణన వాచకాలు - 23 (T)	:	Quantifier Nouns	- 23 (E)
24. సంఘటనలు - 24 (T)	:	Events	- 24 (E)
25. చర్యలు/ కార్యకలాపాలు - 25 (T)	:	Actions	- 25 (E)
26. విధానం - 26 (T)	:	Process	- 26 (E)
27. ధ్వన్యనుకరణాలు/ధ్వనులు - 27 (T)	:	Onamatopeic/Sounds	- 27(E)
28. మనుష్య సంబంధమైనవి - 28 (T)	:	Human related	- 28 (E)
29. పరిభాష - 29 (T)	:	Terminology	- 29 (E)

పక్క పుటలనుండి రేఖాచిత్రాలను గమనించండి.



రేఖాచిత్రం -1 (T) : నామవాచకాలు + జీవం ఉన్నవి



Figure -1 (E) : Nouns + Living



రేఖాచిత్రం -2 (T) : నామవాచకాలు + జీవం లేనివి



Figure -2 (E) : Nouns + Non- Living



1. Cognition (బౌద్ధికమైనవి)
2. Qualities (లక్షణవాచకాలు)
3. Skills (నైపుణ్యాలు)
4. Ideals (ఆదర్శాలు)
5. Light (కాంతిగత)
6. Colours (వర్ణవిశేషాలు)
7. Tastes (రుచులు)
8. Directions (దిశలు/దిక్కులు)
9. States (స్థితులు)
10. Temporal (కాలగత)
11. Quantifier (గణన వాచకాలు)
12. Events (సంఘటనలు)
13. Actions (చర్యలు)
14. Process (విధానం)
15. Onomatopoeic (Sounds) (ధ్వన్యనుకరణాలు ధ్వనులు)
16. Terminology (పరిభాష)
17. Human related (Hum.rel) (మనుష్య సంబంధి)

రేఖాచిత్రం -3 (T) : అమూర్త నామవాచకాలు



1. Cognition
2. Qualities
3. Skills
4. Ideals
5. Light
6. Colours
7. Tastes
8. Directions
9. States
10. Temporal
11. Quantifier
12. Events
13. Actions
14. Process
15. Onomatopoeic (Sounds)
16. Terminology
17. Human related (Hum.rel)

Figure -3 (E) : Nouns + Abstract



రేఖాచిత్రం -4 (T) : మనుష్యవాచకాలు



Figure -4 (E) : Human



రేఖాచిత్రం -5 (T) : జంతు వాచకాలు



Figure -5 (E) : Animals



రేఖాచిత్రం -6 (T) : **పక్షి** వాచకాలు



Figure -6 (E) : Birds



రేఖాచిత్రం -7 (T) : క్రిమికీటకాలు / సూక్ష్మజీవులు



Figure -7 (E) : Insects / Micro-organisms



పై ఆహార, ఆహార అయోగ్యాలను ఈ క్రింది విదంగా విభజన చేయడం జరిగింది. (ఈ విభాగాలను అన్నింటికి జతచేసుకోవాలి)

ఆహార యోగ్యాలు : ధాన్యాలు, ఆకులు, ఆకుకూరలు, కూరగాయలు, కాయలు, పండ్లు

ఆహార అయోగ్యాలు : సుగంద, ఔషద, మాదక, విష

రేఖాచిత్రం -8 (T) : వృక్షజాలం



Figure -8 (E) : Plants (Flora)



రేఖాచిత్రం -9 (T) : జీవ సంబంధ భాగాలు



Figure - 9 (E) : Anatomical parts (Fauna + Flora)



రేఖాచిత్రం -10 (T) : జీవ సంబంధ పదార్థాలు



Figure -10 (E) :Anatomical Objects (Fauna + Flora)

రేఖాచిత్రం -11 (T) : సముదాయక నామవాచకాలు



Figure -11 (E) : Collective Nouns/ Groups



రేఖాచిత్రం -12 (T) : స్థల వాచకాలు



Figure -12 (E) : Places



రేఖాచిత్రం -13 (T) : ఘన పదార్థాలు



Figure -13 (E) : Non-Living + Solid Objects



రేఖాచిత్రం -14 (T) : ఆహార పదార్థాలు



Figure -14 (E) : Edible objects



రేఖాచిత్రం -15 (T) : ఆహారయోగ్యం కాని పదార్థాలు



Figure -15 (E) : Non-Edible Objects



రేఖాచిత్రం -16 (T) : నిర్మితాలు



Figure -16 (E) : Artifact objects



రేఖాచిత్రం -17 (T) : ద్రవపదార్థాలు



Figure -17 (E) : Liquid Objects



రేఖాచిత్రం -18 (T) : వాయు పదార్థాలు



Figure -18 (E) : Gas objects



రేఖాచిత్రం -19 (T) : రసాయన పదార్థాలు



Figure -19 (E) : Chemical Objects



1. బౌద్ధికమైనవి
2. లక్షణవాచకాలు
3. నైపుణ్యాలు
4. ఆదర్శాలు
5. కాంతిగత
6. వర్ణాలు
7. రుచులు
8. దిశలు/దిక్కులు

రేఖాచిత్రం -20 (T) : అమూర్త నామవాచకాలు



1. Cognition
2. Qualities
3. Skills
4. Ideals
5. Light
6. Colours
7. Tastes
8. Directions

Figure -20 (E) : Abstract



రేఖాచిత్రం -21 (T) : స్థితులు



Figure -21 (E) : States



రేఖాచిత్రం -22 (T) : కాలగత వాచకాలు

Figure -22 (E) : Temporal



రేఖాచిత్రం -23 (T) : గణనీయాల వాచకాలు

Figure -23 (E) : Quantifier



రేఖాచిత్రం -24 (T) : సంఘటనలు



Figure -24 (E) : Events



రేఖాచిత్రం -25 (T) : చర్యలు / కార్యకలాపాలు



Figure -25 (E) : Actions



రేఖాచిత్రం -26 (T) : విధానం



Figure -26 (E) : Process



రేఖాచిత్రం -27 (T) : ధ్వన్యనుకరణాలు / ధ్వనులు



Figure -27 (E) : Onamatopoie / Sounds



రేఖాచిత్రం -28 (T) : మనుష్య సంబంధమైనవి

Figure -28 (E) : Human related



రేఖాచిత్రం -29 (T) : పరిభాష



Figure -29 (E) : Terminology

3.3. నామవాచకాల సత్తాక వర్గీకరణ విభాగాలు : ఉదాహరణలతో

(Classification With Examples)

ఈ విభాగంలో సత్తాక వర్గీకరణ చేసిన నామవాచకాలను ఉదాహరణలతో సహా ఇవ్వబడాయి. అర్థలక్షణాలను ఇంగ్లీషులో చూపించడం జరుగుతుంది. కనుక ముందు ఇంగ్లీషులో ఇచ్చి వాటి తెలుగు అర్థాలను, అర్థలక్షణ సూచికలను బ్రాకెట్లలో ఇవ్వడం జరిగింది.

LIVING (+liv)

FAUNA : HUMAN (+hum) (మానవులు)

PROPER NOUN (సంజ్ఞా వాచకాలు) (+prop)

- Female (ఆడ) (+fem) - సీత
- Male (మగ) (-fem) - రాముడు

COMMON NOUN (జాతి వాచకాలు) (+comn)

- Female (ఆడ) (+fem) - స్త్రీ
- Male (మగ) (-fem) - పురుషుడు

❖ STAGES (దశలు)

- Female (ఆడ) (+fem)

  - Infancy (శైశవం) (+infan) - శిశువు
  - Child (బాల్యం) (-adlt) - బాలిక
  - Adolescence (యౌవన/కౌమారం) (+adol) - యువతి
  - Adulthood (వయోజన) (+adlt) - మహిళ
  - Old (వృద్ధాప్యం) (+old) - వృద్ధురాలు

- Male (మగ) (-fem)

  - Infancy (శైశవం) (+infan) - శిశువు
  - Child (బాల్యం) (-adlt) - బాలుడు
  - Adolescence (యౌవన/కౌమార) (+adol) - యువకుడు
  - Adulthood (వయోజన) (+adlt) - పురుషుడు
  - Old (వృద్ధాప్యం) (+old) - వృద్ధుడు

❖ PERSONS (వ్యక్తివాచకాలు) (+socl)

- Relations (సంబంధ వాచకాలు) (+reltn)

  - Kinship relations (బంధుత్వ వాచకాలు) (+knshp)

    - Female (ఆడ) (+fem) - తల్లి, అక్క
    - Male (మగ) (-fem) - తండ్రి, అన్న
    - Female/Male (+/-fem) - తల్లిదండ్రులు, అన్నాచెల్లెలు

  - Social relations (సాంఘిక.. సంబంధ... వాచకాలు) (+socl)

    - Female (ఆడ) - స్నేహితురాలు
    - Male (మగ) - స్నేహితుడు
    - Female/Male (+/-fem) - స్నేహితులు

- Roles (పాత్రలు) (+rls)

  - Race (జాతి, తెగల సంబంధ వాచకాలు) (+rce)

    - Female (ఆడ) - భారతీయురాలు
    - Male (మగ) - భారతీయుడు

- Female/Male (+/-fem) - భారతీయులు

o Caste (కుల సంబంధ వాచకాలు) (+cst)

- Female (ఆడ) - కంసలిది, కులస్థురాలు
- Male (మగ) - కంసలివాడు, కులస్థుడు
- Female/Male (+/-fem) - కంసాలి, కులస్థ

o Religious (మత సంబంధ వాచకాలు) (+relgn)

- Female (ఆడ) - సన్యాసిని
- Male (మగ) - జైనుడు, పూజారి, పాష్టరు
- Female/Male (+/-fem) - హిందువు, ముస్లిం, సిక్కు

o Occupation (వృత్తి సంబంధ వాచకాలు) (+ocptn)

- Female (ఆడ) - అధ్యాపకురాలు
- Male (మగ) - అధ్యాపకుడు
- Male/Female - గుమాస్తా

o Professional (designations) (హోదా వాచకాలు) (+prfsn)

- Female (ఆడ) - అధికారిణి
- Male (మగ) - అధికారి
- Female/Male (+/-fem) - అధికారి

o Qualities (లక్షణ వాచకాలు) (+qult)

- Female (ఆడ) - అందగత్తె, మంచిది
- Male (మగ) - అందగాడు, మంచివాడు
- Female/Male (+/-fem) - అందగాళ్లు, మంచివారు

- Expired (మరణం) (+exp)

  - Female (ఆడ) - స్వర్గస్థురాలు, దివంగతురాలు
  - Male (మగ) - స్వర్గస్థుడు, దివంగతుడు
  - Female/Male (+/-fem) - స్వర్గస్థులు, దివంగతులు

MYTHOLOGICAL (పౌరాణిక వాచకాలు) (+myth)

- Divine (దివ్యత్వం) (+div)
  - Female (ఆడ) (+fem) - దేవత
  - Male (మగ) (-fem) - దేవుడు
  - Female/Male (+/-fem) - దైవం
- Evil (దుష్టత్వం) (-div)
  - Female (ఆడ) (+fem) - రాక్షసి
  - Male (మగ) (-fem) - రాక్షసుడు
  - Female/Male (+/-fem) - రాక్షసులు,దెయ్యం, భూతం

LITTERATURE RELATED (సాహిత్య) (+litrel)

- Female (ఆడ) (+fem) - వాసకసజ్జిక, ధీరలలిత
- Male (మగ) (-fem) - ధీరోద్ధాతుడు, ధీరలలితుడు

COLLECTIVE NOUNS (సముదాయక వాచకాలు) (+colct)

- Natural (సహజ) (+nat)
  - Female (ఆడ) (+fem) - యువతీ సమూహం
  - Male (మగ) (-fem) - యువకుల సమూహం

- Female/Male (+/-fem) (group) - మంది, గుంపు, మంద, బృందం, మూక, తండా, సేన, సైన్యం

- Social (సాంఘిక) (+socl)
  - Female (ఆడ) (+fem) - మహిళామండలి
  - Male (మగ) (-fem) - పురుష ప్రపంచం
  - Female/Male (+/-fem) (+colct) - కుటుంబం, సమాజం

- Myhtological (పౌరాణిక) (+myth)
  - Divine (+div) (దైవత్వం) - దేవగణం
  - Evil (-div) (దుష్టత్వం) - రాక్షస గణం

ANIMALS (జంతువులు) (+anml)

1. **TERRESTRIAL ANIMALS (భూ చరాలు) (+terstl)**

- **Mammals**

- **DOMESTIC (పెంపుడు) (+domst)**

  - Herbivores (శాకాహారులు)

    - Female (ఆడ)
      - Child (బాల్యం) (-adlt) - దూడ
      - Adolescence (యౌవన) (+adol) - పడ్డ
      - Adult (పెద్ద) (+adlt) - ఆవు, గేదె

    - Male (మగ)

- Child (బాల్యం) (-adlt) - దూడ
- Adolescence (యౌవన) (+adol) - కోడె, గిత్త
- Adult (పెద్ద) (+adlt) - ఎద్దు, దున్న

❖ Carnivores (మాంసాహారులు)

o Female/Male (+/-fem) (ఆడ/మగ)

- Child (బాల్యం) (-adlt) - కుక్కపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - కుక్క

o Female (ఆడ)

- Child (బాల్యం) (-adlt) - ఆడకుక్కపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - ఆడకుక్క

o Male (మగ)

- Child (బాల్యం) (-adlt) - మగకుక్కపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - మగకుక్క

❖ Omnivores (మాంసాహారులు)

o Female/Male (+/-fem) (ఆడ/మగ)

- Child (బాల్యం) (-adlt) - పందిపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - పంది

o Female (ఆడ)

- Child (బాల్యం) (-adlt) - ఆడపందిపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - ఆడపంది

- Male (మగ)

  - Child (బాల్యం) (-adlt) - మగపందిపిల్ల
  - Adult (పెద్ద) (+adlt) - మగపంది

- **WILD వన్యమృగాలు (+wld)**

  - Herbivores (శాకాహారులు)

- Female/Male (+/-fem) (ఆడ/మగ)

  - Child (బాల్యం) (-adlt) - ఏనుగుపిల్ల
  - Adult (పెద్ద) (+adlt) - ఏనుగు

- Female (ఆడ)

  - Child (బాల్యం) (-adlt) - జింక పిల్ల, ఆడఏనుగుపిల్ల
  - Adult (పెద్ద) (+adlt) - జింక (deer), ఆడ ఏనుగు

- Male (మగ)

  - Child (బాల్యం) (-adlt) - దుప్పిపిల్ల, మగ ఏనుగు
  - Adult (పెద్ద) (+adlt) - దుప్పి, మగ ఏనుగు

  - Carnivores (మాంసాహారులు)

- Female/Male (+/-fem) (ఆడ/మగ)

  - Child (బాల్యం) (-adlt) - పులిపిల్ల
  - Adult (పెద్ద) (+adlt) - పులి

- Female (ఆడ)
  - Child (బాల్యం) (-adlt) - ఆడపులిపిల్ల
  - Adult (పెద్ద) (+adlt) - ఆడపులి
- Male (మగ)
  - Child (బాల్యం) (-adlt) - మగపులిపిల్ల
  - Adult (పెద్ద) (+adlt) - మగపులి

❖ Omnivores (మాంసాహారులు)

- Female/Male (+/-fem) (ఆడ/మగ)
  - Child (బాల్యం) (-adlt) - ఎలుగుబంటిపిల్ల
  - Adult (పెద్ద) (+adlt) - ఎలుగుబంటి
- Female (ఆడ)
  - Child (బాల్యం) (-adlt) - ఆడఎలుగుబంటిపిల్ల
  - Adult (పెద్ద) (+adlt) - ఆడ ఎలుగుబంటి
- Male (మగ)
  - Child (బాల్యం) (-adlt) - మగఎలుగుబంటిపిల్ల
  - Adult (పెద్ద) (+adlt) - మగఎలుగుబంటి

Aviate Mammal (ఎగిరే క్షీరదం) (+mml) - గుడ్లగూబ

Non-Mammals (క్షీరదాలు కానివి)

- **REPTILES (సరీసృపాలు) (+rept)**

❖ Herbivores (శాకాహారులు)

o Female/Male (+/-fem) (ఆడ/మగ) -

- Child (బాల్యం) (-adlt) - డైనోసారుపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - డైనోసారు

o Female (ఆడ)

- Child (బాల్యం) (-adlt) - ఆడడైనోసారు పిల్ల
- Adult (పెద్ద) (+adlt) - ఆడడైనోసారు

o Male (మగ)

- Child (బాల్యం) (-adlt) - మగడైనోసారుపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - మగడైనోసారు

❖ Carnivores (మాంసాహారులు)

o Female/Male (+/-fem) (ఆడ/మగ)

- Child (బాల్యం) (-adlt) - పాముపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - పాము

o Female (ఆడ)

- Child (బాల్యం) (-adlt) - ఆడ పాము పిల్ల
- Adult (పెద్ద) (+adlt) - ఆడ పాము

o Male (మగ)

- Child (బాల్యం) (-adlt) - మగ పాము పిల్ల

- Adult (పెద్ద) (+adlt) - మగ పాము

❖ Omnivores (మాంసాహారులు)

o Female/Male (+/-fem) (ఆడ/మగ)

- Child (బాల్యం) (-adlt) - తాబేలుపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - తాబేలు

o Female (ఆడ)

- Child (బాల్యం) (-adlt) - ఆడతాబేలుపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - ఆడతాబేలు

o Male (మగ)

- Child (బాల్యం) (-adlt) - మగతాబేలుపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - మగతాబేలు

Invertebrates (అకశేరుకాలు) (-invert)

- Female/Male

- Child (బాల్యం) (-adlt) - తేలుపిల్ల
- Adult (పెద్ద) (+aldt) - తేలు

- Female (ఆడ)

- Child (బాల్యం) (-adlt) - మగ తేలుపిల్ల
- Adult (పెద్ద) (+aldt) - మగతేలు

- Male (మగ)

- Child (బాల్యం) (-adlt) - ఆడ తేలుపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - ఆడతేలు

2. AQUATICA ANIMALS (జల చరాలు) (+aqua)

- Mammals (క్షీరదాలు) (+mml) - డాల్ఫిన్, తిమింగలం
- Non-Mammals (క్షీరదాలు కానివి) (-mml)

❖ **Vertebrates (సకశేరుకాలు) (+verte)**

o **Reptiles (సరీసృపాలు) (+rept)**

▪ Female/Male

- Child (బాల్యం) (-adlt) - నీళ్లపాముపిల్ల
- Adult (పెద్ద) (+aldt) - నీళ్లపాము

▪ Female (ఆడ)

- Child (బాల్యం) (-adlt) - మగ నీళ్లపాముపిల్ల
- Adult (పెద్ద) (+aldt) - మగనీళ్లపాము

▪ Male (మగ)

- Child (బాల్యం) (-adlt) - ఆడ నీళ్లపాముపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - ఆడ నీళ్లపాము

o **Pisces (మత్స్యజాతి) (+pisc)**

▪ Female/Male

- Child (బాల్యం) (-adlt) - చేపపిల్ల
- Adult (పెద్ద) (+aldt) - చేప

  - Female (ఆడ)

- Child (బాల్యం) (-adlt) - మగ చేపపిల్ల
- Adult (పెద్ద) (+aldt) - మగచేప

  - Male (మగ)

- Child (బాల్యం) (-adlt) - ఆడ చేపపిల్ల
- Adult (పెద్ద) (+adlt) - ఆడచేప

❖ **Invertebrates (అకశేరుకాలు) (-verte)**

  - Male (మగ)

- Child (బాల్యం) (-adlt) - రొయ్యపిల్ల, జలగ పిల్ల
- Adult (పెద్ద) (+adlt) - రొయ్య, జలగ

  - Female (ఆడ)

- Child (బాల్యం) (-adlt) -
- Adult (పెద్ద) (+adlt) -

3. AMPHIBIANS (ఉభయ చరాలు) (+amphb)

Non-Mammals (క్షీరదాలు కానివి) (-mml)

❖ **Vertebrates (సకశేరుకాలు) (+vert)**

o **Reptiles (సరీసృపాలు) (+rept)**

- Female/Male (ఆడ/మగ)

➢ Child (బాల్యం) (-adlt) - కప్పపిల్ల
➢ Adult (పెద్ద) (+adlt) - కప్ప

- Female (ఆడ)

➢ Child (బాల్యం) (-adlt) - ఆడకప్పపిల్ల
➢ Adult (పెద్ద) (+adlt) - ఆడకప్ప

- Male (మగ)

➢ Child (బాల్యం) (-adlt) - మగకప్పపిల్ల
➢ Adult (పెద్ద) (+adlt) - మగకప్ప

❖ **Invertebrates (అకశేరుకాలు) (+verte)**

- Female/Male (ఆడ/మగ)

➢ Child (బాల్యం) (-adlt) - వానపాముపిల్ల
➢ Adult (పెద్ద) (+adlt) - వానపాము

- Female (ఆడ)

➢ Child (బాల్యం) (-adlt) - ఆడవానపాముపిల్ల
➢ Adult (పెద్ద) (+adlt) - ఆడవానపాము

- Male (మగ)

➢ Child (బాల్యం) (-adlt) - మగవానపాముపిల్ల
➢ Adult (పెద్ద) (+adlt) - మగవానపాము

4. MYTHOLOGICAL (పౌరాణిక) (+myth)

468. 12)TERMINOLOGY +SCIENCES +TECHNOLOGY (సాంకేతికశాస్త్ర సంబంధి) :

+abs, -liv, +termi, +sci, +tech.
ఉదా. సీడి, ప్లాపీ, సాఫ్టవేర్, హార్డ్ వేర్

17.HUMANRELATED

abstract +religions (మతము/జాతి/తెగ) "ar"

469. 1)RELIGONS (మతాలు) :

+abs, -nat, +relgn, +humrel.
ఉదా. హిందు, ముస్లిం, క్రైస్తవం, జైనం, బౌద్ధం,సిక్కు

470. 2)CASTES (కులాలు) :

+abs, -nat, +humrel, +cst.
ఉదా. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, రెడ్డి, కమ్మ, కాపు

471. 3)OCCUPATIONS (వృత్తులు) :

+abs, -nat, +humrel, +ocupt.
ఉదా. కుమ్మరి, కమ్మరి, కంసలి, ధ్యాపక, వైద్య

472. 4)PROFESSIONS (హోదాలు) :

+abs, -nat, +humrel, +profsn.
ఉదా. అధికారి,మంత్రి,

473. 5)TITLES (బిరుదులు) :

+abs, -nat, +humrel, +ttl.
ఉదా. పద్మశ్రీ, పద్మభూషణ్, కవికోకిల, ఆచార్య

474. 6)ARTS (కళలు) :

+abs, -nat, +humrel, +art.
ఉదా. సంగీతం, చిత్రలేఖనం

NER-NAMED ENTITY RECOGNISER

475. FEMALE +PROPERNOUN (స్త్రీల పేర్లు)"Fn"

+nat, +liv, +ani, +faun, +verte, +mml, +hum, +fem, +prop.
ఉదా. సీత, లక్ష్మి

476. places +names (స్థల నామాలు)"pn"
ఉదా. గుంటూరు, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్, భారతదేశం

477. places +MYTH +names"pUn"
ఉదా. స్వర్గలోకం, ఇంద్రలోకం

478. PLACES +AQUATIC +names (జలాశయాలు +perlu)"rn"
ఉదా. గోదావరి, గంగ, యమున, కావేరి

479. OCEANS:
ఉదా. హిందూమహాసముద్రం, పసిఫిక్ మహాసముద్రం

480. WEEK: +WEEKDAYS
ఉదా. సోమవారం, మంగళవారం

481. MONTHS
ఉదా. జనవరి, పిబ్రవరి, మార్చి

* * *

4. నామాల సత్తాక వర్గీకరణ : సమస్యలు

తెలుగు, ఇంగ్లీషు యంత్రానువాద పరంగా నామాల సత్తాక వర్గీకరణలో వస్తున్న సమస్యలను, యంత్రానుగతంగా చేయదగిన సూచనలను ఈ అధ్యాయంలో చెప్పడం జరిగింది.

మూలభాషలోను, లక్ష్యభాషలోను సమానార్థక పదాలు లేకపోవడం వలన అనువాదం కష్టతరమవుతుంది. సమానార్థక పదాలు లేకపోవడం వలన, మూలభాషలోని పదం అర్థాన్ని లక్ష్యభాషలో అనేక పదబంధాలతో సూచించడం వలన యంత్రం యంత్రం ఆ అనేక పద సముదాయాన్ని గ్రహించి అనువదించడం జరుగుతుంది. తద్వారా సరియైన అనువాదాన్ని ఇవ్వడం మనేది కష్టమవుతుంది. ఇలా సమానార్థక పదాలే కాక లింగనిర్ధారణ, వచన, సాంస్కృతిక, అర్థగత, పదగత, వాక్యగత, లక్షణపరమైన సమస్యలు కనిపిస్తున్నాయి. అవి :

1. పదగత సమస్యలు
2. వాక్యగత సమస్యలు
3. లింగ నిర్ధారణ సమస్యలు
4. వచన సమస్యలు
5. మూల, లక్ష్య భాషలలో సమానార్థక పదాల సమస్యలు
6. సాంస్కృతిక వస్తు పరమైన సమస్యలు
7. అర్థ లక్షణాల సమస్యలు
8. నామ పదబంధ సమస్యలు
9. అర్థసందిగ్ధత సమస్యలు
10. భావ వ్యక్తీకరణ సమస్యలు
11. వ్యవహారంలో అక్షరాల తారుమారు
12. భాషాపర సమస్యలు
13. యంత్రానుగతిక సూచనలు

4.1. పదగత సమస్యలు

తెలుగులో విభిన్న అర్థాలు ఉన్న పదాలకు ఇంగ్లీషులో సమానార్థకంగా ఒకే పదం ఉంటుంది. అటువంటప్పుడు యంత్రానువాదంలో యంత్రం ఏది, ఎలా గుర్తించాలో అన్నది సమస్య. అటువంటి వాటికి అర్థలక్షణాలను (semantic features) ఇవ్వటం వలన అర్థసందిగ్ధత తొలగి యంత్రానువాదం సాధ్యమవుతుంది.

ఉదా. : rice = 1. బియ్యం (ధాన్యం)- not repared/ not cooked (-prep)

rice = 2. అన్నం - prepared/ cooked (+prep)

ఇంగ్లీషులో rice అనే పదానికి తెలుగులో బియ్యం, అన్నం అనే రెండు సమానార్థకాలు ఉన్నాయి. బియ్యం వండితే అన్నం అవుతుంది. కనుక రెండింటి స్వరూప స్వభావాలు వేరు. కాని ఇంగ్లీషులో రెండింటికి ఒకే సమానార్థకాన్ని వాడుతున్నారు. వీటి వలన అనువాదంలో సమస్యలు వస్తున్నాయి.

ఉదా. There is no rice.

1) బియ్యం లేవు

2) అన్నం లేదు.

కనుక ఇటువంటి వీటికి సత్తాక వర్గీకరణ ద్వారా +prep, -prep / (+cook, -cook) అనే semantic features ఇవ్వటం వలన, ఈ భేదం తొలగి అర్థసందిగ్ధత లేకుండా చేయటానికి వీలవుతుంది.

ii) అలాగే 'పాలు' అనే నామాన్ని గమనించినట్లైతే ..

పాలు : 1. పాలు, క్షీరం (milk)

2. భాగం (part)

ఉదా. : (నా) పాలు ఎంత?

నా పాలు నాకివ్వు.

వివరణ : పై ఉదాహరణ వాక్యాలలో 'పాలు' అనే దానికి 'పాలు' అనే దానితో పాటు భాగం అనే అర్థం కూడా స్ఫురిస్తుంది. ఇటువంటి పదగతంగా వచ్చే సమస్యలను సందర్భాన్ని బట్టే అర్థం చేసుకోవలసి వస్తుంది.

4.2. వాక్యగత సమస్యలు

ప్రతి పదానికి ఒకటి కన్నా ఎక్కువ అర్థాలు, భాషాభాగాలు ఉండటం సహజం.

అయితే వాక్యగతంగా ఉన్నప్పుడు అవి విభక్తి ప్రత్యయాలతో కూడి మరో కొత్త అర్థాన్నిస్తుంటాయి. అటువంటప్పుడు దాని అర్థాన్ని నిర్ణయించటం కష్టమవుతుంది.

i) ఉదా. కొట్టు = 1. దుకాణం (నామం)

కొట్టు = 2. కొట్టడం (క్రియ)

ఇలా రెండు భాషాభాగాలు ఉండడం వలన అనువాదంలో కూడా ఎటువంటి సమస్యలు ఉండవు. భాషాభాగ నిర్ణయంలోనే ఈ సమస్య విడిపోయి, యంత్రం సరైన అర్థాన్ని జతచేసుకోవడం (mapping) జరుగుతుంది.

కాని వాక్యంలో ప్రయోగించినప్పుడు నామ స్వరూపమే పూర్తిగా మారి కొత్త అర్థాన్నిస్తుంది.

ఉదా. 1.వాడు కొట్టుకు పోతున్నాడు. (దుకాణానికి)

(ఇలా రాస్తే ఈ సమస్యను అధిగమించవచ్చు)

2.వాడు కొట్టుకుపోతున్నాడు.

(ప్రవాహంలో కొట్టుకొనిపోతున్నాడు అనే అర్థం వస్తుంది)

పై వాక్యాలలో 'కొట్టు' కి షష్ఠీ విభక్తి ప్రత్యయం 'కు' చేరడం వలన ఈ సమస్య వస్తుంది.

మొదటి వాక్యంలో వలె పదాల మధ్య ఖాళీ ఇచ్చి రాస్తే ఈ సమస్యను అధిగమించవచ్చు. కాని రెండో వాక్యంలో వలె పదాలను కలిపిరాయడం వలన 'కొట్టుకుపోతున్నాడు' అనేది ప్రవాహంలో కొట్టుకుపోతున్నాడు అనే అర్థం వస్తుంది. (తెలుగులో పదాల మధ్య ఖాళీ ఇచ్చి రాయడమనేది ఇంకా స్థిరత పొందలేదు.) ఇటువంటి సమస్యలను కొద్దిగా జాగ్రత్తగా గమనించాలి.

4.3. లింగ నిర్ధారణ సమస్యలు

భాషను బట్టి లింగ నిర్ణయం మారుతూ ఉంటుంది. సంస్కృతంలాంటి భాషలలో అర్థాన్ని బట్టి గాక శబ్దాన్ని బట్టి లింగనిర్ధారణ చేస్తారు. ఈ భాషలో ఒకే పదం అర్థంతో సంబంధం లేకుండా స్త్రీ, పుం. న.లింగ అను మూడు లింగాలలో వ్యవహారాలు ఉన్నాయి. అలాగే ఇంగ్లీషులో కూడా కొన్ని పదాలు స్త్రీపురుషుల ఇరువురికి సమానంగా వాడేవి కనిపిస్తున్నాయి.

అటువంటి వాటిని తెలుగునుండి ఇంగ్లీషులోకి అనువాదం చేసేటప్పుడు లింగనిర్ధారణ కనపడకుండా పోతుంది. అలా ఇంగ్లీషులో లింగనిర్ధారణ లేకపోయినప్పటికి భాషావ్యాకరణాల పరంగా పెద్ద సమస్యలేమి రావు. కాని ఇంగ్లీషునుండి తెలుగులోకి అనువాదం చేసేటప్పుడు మాత్రం తప్పనిసరిగా లింగనిర్ధారణ జరిగితేనే దానికి తగ్గట్లుగా

క్రియాపదాలు వచ్చి చేరతాయి.

ఉదా. freind. lover, student, teacher ...

వీటికి తెలుగులో స్త్రీ, పుం.లింగాలను తెలిపే ప్రత్యేక నామాలున్నాయి.

freind = స్నేహితుడు, స్నేహితురాలు

lover = ప్రేమికుడు, ప్రేమికురాలు

student = విద్యార్థి, విద్యార్థిని

teacher = అధ్యాపకుడు, అధ్యాపకురాలు

వీటిని అనువాదపరంగా గమనిద్దాం...

తెలుగులో ఉన్న 'స్నేహితుడు, స్నేహితురాలు' అనే రెండింటికి సమానార్థకంగా ఇంగ్లీషులో 'friend' అనే ఒకే పదాన్ని వాడుతున్నారు.

ఉదా. My friend came to Hyderabad.

1) నా స్నేహితుడు హైదరాబాదు వచ్చాడు.

2) నా స్నేహితురాలు హైదరాబాదు వచ్చింది.

అలాగే మరో వాక్యం --

i) ఇంగ్లీషు - తెలుగు :

ఉదా. I met my friend.

1) నేను నా స్నేహితుడిని కలిశాను.

2) నేను నా స్నేహితురాలిని కలిశాను.

పై వాక్యంలో friend అనే దానికి తెలుగులో స్నేహితుడు, స్నేహితురాలు అనే రెండింటిలో ఏది అనేది నిర్ణయించడం కష్టం. కనుక ఇటువంటి వాటిని సందర్భాన్నే బట్టే లింగనిర్ధారణ చేయవలసి వస్తుంది.

ii) తెలుగు - ఇంగ్లీషు :

అయితే పై తెలుగువాక్యాలను ఇంగ్లీషులోకి అనువాదం చేయవలసివస్తే లింగభోద కోసం వాటికి విశేషణాలు వాడవలసి వస్తుంది.

1) నేను నా స్నేహితుడిని కలిశాను.

a) I met my boy friend.

b) I met my male friend.

2) నేను నా స్నేహితురాలిని కలిశాను.

a) I met my girl friend.

b) I met my femle friend.

కాని ఇంగ్లీషులో male friend, female friend అనే వాడుక లేదు. కనుక ఇవి వాడడం సరికాదు.

iii) ఇంగ్లీషు - తెలుగు :

అయితే ఇలా అనువాదం చేసినప్పుడు ఇంగ్లీషు పరంగా మళ్లీ సమస్యలు వస్తున్నాయి. ఇంగ్లీషులో boy friend, girl friend అనే వాటికి కేవలం స్నేహితుడు, స్నేహితురాలు అనే కాక, ప్రియుడు, ప్రియురాలు (ప్రేయసీ) అనేవి ఇంగ్లీషు వ్యవహారంలో ఉన్నాయి.

కాబట్టి ఇటువంటి సమస్యలను గమనించి అధ్యయనం చేయవలసి ఉంది.

4.4. వచన సమస్యలు (Number Problems)

భాషను బట్టి వచనం కూడా మారుతూ ఉంటుంది. తెలుగులో ఏక, బహు వచనాలతో పాటు నిత్యైక వచనాలు, నిత్యబహువచనాలు ఉన్నాయి. అలాగే ఇంగ్లీషులో కూడా ఇటువంటి భేదమే కనిపిస్తుంది. కాని ఇంగ్లీషులో బహువచన రూపాలుగా ఉన్నవాటికి తెలుగులో ఏక వచన రూపాలు కనిపిస్తున్నాయి. అలాగే తెలుగులో రెండు వచనాలున్న పదాలకు ఇంగ్లీషులో ఏక, బహు వచనాలను తెలుపుతూ ఒకటే వాడకం ఉంది.

ఉదా. *singular/plural*	= ఏక.వ.	ద్వి.వ.
tongs	= పట్టకారు,	పట్టకారులు
scissors	= కత్తెర,	కత్తెరలు
police	= రక్షకభటుడు,	రక్షకభటులు
sheep	= గొర్రె,	గొర్రెలు
deer	= జింక,	జింకలు.

ఈ భేదం వస్తువాచకాలలోను, వ్యక్తివాచకాలలోను, జంతువాచకాలలో కూడా కనిపిస్తుంది. కనుక ఇటువంటి వాటిని అనువాదం చేసేటప్పుడు వచన నిర్ధారణ సమస్యగా మారుతుంది.

4.5. మూల, లక్ష్యభాషలలో సమానార్థాక పదాల సమస్యలు

మూల, లక్ష్య భాషలలో సమానార్థక పదాలు లేనట్లైతే అనువాదం కష్టమవుతుంది. ఇటువంటి పదాలను చెప్పవలసినప్పుడు వివరణ ఇవ్వవలసి ఉంటుంది. యంత్రానికి వివరణ ద్వారా చెప్పడం వలన సరైన అనువాదం చేయలేదు.

ఉదా. కాయ, కడవ, బిందె, గూడు, తలపాగా

ఇలాంటి పదాలకు ఇంగ్లీషులో సమానార్థాలు లేవు.

అలాగే calendar, stationery... లాంటి పదాలకు తెలుగులో సమానార్థాలు లేవు. తెలుగులో ఇటువంటి వాటిని అదేవిధంగా ఉపయోగిస్తున్నాం.

ఇంగ్లీషులోని bus, car లాంటి పదాలకు సమానార్థాలు లేక బస్సు, కారు అని వాడుతూ వ్యవహారంలో తెలుగు పదాలు అన్నట్లుగా కలిసిపోయాయి.

అలాగే ధర్మం, కర్మ, యోగం అనే పదాలు ఇంగ్లీషులో Dharma, Karma, Yoga లుగానే వ్యవహరిస్తున్నారు.

4.6. సాంస్కృతిక వస్తు పరమైన సమస్యలు

ప్రతి సమాజాన్ని బట్టి వారి సంస్కృతీ సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. వీటిలో భాగంగా వాటి కోసం ఉపయోగించే వస్తువులు కూడా భిన్నంగా ఉంటాయి. ఇవి వేరే సమాజంలో ఉండవచ్చు లేకపోవచ్చు.

అయితే తెలుగువారి సంప్రదాయాలు, వారు ఉపయోగించే వస్తువులు ఇంగ్లీషు వారి సంప్రదాయంలో లేవు. అందువలన వీటికి సమానార్థక పదాలు కూడా ఆ భాషలో ఉండవు.

వీటికి సమానార్థకంగా పదాలను ఇవ్వకుండా వీటికి పదబంధాల లేక వాక్యరూపంలో వివరణ ఇవ్వడం జరుగుతుంది. ఇటువంటి వాటిని యంత్రం వాటిని గుర్తించడం కష్టమవుతుంది.

ఉదా. తలంబ్రాలు, అక్షింతలు, హారతి

తెలుగులో ఉన్న పదాలకు ఇంగ్లీషులో ఒకటి కంటే ఎక్కువ పదాలు ఉండటం, అలాగే తెలుగులో భిన్న అర్థాలు కలిగిన భిన్న పదాలకు ఇంగ్లీషులో ఒకే ఒక పదం ఉండటం జరుగుతుంది. అప్పుడు ఏ పదానికి ఏ సమానార్థకాన్ని వాడాలి అన్నది సమస్య.

ఉదా. 1. జంధ్యం, యజ్ఞోపవీతం (Sacred thread)

2. పసుపుతాడు, మంగళ సూత్రం (Sacred thread)

పైన ఉన్న రెండు పదాలకు స్పష్టమైన అర్థాలు ఉన్నాయి.

1. జంధ్యం అనేది మగవారికి ఉపనయనం చేసేటప్పుడు వేసే దారం (యజ్ఞోపవీతం),
2. పసుపుతాడు అనేది వివాహ సమయంలో స్త్రీలకు పురుషులు కట్టే పసుపు పులిమిన దారం.

ఇలా పై రెండు పదాలకు స్పష్టమైన అర్థాలు ఉన్నాయి. కాని ఇంగ్లీషులో ఈ రెండింటికి Sacred thread అనే పదమే సమానార్థకంగా ప్రయోగింపబడుతుంది. కాబట్టి వీటిని వేర్వేరు అర్థాలుగా గ్రహించటం వాక్య ప్రయోగం ద్వారానే సాధ్యమవుతుంది.

తెలుగులో భిన్న వస్తువులను చూపే నామాలను ఇంగ్లీషులో ఒకే పదబంధంతో సూచిస్తున్నారు. అటువంటప్పుడు వీటిని అనువదించేటప్పుడు సమానార్థాకాలను ఎలా గ్రహించాలనేది సమస్య అవుతుంది.

4.7. అర్థలక్షణాల సమస్యలు (Semantic Feature problems)

అర్థలక్షణాలను (semantic features) ఇచ్చేటప్పుడు నామ (పదార్థ) ధర్మాలను, లక్షణాలను బట్టి భిన్నతను చూపించే విధంగా ఇస్తూంటాము. కాని సరిసమాన లక్షణాలు ఉండడం వలన వాటిని ఎలా గుర్తించాలి? ఏ లక్షణాలు (features) ఇవ్వాలి అనేది సమస్య అవుతుంది.

ఉదా. శతధృతి = 1. బ్రహ్మ
శతధృతి = 2. ఇంద్రుడు

పై ఉదాహరణలో 'శతధృతి' అనే పదానికి ఉన్న రెండు సమానార్థాలు దైవత్వం కల వ్యక్తులకు సంబంధించినవి. రెండు నామాలకు దాదాపు సమానమైన features ఇవ్వవలసి వస్తుంది. ఇలా కొన్ని పదాలకు రెండు లేక అంతకంటే ఎక్కువ సమానార్థాలను చూపిస్తున్నప్పుడు ఎలాంటి లక్షణాలు (features) ఇవ్వాలనేది సమస్య.

ఇంకా ...

నిరంతరం వాడుకలో ఉండే నామాలను గమనిస్తే ...

ఉదాహరణకు : రక్తం, వీర్యం, పాలు, మూత్రం, చెమట, చీము... ఇవన్నీ ద్రవపదార్థాలు మరియు మనుష్య, జంతువులనుండి వస్తాయి. వీటిలో కొన్ని ఔపయోగికాలు, మరికొన్ని నిరుపయోగికాలు. అంతేగాక ఇవి తప్పనిసరిగా విసర్జించవలసినవి. వీటన్నింటికి జీవం ఉందా? లేదా? అనేది మరొక సమస్య.

i) విసర్జనాలు : విసర్జనాలైన మూత్రం, చెమట, చీము ఒకే విభాగంలో

చేర్చినప్పటికి వీటి స్వరూప స్వభావాలలో భేదాలున్నాయి.

చెమట : మనుష్యుల శరీరం నుండి వచ్చే విసర్జనం

చీము : మనుష్యుల శరీర భాగాలకు దెబ్బ తగిలినపుడు వచ్చే విసర్జనం

మూత్రం : మనుష్య, జంతువుల మూత్రావయవాలనిచ్చే విసర్జనం

కనుక వీటిని ఇంకా లోతుగా గమనించి ఆ భిన్నత స్పష్టమయ్యేలా లక్షణాలను (features) ఇవ్వవలసి ఉంది.

ii) ఇక రక్తం, వీర్యం : ఇవి రెండు జీవుల శరీరంలో ఉండేవి. వీటి లక్షణాలలో కొంత సారుప్యం, మరికొంత భిన్నత ఉంది.

రక్తం : మనుష్య, జంతు, పక్షుల శరీరంలో ఉంటుంది

వీర్యం : మనుష్యులు, అందునా మగవారి ప్రత్యుత్పత్తికి సంబంధించినది

వీటిని ఇంకొంచెం లోతుగా పరిశీలించి లక్షణాలను (features) ఇవ్వవలసి ఉంది. లేకపోతే అనువాదంలో రెండింటిని ఒకేలా గుర్తిస్తే చాలా సమస్యలు వస్తాయి.

iii) పాలు : ఇది కూడా జంతువుల నుండి ఉత్పత్తి అయ్యేవే. అయితే 'పాలు' కేవలం ఆడక్షీరదాలు మాత్రమే ఉత్పత్తిచేస్తాయి. (మనుష్యులలోను, జంతువులలోను కేవలం ఆడజాతి మాత్రమే పాలు ఇస్తాయి).

అంతేగాక వృక్షజాతి నుండి స్రవించే తెల్లని ద్రవాలను కూడా పాలని వ్యవహరిస్తారు.. ఇందులో కొన్ని ఆహార యోగ్యాలు, మరికొన్ని ఔషధాలు, సాధారణమైనవి మరికొన్ని.

పాలు :

1. అమ్మపాలు	-	మనుష్య లభ్యం	- ఆహారయోగ్యం
2. ఆవుపాలు, గేదెపాలు	-	జంతు లభ్యం	- ఆహారయోగ్యం
3. మేడిపాలు	-	వృక్షజాతి లభ్యం	- ఆహారయోగ్యం కాదు
4. జిల్లేడుపాలు	-	వృక్షజాతి లభ్యం	- ఆహారయోగ్యం కాదు
5. వరిపాలు	-	వృక్షజాతి లభ్యం	- ఆహారయోగ్యం కాదు
6. వేపపాలు	-	వృక్షజాతి లభ్యం	- ఆహారయోగ్యం కాదు
7. చెరకుపాలు	-	వృక్షజాతి లభ్యం	- ఆహారయోగ్యం

సహజంగా 'పాలు' అనగానే మనుష్య, జంతు లభ్యమైనవే స్ఫురణకు వస్తాయి. ఇవి ఆహార పదార్థాలు కూడా. మిగాతా వృక్షజాతినుండి వచ్చే ఈ ద్రవాలను చెప్పేటప్పుడు, చెరకుపాలు, వరిపాలు అని విశేషణాలుగా చేర్చి చెప్పడం జరుగుతుంది.

ఇవి ఏవి ప్రత్యేకించి ఆహారంగా ఉపయోగించం. కాబట్టి వీటిని ఎలా చూపించాలి అనేది సమస్య, వీటికి లక్షణాలు (features), ఇవ్వవలసి వస్తున్నప్పుడు వచ్చే సమస్యే కాక, లక్ష్యభాషలో సమానార్థకాలు ఏమిటి అన్నది కూడా సమస్య అవుతుంది.

4.8. నామ పదబంధ సమస్యలు

తెలుగులోని నామాల ముందు, వెనుకల ఇతర పదాల చేరిక వలన పదబంధాలుగా ఏర్పడుతున్నాయి. అలా ఏర్పడిన పదాలు పదగత అర్థాన్నివ్వకుండా ఒక కొత్త అర్థాన్నిస్తాయి. అటువంటి వాటి అర్థాలను ప్రత్యేకంగా తెలుసుకోవలసి వస్తుంది.

ఉదా. **పాలు/ పాలుపోవడం** :

a) పాలు = క్షీరం (milk)

b) పాలు = భాగం (part)

c) పాలు = చెందినది - నామం

ఉదా. : నేలపాలు, అడవిపాలు

1. అంతా నేలపాలు చేశాడు.
2. వెన్నెలంతా అడవిపాలు అవుతుంది.

d) పాలుపోవటం = తోచటం

ఉదా. నాకు పాలుపోవటం లేదు.

ఉదా. :1. నాకు పాలుపోవటం లేదు. (ఏమి చేయాలో అర్థం కాకపోవటం)
2. నేను పాలుపోవటం చూశాను. (పాలు పోతూండటం)
3. అంతా నేలపాలు చేశాడు.
4. వెన్నెలంతా అడవిపాలు అవుతుంది.

పై వాక్యాలలోని 'పాలుపోవటం' చూడటానికి ఒకే (పదబంధం) లాగా కనిపిస్తున్నప్పటికీ రెండింటి అర్థాలు వేరు. అలాగే నేలపాలు, అడవిపాలు. ఇది నామ పదబంధ సమస్య.

ఇటువంటి వాటిని అనువదించడానికి ఈ పదబంధాలన్నింటికి వస్తున్న అర్థాలతో ప్రత్యేక నిఘంటువును తయారుచేయవలసి వస్తుంది. ఈ విధంగా చేసినప్పుడు యంత్రానువాదంలో ఈ రకమైన సమస్యలు రాకుండా చేయవచ్చు.

4.9. అర్థసందిగ్ధత సమస్యలు (Ambiguity problems)

సాధారణంగా నామాలు ఒకటి కంటే ఎక్కువ అర్థాలను కలిగి ఉన్నాయి. అయితే వీటి ప్రయోగాలను బట్టి ఆ నామానికి ఏ అర్థమో తెలుసుకోవచ్చు. అయితే కొన్నింటిని

ఇలా ప్రయోగించినప్పటికి వాటి అర్థం తెలుసుకోవడం కష్టమవుతుంది. ఇటువంటి వాటిని సందర్భాన్ని మాత్రమే అర్థనిర్ణయం చేయగలుగుతాము. అలాంటప్పుడు పదానికి సరైన అర్థం గుర్తించేటప్పుడు సందిగ్ధత ఏర్పడుతుంది. ఇలాంటి సమస్యలను అర్థసందిగ్ధత సమస్యలుగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి వాటిని యంత్రం కూడా సరిగా గుర్తించే విధంగా చేయాలి.

ఉదా. క్షీరం = 1. పాలు (milk) - noun

క్షీరం = 2. నీళ్లు (water) - noun

పైన ఉన్న 'క్షీరం' అనే పదానికి 'పాలు, నీళ్లు' అనే రెండర్థాలు ఉన్నాయి. ఈ రెండు సహజమైనవి, ద్రవపదార్థాలు మరియు తాగగలిగేవి. కనుక ఇటువంటి చోట్ల ఈ రెండింటికి భేదం చూపించడానికి యంత్రం సరిగా గుర్తించగలిగే అర్థలక్షణాలను (features) ఇవ్వడం వలన అర్థసందిగ్ధత తొలగించవచ్చు.

ఈ క్రింది అనువాదాన్ని పరిశీలించినట్లైతే...

ఇంగ్లీషు - తెలుగు :

ఉదా. I met my old freind.

1. నేను నా పాత స్నేహితున్ని కలిశాను.
2. నేను నా ముసలి స్నేహితున్ని కలిశాను.

ఇక్కడ old అనేది friend అనే నామానికి విశేషణం. ఇది పాత, ముసలి అనే రెండు అర్థాలను కలిగి ఉంది. కనుక ఇక్కడ ఏ ఒక్క అర్థాన్నో నిర్ణయించడం కష్టమవుతుంది. రెండింటిలో ఒక అర్థాన్ని నిర్ణయించటం యంత్రానికే కాక, అనువాదకుడికి కూడా కష్టసాధ్యం. కనుక ఇక్కడున్న అర్థసందిగ్ధతను తొలగించటానికి కచ్చితంగా సందర్భం బట్టి చూసినపుడే అది సాధ్యమవుతుంది.

వ్యవహారంలో ఉన్న అర్థసందిగ్ధత గల పదాలు కొన్ని :

కొన్ని నామాలు పదాల రూపంలో ఉన్నప్పుడు భిన్న అర్థాలను స్ఫురింపచేస్తూంటాయి. కాని అవే పదాలు వాక్యరూపాలలో ప్రయోగించినప్పుడు భిన్న అర్థాలను స్ఫురింపక ఒకే అర్థాన్ని లేక వాక్యగత అర్థాన్ని మాత్రమే స్ఫురింప చేస్తూంటాయి.

మరికొన్ని నామాలు పదాల రూపంలో ఉన్నప్పుడు భిన్న అర్థాలను స్ఫురింపచేయక, వాక్యగత ప్రయోగాల్లో మాత్రం భిన్న అర్థాలను స్ఫురింపచేస్తూంటాయి.

1. a) తెలుపు = రంగు (వర్ణవిశేషం) -colour

b) తెలుపు = తెలపడం

ఉదా. a) రవి తెలుపు.

b) రవికి తెలుపు.

పై రెండిటిని పద గతంగా చూసినపుడు వాటిలో అర్థసందిగ్ధత కనిపిస్తుంది.

2. a) అరవం = 1. తమిళభాష (language) - noun

b) అరవం = 2. అరవము (మేము అరవము) - verb

ఉదా. a) రవి అరవం మాట్లాడుతున్నాడు.

b) మేము అరవం.

పై రెండిటిని పద గతంగా చూసినపుడు వాటిలో అర్థసందిగ్ధత కనిపిస్తుంది.

3. పన్ను : 1. దంతం (teeth- part of the body)

2. పన్ను (tax)

ఉదా. : a) రవికి పన్ను వేశారు.
రవి పన్ను కట్టించుకుంటాడు.

b) రవి పన్ను కట్టించుకునే అధికారి.
రవి పంటి డాక్టరుచేత పన్ను కట్టించుకుంటాడు.

4. ఉదంతం : 1. వృత్తాంతం, ఇతివృత్తం (summarise of the story)

2. ఉత్తు చివరగా కలిగిన పదాలు. (వ్యాకరణ పరిభాష) -

ఉదా. : రవి ఉదంతం చెప్పాడు.
ఆ ఉదంతాన్ని రవి తెలుసుకున్నాడు.

5. పులిగోరు : 1. పులి యొక్క గోరు (part of the body)

2. ఆభరణ విశేషం (ornament)

3. వృక్ష విశేషం (plant)

6. తిను : 1. ఈమె (she)

2. తినుట (eat)
తను, తిను కొత్తగా ఏర్పడిన సర్వనామాలు.

7. ఆడ : 1. స్త్రీ వాచకం (she) - (Gender)
2. అక్కడ - స్థల వాచకం (there) - (Location)

8. కచేరి : 1. గ్రామ పంచాయతి,
2. సంగీత కార్యక్రమాల జరిగే స్థలం.
ఉదా. : రవి కచేరికి వెళ్లాడు.

9. పన్నగం :1. పాము (snake)
2. పన్నాగం (plan)

ఇలా అర్థసందిగ్ధత ఉన్న పదాలలోని అర్థాల లక్షణాలను గుర్తించి, సరైన features ఇవ్వడం ద్వారా అర్థసందిగ్ధత తొలగించవచ్చు.

4.10. భావ వ్యక్తీకరణ సమస్యలు (Idiomatic Expression problems)

ఏ భాషకైనా ఆ భాషా నుడికారం సొగసును కూర్చుతుంది. వీటిలో పదాలకు విడిగా ఒక అర్థం, నుడికార పరంగా మరొక అర్థం ఉంటుంది, కనుక వీటి భావార్థాలకు సమానార్థకాలను సూచిస్తూ వీటిని ప్రత్యేకంగా చూడాలి. అప్పుడు యంత్రం కూడా పదాల అర్థం వలన వచ్చే వాక్యార్థాన్ని ఇవ్వకుండా, వీటికిచ్చిన ప్రత్యేక features ద్వారా భావార్థాన్ని గ్రహించి అర్థసందిగ్ధత రాకుండా చూస్తుంది.

ఉదా. పెద్దతల : 1. పెద్దదైన తల (big head)
2. పెద్దగాఉండి కార్యం నడిపేవాడు (head, team leader)

ఉదా. : దీనికి అతనే పెద్దతల.

వివరణ : ఇక్కడ పెద్దతల అంటే అందరిలో అతని తల పెద్దదని కాదు. పెద్దగా ఉండి కార్యం నడిపేవాడు అని అర్థం. ఇక్కడ సంప్రదాయ లాక్షణికులు చెప్పే అభిదార్థ, లక్ష్యార్థ భేదాలను గుర్తించవలసి ఉంటుంది.

1) కారాలు మిరియాలు నూరటం :

ఉదా. : వాడు కారాలు మిరియాలు నూరుతున్నాడు.

ఇక్కడ 'కారాలు మిరియాలు నూరటం' అనగా వాస్తవార్థమైన కారం, మిరియం అనే వాటిని పొడులుగా నూరటం అని కాదు. వాడు కోపంతో గొడవకు సిద్ధపడుతున్నాడని అని అర్థం.

కనుక ఇక్కడ పదాలకున్న వాచ్యార్థాన్ని కాక, పూర్తిగా వాక్యంలో ఉన్న ఏర్పడిన లక్షా ర్థాన్ని చూడాల్సి ఉంటుంది.

2) కొమ్ములు రావటం :

ఉదా. : వాడికి కొమ్ములు వచ్చాయి.

కొమ్ములు జంతువుల శరీరంలో భాగం. జంతువులకు కొమ్ములు రావటం సహజం. కాని మనుష్యులకు కొమ్ములు రావటం ఉండదు. మరి ఇక్కడ వాడికి 'కొమ్ములు రావటం' అంటే అతడు పొగరుగా ప్రవర్తిస్తున్నాడని అర్థం. కనుక ఇక్కడ నిజంగా 'కొమ్ములు రావటం' అనే అర్థం గాక భిన్న అర్థం చెప్పవలసి ఉంటుంది.

3) దుమ్మెత్తి పోయటం :

ఉదా. : వాళ్లు దుమ్మెత్తి పోస్తున్నారు.

దుమ్ము, ఎత్తిపోయటం అనేవి రెండు పదాలు. ఇక్కడ 'దుమ్మెత్తి పోయటం' అనగా దుమ్మును ఎత్తిపోయటం అనేది వాచ్యార్థం.

కాని మరో అర్థాన్ని పరిశీలిస్తే - ప్రజలు ఒకరి ఒకరు దూషించుకొనేటప్పుడు నాశనం కోరుతూ దుమ్ము ఎత్తిపోసి పరుషమైన మాటల(తిట్ల)తో దూషిస్తూ శపించేవారు.

ఇప్పుడు అదే అర్థంలో వాడుతున్నప్పటికీ నిజంగా 'దుమ్మెత్తి పోయటం' అనే చర్యలు చేయటం లేదు. కనుక 'దుమ్మెత్తి పోయటం' అంటే ఒకరిని ఒకరు దూషించుకోవటం అని అర్థం.

4.11. వ్యవహారంలో అక్షరాల తారుమారు

కొన్ని పదాలు వ్యవహారంలో ఒకరకంగా వ్యవహరిస్తూ, పద కోశాలలో మరొకరకంగా అనగా వాటి అక్షరాల తారుమారుగాను, లేక ఇంకా విభిన్నంగాను ఉంటాయి.

ఉదా. డుబుడుక్క = డుబుడుక్క వాని వాద్యం

దీనిని వ్యవహారంలో 'బుడబుక్క' అంటారు. ఇది వాద్యాన్ని వాయించేవారిని 'బుడబుక్కలవారు' అంటారు. మరి ఇది పదకోశంలో అక్షరాల తారుమారుగా ఉందనిపిస్తుంది.

4.12. భాషాపర సమస్యలు

కాలానుగతంగా భాష మారుతూ ఉంటుంది. ఈ రోజు వ్యవహారంలో ఉన్న పదాలు, అర్థాలు, వాటి సంప్రదాయాలు తరువాత కాలంలో ఉండవచ్చు, ఉండకపోవచ్చు.

1) బిందుగత సమస్యలు :

తెలుగులో అనుస్వారాన్నే బిందువు, సున్న అని వ్యవహరిస్తున్నారు. పూర్ణానుస్వారం (ం), అర్థానుస్వారం (ఁ) అని అనుస్వారం రెండు విధాలు. వీటిని పూర్ణ బిందువు, నిండుసున్న (ం), అర్ధబిందువు, అరసున్న (ఁ) అని కూడా వ్యవహరిస్తున్నారు.

a) పూర్ణబిందువు (ం) :

ఇప్పటి ఆధునిక భాషా వ్యవహర్తలు, వ్యవహారంలో పదాంతమందున్న 'ము' స్థానంలో పూర్ణబిందువు ఉంచుతున్నారు. అలా రాయడమే ఆధునిక భాషా శైలిగా భావిస్తున్నారు. కొన్ని సందర్భాలలో

ఉదా. : వర్ణము - వర్ణం, కలము - కలం, జలము - జలం ...
చదవడం, రాయడం, నడవడం, వెల్లడం, తినడం ...

సాంప్రదాయక నిఘంటువులలో 'ము' ఉన్న రూపాలే ఉంటాయి. కానీ ఇప్పటి వ్యవహారంలో రెండు రూపాలు ('ము' ఉన్న రూపాలు, 'ము' లేని రూపాలు) వాడుతున్నారు. కనుక రెండు రూపాలను యంత్రానుగత నిఘంటువులలో ఇవ్వవలసి వస్తుంది. అందువలన అలా ఇవ్వకుండా యంత్రమే రెండింటిని గుర్తించే విధంగా చేయాలి. అలా చేయడం వలన యంత్రంలో స్థలాభావం కాక ఎక్కువ పదాలు పొందుపరచడానికి అవకాశం ఉంటుంది.

b) అర్ధబిందువు (ఁ) :

అర్ధబిందువును బట్టి పదగత స్వరూపం, అర్థం కూడా మారుతుంది.

ఉదా. : పూఁబోఁడి, తలఁబ్రాలు, తలంబ్రాలు, సొగసుఁదనము, సొగసుందనము

అర్ధబిందువుతో కూడిన ప్రయోగాలు ప్రాచీన భాషగా పిలవబడుతున్న ఒకప్పటి భాషలో బాగా కనిపిస్తున్నాయి. ప్రాచీన సాహిత్యంలో అర్థబిందువు వాడకం విరివిగా కనిపిస్తుంది. కాని ఆధునిక భాషగా పిలవబడుతున్న ఇప్పటి భాషలో అర్ధబిందువును ఉపయోగించడం పూర్తిగా తగ్గిపోయింది.

సంప్రదాయక నిఘంటువులలో అర్థబిందువుతో కూడిన శబ్దాలు వాటికి అర్థాలు ఉన్నాయి. కాబట్టి యంత్రానుగత నిఘంటు నిర్మాణంలో ఈ విషయాన్ని గమనించాలి. అలాగే నామవాచకాల సత్తాక వర్గీకరణ చేసేటప్పుడు అర్ధబిందుగత పదాలకు, అర్ధబిందువు లేని పదాలకు ఏ అర్థాన్ని గ్రహించాలి? వాటికి ఎటువంటి అర్థలక్షణాలను (semantic features) ఇవ్వాలనే సమస్యలు తలెత్తుతున్నాయి.

2) ఋకార/రేఫ/ శకటరేఫ సమస్యలు :

సాంప్రదాయకంగా వస్తున్న అక్షరాలు కొన్ని రూపాంతరం చెందుతున్నాయి. అయితే ఈ రెండు రకాల పదాలు సంప్రదాయక నిఘంటువులలో కనిపిస్తున్నాయి. మరి వీటిని యంత్రానుగత నిఘంటువులలో చేర్చాలా వద్దా అనేది సమస్యగా పరిణమిస్తుండగానే ఈ అక్షరాలు జన వ్యవహారంనుండి దూరమవుతున్నాయి. దాదాపుగా అందరు శకటరేఫను వదిలివేశారు. ఋకారాన్ని కొందరు వదిలివేయాలి అంటున్నారు. ఈ రెండింటి స్థానంలో రకారం వాడటం జరుగుతుంది.

ఉదా. ఋతువు = రుతువు

చెఱువు = చెరువు

ఇంకా ఇలా కనుమరుగైపోతున్న అక్షరాలను గమనించి, వాటిని అధ్యయనం చేయవలసి ఉంది.

ఇక యంత్రానువాదానికి ఈ పదాలలో అర్థ వ్యత్యాసంలేని పదాలను ఒకటిగానే తీసుకుని, అర్ధభేదం ఉన్న పదాలను రెండు ఆరోపాలుగా చేయడం వలన యంత్రం యొక్క సందిగ్ధతను తొలగించవచ్చు.

4.13. యంత్రానుగతిక (Default) సూచనలు

(PROGRAMME ద్వారా యంత్రానికి అనుగతికం (default) గా ఇవ్వదగిన అంశాలు)

కొన్ని ప్రత్యయాలు పదాలకు చేరి అవి ప్రత్యేక అర్థాలుగా గుర్తించబడతాయి. వీనిని యంత్రం (machine) గుర్తించేటట్లు చేయాలి. ఏవి ఎలా చేరతాయో యంత్రానికి చెప్పవలసి ఉంటుంది.

1) మనుషులు (Human) :

మనుషుల్లో ఉన్న స్త్రీ, పుంలింగ భేదాలను తెలుపడానికి వేర్వేరుగా పురుషబోధక, స్త్రీ బోధక ప్రత్యయాలు ఉన్నాయి. పోలికలు, విశేషణాలు, క్రియాపదాలతో పాటు చేరగలిగిన ఆయా పదాలకు ఈ ప్రత్యయాలు (suffixes) చేరి

లింగభేదాన్ని తెలుపుతూ, ప్రత్యేక పదాలుగా ప్రత్యేక అర్థాన్ని కలిగి ఉంటాయి.

అయితే వీటిని ప్రతి పదానికి చేర్చి నిఘంటువులో ఆరోపాలు (entries)గా ఇవ్వడం కన్నా, యంత్రమే అనుగతికంగా (default) గా తీసుకునేటట్లుగా చేయటం మంచిది.

ఉదా. మంచి - మంచివాడు - మంచిది
గాయకుడు - గాయకురాలు
చేయు - చేశాడు - చేసింది మొదలైనవి.

1. పుం.లింగ (పురుష) ప్రత్యయాలు :

పదాల చివర 'డు, ఆడు, వాడు, కాడు' ప్రత్యయాలు ఉన్న చేరినట్లైతే, అది పులింగ వాచకంగా గుర్తించాలి.

ఉదా . డు - బాలుడు, గాయకుడు, ఉద్యోగస్తుడు, కళాకారుడు
ఆడు - మగాడు
వాడు - పిల్లవాడు, చెడ్డవాడు, మంచివాడు
కాడు - చెలికాడు, ఆటకాడు
ఈడు - దుండగీడు

2. స్త్రీలింగ ప్రత్యయాలు :

పదాల చివర 'ఆలు, రాలు, కత్తె, కత్తియ, ణి' మొదలగు ప్రత్యయాలు ఉన్న చేరిన అవి స్త్రీ వాచకాలుగా గుర్తించాలి.

ఉదా. ది - ఆడది, మంచిది, చక్కనిది
ఆలు - వెలయాలు
రాలు - బాలింతరాలు, పేదరాలు, వృద్ధురాలు
కత్తె - చెలికత్తె, ఆటగత్తె, నాట్యగత్తె
కత్తియ - చెలికత్తియ, ఆటగత్తియ, నాట్యగత్తియ
ణి - కళాకారిణి, విదూషిమణి

అమహద్వాచక ప్రత్యయం 'ది' చేరిన పదాలు స్త్రీవాచకాలు, అమనుష్య వాచకాలు అవుతాయి.

బహువచనంలో :

మనుష్య వాచకాలకు (స్త్రీ, పుంలింగ శబ్దాలకు) బహువచనంలో 'లు, రు, వారు, వాళ్లు' చేరతాయి.

ఉదా. లు : పురుషులు, బాలికలు, మహిళలు, ఉద్యోగస్తులు, కళాకారులు,

రు : బాలురు

వారు : మంచివారు, చెడ్డవారు

వాళ్లు : మంచివాళ్లు, చెడ్డవాళ్లు, పనివాళ్లు, ముసలోళ్లు

చిన్న - పెద్ద తేడాలు :

మనుషుల్లో చిన్న, పెద్దలను వేరువేరుగా చూపుతాం. ఆడ, మగ ఇద్దరిలో మగవాళ్లకు 'డు, వాడు' ప్రత్యయాలే చేరతాయి. ఎటువంటి మార్పు ఉండదు.

ఉదా. బాలుడు, పిల్లవాడు

కాని స్త్రీ లింగ వాచకాలలో చిన్నవాళ్లకు 'పిల్ల' అని వాడుతాం.

ఉదా. చిన్నపిల్ల, కన్నెపిల్ల, ఆడపిల్ల

(ఇక్కడ 'పిల్ల' అంటేనే 'ఆడపిల్ల' అని అర్థం, కనుక ఇక 'ఆడ' అవసరంలేదు)

పెద్ద : ఇక పెద్దవాళ్లను చెప్పేటప్పుడు మామూలుగానే పైన చెప్పిన ప్రత్యయాలే వస్తాయి.

(Note :ఈ 'పిల్ల' అనేది పక్షులకు, జంతువులకు కూడా చిన్నవాటిని చెప్పేటప్పుడు కూడా ఉపయోగిస్తాం. అక్కడ ఇది 'చిన్న' అనే అర్థంలో వాడుతున్నాం. కుక్కపిల్ల- ఇక్కడ 'పిల్ల' అనే అర్థంలో కాక చిన్నది అనే అర్థం ఇస్తుంది.)

2) జంతువులు, పక్షులు (Animals & Birds) :

జంతువులలో ఆడ, మగ అనే భేదం ప్రత్యేకంగా ఉండదు. పెంపుడు జంతువులు (Domestic animals) అయినా ఆవు, ఎద్దు వంటి వాటిలో తప్ప మిగతా వాటిలో ఈ భేదాల్ని చూపించే ప్రత్యేక పదాలు తెలుగులో లేవు. కొన్ని ఇతర భాషల్లో ఉన్నట్లు కనిపిస్తున్నాయి. అందువల్ల 'ఆడ, మగ' భేదాలను తెలపడానికి, తెలుగులో ఆ పదాల ముందు 'ఆడ, మగ' పదాలను ఉపయోగించాల్సిందే.

ఉదా. 1) ఆడ సింహం (lioness) - మగ సింహం (lion)

ఆడ గుర్రం (mare) - మగ గుర్రం (stallion)

ఆడ కుక్క (bitch) - మగ కుక్క (dog)

2) ఆడ హంస (pen) - మగ హంస (cob)

ఆడ పావురం - మగ పావురం

	ఆడ చిలుక	-	మగ చిలుక
3)	ఆడ ఈగ	-	మగ ఈగ
	ఆడ దోమ	-	మగ దోమ

ఇలానే చూస్తాం తప్ప ప్రత్యేకించి వేరువేరు పదాలు లేవు. అందువల్ల వేరే భాషలోని పదాలకు తెలుగులో పదాలు చెప్పవలసి వచ్చినప్పుడు ఉండి తెలుగులో చూడవలసి వచ్చినప్పుడు 'ఆడ, మగ' విశేషణాలు వాడాలి. కాబట్టి వీటిని అనుగతికంగా (default) గా వాటికి చేరేటట్లు చూసి, ఇవి చేరిన తరువాత అవి 'ఆడ, మగ (male/female)' గా గుర్తించేటట్లు programme లో చూడాలి.

భాష :

పశుపక్ష్యాదుల్లో ఈ ఆడ, మగ భేదం తెలుగులో గుర్తించటం లేదు. కనుక క్రియారూపాలలో ప్రత్యేక భేదం ఉండదు. లేనందుకే వీటికి వాడే వచనరూపాలు, క్రియా పదాలు ప్రత్యేకించి ఏమి ఉండవు, ఒకటే వాడతాం (వీటిని 'అమహత్తులు'గా చెప్పటం వలన) తెలుగులో స్త్రీ, పశుపక్ష్యాది, తిర్యగ్జాడాలన్నింటిని అమహద్వాచకాలుగా వ్యవహరిస్తున్నందున వీటిన్నింటికి ఒక రకమైన క్రియా పదాలు చేరతాయి.

బహువచన రూపాల్లో మరల ఇవి మానవ సమూహం కంటే (స్త్రీలతో కూడా) వేరు చేయబడతాయి.

ఉదా. వారు వెళ్లారు.

అవి వెళ్లాయి.

ఇక్కడ 'వారు' అనేది మహతీవాచకాన్ని తెలుపుతుంది. స్త్రీలింగ, పుంలింగ ద్యోతకాలు. 'అవి' అనేది పశుపక్ష్యాదులతోపాటు స్త్రీ వాచకాన్ని కూడా తెలుపుతుంది. కాబట్టి బహువచన ప్రత్యయం స్త్రీ, తిర్యగ్జడ భిన్నాల్లో కొంచెం జాగ్రత్తగా ప్రవర్తించాలి.

వయోభేదం : (శైశవం)

పశుపక్ష్యాది కీటకాలలో లింగభేదాన్ని ప్రత్యేకించి చెప్పలేనట్లే, వాటిలో వయోభేదాన్ని తెలిపే ప్రత్యేక పదాలు కూడ లేవు. వీటిలో చిన్నవాటిని తెలియ జేయడానికి 'చిన్న' అని లేక 'పిల్ల' అనే వాటిని ప్రత్యయాలుగా చేర్చవలసిందే.

ఉదా. కుక్కపిల్ల (puppy), పులిపిల్ల (cub) , గుర్రపుపిల్ల (mare)

కోడిపిల్ల (chicken), పక్షిపిల్ల (chick)

అసలు క్రిమికీటకాదులలో ఈ దశనే గమనించలేము. అవి గుడ్లనుండి నేరుగా వాటి రూపాన్ని సంతరించుకున్నాయి. దీనిని 'డింభదశ' అంటారు. తరువాత దశలను గమనించలేం.

కనుక పశుపక్ష్యాదుల్లో శైశవానికి 'పిల్ల' అనే దానినుండి తెలుసుకోవాల్సిందే తప్ప ప్రత్యేకించి తెలుగులో కనపడవు. కాని ఇంగ్లీషు లాంటి కొన్ని భాషల్లో మనం వాటికి ప్రత్యేకంగా నామాలున్నట్లు గమనించగలం.

ఉదా. కోడిపిల్ల - chicken

ఓస్ట్రిచ్ పిల్ల - chick

సింహపు పిల్ల - cub

కాబట్టి వేరే భాషల్లో ఉన్నప్పటికీ తెలుగులో వాటిని సమానార్థకాలను ఇవ్వవలెనంటే 'పిల్ల' అనే పదకల్పం చేర్చి చెప్పవలసింది.

కాబట్టి శైశవం చెప్పేటప్పుడు పశుపక్ష్యాదులకు 'పిల్ల' (అనే దానిని) అర్థలక్షణాన్ని (feature) ని యంత్రానికి అనుగతికంగా (default) గా ఇచ్చేటట్లు చూడాలి.

(Note : 'పిల్ల' అనే దానికి ప్రత్యయంగా వాడక, కేవలం ప్రత్యేక పదంగా ఇచ్చినట్లైతే, దానికి 'చిన్న' అనే అర్థంతో పాటు, 'ఆడపిల్ల' అనే అర్థం స్ఫురిస్తుంది. కనుక 'పిల్ల' అనే దానిని 1)child అనే అర్థంతోపాటు 2)బాలిక (girl) అనే అర్థంలో ఉన్నట్లు గమనించాలి.)

3) వృక్షజాతి (Flora):

వృక్షజాతులు రకరకాలు. కొన్ని ఎప్పుడూ చిన్నచిన్న మొక్కలుగా ఉంటాయి. మరికొన్ని తీగలుగా పాకుతూ ఉండే మొక్కలు ఉంటాయి. కొన్ని మొక్కలు చిన్న పొదలుగా ఏర్పడతాయి. మరికొన్ని ఒకరకమైన పెద్ద మొక్కలుగా పెరిగితే, మరికొన్ని పెద్దపెద్ద ప్రమానులతో మహావృక్షాలుగా ఎదుగుతాయి. కాబట్టి మొక్కలు అన్నింటిని కూడా ఒకే జాతులుగా చెప్పలేం. ఇందులో కొన్ని ఆహారయోగ్యంగాను, మరికొన్ని కలపగానూ, ఇంకా ఇతర అవసరాలకు ఉపయోగపడతాయి. మానవ జీవితంలో వృక్షసంపదకు ఒక ప్రత్యేక స్థానం ఉంది.

ఇటువంటి మొక్కల జాతులను వాటి పేర్లకు విశేషణాలలో వాటిని 'మొక్క, చెట్టు' లాంటి వాటిని కలిపి వ్యవహరిస్తాం.

ఉదా. మామిడి, అరటి, ద్రాక్ష, మల్లె లను మామిడిమొక్క, మామిడిచెట్టు, అరటిమొక్క, అరటి చెట్టు, ద్రాక్షతీగ, మల్లెతీగ అని వ్యవహరిస్తూంటాం.

కాని ఇంగ్లీషులో ఇలా వ్యవహరించక వాటి పేర్లతోనే వ్యవహరిస్తారు.

ఉదా. mango, banana, wine

కనుక వీటిని తెలుగు నిఘంటువులో ప్రతి దానికి మొక్క, చెట్టు అని ఆరోపాలు ఇవ్వకుండా యంత్రమే వీటన్నింటికి 'మొక్క, చెట్టు' అని అనుగతికంగా (default) చేర్చుకునేటట్లు చేయాలి.

భాగాలు/ఉత్పాదకాలు :

అలాగే వీటి భాగాలైన ఆకులు, కొమ్మలు, పిందెలు, కాయలు, పండ్లు, పూలను మనం తెలుసుకొనేటప్పుడు వాటి పేర్లను విశేషణంగా ముందు చేర్చి పలుకుతాం.
ఉదా. మామిడి ఆకు, మామిడి కొమ్మ, మామిడి పిందె, మామిడి కాయ, మామిడి పండు.

ఇలా ఆకు, పిందె, కాయ, పండు వంటి వాటికి ముందు ఆయా వృక్షజాతుల పేర్లను చేర్చినట్లైతే, అవి ప్రత్యేకంగా వాటి భాగాలుగా, శాఖలుగా తెలుసుకుంటాము. కనుక వీటిని programme ద్వారా చేర్చుకునేటట్లు చేయాలి.

ఇలా 'ఆకు, పిందె, కాయ, పండు' ఇవన్నీ ప్రతి వృక్షంలో దాదాపుగా ఉంటాయి. కనుక వీటిని కూడా యంత్రమే చేర్చుకునేటట్లు చేయాలి.

తెలుగులో పిందె, కాయ, పండు వేర్వేరు. కొన్ని భాషలు ఈ భేదాన్ని గుర్తించవు.

ఉదా. : mango = మామిడి, మామిడికాయ, మామిడిపండు

మామిడికాయ, మామిడిపండు - ఈ రెండింటిని mango/ mango fruit అంటారు. ఇంగ్లీషులో కాయ, పండు విడివిడిగా లేవు. unriped/ riped fruit అంటారు.

కనుక వీటి పేర్లు, వీటిని సూచించే విధానం అన్ని భాషలలో ఒకే విధంగా ఉండదు. కనుక వీటిని మనం అనుగతికంగా (default)గా కలిపే పద్ధతిని పాఠించవలసి ఉంటుంది.

సమస్యలు :

దాదాపు వృక్షజాతి అంతటినీ వాటి ఉత్పత్తుల పేర్లతోనే ఆయా జాతులుగా వ్యవహరిస్తున్నారు. జాతి పేరే పుష్పానికీ, మొక్కకూ కూడా వ్యవహరిస్తాం. వృక్షాలలో పుష్పజాతి, ఫలజాతి, కూరగాయలజాతి ఇలా వేరువేరుగా ఉంటాయి.

1. పుష్పజాతి :

ఇవన్నీ దాదాపు పుష్పాల పేర్లతోను, ఆయా మొక్కల పేర్లు ఉంటాయి. వీటిని పలికేటప్పుడు దాదాపు తెలుసుకునేటప్పుడు మనం వాటి పేరుతోనే ఉచ్చరిస్తాం. అప్పుడు మనం చెప్పేది పుష్పం గురించో, లేక మొక్క గురించో అనేది తెలియడం

కష్టమవుతుంది.

ఉదా. గులాబీ, మల్లెలు

ఇక్కడ గులాబీ అంటే గులాబీ పువ్వో, గులాబీ మొక్కనా? ఏమని అర్థంచేసుకోవాలనేది సమస్య. మల్లెలు అంటే అవి మల్లెపూలు అని మల్లెచెట్టు అని కూడా అర్థం వస్తుంది. వీటివలన అనువాదంలో సమస్యలు వస్తాయి.

2. ఫలజాతి :

అలాగే ఫల జాతులను చెప్పేటప్పుడు కూడా మనం ఆయా ఫలాల పేర్లతోటే ఆ మొక్కలు, కాయలు, పండ్ల పేర్లు ఉంటాయి. వాటిని మనం ఎలా తెలుసుకోవాలనేది సమస్య.

ఉదా. : మామిడి, అరటి, సపోట.

ఇవన్నీ పండ్ల జాతి. ఇక్కడ మనం మొక్క, కాయ, పండు.. వీటిలో మనం దేని గురించి చెబుతున్నామనేది సమస్య.

3. ఆహారధాన్యాలు :

వరి, కంది, రాగి, జొన్న, మొక్కజొన్న... ఇవన్నీ రకరకాల ఆహారధాన్యాలు. మరి ఇక్కడ వేటిని చెబుతున్నామనేది సమస్య.

పప్పుధాన్యాలు - కందులు, పెసలు, మినుములు

4. ఇవే కాక ఔషధాలు ఇచ్చేవి, ఇంకా పిచ్చిమొక్కలు ఇలా అనేక రకాల వృక్ష జాతులున్నాయి. ఇవి ఉపయోగించే తీరును బట్టి వ్యక్తులు, ప్రాంతాల వారిగా వాటి ప్రయోజనాలు మారుతూ ఉంటాయి. కనుక వీటిని చెప్పవలసి వచ్చినప్పుడు వాటికి సరైన సమానార్థకాలు గుర్తించగలిగేటట్లు చూడాలి.

5. వ్యవసాయ భూములు :

ఆయా పంటలు వేసే నేలను 'మెట్ట, మాగాణి' అంటారు. పంటలు వేసినవాటిని 'తోటలు, చేలు, పొలాలు' అంటారు.

1. తోటలు: ఆకుకూరలు, కూరగాయలు, కాయలు, పండ్లు పండించే వాటిని 'తోటలు' అంటారు. ఉదా. వంగతోట, చెరకుతోట, అరటితోట, జామతోట, మామిడితోట.

2. ఆహారధాన్యాలు పండించే వాటిని 'చేను, పొలము' అంటారు.

ఉదా. వరి చేను, కంది చేను, పెసర చేను, శెనగ చేను, మొక్కజొన్న చేను

వరి పొలం, కంది పొలం, పెసర పొలం,శెనగ పొలం, మొక్కజొన్న పొలం.

3. ఆహారధాన్యలే కాక, ఇతరాలు పండించే వాటిని కూడా 'చేలు, పొలాలు' అంటారు.

ఉదా. ప్రత్తిచేను

కనుక ఈ పంటలను ఇచ్చే నేలలను తెలియజేయడానికి 'తోట, చేను, పొలం' అని యంత్రం దానంతటకదే గ్రహించే ఏర్పాటు చేయవచ్చు.

మామిడిచేను, జామచేను, వరితోట అని అనడం వ్యవహారంలో లేదు. కనుక వీటిని జాగ్రత్తగా గమనించి చూడాలి. యంత్రం ఇటువంటి రూపాలు ఇవ్వకుండా జాగ్రత్తపడాలి.

ఇట్లా వాటిని యంత్రానికి అందజేస్తే ఎన్నో పదాలు నిఘంటువులో చేర్చవలసి వస్తుంది. కనుక అలా చేర్చకుండా విశేషణాలు, ప్రత్యయాలు చేరి కొత్త పదబంధాలు ఏర్పడే వాటిని ప్రత్యేక పదాలుగా ఇవ్వకుండా యంత్రమే అనుగతికంగా (default) గ్రహించేవిధంగా చేయడం వలన నిఘంటువు పరిమాణం పెరగకుండా చూడవచ్చు. మరిన్ని భిన్న అర్థాలుగల పదాలను చేర్చే అవకాశం ఉంటుంది.

* * *

5. ముగింపు

ఈ అధ్యయనం ముగింపు గురించి చెప్పబోయేటప్పుడు తరువాత పరిశోధకులు భాషా పరంగా ఒక్కసారి గమనించదగిన అంశాలు :

భాష భాషావ్యవహర్తలను బట్టి మారుతూ ఉంటుంది. భాషలోని పదాలు ఎప్పుడు ఒకే అర్థాన్ని స్థిరంగా ఉంచుకోవు. భాషా వ్యవహర్తలతో పాటు కాలానుగతంగా భాష యొక్క విస్తృతి, ఉపయోగం మారుతూ ఉంటుంది. వీటితో పాటే కాలక్రమేణా పదాల అర్థస్వరూపం మారుతుంది.

ఒక పదానికి ఒకే అర్థం ఉండవచ్చును, ఒకటికంటే ఎక్కువ అర్థాలు ఉండవచ్చును. అయితే కాలం మారుతుంది. కాలంతో పాటు భాషా వ్యవహారం మారుతూ ఉంటుంది. కాలాన్ని బట్టి ఆయా భాషా పదాల వాడుకలో మార్పు వస్తుంది. పదానికి ఈ రోజు ఉన్న ఆ అర్థం రేపు భాషా వ్యవహర్తల వినియోగంలో ఉండవచ్చు, ఉండకపోవచ్చు.

కాలాన్ని, ప్రాంతాన్ని బట్టి కూడా ఆ భాషా పదాల వ్యవహారం మారుతూ ఉంటుంది. అంతేగాక కవులు, రచయితలు, సృజనశీలుర వ్యవహార ప్రయోగాలను బట్టి ఆయా పదాల అర్థం మారుతూ ఉండవచ్చును.

కనుక మారుతున్న కాలం, పరిస్థితులకు అనుగుణంగా భాషావ్యవహారం కూడా మారుతూ ఉంటుందని చెప్పవచ్చు ఆయా పదాల అర్థం తెలియక పోవడం వలన వినగలిగేది కేవలం ఆయా పదాల శబ్ద జ్ఞానం మాత్రమే తప్ప పదస్వరూపం పదార్థం, పద అర్థం గోచరం కాదు. అర్థ సందిగ్ధత ఏర్పడుతుంది. కాబట్టి పదాలను, వాటి వ్యవహారాలను తెలుసుకోవాలి.

పదాలలో ఒక పదానికి విభిన్న అర్థాలు (నానార్థాలు) ఉన్న, ఒక పదాన్ని విభిన్న పదాలుగా (పర్యాయ పదాలు) వ్యవహరించిన పదానికి, పదానికి ప్రయోగంలో భేదం(తేడా) ఉంటుంది. అంటే పర్యాయ పదాలుగా ఉన్న పదాలుగా ఉన్నప్పటికిని ప్రత్యేక అర్థ ఛాయలు కలిగి ఉంటాయని చెప్పవచ్చును. సంస్కృత భాషను పరిశీలిస్తే ఈ విషయం

స్పష్టమవుతుంది. (చూ. మొదటి అధ్యాయం 1.3)

కాలక్రమేణా కొన్ని పదాలు వ్యవహారంలో ఉండకపోవచ్చును. ప్రయోగాలు కూడా లభ్యం కాకపోవచ్చును. అందువలన పదానికి అర్థాన్ని తెలిసినంత మేరకు ఇవ్వవలసినది.

పదాలకు నాడు ఉన్న అర్థం నేడు, నేడు ఉన్న అర్థం మర్నాడు (రేపు) వ్యవహారంలో ఉండుట లేదు. వాటియొక్క అర్థఛాయలు మారుతూ ఉంటాయి, మారుతూ ఉన్నాయి.

కనుక ఒక పదం యొక్క నైఘంటికార్థం ఎల్లప్పటికి భాషలో అదే (ఒకే) అర్థంలో ఉండాలి, వాడాలి అనే నియమం లేదు. ఆ పదం యొక్క స్థితి, స్వరూప స్వభావాలను బట్టి వ్యవహర్త వాటిని అదే అర్థంలోను, అదే భావం స్ఫురించే మరో అర్థంలోను ఎక్క డైనా దానిని వాడుకునే (ప్రయోగించే) స్వేచ్ఛ ఉంది. అందువలన కాలానికి అనుగుణంగా భాషలో అర్థ విస్తృతి మారుతూ ఉంటుంది.

ఉదా. : ఒకప్పుడు 'కంపు' అంటే వాసన అనే అర్థం కాగా,
ఇప్పుడు 'చెడు వాసన' అనే అర్థంలో వాడుతున్నారు.
ఇక్కడ అర్థ విపర్యయం కలిగింది.

కనుక పదం యొక్క స్వరూపం (పదస్థితి) :

1. పదం యొక్క అర్థం ఎప్పటికి ఒకే అర్థంలో ఉండవచ్చు
2. అదే అర్థం ఉండకపోవచ్చు
3. దాని అర్థం కొంతవరకు మారవచ్చు
4. లేక పూర్తిగా మారవచ్చు
5. ఉన్నస్థితి పోయి వ్యతిరేకంగా కూడా మారవచ్చు
6. లేక అర్థాన్ని కోల్పోవచ్చు
7. కాలానుగతంగా పదాలు వాడుక మరుగున పడిపోవచ్చు
8. అన్య పదాల చేరిక వలన వాస్తవ రూపం/అర్థం కోల్పోయి వేరే అర్థాన్ని/పూర్తిగా భిన్న అర్థాన్ని ఇవ్వవచ్చును.

కనుక ఇటువంటి అంశాలను గమనిస్తూ రాబోయే అధ్యయనాలలో అప్పుడు ఉన్న పద అర్థలక్షణాలను గమనించవలసన అవసరం ఉంది.

యంత్రానువాదానికి అనుగుణంగా తెలుగు నామవాచకాల సత్తాక వర్గీకరణను ఎలా చేయాలి అనే అంశం పై అధ్యయనం జరిగింది. సత్తాక వర్గీకరణ చేయడమంటే వస్తు పరంగా కాక, వస్తువుల లక్షణ పరంగా చూడడం. ప్రతి పదానికి ఉన్న అర్థచ్ఛాయలను గమనించి,

ఆ నామాలు కలిగిన వస్తువుయొక్క అర్థలక్షణాలను గమనిస్తూ వాటి ద్వారా నామాలను వర్గీకరించడం జరిగింది. ఒకే పదానికి ఉన్న భిన్న అర్థాలను అర్థలక్షణాల ద్వారా వేరుచేసి చూపడం, ఆలక్షణాలను యంత్రం కూడా గమనించగలిగేలా చేయడం, తద్వారా యంత్రానువాదంలో యంత్రం సరియైన పదాన్ని తీసుకొని అర్థసందిగ్ధత రాకుండా చూడగలగడం అనే అంశాలతో ఈ అధ్యయనం జరిగింది.

ఈ అధ్యయనాంశాన్ని ప్రధానంగా అయిదు అధ్యాయాలుగా విభజించడం జరిగింది.

మొదటి అధ్యాయం : పరిచయం

ఈ అధ్యాయంలో అధ్యయనాంశం, లక్ష్యం-పరిధి, పూర్వపరిశోధన, అధ్యయన సామగ్రి, అధ్యయన పద్ధతి, ప్రయోజనం, అధ్యయన విభాగాలు మొదలైన అంశాలను వివరించడం జరిగింది.

రెండో అధ్యాయం : యంత్రానువాదం - సత్తాక వర్గీకరణ

ఈ అధ్యాయంలో ప్రధానంగా మూడు భాగాలుగా చేయడం జరిగింది.

మొదటి విభాగంలో యంత్రానువాదం, ఇంగ్లీషు-తెలుగు యంత్రానువాదం జరిగే విధానం, సంప్రదాయక నిఘంటువులకు యంత్రానుగత నిఘంటువులకు ఉన్న తారతమ్యాలు, యంత్రానువాదంలో నిఘంటువుల స్థానం, నిఘంటువుల పర్యాయపదకోశం, సత్తాక వర్గీకరణ నిఘంటు స్థానం, యంత్రానువాద ప్రయోజనాలు, ఇంకా యంత్రానికి సంబంధించిన వివిధ అంశాలను వివరించడం జరిగింది.

రెండో విభాగంలో సత్తాక అంటే ఏమిటి? సత్తాక వర్గీకరణలో అధ్యయనం చేయదగిన అంశాలను, సత్తాక వర్గీకరణను గురించి చెప్పడం, సత్తాక వర్గీకరణ నమూనాను, నిర్మాణాన్ని వివరించడం, సత్తాక వర్గీకరణ ప్రయోజనాలను, ఏయే భాషా భాగాలకు సత్తాక వర్గీకరణ చేయవచ్చు, ఇంతకు పూర్వపరిశోధకులు వీటిని ఎలా వర్గీకరించారు అనే అంశాలతో పాటు ప్రధానంగా నామాలను ఎలా వర్గీకరించారు అనే అంశాలను పరిశీలించడం జరిగింది.

మూడో విభాగంలో తెలుగు నామవాచకాలు ఏర్పడే విధానం, తెలుగు నామాల రకాలు, వాటి స్వరూప స్వభావాలు వివరించడం జరిగింది.

మూడో అధ్యాయం : తెలుగు నామవాచకాలు - సత్తాక వర్గీకరణ

ఈ అధ్యాయం ప్రధానంగా అయిదు భాగాలుగా విభజించడం జరిగింది.

మొదటి భాగంలో సత్తాకానుగుణంగా నామవాచకాల వర్గీకరణను, రెండో భాగంలో ఈ నామవాచకాల వర్గీకరణకు సంబంధించిన రేఖాచిత్రాపటాలను, మూడో భాగంలో సంక్షిప్త రూపంలో నామవాచకాల వర్గీకరణను, ఉదాహరణలతోను, నాల్గవ భాగంలో సత్తాక వర్గీకరణలో ఉపయోగించిన సంజ్ఞలను, వాటి అర్థాలను, వాటి సంక్షిప్త రూపాలను, ఐదవ భాగంలో నామవాచకాల సత్తాక వర్గీకరణను తెలియజేసే అర్థలక్షణాల సంపుటులను ఇవ్వడం లాంటి మొదలైన నామవాచకాల సత్తాక వర్గీకరణకు సంబధించిన విషయాలను వివరించడం జరిగింది.

నాలుగో అధ్యాయం : సత్తాక వర్గీకరణ - సమస్యలు

ఈ అధ్యాయంలో నామవాచకాలను సత్తాక వర్గీకరణ చేసేటప్పుడు వచ్చిన పదగత, వాక్యగత, లింగ, వచన, సమానార్థకాల, అర్థసందిగ్ధత వంటి సమస్యలను, యంత్రానుగతిక సూచనలు వివరించడం జరిగింది.

ఐదో అధ్యాయం : ముగింపు

ఈ అధ్యాయంలో వర్గీకరణ ఏం జరిగింది?, ఎంతవరకు జరిగింది?, తరువాత జరుగవలసిన అధ్యయనం ఏమిటి? అనే అంశాలు ప్రస్తావించటం జరిగింది.

ఇక అనుబంధంలో :

అధ్యయనంలో సత్తాక వర్గీకరణ చేసినటువంటి 31, 500 ల నామవాచకాలకు సంబంధించి చేసిన 250 రకాల వర్గాలను, వర్గాలకు అనుగుణంగా చేసిన వాటి 500 అర్థలక్షణ నిర్మాణాల సంపుటితో సహా నామాలన్నింటిని అనుబంధంలో చేర్చడం జరిగింది. అర్థలక్షణ నిర్మాణ సంపుటిని, వర్గానికి ముందుగా ఇచ్చి తరువాత అకారాది క్రమంలో ఆ వర్గానికి సంబంధించిన పదాలను ఇవ్వడం జరిగింది. ఈ నామాలలో కొన్ని పదాలకు శబ్దరత్నాకరం నుండి తీసుకున్న అర్థాలను ఇవ్వగా, అర్థం ఇవ్వని తక్కిన పదాలు ఒకే అర్థాన్ని కలిగి సులభంగా అర్థమయ్యేవి.

ఈ విధమైన అంశాలతో అధ్యయనం జరిగింది. ఈ అధ్యయనంలో 31,500 ల నామవాచకాలను వాటి అర్థలక్షణాలను ఆధారంగా చేసుకొని సత్తాక వర్గీకరణ చేయడం జరిగింది.

పరిశీలించవలసిన అంశాలు :

తెలుగు నామవాచకాలకు సత్తాకవర్గీకరణ చేసిన మొదటి అధ్యయనం. కనుక ఈ వర్గీకరణను యంత్రంలో ఉపయోగించి, అప్పుడు వస్తున్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తూ

యంత్రానువాదం సులభతరమయ్యే విధంగా చేయాలి.

దీనికి అనుగుణంగా ఈ సమాచారాన్నంతా యంత్రానువాదానికి సహకరించే విధంగా సత్తాక వర్గీకరణ నిఘంటువును తయారుచేయాలి.

ప్రతి వర్గంలో తగిననీన్ని నామాలు లేవు. కనుక వర్గాలను, వాటి అర్థలక్షణాలను ఆధారంగా చేసుకొని మరిన్ని నామాలను చేర్చవలసిన అవసరం ఉంది. ఇలా ఇప్పటికే చేసిన వర్గాలలో నామాలు చేర్చడం సులువు కావున వీలైనంతగా నిఘంటువు పరిమాణాన్ని పెంచవచ్చు. ఈ వర్గాలలో చేరే పదాలే కాక కొత్త పదాలను కూడా ఈ విధానంలో అర్థలక్షణాలను ఇచ్చినప్పుడు సులభంగా చేర్చవచ్చును.

పైన వివరణలో చెప్పినట్లుగా పదాల అర్థ స్వరూపం మారుతూ ఉంటుంది. కనుక ఆ పదాలకు సంబంధించిన అర్థలక్షణాలను చేర్చడం, తొలగించడం చేస్తూ ఎప్పటికప్పుడు నిఘంటువును అర్థసందిగ్ధత రానివ్వని యంత్రానువాదానికి అనుగుణంగా చేయాలి.

ఈ విధానాన్ని అనుసరిస్తూ, ఈ అధ్యయనంలో ఉన్న ఔపయోగిక అంశాలను, నిరుపయోగ అంశాలను గమనిస్తూ, ముందుకు సాగితే తరువాత అధ్యయనం చేసేవారికి ప్రస్తుత అధ్యయనం ఒక దారిని చూపుతుందని చెప్పవచ్చు. తెలుగు ఇంగ్లీషు యంత్రానువాదానికే కాక మూలభాషగాగాని, లక్ష్యభాషగా గాని చేసే యంత్రానువాదంలో పదాల అర్థసందిగ్ధతను తొలగించడానికి కూడా ఇది చాలా వరకు ఉపయోగపడుతుందని చెప్పవచ్చు.

కేవలం నామవాచకాలకే కాక, మిగతా భాషాభాగాలకు కూడా సత్తాక వర్గీకరణ చేయవలసిన అవసరం ఉంది. యంత్రానువాదానికి అనువుగా అర్థసందిగ్ధత లేకుండా నామవాచకాలనే ఇంకా అనేక రకాల దృష్టితో పరిశోధన చేయాల్సిన అవసరం ఉంది.

* * *

ఉపయుక్త గ్రంథ సూచి

తెలుగు :

1. *అమరకోశము.*

2. *ఆంధ్ర శబ్దరత్నాకరము*

3. *ఇంగ్లీషు - తెలుగు నిఘంటువు,* తెలుగు అకాడమి, హైదరాబాదు.

4. *తెలుగు వ్యుత్పత్తికోశము,* లకంపాని చక్రధరరావు (సం.)

5. *బాలవ్యాకరణం*

6. *బ్రౌణ్య ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు,* 2000. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. (తొలి ముద్రణ 1853)

7. రాధాకృష్ణ, బూదరాజు. ఆగష్టు, 2003. అనువాద పాఠాలు, హైదరాబాదు: మీడియాహౌస్ పబ్లికేషన్స్,

8. రామనరసింహం, పరిమి. 2002. *తెలుగు వ్యాకరణం-భాష(విద్వద్గోష్ఠి పత్రాలు),* సం.ముదిగొండ వీరభద్రయ్య, హైదరాబాదు:హైదరాబాదు విశ్వవిద్యాలయం.

9. రామనరసింహం, పరిమి. 2009. 'సర్వనామాలు - సంఖ్యావాచకాలు'
తెలుగు వ్యాకరణ పరిణామం - ఛందోలంకార పరిచయం.
డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి ఎమ్.ఏ. (తెలుగు)
రెండవ సం. పాఠ్య సామగ్రి (రాబోయే ప్రచురణ)లో.
(సం. కోవెల సంపత్కుమార)

10. రామనరసింహం, పరిమి. 2009. 'కారక నిర్మాణం - సరళవాక్యం'
తెలుగు వ్యాకరణ పరిణామం - ఛందోలంకార పరిచయం.
డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి ఎమ్.ఏ. (తెలుగు)
రెండవ సం. పాఠ్య సామగ్రి (రాబోయే ప్రచురణ)లో.
(సం. కోవెల సంపత్కుమార)

11. రామారెడ్డి, ముకురాల. 1991. *తెలుగు పదబంధకోశం (Dictionry Telugu Idioms and Phrases),* హైదరాబాదు: తెలుగు అకాడమి.

12. రెడ్డి, జి.ఎన్. మే, 1998. తెలుగు పర్యాయపద నిఘంటువు, హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

13. రెడ్డి, జి.ఎన్. 1995. *ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు*, హైదరాబాదు: తెలుగు అకాడమి.

14. *విద్యామనో విజ్ఞానశాస్త్రం*, 2001. హైదరాబాదు: తెలుగు అకాడమి.

15. వెంకటేశ్వర్లు, వజ్ఝల. డిసెంబరు, 1982. *ఆధునిక ప్రామాణికాంధ్ర వ్యాకరణం*, రాజమండ్రి: రచయిత.

16. శంకరనారాయణ, పి. 2007. *ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు*.

ENGLISH :

17. Amba Kulkarni & Uma Maheswara Rao, G. 2008. *Machine Translation.* Published by The Centre for Distance Education, Hyderabad: Univestiy of Hyderabad. (Study Material for PGDCAIL).

18. Boguraey Bran & Briscoe. 1990. *Computional Lexicography for Natural Language Processing.* Singapore: Longman Singapore Publishers (Pte) Ltd, (First published 1989).

19. Boyan A. Onyajkevych & Sergi Nirenburg. 'Lexicon, Ontology and Text Meaning'. In the website. (pp. 238-245).

20. *Brittanica Encyclopedia*

21. *Collins English Dictionary,* 2009. Harper Collins Publishers,Glashow.

22. Dahlgren, Kathleen. 1998. *Naive semantics for Natural Language Understanding.* Boston: Kluwer Academic Publishers.

23. Fuji Ren & Hongchi Shi, 'A General Ontology Based Multi-Lingual Multi-Function Multi-Media Intelligent System'. (pp.2362-2368) of the website http://ieeexplore.ieee.org/stamp/stamp.jsp?arnumber=00884344.

24. George A. Miller. August, 1993. 'Nouns in WordNet: A Lexical Inheritance System'. (pp. 10-25). of the website.

25. Hornby, A S, Sally Wehmeier & Michael Ashyby (Ed.). 2003. *Oxford Advanced Learner's Dictionary of current English,* Sixth Edition, Oxford: Oxford Unversity Press.

26. Krishnamurti, Bh & J.P.L.Gwynn. 1985. *A Grammar of Modern Telugu,* Oxford: Oxford University Press.

27. Mahesh, Kavi. *Ontology Development for Machine Translation: Ideology and Methodology.* Computing Research Laboratory, New Mexico State University. (website)

28. Narayanamurthy, K. February, 2004. 'Machine Translation - How do we succeed'. (Unpublished, National Seminar). Madras : University of Madras.

29. Nirenburg Sergi, 1987. *Machine Translation Theoretical and Methodological Issues*. Cambridge: University Press,

30. Rajini Reddy, Kotla. June 2007. *The Treatment of Lexical Equivalance in Machine Readable Dictionaries for MT*, University of Hyderabad, Hyderabad. (Ph.D. Thesis, Un published).

31. Ramanarasimham, P. 1989. 'Object orientation in the sentences with dative subject in Telugu'. Paper presented as part of course work in the Course Computional Linguistics audited at the University of Wisconson. (Unpublished).Tirupathi: SV University.

32. Ramanarasimham, P. 1998. 'Old Telugu' in *The Dravidian Languages,* (Sanford B Steever (Ed.)), London: Routledge publishers. (pp.181-201)

33. Ramanarasimham, P. 2003. 'Morphology of old Telugu'. In *Word Structure in Dravidian*. B. Rama Krishna Reddy (Ed.). Kuppam: Dravidian University. (pp.105-133)

34. Ramanarasimham, Parimi. 2006. *An Intensive Course in Telugu,* Mysore: Central Institute of Indian Languages(CIIL).

35. Reddy, G N. *A Study of Telugu Semantics.*

36. Trask, R.L. 1997. *A Student's Dictionary of Language and Linguistics,* New York, Oxford University Press INC.

37. *The American Heritage Dictionary of The English Language.* 1969, 1970. (William Morris (Ed.)), American Heritage Publishing Co., INC, Newyork.

38. Uma Maheswara Rao G, Sinha R.M.K. & Pushpak Bhattacharya. January 2002. 'Indian Standard lexware format' In *ViswaBharath @tdil,Volume - 4.1*, In http://tdil.mit.gov.in/tdiljan2002.pdf. (pp.78-85).

39. Uma Maheswara Rao G. 2002 '*The Telugu Script*' In *Viswa Bharath @tdil, Volume-5.* In http://tdil.mit.gov.in/ (pp. 83-101).

40. Uma Maheswara Rao G. 2003. 'Standard Telugu written Language', In *Vidyullipi, Volume-4.* Hyderabad: SCIL. (pp.1-14).

41. Uma Maheswara Rao, G. 2004 *Materials for a Computional Grammar of Telugu, Vol-1, Phonology and Morphology,* Hyderabad: CALTS, University of Hyderabad.

42. Vossen, Piek *'Ontologies'*. In website. (pp. 464-482).

43. Whitelock, Peter & Kieran Kilby, 1995. *Linguistics and Computional Techniques in Machine Translation System Design*, London: University College London (UCL) Press.

WebSites Consulted for Data:

1. Merian - Webster's Online Dictionary, 11th Edition.

2. wikipedia

3. your.dictionary.com
4. www.google.com
5. www.indianchild.com
6. http://www.ancientegyptonline.co.uk/i-amphibious.html
7. http://www.answers.com/topic/reptile
8. http://tdil.mit.gov.in/
9. http://tdil.mit.gov.in/tdiljan2002.pdf
10. http://portal.acm.org/citation.cfm?id=1022394
11.http://portal.acm.org/citation.cfm?id=1022394
12. http://ieeexplore.ieee.org/stamp/stamp.jsp?arnumber=00884344

* * *

అనుబంధం

APPENDIX

SEMANTIC DIVISIONS + FEATURES

HUMAN1)FEMALE:"F"

FEMALE+PROPERNOUN(స్త్రీల పేర్లు)"Fn"

+nat,+liv,+ani,+faun,+verte,+mml,+hum,+fem,+prop.

ఉదా. సీత, లక్ష్మి

అనుబంధంఅచ్చమ్మ "Fn"
అచ్చాయమ్మ "Fn"
అహల్య "Fn"
అక్కమహాదేవి "Fn"
అక్కమ్మ "Fn"
అక్కమ్మగారు "Fn"
అక్కిమ్మగారు "Fn"
అక్షమ్మ "Fn"
అలివేల్మంగమ్మ "Fn"
అలివేలు "Fn"
ఆమని "Fn"
ఆమని "Fn" = 1.పేరు
అంబ "Fn" =2.భారతంలో ఒక పాత్ర _
అంబమ్మ "Fn"
అంబిక "Fn"
ఆంచారమ్మ "Fn"
అమీనా "Fn"
అంజలి "Fn"
అంజమ్మ "Fn"
అంజమ్మగారు "Fn"
అంజన "Fn"
అంకాలమ్మ "Fn"
అంకమ్మ "Fn"
అమ్మంగదేవి "Fn"
అమ్ములు "Fn"
అనసూయ "Fn"
అనిబెసెంట్ "Fn"
అనిత "Fn"
అన్నమ్మ "Fn"
అణ్ణమ్మ "Fn"
అన్నపూర్ణ "Fn"
అనూరాధ "Fn"
అపర్ణ "Fn"
అర్చన "Fn"
అరుంధతి "Fn"
అయిలమ్మ "Fn"
బాచాలదేవి "Fn"
బాగవతి "Fn"
భాగవతి "Fn"
భాగీరథి "Fn" = 2.స్త్రీ పేరు
బాలమ్మ "Fn"
బాలనాగమ్మ "Fn"
బాలసన్యాసమ్మ "Fn"
బంగారమ్మ "Fn"
బాపమ్మ "Fn"
బారతదేవి "Fn"
భారతి "Fn" = 2.స్త్రీ పేరు
భారతీదేవి "Fn"

భాషాదేవి "Fn"
భార్గవి "Fn"
బసవలింగాంబ "Fn"
భవాని "Fn"
భవానీదేవి "Fn"
బతకమ్మ "Fn"
బతుకమ్మ "Fn"
బాయమ్మ "Fn"
బయ్యలమహాదేవి "Fn"
బేగం "Fn"
భైరవి "Fn"
బెజ్జమహాదేవి "Fn"
బెల్దేవి "Fn"
బీనాదేవి "Fn"
భోగవతి "Fn"
బొయ్యమ్మ "Fn"
భ్రమరాంబ "Fn"
బూబమ్మ "Fn"
బుచ్చమ్మ "Fn"
బుచ్చి "Fn"
భూలక్ష్మీదేవి "Fn"
భూమిక "Fn" = 1.స్త్రీ పేరు
బూనమ్మ "Fn"
బుసమ్మ "Fn"
బూసమ్మ "Fn"
భువనేశ్వరి "Fn"
బువనేశ్వరీదేవి "Fn"
భువనేశ్వరీదేవి "Fn"
భూదేవి "Fn"
చండి "Fn" =1.పార్వతి
చాందిని "Fn"
చంద్రకాంతం "Fn"
చంద్రమతి "Fn"
చంద్రమ్మ "Fn"
చంద్రిక "Fn" =2.స్త్రీ పేరు
చానమ్మ "Fn"
చన్నఘంటమ్మ "Fn"
చాపలమ్మ "Fn"
ఛాయాదేవి "Fn"
చెన్నమ్మ "Fn"
చింతామణి "Fn"
చౌడమ్మ "Fn"
చుక్కమ్మ "Fn"
ఏకవీరాదేవి "Fn"
ఏరువాకమ్మ "Fn"
ఎలిజబెత్ "Fn"
ఎలిజిబెత్ "Fn"
ఎల్లమ్మ "Fn"
ఎంకి "Fn"
ఎఱ్ఱమారమ్మ "Fn"
గంగ "Fn"
గంగమ్మ "Fn"
గంగనమ్మ "Fn"
గంగానమ్మ "Fn"
గంగాదేవి "Fn"
గంగులమ్మ "Fn"
గంగుళమ్మ "Fn"
గంటలమ్మ "Fn"
గాంధరీ "Fn"
గాంధారి "Fn" =2.ధృతరాష్ట్రునిభార్య
గవరమ్మ "Fn"
గదమ్మ "Fn"
గాయత్రి "Fn"
గయిరమ్మ "Fn"
గైరమ్మ "Fn"
గిరిజ "Fn"
గిరిజాదేవి "Fn"
గిరిక "Fn"

గిరిమల్లిక "Fn"
గీర్దేవి "Fn"
గీత "Fn"= 2.పేరు
గోపమ్మ "Fn"
గోపిక "Fn"
గౌరమ్మ "Fn"
గౌరి "Fn"
గౌసు "Fn"
గోవమ్మ "Fn"
గోవిందమ్మ "Fn"
గొంతాలమ్మ "Fn"
గొంతి "Fn" =పాండురాజు భార్య
గొంతులమ్మ "Fn"
గౌతమి "Fn" =1.స్త్రీ పేరు
గోదాదేవి "Fn"
హరిణి "Fn" = 2.స్త్రీ పేరు
హరిప్రియ "Fn"
హేమమాలిని "Fn"
హైమవతి "Fn"
హీరాబాయి "Fn"
హుసేన్నిజాంషా "Fn"
ఇల "Fn"=2.బుధుని పెండ్లాము
ఇల్లి_నారాయణమ్మ "Fn"
ఇందిర "Fn"
ఇందిరాగాంధి "Fn"
ఇందిరమ్మ "Fn"
ఇంద్రాణి "Fn"
ఇంద్రావతి "Fn"
ఇందు "Fn"
ఈశ్వరమ్మ "Fn"
ఈశ్వరి "Fn"
ఈశ్వరీదేవి "Fn"
జగన్మోహిని "Fn"
జగ్గమ్మ "Fn"
జహ్నవి "Fn"
జాహ్నవి "Fn"
జాహ్నవి "Fn" =1.స్త్రీ పేరు
జాంబవతి "Fn"
జమున "Fn"
జానకమ్మ "Fn"
జానకి "Fn"
జానమ్మ "Fn"
జానపదానమ్మ "Fn"
జయాబాయి "Fn"
జయమాలిని "Fn"
జయంతి "Fn" = 1.పేరు
జయంతి "Fn" = 2.పుట్టినరోజు
జయప్రద "Fn"
జయప్రదాదేవి "Fn"
జయసుధ "Fn"
జేష్ఠాదేవి "Fn"
జీనత్ "Fn"
జోగమ్మ "Fn"
జ్వాలాముఖి "Fn"= 2.స్త్రీ పేరు
జ్యేష్ఠాదేవి "Fn"
జ్యోతి "Fn" = 2.స్త్రీ పేరు
జ్యోతిష్మతి "Fn"
జ్యోత్స్న "Fn" = 2.స్త్రీ పేరు
కడపరామసుబ్బమ్మ "Fn"
కాగమ్మ "Fn"
కాకమ్మ "Fn"
కాకతమ్మ "Fn"
కల్పాదేవి "Fn"
కాలిక "Fn" = 1.పార్వతి
కాలిక "Fn" = 3.ద్రౌపది
కల్యాణి "Fn"
కళాదేవీ "Fn"
కాళి "Fn"

కాళికాదేవి "Fn"
కాళింగి "Fn"
కళ్యాణి "Fn"
కామాక్షమ్మ "Fn"
కామాక్షి "Fn"
కామాక్షీదేవి "Fn"
కమల "Fn"
కమలా "Fn"
కమలాకాంతం "Fn"
కమలమ్మ "Fn"
కమలాదేవి "Fn"
కమలిని "Fn"
కామమ్మ "Fn"
కంచికామాక్షమ్మ "Fn"
కంచికామాక్షి "Fn"
కామేశ్వరమ్మ "Fn"
కంకాలమ్మ "Fn"
కంకాళమ్మ "Fn"
కామ్మమ్మ "Fn"
కాంతాబాయి "Fn"
కాంతం "Fn"
కాంతమ్మ "Fn"
కనకాంగి "Fn"
కనకమ్మ "Fn"
కనకదుర్గ "Fn"
కనకదుర్గాదేవి "Fn"
కన్నికలమ్మ "Fn"
కన్యక "Fn"
కన్యాకుమారి "Fn" =1.స్త్రీ పేరు
కష "Fn"=1.దక్షునికూతులలో ఒకతె
కర్రెగోపమ్మ "Fn"
కరుణ "Fn" =2.స్త్రీ పేరు
కస్తూరి "Fn" = 1.స్త్రీ పేరు
కస్తూరీదేవి "Fn"
కట్టమైసమ్మ "Fn"
కావేరి "Fn" = 2.స్త్రీ పేరు
కాత్యాయని "Fn"
కాదంబరి "Fn"
కద్రువ "Fn"
కద్రువు "Fn"
కైక "Fn" = కైకేయి
కిన్నర "Fn"
కిన్నరి "Fn"
కిన్నేర "Fn"
కిన్నెర "Fn"
కిన్నెరసాని "Fn"
కిరణ్మయి "Fn"
కిట్టమ్మ "Fn"
కోమలత "Fn"
కోణంగి "Fn"
కౌసల్యాదేవి "Fn"
కోటేరమ్మ "Fn"
కొమరమ్మ "Fn"
కృష్ణకుమారి "Fn"
కృష్ణమ్మ "Fn"
కృష్ణవేణమ్మ "Fn"
కృష్ణవేణి "Fn"
కృష్ణవేణీ "Fn"
కృష్ణదేవి "Fn"
క్రాంతి "Fn"
కూచమ్మ "Fn"
కూలనమ్మ "Fn"
కూళమ్మ "Fn"
కుమారి "Fn" = 2.స్త్రీ పేరు
కుముదిని "Fn" = 1.స్త్రీ పేరు
కుంతీ "Fn"
కుంతీదేవి "Fn"
కుందమాదేవి "Fn"

కూనలమ్మ "Fn"
కూనమ్మ "Fn"
కూర్చోండమ్మ "Fn"
కూశినమ్మ "Fn"
కుసుమాబాయి "Fn"
కుసుమ "Fn"
కుతూహలమ్మ "Fn"
క్యూరీ "Fn"
లచ్చువమ్మ "Fn"
లక్కసానమ్మ "Fn"
లఖ్మీదేవి "Fn"
లక్షమ్మ "Fn"
లక్ష్మమ్మ "Fn"
లక్ష్మి "Fn"
లక్ష్మికాంతం "Fn"
లక్ష్మీకాంతం "Fn"
లక్ష్మికాంతమ్మ "Fn"
లక్ష్మినరసమ్మ "Fn"
లక్ష్మీనరసమ్మ "Fn"
లక్ష్మిదేవి "Fn"
లక్ష్మీదేవి "Fn"
లకుమాదేవి "Fn"
లలిత "Fn"
లలితక్క "Fn"
లలితమ్మ "Fn"
లావణ్య "Fn"
లత "Fn"= 2.స్త్రీ పేరు
లైలా "Fn"
లీల "Fn"
లీలమ్మ "Fn"
లీలావతమ్మ "Fn"
లిల్లీ "Fn"= 2.స్త్రీ పేరు
లింగమ్మ "Fn"
మాచకమ్మ "Fn"
మాచల్దేవి "Fn"
మాచమ్మ "Fn"
మహలక్షమ్మ "Fn"
మహలక్ష్మమ్మ "Fn"
మహాలక్ష్మి "Fn"
మహంతమ్మ "Fn"
మహతి "Fn"
మహాదేవి "Fn"
మహేశ్వరి "Fn"
మాహేశ్వరి "Fn"
మాహేయి "Fn"
మహి "Fn"
మాహురమ్మ "Fn"
మాలచ్చువమ్మ "Fn"
మలలమ్మ "Fn"
మాలమ్మ "Fn"
మాలతీచందూర్ "Fn"
మాలతి "Fn"
మల్లమదేవి "Fn"
మల్లమ్మ "Fn"
మల్లమ్మదేవి "Fn"
మల్లణదేవి "Fn"
మల్లి "Fn" = 2.స్త్రీ పేరు
మండపేడపాపమ్మ "Fn"
మంగ "Fn"
మంగమ్మ "Fn"
మంగతాయారు "Fn"
మంగాదేవి "Fn"
మంగి "Fn"
మంజరి "Fn"
మంజుల "Fn"
మంజులా "Fn"
మంజూష "Fn"
మందాకిని "Fn" = 2.స్త్రీ పేరు

మానసాదేవి "Fn"
మానావతి "Fn"
మాణిక్యాలదేవి "Fn"
మాణిక్యమ్మ "Fn"
మనీష "Fn"
మారమ్మ "Fn"
మార్గరెట్ "Fn"
మరిడమ్మ "Fn"
మరిడెమ్మ "Fn"
మరియమ్మ "Fn"
మాటల్దేవి "Fn"
మాతంగ "Fn"
మాతంగి "Fn"
మాదమ్మ "Fn"
మాధవమ్మ "Fn"
మాధవి "Fn"
మదిరాక్షి "Fn"
మధుమతి "Fn"
మధురవాణి "Fn"
మద్దమ్మ "Fn"
మాయాదేవి "Fn"
మేఘమాల "Fn"
మైలమహాదేవి "Fn"
మైలమాదేవి "Fn"
మేనక "Fn"
మైసమ్మ "Fn"
మెత్తరమ్మ "Fn"
మైత్రేయాదేవి "Fn"
మీనాక్షి "Fn"
మీరాదేవి "Fn"
మిస్సమ్మ "Fn"
మోహిని "Fn"
మౌనిక "Fn"
మోరాదేవి "Fn"

మొల్ల "Fn"
మొరమైసమ్మ "Fn"
మృణాళ "Fn"
మృదుల "Fn"
మూహురమ్మ "Fn"
ముంగి_మూసానమ్మ "Fn"
ముమ్మడమ్మ "Fn"
మురారిదేవి "Fn"
ముత్తేలమ్మ "Fn"
నాగమ్మ "Fn"
నాగరత్నమ్మ "Fn"
నాగులమ్మ "Fn"
నాంచారమ్మ "Fn"
నాంచారి "Fn"
నాంచారు "Fn"
నందాదేవి "Fn"
నరసమ్మ "Fn"
నారాయణమ్మ "Fn"
నర్మద "Fn" = 2.స్త్రీ పేరు
నర్సమ్మ "Fn"
నాయనికృష్ణకుమారి "Fn"
నీడమ్మ "Fn"
నీహారిక "Fn"
నికేత "Fn"
నీలమ్మ "Fn"
నీలిమ "Fn"
నిశాదేవి "Fn"
నూకాలమ్మ "Fn"
నూకాలు "Fn"
నూర్జహాన్ "Fn"
పాచచోలదేవి "Fn"
పాచలదేవి "Fn"
పల్లవి "Fn" = 2.స్త్రీ పేరు
పాంచాలి "Fn"

పాపమ్మ "Fn"
పారమ్మ "Fn"
పార్వతమ్మ "Fn"
పార్వతి "Fn"
పార్వతీదేవి "Fn"
పట్టమ్మ "Fn"
పట్వారమ్మ "Fn"
పావని "Fn"
పద్మ "Fn" = 2.స్త్రీ పేరు
పద్మావతి "Fn"
పద్మావతీదేవి "Fn"
పద్మిని "Fn"
పైడమ్మ "Fn"
పైడితల్లి "Fn"
పేలేరమ్మ "Fn"
పేళ్లాం "Fn"
పేరక్క "Fn"
పేరమ్మ "Fn"
పేదరాశిపెద్దమ్మ "Fn"
పోచమ్మ "Fn"
పోలేరమ్మ "Fn"
పోశమ్మ "Fn"
పొలిమేరమ్మ "Fn"
పొంగులమ్మ "Fn"
పొరుగమ్మ "Fn"
పోతులనాగమ్మ "Fn"
ప్రభ "Fn" =3.సూర్యునిభార్య
ప్రభావతమ్మ "Fn"
ప్రకృతిదేవి "Fn"
ప్రమద "Fn"
ప్రమీలాదేవి "Fn"
ప్రశాంతి "Fn"
ప్రీతి "Fn" =4.మన్మథునిభార్య
ప్రియదర్శిని "Fn"
ప్రోలమదేవి "Fn"
ప్రోలమ్మ "Fn"
పుల్లమ్మ "Fn"
పున్నమ్మ "Fn"
పుణ్యవతి "Fn"
పురంధ్రి "Fn"
పూర్ణమ్మ "Fn"
పుట్టలమ్మ "Fn"
పుట్టతమ్మ "Fn"
రచనాదేవి "Fn"
రాగచంద్రిక "Fn"
రాగమణి "Fn"
రాగమయి "Fn"
రాగరాగిణి "Fn"
రాగవల్లి "Fn"
రాఘవమ్మ "Fn"
రాగిణి "Fn"
రఘునందిని "Fn"
రాజలాదేవి "Fn"
రాజమ్మ "Fn"
రజని "Fn"
రజని "Fn" = 2.స్త్రీ పేరు
రాజశ్రీ "Fn"
రాజీ "Fn"
రజిని "Fn"
రాజ్యలక్ష్మమ్మ "Fn"
